# INDIAN HISTORY - సాంఘిక శాస్త్రం

## ప్రాచీన భారత దేశ చరిత్ర - మధ్యయుగ భారత దేశ చరిత్ర

## ఆధునిక భారత దేశ చరిత్ర - ఆంధ్రప్రదేశ్ చరిత్ర

## TET & DSC - స్టడీ మెటీరియల్ (ఆన్‌లైన్‌లో)

## 6th to 10th Standard - ప్రాక్టీస్ బిట్స్ - టీచింగ్ మెథడ్స్




### కంటెంట్ రైటర్స్

**బొత్స. నాగరాజు**
సీనియర్ ఫ్యాకల్టీ

**మగ్గం. వెంకట రమణా రావు**
సీనియర్ ఫ్యాకల్టీ

**బొమ్మబోయిన. శ్రీనివాస్**
సీనియర్ ఫ్యాకల్టీ

**కె.కనకరాజు**
సీనియర్ ఫ్యాకల్టీ

**డా॥ యస్.యస్.మోజెస్**
సీనియర్ ఫ్యాకల్టీ, డైరెక్టర్ ఎమిలి అకాడమి

**బి.వి.నారాయణ రెడ్డి**
సీనియర్ ఫ్యాకల్టీ

**ఎ.గోపి కృష్ణ**
సీనియర్ ఫ్యాకల్టీ, జి.కె.పబ్లికేషన్స్

**యన్.పార్థసారధి రెడ్డి**
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్, డైరెక్టర్, యస్.పి.రెడ్డి పబ్లికేషన్స్



సేకరణ : చేయూత ఫౌండేషన్

Download : Cheyutha App - (Install)

# సాంఘికశాస్త్రంలో మంచి మార్కులకు బోధనా పద్ధతులు



**ఉపాధ్యాయ నియామక పరీక్ష... టెట్-టీఆర్టీలో సాంఘికశాస్త్ర బోధనా పద్ధతులు ముఖ్యమైన అంశం. దీని అధ్యయనంలో అభ్యర్థులు ఏయే మెలకువలు పాటించాలో తెలుసుకుందాం!**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే టెట్ + టీఆర్టీలో సాంఘికశాస్త్ర బోధనాపద్ధతుల్లో ఎనిమిది అంశాలు న్నాయి. 1. సాంఘికశాస్త్ర స్వభావం- పరిధి 2. విలువలు-ఆశయాలు-లక్ష్యాలు 3. విద్యా ప్రణాళిక-ఉపగమనాలు 4. బోధనా పద్ధతులు 5. బోధనా ప్రణాళిక 6. సామాజిక వనరులు 7. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు 8. మూల్యాంకనం.

ఈ సిలబస్‌ను పరిశీలిస్తే గత సిలబస్‌ను పోలి ఉన్నట్లు అనిపి స్తుంది. అంతేగాకుండా ప్రతి పాఠ్యాంశంలోనూ కొద్దిపాటి మార్పులు చోటుచేసుకున్నట్లు స్పష్టం అవుతుంది. DSC (SA) సిలబస్‌లో సాంఘిక శాస్త్రానికి 60 మార్కులు కేటాయించారు. ఇందులో 40 మార్కులు సాంఘికశాస్త్ర కంటెంట్‌కు కేటాయించారు. 40 మార్కులకుగాను 80 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో కంటెంట్‌తో పాటుగా సాంఘికశాస్త్ర మెథడాలజీని కూడా అంతర్భాగంగానే చూపించారు.

ఎన్‌సీటీఈ మార్గదర్శకాల ప్రకారం ఒక సబ్జెక్టుకు కేటాయించిన మొత్తం మార్కుల్లో 20% ఆ సబ్జెక్టు మెథడాలజీ కోసం నిర్దేశించారు. అందువల్ల సాంఘికశాస్త్ర బోధనా పద్ధతుల్లో 20 మార్కులకు 40 ప్రశ్నలు వస్తాయి.

సిలబస్ విస్తృతంగా ఉన్న ఈ సబ్జెక్టులో ఉన్న 8 అంశాల్లో పరీక్ష దృష్ట్యా.. సాంఘికశాస్త్ర విలువలు- ఆశయాలు- లక్ష్యాలు, విద్యా ప్రణాళిక- ఉపగమనాలు, బోధనా పద్ధతులు, ఉపకరణాలు, మూల్యాంకనం అనేవి ముఖ్యమైనవి. ఈ విషయం గతంలో జరిగిన వివిధ పరీక్షల్లో కూడా నిరూపణ అయింది.

పెడగాజి అంటే బోధనా విధానశాస్త్రం. సాంఘికశాస్త్ర మెథడాలజీ అంటే దీనిలోని విషయాలను విద్యార్థుల స్థాయి, మనస్తత్వం అనుసరించి బోధించే విధానం.

మెథడాలజీని సులభంగా అర్థం చేసుకోవాలన్నా, మెథడాలజీలో ఎక్కువ మార్కులు స్కోరు చేయాలన్నా కాబోయే ఉపాధ్యాయులకు సాంఘికశాస్త్ర సబ్జెక్టు/ కంటెంట్ పట్ల మంచి పరిజ్ఞానం అవసరం.

***సబ్జెక్టు పట్ల అవగాహన బాగా ఉండగలిగితేనే విద్యార్థులకు***

- *ఏమి బోధించాలి?*
- *ఎప్పుడు బోధించాలి?*
- *ఎలా బోధించాలి?*
- *ఎందుకు బోధించాలి?* అన్న విషయాల పట్ల స్పష్టమైన వైఖరి ఉండగలదు.

## నాలుగు శాస్త్రాంశాలు

సాంఘిక శాస్త్రం అంటే భూగోళశాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రాల (అంతర్లీనంగా ఉండే సమాజ శాస్త్రం)ల సమన్వయ బోధనా విషయం. అందువల్ల పై నాలుగు శాస్త్ర విషయాల సబ్జెక్టులపై మంచి అవగాహన పెంపొందించుకోవాలి.

సాంఘికశాస్త్ర విషయ భాగాల్లో చెప్పిన ప్రతి విషయం విద్యార్థి ప్రవర్తనలో ఆశించిన మార్పు తీసుకొని రావడం కోసం ఉద్దేశించినదిగా గుర్తుంచుకోవాలి. ఈ ఆశించిన మార్పులు తీసుకునిరావడం కోసం ఉపాధ్యాయుడిగా..

- లక్ష్యాలు- విలువలు ఎన్నుకోవాలి
- లక్ష్యాల సాధనకు బోధనా పద్ధతి, ఉపకరణాలు ఎన్నుకోవాలి
- లక్ష్యాలను సాధించామో లేదో తెలుసుకోవడానికి మూల్యాంకన సాధనాలు రచించుకోవాలి.

***పైన సూచించిన కార్యక్రమాలే సాంఘిక శాస్త్రాన్ని తరగతి గదిలో జీవం ఉట్టిపడేలా చేస్తాయి.***

## మార్కులు సులువే

*సాంఘికశాస్త్ర మెథడాలజీలో ఎక్కువ మార్కులు సంపాదించడం సులువైన అంశమే. ఇందుకోసం ముందస్తుగా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి.*

- సాంఘిక శాస్త్ర మెథడాలజీ ప్రామాణిక గ్రంథాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. అందులో బీఈడీ పాఠ్యగ్రంథంతోపాటు సిలబస్‌లోని కొన్ని విషయాలు/అంశాల కోసం నూతన డీఈడీ గ్రంథాన్ని చదవాలి (విలువలు-కోర్ ప్రణాళిక).

- గత ప్రశ్నపత్రాలను క్షుణ్ణంగా పరిశీలన చేస్తే ప్రశ్నల స్థాయితోపాటు ఏయే అంశాల నుంచి ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయో తెలుసుకోవచ్చు. తద్వారా ఏయే పాఠ్యాంశాల అధ్యయనానికి ఎక్కువ సమయం ఇవ్వవచ్చో స్పష్టమవుతుంది.

- సిలబస్ - సమయం-సాధన అనేవి సంపూర్ణ విజయానికి తార్కాణాలు. ప్రతి అంశం కూడా విజయాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి అధ్యయనానికే కాదు - పునశ్చరణకూ సమయం కేటాయించుకోవాలి.

- ప్రతి టాపిక్ లో సులభమైన అంశాలు, కష్టతరమైన అంశాలు ఉంటాయి. అందువల్ల కష్టతరమైన విషయాలను ఒక పేపరుపై రాసుకోవాలి. వాటిని ఎక్కువసార్లు మననం చేసుకుంటే స్పష్టత పెరుగుతుంది. పరీక్ష సమయంలో వేగంతోపాటు కచ్చితత్వం కూడా పెంపొందుతుంది.

- ప్రశ్నల్లో కొన్ని ప్రశ్నలు విద్యార్థుల పరిజ్ఞానాన్ని నేరుగా ప్రశ్నించేలా ఉంటాయి. వీటికి సమాధానాలు గుర్తించడం సులభం. కొన్ని ప్రశ్నలు అన్వయ (అప్లికేషన్) రూపంలో ఉంటాయి. వీటికి జవాబులు గుర్తించాలంటే కొంత సమయం ఆలోచించాల్సి ఉంటుంది. ఇలాంటి ప్రశ్నలు ఎక్కువగా ఉంటే సమయం కూడా సరిపోదు. అందువల్ల సన్నద్ధత సమయంలోనే మేథోమథన ప్రక్రియ ద్వారా సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవాలి.

- ప్రశ్నలు అన్వయ విధానంలో రావడమంటే సాంఘిక శాస్త్ర కంటెంట్‌ను వినియోగించడం ద్వారా ప్రశ్నలు ఇవ్వడం. కాబట్టి కంటెంట్‌ను అధ్యయనం చేసేటపుడే దీన్ని ఎన్ని రకాలుగా ప్రశ్నల రూపంలో అడగడానికి అవకాశం ఉందో ఆలోచించుకోవడం ద్వారా అవగాహన పెంపొందుతుంది.

- నమూనా ప్రశ్నపత్రాలను ఎక్కువగా సాధన చేస్తే ప్రశ్నల తీరుతెన్నులు తెలియడమే కాకుండా ఆత్మస్థైర్యం కూడా వృద్ధి చెందుతుంది.

- సాంఘికశాస్త్ర మెథడాలజీ టాపిక్‌లలో ఉన్న విద్యా కమిటీలు, విద్యాతత్వవేత్తలు- విశ్వవిద్యాలయాలు-వాటి ఆవిష్కరణలు, బోధనా సోపానాలు- వాటి వరుసక్రమాలను తప్పనిసరిగా అధ్యయనం చేయాలి.

- వివిధ బోధనా లక్ష్యాల గురించి చదివేటపుడు సాంఘికశాస్త్ర పాఠ్యగ్రంథాన్ని ఉపయోగిస్తూ అన్వయ రూపంలో అధ్యయనం చేస్తే సులభంగా అధిక మార్కులు సంపాదించవచ్చు.


డి. రవీంద్ర

సాయి బ్రహ్మేంద్ర కోచింగ్ సెంటర్


**సేకరణ,**
**చేయూత ఫౌండేషన్**

# అంతులేని సంపదను ప్రసాదించు!

**ఉపాధ్యాయ ఉద్యోగాల అధ్యయనం చివరి దశకు చేరింది. ఈ సమయంలో నమూనా ప్రశ్నలను వీలైనన్ని ఎక్కువ సాధన చేయాలి. ప్రిపరేషన్‌కు మరింత పదును పెట్టుకోడానికి ఇవి ఉపయోగపడతాయి.**

### ప్రాచీనకాలంలో మతం – సమాజం
### దేవుడియందు ప్రేమ – భక్తి

1. నల్లమల అడవుల్లో నివసించే చెంచు జాతి తమ జాతి ఆడపిల్లలను పరిణయం చేసుకున్నారనే భావనతో ఎవరిని తమ అల్లుళ్లుగా భావిస్తారు?
   A) శ్రీశైలం మల్లికార్జునస్వామి, అహోబిలం శ్రీనరసింహస్వామి
   B) శ్రీశైలం మల్లికార్జునస్వామి, తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి
   C) సుబ్రహ్మణ్యస్వామి, యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి
   D) గోవిందరాజులస్వామి, శ్రీశైలం మల్లికార్జునస్వామి
2. వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పశుపోషకులకు సంబంధించి సరికానిది?
   A) మహారాష్ట్ర – ధంగర్
   B) కర్ణాటక – కురుబ
   C) ఆంధ్రప్రదేశ్ – కురుమ, గొల్ల, యాదవ
   D) తమిళనాడు – వనవై




రచయిత
బండారు సత్యనారాయణ
విషయ నిపుణులు


3. ఆదిమ తెగలవారు, సింధు ప్రజలు ఏ చెట్టును అత్యంత పవిత్రంగా భావించి పూజించేవారు?
   A) వేపచెట్టు B) జమ్మిచెట్టు
   C) రావిచెట్టు D) నేరేడుచెట్టు
4. వేదాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
   A) వేదాలు 4 అవి: రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం
   B) వేదాల్లో అతి ప్రాచీనమైంది రుగ్వేదం.
   C) వేదాలను రుషులు సంకలనం చేశారు.
   D) వేదాలను క్షత్రియులు సంకలనం చేశారు.
5. "మాకు యుద్ధంలో విజయం కలగడానికి సహాయపడు, మాకు అంతులేని సంపదను ప్రసాదించు. మా కోరికలను తీర్చు. మాకు శతాధిక గోవులను అనుగ్రహించు" అని ఎవరి కాలంలో ఆరాధించేవారు?
   A) అగ్నిదేవుడు B) ఇంద్రదేవుడు
   C) సోమదేవుడు D) పశుపతిదేవుడు
6. "ఓ నదులారా! పర్వతాల నుంచి జలజలా కిందికి దిగిరండి. వేగంగా దూసుకొస్తే అశ్వాల్లాగా, తమ లేగ దూడలను సున్నితంగా స్పృజించి మెరుస్తున్న గోవుల్లాగా కిందికి రండి" అని ఎవరు ప్రార్థించారు?
   A) విశ్వామిత్రుడు B) భరతుడు
   C) సుదాముడు D) శివుడు
7. వేదకాలంలో వివిధ తెగల మధ్య యుద్ధాలు జరగడానికి కారణం కానిది?
   A) గోవులు B) నీరు
   C) ముడిఇనుము D) పచ్చిక బయళ్లు



8. సుమారు మూడువేల సంవత్సరాల కిందట పెద్ద బండరాళ్లను క్రమపద్ధతిలో పేర్చి సమాధులుగా నిర్మించిన 'రాక్షస గుళ్లు' ఉన్న ప్రాంతాల్లో లేనిది?
   A) దక్కన్ ప్రాంతం B) ఘజియాబాద్
   C) కశ్మీర్ D) ఈశాన్య భారతం
9. "మరణం తర్వాత ఏం జరుగుతుంది" అని యముడిని ప్రశ్నించింది?
   A) నచికేతుడు B) ఉద్దాలక
   C) యజ్ఞవల్క్య D) ఆండాళ్
10. వినాశనం, చావు, దుఃఖం లేనిది ఆత్మ లేదా బ్రహ్మ అని, తపస్సు ద్వారా దాన్ని సాధించవచ్చని మునులు దేనిలో పేర్కొన్నారు?
   A) రుగ్వేదం B) అధర్వణ వేదం
   C) ఉపనిషత్తులు D) రామాయణం
11. సత్యాన్వేషణ కోసం ఇంటిని వదిలి ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి, ఒక అరణ్యం నుంచి మరో అరణ్యానికి తిరుగుతూ ఉండే వారిని ఏమంటారు?
   A) పరివ్రాజకులు B) అజితులు
   C) అనార్యులు D) ఆవాజాలు
12. 'పుట్టుక – చావు' అనే చక్రబంధం నుంచి విమోచనం ఎలా? అనే ప్రశ్నకు సమాధానం కోసం ఎవరు అన్వేషించారు?
   A) గౌతమబుద్ధుడు B) వర్ధమాన మహావీరుడు
   C) అరుణ గిరినాథ D) నచికేతుడు
13. "ఇతరులకు దుఃఖాన్ని కలుగజేస్తే మనకు పాపాలు పెరుగుతాయి" అని ఎవరు పేర్కొన్నారు?
   A) ఆచార్య నాగార్జునుడు B) రుషభనాథుడు
   C) వర్ధమాన మహావీరుడు D) విశ్వామిత్రుడు
14. "దుఃఖానికి కారణం కోరికలు, కోరికలను అదుపులో ఉంచితే దుఃఖం నుంచి విముక్తి లభిస్తుంది" అని ఎవరు పేర్కొన్నారు?
   A) గణాదిత్య B) గౌతమబుద్ధుడు
   C) మక్కలిగోశాల D) మహావీరుడు
15. గౌతమబుద్ధుడు, అతడి అనుయాయుల బోధనలను ఏ పేరుతో సంకలనం చేశారు?
   A) త్రిపీటకాలు B) త్రిరత్నాలు
   C) అష్టాంగమార్గం D) ఆర్యసత్యాలు
16. సుమారు 5000 సంవత్సరాల కిందట కాల్చిన బంక

## టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం

### సోషల్ స్టడీస్

మట్టితో చేసిన 'అమ్మతల్లి' విగ్రహం ఎక్కడ బయటపడింది?
   A) ఫరీదాబాద్ B) దైమాబాద్
   C) మెహర్‌నగర్ D) కాళీభంగన్
17. సుమారు 4000 సంవత్సరాల కిందట రాళ్లమీద చెక్కిన జంతువుల బొమ్మలు ఉన్న చిత్రపటం ఎక్కడ బయటపడింది?
   A) మస్కి B) లాహోర్
   C) ఉత్తర మెరూర్ D) కర్నాల్
18. కిందివాటిలో 'త్రిపీటకాలు'లో లేనిది?
   A) వినయ పీటక B) అభిదమ్మ పీటక
   C) గణన పీటక D) సుత్త పీటక
19. క్రీ.శ. 1000 సంవత్సరం తర్వాత వాడుకలోకి వచ్చిన 'హిందూ' అనే పదం ఏ పదం నుంచి ఆవిర్భవించింది?
   A) హిందూకుష్ B) సింధు
   C) బిందు D) సిందర్
20. ఈ ప్రపంచాన్ని దుర్మార్గం నుంచి రక్షించడానికి విష్ణువు భూమి మీద అనేక రూపాల్లో అవతరించాడని ఎవరు భావించారు?
   A) భాగవతులు B) పరివ్రాజకులు
   C) పరంధాములు D) అవతారులు
21. ఆంధ్రప్రదేశ్‌లో బౌద్ధమత స్తూపాలు, చైత్యాలు ఉన్న ప్రాంతాల సముదాయంలో లేనిది?
   A) అమరావతి, నాగార్జునకొండ
   B) ధారమట్టం, బలిమట్టం
   C) జగ్గయ్యపేట
   D) భట్టిప్రోలు
22. సుమారు 2000 సంవత్సరాల కిందటి 'గుడిమల్లం లోని శివలింగం' ఏ జిల్లాలో ఉంది?
   A) అనంతపురం B) కడప
   C) కర్నూలు D) చిత్తూరు
23. కిందివాటిలో సరికానిది?
   A) విష్ణుభక్తులైన ఆళ్వారులు 12 మంది.
   B) శివభక్తులైన నాయనార్లు 63 మంది.
   C) ఆళ్వార్లలో ఉన్న ఒకే ఒక మహిళ ఆండాళ్.
   D) నాయనార్లలో ఉన్న ఒకే ఒక మహిళ అప్పర్.
24. "తండ్రివినీవే ఓ పరమాత్మా (విష్ణు), అగ్ని, నీరు, ఆకాశం నీ సృష్టేనయ్యా, సూర్యచంద్రులు, పర్వతాలు, సముద్రాలు, వర్షపాతాలు ఓ శ్రీహరీ, నీ సంకల్పాలయ్యా"! అనే పాటను ఎవరు పాడారు?
   A) నమ్మాళ్వారు B) మాణిక్యవాచకర్
   C) ఆండాళ్ D) పెరియాళ్వార్
25. "భయం లేదు మాకు ఏ రాజైనా – భయంలేదెప్పుడు మృత్యువెదురైనా భయం లేదు నరకలోక బాధలకైనా – భయమన్నది లేదు ఏ ఒత్తిళ్లకైనా" అనే పద్యాన్ని ఎవరు రాశారు?
   A) సంబందర్ B) ఆండాళ్
   C) అప్పర్ D) సుందర్
26. "పరమశివా! నిను భజియింతును నాకు ముక్తి నిమ్ము" అనే పద్యంలో శివుడి ధ్యానంలో తాను పొందే ఆనందాన్ని ఇతరులు అర్థం చేసుకోకపోవడం గురించి ఎవరు పేర్కొన్నారు?
   A) మాణిక్యవాచకర్ B) మణిమమ్మై
   C) సంబందర్ D) దండి
27. సెయింట్ థామస్ బాసిలికా చర్చిని క్రీ.శ. 1523లో ఎక్కడ నిర్మించారు?
   A) కలకత్తా B) చెన్నై
   C) మంగుళూరు D) గోవా
28. "దుఃఖపడేవారు ధన్యులు – వారు ఓదార్చబడతారు" అనే వాక్యం క్రీస్తు చేసిన ఏ బోధనలో ఉంది?
   A) పర్వతం మీద ప్రసంగం
   B) పర్వతం కింది ప్రసంగం
   C) పర్వతంలోన ప్రసంగం
   D) పర్వతం పక్కన ప్రసంగం
29. క్రైస్తవ మతాన్ని దక్షిణ భారతదేశంలో ప్రచారం చేసిన ఏసుక్రీస్తు అనుయాయుడు ఎవరు?
   A) థామస్ అక్వినాస్ B) జాన్‌పాల్
   C) సెయింట్ థామస్ D) రోజాలిన్
30. మహ్మద్ ప్రవక్తకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
   A) అరేబియాలోని మక్కాలో క్రీ.శ. 570లో జన్మించాడు.
   B) తల్లిదండ్రుల దృష్టిలో పిల్లలంతా సమానమైనట్లే, దేవుడి దృష్టిలో మానవులంతా సమానులే అని పేర్కొన్నాడు.
   C) దేవుడికి లేదా అల్లాకు రూపం లేదని పేర్కొన్నాడు.
   D) దేవుడికి లేదా అల్లాకు వివిధ రూపాలున్నాయని పేర్కొన్నాడు.
31. భారతదేశంలో మొదట నిర్మించిన చెర్మన్ మసీదు ఎక్కడ ఉంది?
   A) కేరళ B) ఫరీదాబాద్
   C) ముజఫరాబాద్ D) కలకత్తా

**సమాధానాలు**

1) A 2) D 3) C 4) D 5) B 6) A 7) C 8) B 9) A 10) C 11) A 12) B 13) C 14) B 15) A 16) C 17) A 18) C 19) B 20) A 21) B 22) D 23) D 24) A 25) C 26) A 27) 2 28) A 29) C 30) D 31) A

# నా దేహం దేవాలయం అన్నదెవరు?

**జానపదులు- మతం, దైవసంబంధ భక్తిమార్గాలు**

**1.** ఆంధ్రప్రదేశ్‌లో వేపచెట్టును ఆనుకుని ఉండే గ్రామదేవత గుడి ఏది?

1) పోచమ్మ గుడి　2) ఎల్లమ్మ గుడి
3) మరిడమ్మ గుడి　4) బోయమ్మ గుడి

**2.** పశుసంపదను కాపాడే దేవతగా ఎవరిని పూజిస్తారు?

1) పోచమ్మ 2) రేణుక 3) మైసమ్మ 4) గంగమ్మ

**3.** చెరువు కట్టమీద బండరాయి రూపంలో ఉండే "నీటి దేవతగా" ఎవరిని కొలుస్తారు? (ఈమె చెరువు నిండా నీరు ఉండి, పంటలు పుష్కలంగా పండేందుకు తోడ్పడుతుందని విశ్వసిస్తారు)

1) కట్టమైసమ్మ　2) ఏనుగు మల్లమ్మ
3) చెల్లమ్మ　4) రంగమ్మ

**4.** సముద్రంలోకి వెళ్లి చేపలు పట్టే మత్స్యకారులను, పేదలను, అనాథలను కాపాడే దేవతగా ఎవరిని ఆరాధిస్తారు?

1) ఎల్లమ్మ　2) కట్టమైసమ్మ
3) గంగమ్మ　4) లక్ష్మమ్మ

**5.** ఎల్లమ్మ దేవతను వివిధ గ్రామాల్లో కింది ఏ పేర్లతో పిలుస్తారు?

1) పోలేరమ్మ, మరిడమ్మ 2) రేణుక, మహంకాళి
3) జోగమ్మ, సోమలమ్మ　4) పైవన్నీ సరైనవే

**6.** గ్రామ పొలిమేరల్లో ఉండి, ఊరిని దుష్టశక్తులతోపాటు కలరా లాంటి అంటువ్యాధుల నుంచి కాపాడే దేవతగా ఎవరిని విశ్వసిస్తారు?

1) ఎల్లమ్మ　2) పైడమ్మ
3) పోతమ్మ　4) కట్టమైసమ్మ

**7.** వ్యవసాయ భూములు, పంటలను భయంకరమైన తెగుళ్లు, దొంగలు, జంతువుల నుంచి కాపాడుతుందనే నమ్మకంతో వ్యవసాయదారులు సున్నం వేసిన బండరాయిని తమ పంట పొలాల్లో ఒక మూలన ఉంచి కొలుస్తారు. ఆ దైవం ఎవరు?



రచయిత
బి. సత్యనారాయణ
విషయ నిపుణులు


1) బీరప్ప　2) కాటమరాజు
3) పోతరాజు　4) రాజన్న

**8.** గొర్రెలు, ఆవులను పెంచేవారు ఎవరిని ఆరాధిస్తారు?

1) పోతరాజు　2) కాటమరాజు
3) బీరప్ప　4) 2, 3

**9.** బీరప్ప అనే గొర్రెల కాపరి తన అక్క మహంకాళి సహకారంతో ఎవరిని పెళ్లి చేసుకోవడానికి పోరాడాడు?

1) కామరతి 2) కామిని 3) కామేశ్వరి 4) కణరప్ప

**10.** పశుపాలకులకు పచ్చికబయళ్లలో పశువులను మేపుకునే హక్కుల గురించి కాటమరాజు ఎవరితో పోరాడాడు?

1) విజయనగర రాజు　2) బహమనీ రాజు
3) నెల్లూరు రాజు　4) బళ్లారి రాజు

**11.** పెద్దమ్మ లాంటి పేర్లున్న దేవతలు ఎవరికి సోదరీమణులుగా భావిస్తారు?

1) బీరప్ప　2) కాటమరాజు
3) పోతరాజు　4) అచ్చిరాజు

**12.** గిరిజన సమస్యల పరిష్కారం కోసం పోరాడిన సమ్మక్క, సారక్క జాతర ఎక్కడ జరుగుతుంది?

1) బద్వేల్　2) మేడారం
3) రాగ్యానాయక్ తండా　4) పొన్నూరు

**13.** ఆలయ పూజారిని అమ్మవారిగా భావించి, చీరతో అలంకరించి, సిరిమానుపై కూర్చోబెట్టి జరిపే "సిరిమాను" ఉత్సవం ఏ జిల్లాలో నిర్వహిస్తారు?

1) విజయనగరం　2) అనంతపురం
3) నెల్లూరు　4) కృష్ణా

**14.** "సిరిమాను" ఉత్సవంలో ఏ దేవతను ఆరాధిస్తారు?

1) మణికర్ణిక　2) మారెమ్మ
3) పైడితల్లి　4) పోలేరమ్మ



## టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం

### సోషల్ స్టడీస్

**15.** రైతులు విత్తనాలను అమ్మవారి సన్నిధిలో ఉంచి, పంటలు బాగా పండాలనే ఆశతో జరిపే "తోవేళ్ల ఉత్సవం" ఎందులో కీలకం?

1) సిరిమాను ఉత్సవం　2) పీర్ల ఉత్సవం
3) అండాళ్ ఉత్సవం　4) ఉర్సు ఉత్సవం

**16.** ఇరాక్‌లో జరిగిన యుద్ధంలో చనిపోయిన మహ్మద్ ప్రవక్త మనుమడి జ్ఞాపకార్థం ముస్లింలు జరుపుకునేది ఏది?

1) ఉర్సు 2) రంజాన్ 3) మొహరం 4) అవెస్తా

**17.** "ముస్లిం వలీల" సమాధులు ఉన్నచోట వారి వర్ధంతులను ఏ పేరుతో నిర్వహిస్తారు?

1) మొహర్లు 2) ఉర్సు 3) పీర్లు 4) వలీర్స్

**18.** కిందివాటిలో సరికానిది గుర్తించండి.

1) సూఫీ తత్వాన్ని ప్రచారం చేసిన గురువుల సమాధులపై "దర్గాలు" నిర్మిస్తారు.
2) సూఫీ గురువులకు అతీంద్రియ శక్తులుంటాయని ప్రజల నమ్మకం
3) మొహరం, ఉర్సు ఉత్సవాలు మత సహనానికి ప్రతీకలు.
4) సూఫీ తత్వాన్ని ప్రచారం చేసిన గురువుల నివాసాలే "దర్గాలు"గా పేరొందాయి.

**19.** ఆంధ్రప్రదేశ్‌లో మతసామరస్యానికి ప్రతీకగా భావించే "అమీన్ పీర్ దర్గా" ఏ జిల్లాలో ఉంది?

1) వైఎస్సార్ కడప　2) అనంతపురం
3) కర్నూలు　4) చిత్తూరు

**20.** సయ్యద్ షా అరిపుల్లా హుస్సేని జ్ఞాపకార్థం జరిగే 7 రోజుల ఉర్సు ఉత్సవానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) మొదటిరోజు గంధపు చందనం పూస్తారు.
2) రెండోరోజు చాదర్‌తో అలంకరిస్తారు.
3) మూడోరోజు ముషాయిరా (కవితా గోష్టి) జరుగుతుంది.
4) నాలుగోరోజు పగటి సమయంలో ఖవ్వాలి కార్యక్రమం జరుగుతుంది.

**21.** నెల్లూరు జిల్లాలో ఏటా మొహరం నెల ప్రారంభమైన తర్వాత వచ్చే 11వ రోజు నుంచి ఎన్ని రోజులపాటు రొట్టెల పండగ జరుగుతుంది?

1) 2 రోజులు　2) 3 రోజులు
3) 5 రోజులు　4) 7 రోజులు

**22.** రొట్టెల పండుగ సందర్భంగా హిందూ-ముస్లింలు కలిసి నెల్లూరు చెరువు దగ్గరున్న ఏ దర్గా వద్ద రొట్టెలు ఇచ్చిపుచ్చుకుంటారు?

1) బారాషహీద్ దర్గా　2) సయ్యద్ షా దర్గా
3) అమీన్‌పీర్ దర్గా　4) అయెతుల్లా దర్గా

**23.** సమాజ శ్రేయస్సు కోరుతూ సౌదీ అరేబియా మక్కా షరీఫ్ నుంచి ఎంతమంది వీరులు భారతదేశానికి వచ్చారు?

1) 8 మంది　2) 10 మంది
3) 12 మంది　4) 14 మంది

**24.** "బోనాలు" పండుగకు సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?

1) ఇది తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన జానపద పండుగ.
2) అందంగా అలంకరించిన కుండలను స్త్రీలు తలపై పెట్టుకుని ఊరేగింపులో పాల్గొంటారు. దీన్నే ఘటం అంటారు.
3) పోతరాజులుగా పేర్కొనే మగవారు నాట్యం చేస్తూ తోడు వెళ్తారు.
4) పైవన్నీ సరైనవే

**25.** క్రీ.శ. 1450లో శ్రీనాథుడు రచించిన "పల్నాటి వీర చరిత్ర కథ" ఎవరి పూజ గురించి తెలుపుతుంది?

1) పోతరాజు　2) గణనాథుడు
3) మైసమ్మ　4) తుంగభద్ర నది

**26.** వల్లభరాయుడు రచించిన క్రీడాభిరామంలో ఎవరి గురించి వివరించారు?

1) పల్నాటి వీరులు　2) మైలార దేవత
3) మాతృదేవతలు　4) పైవన్నీ సరైనవే

**27.** కొంతమంది ప్రజలు దర్గాలకు వెళ్లి దుష్టశక్తులు తొలగడానికి తాయెత్తులు కట్టమని ఎవరిని ప్రార్థిస్తారు?

1) మొహర్లు　2) పీర్జాదీలు
3) ఉర్సులు　4) మోకుమ్‌లు

**28.** భారతీయ తత్వవేత్తల్లో ఒకరైన శంకరాచార్యులకు సంబంధించి కిందివాటిలో సరికానిది?

1) ఈయన క్రీ.శ. 8వ శతాబ్దంలో కేరళలో జన్మించారు.
2) అద్వైత సిద్ధాంతాన్ని బోధించారు.
3) మోక్షాన్ని సాధించడానికి జ్ఞాన మార్గాన్ని ప్రతిపాదించారు.
4) మోక్షసాధనకు భక్తిమార్గాన్ని ప్రబోధించారు.

**29.** మోక్షసాధనకు భక్తి మార్గం ఉత్తమమైందని పేర్కొన్న, ఆళ్వారుల ప్రభావం ఉన్న రామానుజాచార్యుల సిద్ధాంతాన్ని గుర్తించండి.

1) ద్వైతం　2) విశిష్టాద్వైతం
3) అద్వైతం　4) ఏదీకాదు

**30.** కర్ణాటక ప్రాంతంలో 12వ శతాబ్ది మధ్యలో ప్రారంభమైన "వీరశైవ ఉద్యమానికి" ఆరంభకులు ఎవరు?

1) బసవన్న　2) అల్లమ ప్రభువు
3) అక్కమహాదేవి　4) పైవారందరూ

**31.** "నా కాళ్లు స్తంభాలు - నా దేహం దేవాలయం, శిరస్సు ఆలయపు బంగారు శిఖరం విను, ఓ నదీ సంగమదేవా, కూలిపోతాయి ఆలయాలు నిలిచి ఉంటాయి జంగమాలు ఎప్పటికీ" అని ఎవరు పేర్కొన్నారు?

1) భక్త కన్నప్ప　2) బసవన్న
3) చక్రధరుడు　4) శంకరాచార్యులు

**32.** "ఇతరుల బాధను అర్థం చేసుకునేవాళ్లే వైష్ణవులు" అని ఎవరు పేర్కొన్నారు?

1) నర్సీమెహతా　2) తుకారాం
3) జ్ఞానేశ్వర్　4) నామదేవ్

**33.** ముస్లిం పండితులు రూపొందించిన పవిత్రమైన న్యాయాన్ని గుర్తించండి.

1) షరావత్　2) షరీముల్లా
3) షరియత్　4) నిఖాషీ

**34.** కింద పేర్కొన్న వ్యవస్థల్లో సరికానిది?

1) అజ్మీర్ - క్వాజామొయినుద్దీన్ చిస్తీ
2) పంజాబ్ - బందనవాజ్
3) ఢిల్లీ - కుతుబుద్దీన్ భక్తియార్ కాకీ, క్వాజా నిజాముద్దీన్ ఔలియా
4) గుల్బర్గా - బందనవాజ్, గిసుదరాజ్

**35.** మహాభాగవతాన్ని రాసిన బమ్మెర పోతన బిరుదు ఏది?

1) సహజకవి　2) విరాటకవి
3) పదజాలక　4) పరమశివ

**36.** శ్రీవేంకటేశ్వరస్వామిపై అన్నమయ్య 32000 కీర్తనలు రాశాడని దేని ద్వారా తెలుస్తుంది?

1) శ్రీవేంకటేశ్వర చరిత్ర
2) పదకవితా చరిత్ర
3) అన్నమాచార్య చరిత్రము
4) ఆనందలీల

**37.** కృష్ణుడిని పూజించే "హరికృష్ణ" అనే మంత్రాన్ని బహుళ ప్రాచుర్యంలోకి తీసుకు వచ్చిన వైష్ణవ సాధువు ఎవరు?

1) అన్నమాచార్య　2) చైతన్య మహాప్రభు
3) నామదేవ్　4) జ్ఞానేశ్వర్

**38.** 17వ శతాబ్దానికి చెందిన వారిలో 'దాశరథి శతకం' రచించి, 108 పద్యాలను శ్రీరాముడికి అంకితం చేసింది?

1) కంచర్ల గోపన్న　2) రామానందుడు
3) చైతన్య మహాప్రభు　4) అన్నమాచార్య

**39.** తులసీదాస్ రామచరిత్ర మానస్ అనే కావ్యాన్ని ఏ భాషలో రాశారు?

1) సంస్కృతం 2) అవధి 3) నిగ్రంథ 4) దియోని

**40.** "నామ్‌ఘర్" పేరుతో భగవన్నామ జప, ధ్యానాల కోసం మందిరాలను ఏర్పాటుచేసే సంప్రదాయాన్ని ఎవరు నెలకొల్పారు?

1) శంకరదేవుడు　2) రామానుజుడు
3) కబీర్　4) తులసీదాస్

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 1 | 9) 1 | 17) 2 | 25) 1 | 33) 3 |
| 2) 3 | 10) 3 | 18) 4 | 26) 4 | 34) 2 |
| 3) 1 | 11) 3 | 19) 1 | 27) 2 | 35) 1 |
| 4) 3 | 12) 2 | 20) 4 | 28) 4 | 36) 3 |
| 5) 4 | 13) 1 | 21) 2 | 29) 2 | 37) 2 |
| 6) 1 | 14) 3 | 22) 1 | 30) 4 | 38) 1 |
| 7) 3 | 15) 1 | 23) 3 | 31) 2 | 39) 2 |
| 8) 4 | 16) 3 | 24) 4 | 32) 1 | 40) 1 |

# టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం

## సోషల్ స్టడీస్

### ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు

### ఆదిమానవుడు

- భారతదేశంలో నివసించిన ఆదిమానవుడిని రామా పిథికస్ అంటారు.
- ఐరోపాలో నివసించిన ఆదిమానవుడిని నియాండెర్తల్ నరుడు అంటారు.
- మొదటి మేధావి మానవుడిగా హోమో ఎరక్టస్‌ను పేర్కొంటారు.
- ఆధునిక మానవుడి శాస్త్రీయ నామం హోమో సెపియన్
- మానవుడి అభివృద్ధి మొత్తం 5 దశల్లో జరిగింది.
- ఆదిమానవుడి కాలాన్ని మూడు యుగాలుగా విభజించారు. అవి: 1. ప్రాచీన శిలాయుగం, 2. మధ్య శిలాయుగం, 3. నవీన శిలాయుగం
- ప్రాచీన, మధ్య శిలాయుగాల్లో మానవుడు వేటను ప్రధాన వృత్తిగా చేసుకుని సంచార జీవితాన్ని గడిపేవాడు. ఈ యుగాల్లో మానవుడు ఆహార సేకరణ/ ఆహార అన్వేషణ దశలో ఉండేవాడు.
- ప్రాచీన శిలాయుగంలో మానవుడు పెద్ద పెద్ద బండరాళ్లను పెచ్చులుగా కొట్టి ఆయుధాలుగా ఉపయోగించేవాడు. వాటినే ఛేదకాలు, దరకాలు, చేతి గొడ్డళ్లు అనేవారు.
- మానవుడు చేతి గొడ్డలిని వాడిన కాలం ప్రాచీన శిలాయుగం.

  మధ్య శిలాయుగంలో అతిచిన్న రాళ్లను ఆయుధాలుగా ఉపయోగించాడు. కాబట్టి ఈ యుగాన్ని సూక్ష్మ శిలాయుగం అంటారు.

  సూక్ష్మ శిలాయుగంలో మానవుడు నిప్పును కనుక్కున్నాడు. జంతువులను మచ్చిక చేసుకున్నాడు.
- నవీన శిలాయుగంలో మానవుడు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకుని, స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ యుగంలో రాతి గొడ్డలి, రాతి కొడవలి, రాతి పారలను ఆయుధాలుగా ఉపయోగించాడు.
- మధ్యప్రదేశ్‌లోని నంద్రా గ్రామంలో రాతి పనిముట్లు లభించాయి.
- జమ్మూ కశ్మీర్‌లో రాతితో చెక్కిన పరికరాలు లభించాయి.
- ఝార్ఖండ్‌లో పురాతన రాతి పనిముట్లు లభించాయి.
- తమిళనాడులోని గుడియం గుహల నుంచి సూక్ష్మరాతి పరికరాలను వెలికితీశారు.
- మహారాష్ట్రలోని నెవాస ప్రాంతంలో నవీన శిలాయుగపు పనిముట్లు లభించాయి.
- ఆదిమానవుడు ఉపయోగించిన రాతి గొడ్డలి ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కామకూర్‌లో లభించింది.
- కర్నూలు జిల్లాలోని బెలూమ్ గుహలు, బేతంచెర్ల, బనగానపల్లి ప్రాంతాల్లో ఆదిమానవుడి ఆనవాళ్లను కనుక్కున్నారు.
- ఎముకలతో చేసిన పనిముట్లు కర్నూలు జిల్లాలోని ముచ్చర్ల చింతమానులో లభించాయి (ఇవి భారత ఉపఖండంలో ఇంకెక్కడా దొరకలేదు).
- ఆదిమానవుడు గుహల్లో చిత్రాలను గీసేవాడు.
- వై.ఎస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఆదిమానవుడి పది రాతి చిత్రకళా స్థావరాలు లభించాయి.
- చింతకుంట రాతి చిత్రకళా స్థావరాల్లో మొత్తం 200 చిత్రాలున్నాయి. వీటిలో 10 తెలుపు రంగులో ఉండగా మిగిలినవి ఎరుపు రంగులో ఉన్నాయి.
- ఎరుపు రంగు చిత్రాల్లో ఒకే గుహలోని మూపురం ఉన్న ఎద్దు చిత్రం ప్రసిద్ధి చెందింది. ఈ గుహను స్థానికంగా ఎద్దుల, ఆవుల గుండు అని పిలుస్తారు.

**ఆంధ్రదేశంలో ఉన్న ఇతర రాతి చిత్ర కళా స్థావరాలు**

- బొల్లారం, కాలువబుగ్గ, కేతవరం, ఆథోని - కర్నూలు జిల్లా.
- శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంబ ఖండ్రిగ - చిత్తూరు
- నాయుడుపల్లె, సింగరాయకొండ - ప్రకాశం
- వేల్పుమడుగు, భోగదవి తెనగల్ - అనంతపురం
- చింతకుంట, దాపల్లి - కడప
- కావలి, నందిపాడు - నెల్లూరు
- వినుకొండ - గుంటూరు
- 12000 సంవత్సరాల నుంచి మానవులు వ్యవసాయం చేసి, పంటలు పండించడం ద్వారా ఆహారాన్ని పొందుతున్నారు.

---

- సుమారు 100 కోట్ల సంవత్సరాల కిందట భూమి ఏర్పడింది.
- భూమిపై ఆవిర్భవించిన తొలి జీవ పదార్థం లార్వా.
- ప్లాజిల్లేటాను ప్రాథమిక జీవరాశిగా పేర్కొంటారు.
- ఏప్స్ అనే తోకలేని కోతి నుంచి మానవుడు ఆవిర్భవించాడు.
- మానవుడు నివసించిన తొలి ఖండం ఆఫ్రికా. ఆఫ్రికాలోని ఆదిమానవుడిని ఆస్ట్రలోపిథికస్ అంటారు.

ప్రతిభ

# భారత్‌లో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం..?



రచయిత
బొత్స నాగరాజు
విషయ నిపుణులు

- భారతదేశంలో ఆదిమానవుల ప్రారంభ వ్యవసాయ ఆనవాళ్లు లభించిన ప్రాంతాలు

  బెలూచిస్థాన్ - 9000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  కశ్మీర్ - 5000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  బిహార్ - 4000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
- ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 5000 సంవత్సరాల కిందటి బూడిద దిబ్బలు బయటపడ్డాయి.
- అనంతపురం జిల్లాలోని పాళ్యాయిలో బూడిద దిబ్బలు/ మసి దిబ్బలు వెలుగు చూశాయి.
- ఆదిమానవులు అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసేవారు.
- మన రాష్ట్రంలో నేటికీ యానాదులు, చెంచులు సంచార జీవితాన్ని గడుపుతున్నారు.
- ఆదిమానవులు పురుషులు, స్త్రీలు, పిల్లలు అంతా కలిసి గుంపులు, గుంపులుగా వేటకు వెళ్లేవారు.
- వేట బాగా జరగాలని జంతువులు, వృక్షాలు, నదులు, పర్వతాలను పూజించేవారు.
- ఆదిమానవుడు తన ఆహార పదార్థాలను మట్టి పాత్రలు/ కుండల్లో దాచుకునేవాడు.
- చనిపోయిన వారికి రాక్షసగుళ్లు పేరుతో సమాధులు నిర్మించేవారు.

### సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం

- 2700 సంవత్సరాల కిందట ప్రజలు గంగా, యమునా పరీవాహక ప్రాంతాల్లో స్థిరపడ్డారు.
- సంస్కృత భాషలో జన అంటే తెగ, పదం అంటే స్థిరపడిన ప్రాంతం.
- మహా జనపదాల కాలంలో దిల్లీ, అత్రంజిఖేర, కౌశాంబి, పట్నా, అయోధ్య, రాజగిర్ లాంటి నగరాలు అభివృద్ధి చెందాయి. (రెండో నగరీకరణ).
- గమనిక: సింధు నాగరికత కాలాన్ని తొలి నగరీకరణగా పేర్కొంటారు.
- 16 మహాజనపదాల్లో 14 జనపదాలు రాచరిక వ్యవస్థను, 2 జనపదాలు గణతంత్రాలను కలిగి ఉండేవి.
- వజ్జి, మల్ల నాటి రెండు గణతంత్రాలు.
- ఎన్నికైన రాజ్యాధినేత ఉన్న రాజ్యాలను గణతంత్రాలుగా పేర్కొంటారు.
- భారతదేశంలో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం మగధ సామ్రాజ్యం.
- వజ్జి గణరాజ్యం మగధకు ఉత్తర దిక్కులో ఉండేది.
- మహిళలు, బానిసలు, సేవకులకు గణరాజ్య సభల్లో పాల్గొనే హక్కు లేదు.
- బుద్ధుడు, మహావీరుడు గణ రాజ్యాలకు చెందినవారే.
- మగధ తొలి సామ్రాజ్యంగా ఆవిర్భవించడానికి దోహదపడిన అంశాలు:
  - శక్తిమంతమైన రాజులు, వంశాల పాలన
  - ఇనుప గనులు విస్తారంగా ఉండటం
  - సారవంతమైన నదీ తీరప్రాంతాలు ఉండటం.
- మగధ రాజ్యం గంగానదికి రెండు వైపులా విస్తరించి ఉంది.
- మగధ దక్షిణ భాగంలో ఇనుప గనులు విస్తారంగా ఉన్నాయి.
- హర్యంక వంశానికి చెందిన బింబిసారుడు, అజాతశత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.
- మహాపద్మనందుడి కాలంలో మగధ వాయవ్యం నుంచి ఒడిశా వరకూ విస్తరించింది.
- మహాజనపదాల కాలంలో భూయజమానులను గృహపతి/ గాహపతి అనేవారు.
- వ్యవసాయ కూలీలను భర్తుకా అని, బానిసలను దాసులు అని పిలిచేవారు.
- యుద్ధంలో ఓడిపోయిన సైనికులను దాసులుగా మార్చేవారు.
- రాజులు సిరిసంపదలతో ఉండటానికి పన్నులు అధికంగా వసూలు చేయడంతోపాటు నిత్యం ఇతర రాజ్యాలపై దండయాత్రలు చేసేవారు.
- పట్టణాల్లో ఉండే వృత్తిపనివారు ఒకరోజు రాజు పొలంలో ఉచితంగా పని చేయడం ద్వారా వృత్తి పన్ను చెల్లించేవారు.
- రైతులు రాజుకు చెల్లించే భూమి శిస్తును 'భాగ' అనేవారు. ఇది పంటలో 1/6 వంతు.
- గోండుల గ్రామపెద్ద పట్లాను పోలి ఉండేవాడు.
- గ్రామంలో అధిక ధనవంతుడైన వ్యక్తిని గ్రామపెద్దగా నియమించేవారు.
- గ్రామపెద్ద పాలనా, న్యాయ, పోలీస్ విధులు నిర్వహించేవాడు.
- నాణేల ముద్రణ, ఉపయోగం మహాజనపదాల కాలంలోనే ప్రారంభమైంది.

### మొదటి సామ్రాజ్యాలు

- మౌర్య వంశ, మౌర్య రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. గొప్పవాడు అశోకుడు.
- మౌర్యుల పాలనకు ఆధారాలు: అశోకుడి శాసనాలు, అర్థశాస్త్రం, ఇండికా.
- కౌటిల్యుడు సంస్కృత భాషలో రచించిన అర్థశాస్త్రం ఒక పాలనాశాస్త్రం.
- గ్రీకు రాయబారి మెగస్తనీస్ చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో ఇండికా గ్రంథాన్ని గ్రీకుభాషలో రాశాడు.
- మౌర్యుల కాలంలో రాజ్యం నేటి అఫ్గనిస్థాన్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు, తూర్పున బెంగాల్ వరకు విస్తరించింది.
- మౌర్యుల రాజధాని పాటలీపుత్రం.
- పాటలీపుత్రం, దాని చుట్టూ ఉన్న ప్రాంతం చక్రవర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండేది.
- అధికారుల పనితీరును వేగుల ద్వారా రాజులు తెలుసుకునేవారు. దూతల ద్వారా రాజు తన సందేశాలను అధికారులకు పంపేవాడు.
- తక్షశిల, ఉజ్జయిని, సువర్ణగిరి, తోశాలి లాంటి ప్రాదేశిక రాజధానులను రాజకుమారులు పరిపాలించేవారు. వారిని గవర్నర్లు/ కుమారామాత్యులుగా పిలిచేవారు.
- మౌర్యుల కాలంలో సువర్ణగిరి బంగారు గనులకు ఎంతో ప్రసిద్ధి చెందింది.
- తక్షశిలలో విదేశీ వస్తువులు విరివిగా దొరికేవి.
- భారతదేశంలో తొలి శాసనాలు వేయించింది అశోకుడు. అతడి శాసనాలు ఎక్కువగా ప్రాకృత భాషలో, బ్రాహ్మీలిపిలో ఉన్నాయి.
- 'నేను చక్రవర్తి అయిన 8 సంవత్సరాలకు కళింగయుద్ధం (క్రీ.పూ. 261) చేశాను' అని అశోకుడు తన 13 వ శిలాశాసనంలో (దౌళి/ జౌగాడ శాసనం) పేర్కొన్నాడు.
- కళింగ యుద్ధంలో లక్షమందికి పైగా మరణించడంతో అశోకుడు హృదయ పరివర్తన చెంది, యుద్ధాన్ని త్యజించాడు.
- ఉపగుప్తుడి సలహాతో అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు.
- ధమ్మ/ ధర్మ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి ధర్మ మహామాత్రులు అనే ఉద్యోగులను నియమించాడు.
- ధమ్మ ప్రాకృత పదం కాగా ధర్మ అనేది సంస్కృత పదం.
- సిరియా, ఈజిప్ట్, గ్రీస్, శ్రీలంక దేశాల్లో ధర్మాన్ని ప్రచారం చేయడానికి రాయబారులను పంపాడు.
- మనుషులకే కాకుండా జంతువులకు కూడా వైద్య సదుపాయాలు కల్పించిన తొలి భారతీయ చక్రవర్తిగా అశోకుడు పేరొందాడు.
- మౌర్యులకు సామంతులుగా ఉన్న శాతవాహనులు దక్కన్‌లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు.
- శాతవాహనుల రాజధాని ధాన్యకటకం (అమరావతి).
- గౌతమీపుత్ర శాతకర్ణి, వాశిష్ఠీ పుత్ర పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి లాంటి రాజులు గొప్పవారు.
- అమరావతి, భట్టిప్రోలు, వడ్డమానుకొండ లాంటి ప్రాంతాల్లో బౌద్ధ ఆలయాలు, స్తూపాలను నిర్మించారు.
- రోమ్, బెంగాల్‌తో సముద్ర వ్యాపారం చేశారు.
- రోమన్ నాణేలు, రోమ్ శైలి కుండలు వీరి రాజ్య భాగాల్లో లభించాయి.
- పులోమావి పాలనాకాలం నాటి మ్యాకదోని శాసనం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో దొరికింది.
- పులోమావి 8 వ పాలనా సంవత్సరంలో మాక్యదోని శాసనం వేశారు.
- పులోమావి మహాసేనాపతి స్కందనాగుని శాతవాహన ఆహారంలో కుమారదత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామంలో కాంత తెగ నాయకుడు సమ్మ ఒక చెరువును తవ్వించినట్లు మాక్యదోని శాసనం పేర్కొంటోంది.
- వేపుర గ్రామాధిపతి - కుమారదత్త. కాంత తెగ నాయకుడు - సమ్మ
- శాతవాహనులను ఓడించి క్షాంతమూలుడు ఇక్ష్వాక రాజ్యాన్ని స్థాపించాడు.
- ఇక్ష్వాకుల రాజధాని విజయపురి (కృష్ణానది తీరం, నాగార్జున కొండ ప్రాంతం)
- వీరు రాముడి వంశానికి చెందినవారుగా చెప్పుకున్నారు.
- క్షాంతమూలుడు, వీరపురుషదత్తుడు లాంటి రాజులు అశ్వమేధ, రాజసూయ యాగాలు చేశారు.
- నాగార్జున కొండవద్ద అతిపెద్ద ఆరామం, స్తూపం నిర్మించారు. (స్తూపం, చైత్యం, విహారం ఈ మూడూ ఉన్న ప్రాంతాన్ని ఆరామం అంటారు.)

### భారత ఉపఖండంలో కొన్ని ముఖ్యమైన సామ్రాజ్యాలు

**కుషాణులు**

- కుషాణులు రెండువేల సంవత్సరాలకు పూర్వమే చైనా ప్రాంతం నుంచి వలస వచ్చి అఫ్గనిస్థాన్ కేంద్రంగా తమ సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- కుషాణుల్లో గొప్పవాడు కనిష్కుడు.
- కనిష్కుడు క్రీ.శ. 78 లో సింహాసనాన్ని అధిష్టించి, శక యుగాన్ని ప్రారంభించాడు.
- శక యుగాన్నే శాలివాహన శకం లేదా శతాబ్దంగా పేర్కొంటున్నారు.
- భారతదేశం శక క్యాలండర్‌ను అనుసరిస్తోంది. శక యుగం సాధారణ యుగానికి 78 సంవత్సరాల తర్వాత ఉంటుంది.
- భారత్‌లో కుషాణుల కాలంలో ఇరాన్, చైనా, రోమ్ దేశాలతో వ్యాపారం బాగా జరిగేది.

**గుప్తులు**

- గుప్తులు బిహార్‌లోని పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- గుప్త వంశ మూలపురుషుడు శ్రీగుప్తుడు. (క్రీ.శ. 320 లో శ్రీగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించినట్లు చెబుతారు)
- గుప్త రాజ్య స్థాపకుడు మొదటి చంద్రగుప్తుడు.
- గుప్త రాజుల్లో గొప్పవాడు రెండో చంద్రగుప్తుడు. ఇతడి బిరుదు విక్రమార్కుడు.
- రెండో చంద్రగుప్తుడి కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు.
- రెండో చంద్రగుప్తుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులు ఉండేవారు. నవరత్నాల్లో కాళిదాసు గొప్పకవి.
- ముఖ్యమైన గుప్తరాజులు: మొదటి చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, రెండో చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కంధగుప్తుడు.

# మృతుల దిబ్బలో సజీవ సంస్కృతి!

**ఏపీపీఎస్సీ గ్రూప్ - 1 ప్రత్యేకం**

**భారతదేశ చరిత్ర**

గ్రూప్-1 ప్రిలిమ్స్, మెయిన్స్‌లోనూ సింధు నాగరికత గురించి అభ్యర్థులు అధ్యయనం చేయాలి. ఇది ప్రాచీన నాగరికతల్లో ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందింది. ఆధునిక పట్టణ సంస్కృతికి ఆనాడే సింధు ప్రజలు మార్గదర్శనం చేశారు. అందుకే ఆ నాగరికత విశేషాలు, విశిష్ట లక్షణాలు, రాజకీయ, సామాజిక, మత పరిస్థితులపై పరీక్షార్థులు తగిన అవగాహన పెంచుకోవాలి.



మహాస్నానవాటిక

## సింధు నాగరికత

భారతదేశంలో సింధు నాగరికత అతి ప్రాచీనమైంది. ఇది తొలి కాంస్యయుగానికి చెందినది. క్రీ.పూ. 2500 - 1750 కాలంలో ఈ నాగరికత విలసిల్లింది. తొలిసారి 1921 - 22 నాటి తవ్వకాల ద్వారా ప్రపంచానికి పరిచయమైంది. మొహంజొదారో అనే మృతుల దిబ్బలో నేటికీ సజీవంగా నిలిచిన సంస్కృతి ఆధారాలు లభించాయి. ప్రస్తుత మన నాగరికతకు చెందిన అనేక అంశాలు సింధు ప్రజలు అందించినవే. తొలి పట్టణ సంస్కృతికి పునాదులు వేసిన సింధునాగరికత ప్రారంభం నుంచి పతనం వరకు పరీక్షల దృష్ట్యా ముఖ్యం.

### పట్టణాలు - విశేషాలు

సింధు నాగరికతకు సంబంధిౕచిన అవశేషాలు మొదటిసారిగా 1921లో బయల్పడ్డాయి. పురావస్తు శాఖ వాటిని పరిశీలించి 1922లో హరప్పా, మొహంజొదారోల వద్ద తవ్వకాలు జరపగా ఈ నాగరికత విశేషాలు బయటపడ్డాయి. నాటి పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ సర్ జాన్ మార్షల్ కృషి వల్ల సింధు నాగరికత ప్రపంచానికి




రచయిత

బొత్స నాగరాజు

అసిస్టెంట్ ప్రొఫెసర్


తెలిసింది. ఈ నాగరికతకు సంబంధించిన విశేషాలు మొదటిసారిగా హరప్పాలో కనుక్కోవడం వల్ల దీన్ని హరప్పా నాగరికతగా పేర్కొంటారు. నేటి పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో ఉన్న మాంట్‌గోమరి జిల్లాలో గల హరప్పా నగరంలో దయారాం సహానీ నాయకత్వంలో 1922లో తవ్వకాలు చేపట్టారు. సింధు రాష్ట్రంలోని లార్ఖనా జిల్లాలో సింధునది ఒడ్డున గల మొహంజొదారోలో ఆర్.డి. బెనర్జీ, రాజస్థాన్‌లోని కాళీభంగన్‌లో ఎ. ఘోష్, గుజరాత్‌లోని లోథాల్‌లో ఎస్.ఆర్. రావు నాయకత్వంలో తవ్వకాలు జరిపారు. క్రమంగా ఉత్తర భారత దేశంలోని అనేక ప్రాంతాల్లో తవ్వకాలు చేపట్టి సింధు నాగరికత లక్షణాలను గుర్తించారు. గుజరాత్‌లోని లోథాల్‌తోపాటు చాన్హుదారో, ధోలవీర; బెలూచిస్థాన్‌లోని సుత్కార్ జెండార్, పంజాబ్‌లోని రూపార్, హరియాణాలోని బన్వాలీ లాంటి అనేక ప్రాంతాల్లో సింధు నాగరికత లక్షణాలను గుర్తించారు.

### సరిహద్దులు

నిరంతరం జరుగుతున్న తవ్వకాల వల్ల సింధు నాగరికత విశాలమైన ప్రాంతాలకు విస్తరించింది. తూర్పున ఆలంఘీర్‌పూర్ (ఉత్తర్ ప్రదేశ్), పశ్చిమాన సుత్కార్ జెండార్ (బెలూచిస్థాన్), ఉత్తరాన మాండు (జమ్ముకశ్మీర్), దక్షిణాన దయామాబాద్ (మహారాష్ట్ర)లను సింధు నాగరికత సరిహద్దులుగా గుర్తించారు.

### పట్టణాలు - ప్రాధాన్యాలు

అనేక పట్టణాల్లో లభించిన అవశేషాలు, ఆనవాళ్ల ఆధారంగానే సింధు నాగరికత లక్షణాలను అంచనావేశారు. సింధు తవ్వకాల్లో బయటపడిన తొలి నగరం హరప్పా. ఇక్కడ ఆరు చిన్న ధాన్యాగారాలు, రాయితో చేసిన గడ్డం ఉన్న పురుషుడి బొమ్మ, కార్మికుల నివాసగృహాలు, ఎక్కాగా పిలిచే ఎడ్లబండి లాంటి అంశాలు బయల్పడ్డాయి. మృతుల దిబ్బగా పిలిచే మొహంజొదారోలో మహాస్నానవాటిక, అతి పెద్ద ధాన్యాగారం, కంచుతో చేసిన నాట్యగత్తె విగ్రహం, పెద్ద సమావేశ మందిరం లభించాయి. కాళీభంగన్ అంటే కాలిన నల్లని గాజులు అని అర్థం. ఇక్కడ నేలను నాగలితో దున్నిన ఆనవాళ్లు, కాలిన మసిగుడ్డ లభించాయి. గుజరాత్‌లోని చాన్హుదారోలో సిరాసీసాను గుర్తించారు. కోటలేని ఏకైక సింధు పట్టణం చాన్హుదారో (గమనిక: సింధు నాగరికత అన్ని పట్టణాల్లోనూ కోటలు నిర్మించారు). రంగపూర్, లోథాల్ పట్టణాల్లో వరి పంట ఆనవాళ్లు లభించాయి. లోథాల్, చాన్హుదారో పట్టణాల్లో పూసల పరిశ్రమ అభివృద్ధి చెందింది. గుర్రపు ఎముకల ఆనవాళ్లను సుర్కటోడా (గుజరాత్)లో గుర్తించారు. సింధు నాగరికతకు చెందిన ఎక్కువ పట్టణాలు, స్థావరాలు గుజరాత్‌లోనే బయల్పడ్డాయి.

### విశిష్ట లక్షణాలు

సింధు నాగరికత విశిష్ట లక్షణం నగర నిర్మాణం. కాబట్టి ఇది పట్టణ నాగరికతగా పేరొందింది. సింధు ప్రజలు తమ పట్టణాలు, ఇళ్లను దీర్ఘచతురస్రాకారం (గ్రిడ్ పద్ధతి)లో కాల్చిన ఇటుకలతో నిర్మించారు. ప్రపంచంలో తొలిసారిగా కాల్చిన ఇటుకలను ఉపయోగించినవారు సింధు ప్రజలే. నాటి సమకాలీన నాగరికతలైన మెసపటోమియా, ఈజిప్టు నాగరికతల్లో ఇలాంటి ప్రత్యేకత కనిపించలేదు. సింధు ప్రజలు తమ ఇళ్లను అన్ని సౌకర్యాలతో నిర్మించుకున్నారు. ప్రతి ఇల్లు రెండు మూడు అంతస్థులతో బావి, స్నానపుగదులు, మురుగునీటి పారుదల వసతులను కలిగి ఉండేది. ప్రధాన వీధులు ఉత్తర, దక్షిణ దిక్కుల్లో; ఉప వీధులు తూర్పు, పడమర దిక్కుల్లో నిర్మించారు. పట్టణాల్లో తూర్పున ఎత్తయిన ప్రాంతాల్లో కోటలు, దుర్గాలు; పల్లపు ప్రాంతాల్లో సామాన్యుల ఇళ్లను నిర్మించారు. నాటి నాగరికతలో అత్యంత సాంకేతికపరమైన అంశం మురుగునీటి పారుదల వ్యవస్థ (డ్రైనేజీ సిస్టం). ఇళ్లలో వినియోగించిన నీటిని రహదారి పక్కన మురుగుకాలువల్లోకి చేరేలా ఏర్పాట్లు చేశారు. స్నానపుగదులు, బావి చుట్టూ ఉండే కాలువల నిర్మాణానికి 'L' ఆకారంలో ఉండే ఇటుకలు ఉపయోగించారు. ఎక్కువ అంతస్థులున్న గృహాల్లో పొడవైన నిలువు మురుగునీటి గొట్టాలను ఏర్పాటుచేశారు. మొహంజొదారోలో బయల్పడిన అతి పెద్ద స్నానవాటిక వీరి ఇంజినీరింగ్ నైపుణ్యానికి గొప్ప నిదర్శనం. 11.8 మీ.× 7 మీ. కొలతలతో ఉండే ఈ స్నానవాటికలో మెట్ల వరుసలను ఉత్తర దక్షిణ దిక్కుల్లో నిర్మించారు. దీనిలో వేడినీటి సౌకర్యం ఉండేది. వాడిన నీటిని తొలగించే ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. లోతట్టు పట్టణాన్ని, రాజప్రాసాదాన్ని చుట్టుకుని పెద్దగోడ ఉన్న ఆనవాళ్లు కాళీభంగన్‌లో లభించాయి. సింధు ప్రజల ప్రధాన ఓడరేవుగా పేరొందిన లోథాల్ (గుజరాత్)లో విశాలమైన నౌకా నిర్మాణ కేంద్రం బయల్పడింది. ఈ ఓడరేవులో చక్రాల సాయంతో కదిలే తలుపులను ఏర్పాటుచేశారు. సింధు నాగరికతలోని గృహాల వాకిళ్లు ప్రధాన రహదారి (ప్రధాన వీధి) వైపు కాకుండా ఉపవీధివైపు, కోటల ముఖద్వారం పశ్చిమ దిక్కు వైపునకు ఉండేవి.



రాజపురోహితుడు



అమ్మతల్లి



పశుపతి

## రాజకీయ, సాంఘిక, మత పరిస్థితులు

### పాలకులు లేరు

సింధు నాగరికత కాలం నాటి రాజకీయ పరిస్థితులు, పాలన గురించి సరైన ఆధారాలు లభించలేదు. కోటలు, దుర్గాలు బయల్పడినప్పటికీ అవి ఎవరి అధీనంలో ఉండేవనే విషయం తెలియలేదు. మతాధిపతి (పూజారి) లేదా గృహాధిపతి రాజకీయ అధికారాలను కలిగి ఉండేవారని, వివిధ ప్రాంతాలకు వేర్వేరు వ్యక్తులను అధికారులుగా నియమించేవారని చరిత్రకారులు భావిస్తున్నారు. హరప్పా సమాజంలో పాలకులు లేరని అందరూ సమాన హోదా అనుభవించేవారని ఆధునిక చరిత్రకారులు తెలియజేశారు.

### కుటుంబానికి తల్లి అధిపతి

సింధు నాగరికత సాంఘిక పరిస్థితులను పరిశీలిస్తే మాతృస్వామిక కుటుంబ వ్యవస్థ అమల్లో ఉండేది. కుటుంబానికి తల్లి అధిపతి. సింధు ప్రజల్లో ప్రధానంగా ప్రొటో ఆస్ట్రలాయిడ్స్, మెడిటరేనియన్స్, మంగోలాయిడ్స్, ఆల్పైన్స్ అనే నాలుగు జాతులు ఉండేవి. సింధు ప్రజల సాంఘిక, మత, సాంస్కృతిక పరిస్థితులు ద్రవిడులను పోలి ఉండటం వల్ల వారిని సింధు నాగరికత నిర్మాతలుగా పేర్కొన్నారు. నాటి సమాజంలో పూజారి వర్గం, వృత్తి పనివారు, వ్యవసాయదారులు లాంటి అనేక వర్గాలు, వృత్తులు ఉన్నాయి. సాంఘిక దురాచారాలకు సంబంధించిన ఆధారాలు లభించలేదు. కుండల తయారీ, టెర్రాకోట బొమ్మలు నిర్మాణం, ముద్రికలు, తాయెత్తుల తయారీ లాంటివి వారి వృత్తి నైపుణ్యానికి నిదర్శనం. సింధు ప్రజలు పాత్రలపై (కుండలపై) వృత్తాలు, చెట్ల బొమ్మలను అధికంగా ముద్రించేవారు. కుండలు ఎక్కువగా ఎరుపు రంగులో ఉండేవి. బంకమన్ను, స్టియటైట్ రాయి, దంతంతో చేసిన ముద్రికలు; టెర్రాకోట బొమ్మల్లో అధికంగా స్త్రీల బొమ్మలు, మూపురం గల ఎద్దు బొమ్మలు లభించాయి. ఆ కాలంలో స్త్రీలు లిప్‌స్టిక్ కూడా వాడినట్లు ఆర్.సి. మజుందార్ లాంటి చరిత్రకారులు పేర్కొన్నారు.

### ప్రకృతి శక్తులు ప్రధానం

సింధు ప్రజలు అవలంబించిన మత విధానాల్లో అమ్మతల్లిని ప్రధాన దైవంగా; పశుపతిని పురుష దైవంగా భావించేవారు. ప్రకృతి శక్తులను పూజించేవారు. స్త్రీ దేవతలకు అధిక ప్రాధాన్యం ఉండేది. మూపురం ఉన్న ఎద్దు (జంతువు), పావురం (పక్షి), రావి చెట్టును పూజించేవారు. ఏనుగు, ఖడ్గమృగం, పులి, దున్నపోతు, జింక లాంటి జంతువులు చుట్టూ ఉన్న పశుపతి ముద్రిక లభించింది. నాటి పశుపతియే నేటి శివుడు అని సర్ జాన్ మార్షల్ పేర్కొన్నాడు. ప్రజలు యోని, లింగ పూజ చేసేవారని తెలిపాడు. అగ్నిని పూజించిన ఆనవాళ్లు కాళీభంగన్, లోథాల్‌లో లభించాయి. సింధు ప్రజలు చనిపోయిన వారిని ఖననం (పూడ్చిపెట్టడం), దహనం చేసేవారు. వారు ఆచరించిన మత విశ్వాసాలనే నేటికీ మనం అనుసరిస్తున్నాం. మృతదేహాల తల ఉత్తరం వైపునకు, కాళ్లు దక్షిణం వైపునకు ఉంచి పూడ్చిపెట్టేవారు. మృతదేహాలతోపాటు గాజులు, పూసలు, రాగి అద్దాలు ఉంచేవారు. దీన్ని బట్టి వారికి మరణానంతర జీవితంపై విశ్వాసం ఉందని తెలుస్తోంది.

## మాదిరి ప్రశ్నలు

**1.** హరప్పా, మొహంజొదారోలు ప్రస్తుతం ఏ దేశంలో ఉన్నాయి?
1) భారతదేశం 2) పాకిస్థాన్
3) అఫ్గానిస్థాన్ 4) బెలూచిస్థాన్

**2.** 1922లో మొహంజొదారో వద్ద తవ్వకాలను ఎవరి నాయకత్వంలో చేపట్టారు?
1) సర్‌జాన్ మార్షల్ 2) దయారాం సహాని
3) ఎ. ఘోష్ 4) ఆర్.డి. బెనర్జీ

**3.** మొహంజొదారో అంటే?
1) కాలిన గాజులు 2) సారవంతమైన నేల
3) భూమిపై స్వర్గం 4) మృతుల దిబ్బ

**4.** రాయితో చేసిన గడ్డం ఉన్న పురుషుడి బొమ్మ లభించిన ప్రాంతం
1) హరప్పా 2) మొహంజొదారో
3) కాళీభంగన్ 4) సుర్కటోడా

**5.** సింధు ప్రజల ప్రధాన దైవం
1) పశుపతి 2) అమ్మతల్లి
3) అగ్ని 4) ఇంద్రుడు

**6.** సింధు ప్రజల లిపి?
1) సర్పలేఖనం 2) ఖరోష్ఠి
3) బ్రాహ్మీ 4) పిక్టోగ్రాఫిక్

సమాధానాలు: 1-2, 2-4, 3-4, 4-1, 5-2, 6-4

# ధర్మం శరణం గచ్ఛామి!





**కోరికలను జయించి.. దుఃఖాన్ని దాటి.. మోక్షాన్ని చేరుకోమని బోధించిన బౌద్ధం ప్రపంచంలోని గొప్ప మతాల్లో ఒకటి. భారతదేశంలో విప్లవాత్మకంగా పుట్టి విదేశాలకు విస్తరించింది. సామాన్య జనానికి చేరువై సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. చరిత్ర అధ్యయనంలో భాగంగా అభ్యర్థులు ఈ మత విశేషాలను సమగ్రంగా తెలుసుకోవాలి.**

## ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

### భారతదేశ చరిత్ర

## బౌద్ధమతం

క్రీ.పూ.6వ శతాబ్దంలో భారతదేశంలో ఆవిర్భవించిన మతాల్లో ప్రధానమైంది బౌద్ధమతం. దీన్ని గౌతమ బుద్ధుడు స్థాపించాడు. భారతదేశ సాహిత్యం, వాస్తు, కళా రంగాలకు బౌద్ధమతం ఎనలేని సేవలను అందించింది. ఈ మతం క్రమంగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది.

### గౌతమ బుద్ధుడు

గౌతమ బుద్ధుడి అసలు పేరు సిద్ధార్థుడు. ఇతడు కపిలవస్తు రాజ్యానికి చెందిన శాక్య వంశీయుడు. తండ్రి శుద్ధోధనుడు, తల్లి మాయాదేవి (మహామాయ). సిద్ధార్థుడు క్రీ.పూ. 563లో ప్రస్తుత నేపాల్‌లోని లుంబినీ వనంలో జన్మించాడు. తల్లి మరణంతో సవతి తల్లి ప్రజాపతి గౌతమి వద్ద పెరిగాడు. చిన్నతనంలోనే ఆధ్యాత్మిక చింతన అలవర్చుకున్నాడు. 19వ ఏట యశోధరను వివాహం చేసుకున్నాడు. వీరి కుమారుడు రాహులుడు. సిద్ధార్థుడు ఒకరోజు కపిలవస్తు నగరంలో పర్యటిస్తుండగా వృద్ధుడు, వ్యాధిగ్రస్తుడు, మృతదేహం, సన్యాసుడిని చూశాడు. ఈ నాలుగు దృశ్యాలు అతడి ఆలోచనలో మార్పు తీసుకువచ్చాయి. మొదటి మూడు దృశ్యాల వల్ల జీవితం దుఃఖమయమని గ్రహించాడు. సన్యాసి తనకు తెలిసిన జ్ఞానాన్ని అందరికీ పంచుతూ ఎంతో సంతోషంగా ఉండటాన్ని గమనించాడు. 'దుఃఖం లేని జీవితాన్ని సాధించడం ఎలా?' అని తెలుసుకోవడానికి 29వ ఏట ఇంటి నుంచి వెళ్లిపోయాడు. సత్యాన్ని అన్వేషిస్తూ ఇల్లు వదిలి వెళ్లిన వారిని పరివ్రాజకుడు అంటారు.




రచయిత

బొత్స నాగరాజు

విషయ నిపుణులు


**మహాభినిష్క్రమణం:** సిద్ధార్థుడు తన 29వ ఏట ఇంటి నుంచి వెళ్లిపోవడాన్ని మహాభినిష్క్రమణం అంటారు. రథసారథి చెన్నడు సాయంతో, అడవికి వెళ్లి తన రాజదుస్తులు, ఆభరణాలను తండ్రికి పంపించాడు. సిద్ధార్థుడి గుర్రం కంఠక ఆ దృశ్యాన్ని చూసి మరణించింది. అనంతరం ఇతడు వివిధ ప్రాంతాలకు వెళ్లి అనేక మంది గురువుల వద్ద శిష్యరికం చేశాడు. ఈయన గురువుల్లో ప్రధానమైనవారు అలారక, ఉద్దరక. 35వ ఏట ప్రస్తుత బిహార్‌లోని గయ ప్రాంతంలో ఒక రావిచెట్టు కింద 40 రోజుల ధ్యానం తర్వాత జ్ఞానాన్ని పొందాడు.

**సంబోధి:** బుద్ధుడు గయలో రావిచెట్టు కింద 40 రోజుల తపస్సు అనంతరం జ్ఞానాన్ని పొందడాన్నే 'సంబోధి' అంటారు. ఈయన తపస్సుకు భంగం కలిగించడానికి మార అనే దుష్టశక్తి ప్రయత్నించినట్లు, ఆ సమయంలో భూదేవి దాన్ని అంతమొందించినట్లు బౌద్ధసాహిత్యం పేర్కొంది. బౌద్ధమతంలో దీన్నే భూస్పర్శ ముద్రగా పేర్కొంటారు. సంబోధి చెందిన అనంతరం సిద్ధార్థుడిని బుద్ధుడిగా, గయను బుద్ధగయగా, రావిచెట్టును బోధివృక్షంగా పిలుస్తున్నారు.

**ధర్మచక్ర పరివర్తన:** గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన అనంతరం ప్రస్తుత ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న జింకలతోటలో తన పూర్వ సహచరులైన అయిదుగురికి తొలి ఉపదేశాన్ని ఇచ్చాడు. దీన్నే ధర్మచక్ర పరివర్తన అంటారు. అందుకే అశోకుడు వారణాసి సమీపంలోని సారనాథ్‌లో స్తంభశాసనం, స్తూపాన్ని వేయించాడు. ఈ సారనాథ్ రాతిస్తంభ శాసనం నుంచే మన జాతీయ ముద్ర (సింహతలాటం)ను తీసుకున్నారు.

### అష్టాంగమార్గం

దుఃఖనివారణకు, మోక్షసాధనకు బుద్ధుడు చెప్పిన ఎనిమిది సూత్రాలను అష్టాంగమార్గం అంటారు. దుఃఖం, కోరికలు నశించాలంటే వీటిని పాటించాలి.

**సూత్రాలు..**

1) సరైన దృష్టి 2) సరైన లక్ష్యం 3) సరైన వాక్కు 4) సరైన జీవనం 5) సరైన క్రియ 6) సరైన ఆలోచన 7) సరైన శ్రమ 8) సరైన ధ్యానం

### బోధనలు

బుద్ధుడి బోధనలు లేదా బౌద్ధమత సిద్ధాంతాలను ఆర్యసత్యాలు అంటారు. గౌతమబుద్ధుడు నాలుగు ప్రధాన సిద్ధాంతాలను ప్రబోధించాడు.

1) ఈ ప్రపంచం మొత్తం దుఃఖమయం (దుఃఖ)
2) దుఃఖానికి కారణం కోరికలు (సముదయ)
3) దుఃఖం పోవాలంటే కోరికలు నశించాలి (నిరోధ)
4) కోరికలు నశించడానికి అష్టాంగ మార్గాన్ని అనుసరించాలి (మార్గ)

వేదాలు ప్రామాణికం కాదని, యజ్ఞయాగాల వల్ల మోక్షం రాదని, కులమత బేధాలు పాటించరాదని, జీవహింస చేయకూడదని, అసత్యం మాట్లాడవద్దని, అవినీతికి పాల్పడరాదని, ఇతరుల ఆస్తిని స్వాధీనం చేసుకోకూడదని బుద్ధుడు బోధించాడు. కాశీ, మగధ, కపిలవస్తు, వైశాలి లాంటి రాజ్యాలను సందర్శిస్తూ తన ధర్మాన్ని ప్రచారం చేసి, అనుచరులను బౌద్ధ సంఘంగా ఏర్పరిచాడు. క్రీ.పూ. 483 లో 80వ ఏట ప్రస్తుత ఉత్తర్ ప్రదేశ్‌లోని కుశినగరంలో మహాపరి నిర్యాణం చెందాడు.

**త్రిరత్నాలు:** జైనమతంలో ప్రస్తావించినట్లు బౌద్ధమతంలో కూడా త్రిరత్నాల గురించి ప్రస్తావించారు. బుద్ధుడు, ధర్మం, సంఘం అనేవి బౌద్ధ త్రిరత్నాలు. వీటినే బౌద్ధ సంప్రదాయంలో.....

1) బుద్ధం శరణం గచ్ఛామి
2) ధర్మం శరణం గచ్ఛామి
3) సంఘం శరణం గచ్ఛామి అని పేర్కొంటారు.

ప్రతి బౌద్ధ మతస్థుడు వీటిని తప్పనిసరిగా ఆచరించాలి.

**మధ్యేమార్గం:** బౌద్ధమతం మోక్షసాధనకు చూపిన మార్గాన్ని మధ్యేమార్గం అంటారు. జైనమతం మోక్షసాధనకు అహింసతో కూడిన సల్లేఖన వ్రతాన్ని సూచించగా, బుద్ధుడు అష్టాంగమార్గాన్ని తెలియజేశాడు. బౌద్ధమతాన్నే ప్రతీయ - సముత్పాదన సిద్ధాంతంగా పేర్కొంటారు.

**సాహిత్యం:**
బౌద్ధమత గ్రంథాలను త్రిపీటకాలు అంటారు. అవి వినయ పీటకం, సుత్త పీటకం, అభిదమ్మ పీటకం. వీటిని ప్రాకృత భాషలో రచించారు. హీనయానులు ప్రాకృత భాషను ఉపయోగించగా, మహాయానులు సంస్కృతానికి ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా ఆచార్య నాగార్జునుడు సంస్కృతంలో సుహృల్లేఖ, రత్నావళి రాజపరికథ, ఆరోగ్య మంజరి, రససిద్ధాంతం లాంటి గ్రంథాలను రచించాడు. వీటితో పాటు సింహళ గ్రంథాలైన మహావంశ, దీపవంశ విలువైన సాహిత్యంగా పేరొందాయి.

### శాఖలు

బౌద్ధమతం కాలానుగుణంగా కొన్ని శాఖలుగా చీలిపోయింది. ముఖ్యంగా రెండో బౌద్ధ సంగీతిలో సంప్రదాయవాదులు థేరవాదులుగా, సంప్రదాయేతరవాదులు మహాసాంఘికులుగా చీలిపోయారు. నాలుగో బౌద్ధ సంగీతిలో తిరిగి బౌద్ధం హీనయాన, మహాయాన శాఖలుగా చీలిపోయింది. హీనయానులు బుద్ధుడిని సాధారణ మానవుడిగా భావించగా, మహాయానులు దేవుడిగా విశ్వసించి పూజించారు.

## బుద్ధుడి జీవితంలో ముఖ్యమైన వారు

| | |
|---|---|
| తండ్రి | శుద్ధోధనుడు |
| తల్లి | మహామాయ |
| భార్య | యశోధర |
| పుత్రుడు | రాహులుడు |
| బౌద్ధమతంలో చేరిన వేశ్య | ఆమ్రపాలి |
| బౌద్ధమతంలో చేరిన దొంగ | అంగుళీమాలుడు |
| బుద్ధుడికి గంజిఇచ్చిన బాలిక (తపస్సుకు ముందు) | సుజాత |
| గురువులు | అలారక లామా, ఉద్దారక |
| ప్రియశిష్యుడు | ఆనందుడు |
| బౌద్ధ సంఘంలో చేరిన తొలి మహిళ | ప్రజాపతి గౌతమి (తొలి బౌద్ధ సన్యాసిని) |

## పంచకల్యాణాలు

బుద్ధుడి జీవితంలో చోటుచేసుకున్న అయిదు ప్రధాన సంఘటనలను బౌద్ధసాహిత్యంలో పంచకల్యాణాలుగా పేర్కొంటారు.

| సంఘటనలు | గుర్తు |
|---|---|
| బుద్ధుడి జననం | తామరపువ్వు |
| మహాభినిష్క్రమణం | గుర్రం |
| సంబోధి | బోధివృక్షం |
| ధర్మచక్ర పరివర్తన | చక్రం |
| మహాపరి నిర్యాణం | స్తూపం |

## బౌద్ధ సంగీతులు



బుద్ధుడి మరణానంతరం బౌద్ధమత అభివృద్ధికి జరిగిన సమావేశాలనే బౌద్ధ సంగీతులుగా పేర్కొన్నారు. మొత్తం నాలుగు బౌద్ధసంగీతులు జరిగాయి.

**మొదటి సంగీతి:** ఇది క్రీ.పూ. 483లో రాజగృహంలో అజాతశత్రువు కాలంలో జరిగింది. మొదటి బౌద్ధ సంగీతికి మహాకశ్యపుడు అధ్యక్షత వహించాడు. ఈ సమావేశంలోనే మొదటి రెండు పీటకాలను (వినయ, సుత్త) సంకలనం చేశారు.

**రెండో సంగీతి:** ఇది క్రీ.పూ. 383లో వైశాలి నగరంలో కాలాశోకుడి కాలంలో జరిగింది. దీనికి అధ్యక్షుడు సబకామి.

**మూడో సంగీతి:** ఇది క్రీ.పూ. 250లో పాటలీపుత్రంలో అశోకుడి కాలంలో జరిగింది. ఈ సమావేశానికి మొగలిపుతతిస్స అధ్యక్షత వహించాడు. ఈ సంగీతిలోనే అభిదమ్మ పీటకాన్ని సంకలనం చేశారు.

**నాలుగో సంగీతి:** ఇది క్రీ.శ. 100లో కశ్మీర్ (కుందన వనం)లో కనిష్కుడి కాలంలో జరిగింది. దీనికి వసుమిత్రుడు అధ్యక్షుడు, అశ్వఘోషుడు ఉపాధ్యక్షుడు.

## సాహిత్యం, వాస్తుకళారంగం

భారతదేశానికి బౌద్ధమతం సాహిత్యం, వాస్తు, కళారంగాల్లో ఎనలేని సేవలను అందించింది. ప్రపంచ వ్యాప్తంగానూ ప్రాచుర్యం పొందింది. అశోకుడు, కనిష్కుడు లాంటి పాలకుల వల్ల బౌద్ధమతం శ్రీలంక, బర్మా, జపాన్, చైనా, టిబెట్ దేశాలకు వ్యాపించింది. భారత వాస్తుకళకు పేరొందిన సాంచి, సారనాథ్, బార్హూత్, అమరావతి, నాగార్జునకొండ ప్రాంతాల్లో స్తూపాలను నిర్మించారు. స్తూప, చైత్య, విహారాలు దేశమంతా విస్తరించాయి. బౌద్ధ ఆరామాలైన నలంద, నాగార్జునకొండ,



వల్లభి ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలుగా పేరొందాయి. ముఖ్యంగా బౌద్ధమత ప్రేరణతో గాంధార, అమరావతి శిల్పకళలు అభివృద్ధి చెందాయి. ప్రాకృత, సంస్కృత భాషలతో పాటు ప్రాంతీయ భాషల్లో కూడా బౌద్ధ సాహిత్యం వెలువడింది. నాసిక్, కార్లే, కన్హేరి, అజంతా గుహాలయాల్లో చిత్రలేఖనాలు అభివృద్ధి చెందాయి. బౌద్ధ విహారాలు ఎక్కువగా ఉన్నందున బిహార్‌ను విహార దేశంగా పిలిచేవారు.

# భారత్‌ను పాలించిన ఏకైక ముస్లిం మహిళ ఎవరు?



రచయిత:
బొత్స నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

## ఢిల్లీ సుల్తానులు

- డిల్లీ సుల్తానుల పరిపాలనా కాలం 1206-1526
- డిల్లీ సుల్తానత్‌ను పాలించిన వంశాలు - 5
  అవి (వరుసగా): బానిస వంశం
  ఖిల్జీ వంశం
  తుగ్లక్ వంశం
  సయ్యద్ వంశం
  లోడీ వంశం
- బానిస వంశ స్థాపకుడు, డిల్లీ సుల్తానత్ రాజ్య స్థాపకుడు - కుతుబుద్దీన్ ఐబక్ (1206-10)
- కుతుబుద్దీన్ ఐబక్ బిరుదు - లాక్ భక్ష్
- బానిస వంశానికి ఉన్న మరొక పేరు - మామ్లూక్ వంశం
- డిల్లీ ఆక్రమణకు గుర్తుగా కుతుబుద్దీన్ ఐబక్ ప్రారంభించిన కట్టడం - కువ్వత్ ఉల్ ఇస్లాం
- భారతదేశంలో ఇస్లాం రాజ్యస్థాపనకు గుర్తుగా కుతుబుద్దీన్ ఐబక్ ప్రారంభించిన కట్టడం - కుతుబ్‌మీనార్ (1199)
- కుతుబుద్దీన్ ఐబక్ అజ్మీర్‌లో నిర్మించిన మసీదు - అర్హి దిన్-కా-జోంప్రా
- బెంగాల్‌లో తిరుగుబాటు చేసిన అలీమర్దాన్‌ను ఓడించిన ఐబక్ మహ్మద్‌షేరాన్‌ను పాలకుడిగా నియమించాడు
- ఐబక్ మామ పేరు - తాజుద్దీన్ ఎల్‌డజ్
- ఐబక్ బావ పేరు - నాసిరుద్దీన్ కుబాబా
- లాహోర్‌లో చౌగాన్/ పోలో ఆడుతూ గుర్రంపై నుంచి పడి మరణించిన సుల్తాన్ - కుతుబుద్దీన్ ఐబక్.
- ఐబక్ అనంతరం పాలకుడైన అతడి కుమారుడు - ఆరామ్‌షా.
- ఆరామ్‌షాను పదవి నుంచి తొలగించి పాలనకు వచ్చింది - ఇల్‌టుట్‌మిష్ (1211-36)
- ఖలీఫాతో డిల్లీ సుల్తాన్‌గా గుర్తింపు, అనుమతి పత్రం పొందిన తొలి వ్యక్తి - ఇల్‌టుట్‌మిష్ (1229)
- డిల్లీ సుల్తానుల కాలం నాటి సైనిక విధానం - ఇక్తా పద్ధతి (ఇక్తా అధిపతి - ముక్తీ). దీన్ని ప్రవేశపెట్టిన పాలకుడు - ఇల్‌టుట్‌మిష్
- కుతుబ్‌మీనార్ నిర్మాణాన్ని పూర్తి చేసింది - ఇల్‌టుట్‌మిష్
- 1214 నాటి తరైన్ యుద్ధంలో ఇల్‌టుట్‌మిష్ చేతిలో ఓడిపోయిన పాలకుడు - తాజుద్దీన్ ఎల్‌డజ్
- ఇల్‌టుట్‌మిష్ ప్రవేశపెట్టిన వెండి నాణెం టంకా, రాగి నాణెం - జటాల్
- 40 మంది తురుష్క సర్దారుల కూటమి చిహల్‌గనీ ఇల్‌టుట్‌మిష్ కాలంలో ఏర్పడింది
- 1217లో ఇల్‌టుట్‌మిష్ చేతిలో ఓడిపోయిన ముల్తాన్ గవర్నర్ - నాసిరుద్దీన్ కుబాబా
- రాజధానిని లాహోర్ నుంచి డిల్లీకి మార్చింది - ఇల్‌టుట్‌మిష్
- ఇల్‌టుట్‌మిష్ అసలు పేరు- షంషుద్దీన్ ఇల్‌టుట్‌మిష్
- కుతుబుద్దీన్ ఐబక్ ఇల్‌టుట్‌మిష్‌ను మొదట బదక్షాన్ ప్రాంతానికి గవర్నర్‌గా నియమించాడు
- ఐబక్ మరణించే సమయానికి ఇల్‌టుట్‌మిష్ బరద్వాన్ గవర్నర్‌గా ఉన్నాడు
- డిల్లీలో నిజమైన తురుష్క (టర్కీ) పాలనను పటిష్టం చేసిన వ్యక్తిగా పేరొందింది - ఇల్‌టుట్‌మిష్
- ఉజ్జయినిలోని మహంకాళి దేవాలయాన్ని ధ్వంసం చేసిన సుల్తాన్ - ఇల్‌టుట్‌మిష్
- 1236లో బనియన్ రాజపుత్రులతో యుద్ధం చేస్తూ మరణించింది ఇల్‌టుట్‌మిష్.
- ఇల్‌టుట్‌మిష్ అనంతరం పాలనకు వచ్చిన అతడి కుమార్తె - సుల్తానా రజియా
- రజియా సుల్తానా పదవీకాలం: 1236-40
- భారతదేశాన్ని పరిపాలించిన ఏకైక ముస్లిం మహిళ - సుల్తానా రజియా
- పరదా పద్ధతిని కాదని పరదాను తొలగించి ఏనుగుపై ఊరేగింది - రజియా సుల్తానా
- రజియా సుల్తానా తన అశ్వదళాధిపతిగా (అమీర్-ఇ-అబూఖత్) మాలిక్ జమాలుద్దీన్ యాకూత్‌ను (అబిసీనియా దేశస్థుడు) నియమించింది
- లాహోర్ తిరుగుబాటును అణచింది - రజియా సుల్తానా
- రజియా సుల్తానా వజీర్ - నిజామ్ ఉల్‌ముల్క్ జునైడీ
- రజియాను వివాహం చేసుకున్న భటిండా పాలకుడు - అల్‌తునియా
- రజియా, అల్‌తునియా 1240లో హత్యకు గురైన ప్రదేశం - ఖైతాల్
- రజియా అనంతరం సుల్తాన్ అయిన ఆమె సోదరుడు - బహరాంషా
- బాల్బన్ బహరాంషాను తొలగించి నాసిరుద్దీన్ మహ్మద్‌ను సుల్తాన్‌గా నియమించాడు -
- తబాకాత్-ఇ-నాసిరి గ్రంథాన్ని రాసింది - మిన్హజుద్దీన్ షిరాజ్
- నాసిరుద్దీన్ అనంతరం సుల్తాన్ అయింది - బాల్బన్ (1266-87)
- బాల్బన్ అసలు పేరు - బహవుద్దీన్ (ఉలూగ్‌ఖాన్)
- బానిస వంశంలో గొప్పపాలకుడు - బాల్బన్
- బాల్బన్ ఇల్బారీతెగ చెందినవాడు
- బానిసగా, నీరు మోసేవాడిగా, కట్టెలు కొట్టే పనివాడిగా, సైనికుడిగా, సేనానిగా, ప్రధానిగా చివరికి సుల్తాన్‌గా బహుముఖ పాత్రలు పోషించిన వ్యక్తి - బాల్బన్
- అడవులను నరికించి, వ్యవసాయ భూములుగా మార్చిన తొలి డిల్లీ సుల్తాన్ - బాల్బన్
- బాల్బన్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన బెంగాల్ గవర్నర్ - తుగ్రిల్‌ఖాన్
- తుగ్రిల్‌ఖాన్ తిరుగుబాటును అణచి బెంగాల్‌కు నూతన పాలకుడిగా బుగ్రాఖాన్‌ను నియమించాడు
- ఇస్లాం సిద్ధాంతమైన 'సర్వ సమానత్వం' నుంచి వైదొలగిన తొలి డిల్లీ సుల్తాన్ - బాల్బన్
- 'జిల్లీ ఇల్లాహే' (చక్రవర్తి భగవంతుని నీడ) అనే సిద్ధాంతాన్ని ప్రకటించిన డిల్లీ సుల్తాన్ - బాల్బన్ (నియాబత్-ఇ-ఖుదాయ్=సుల్తాన్ దేవుని ప్రతినిధి)
- సామాన్య ప్రజలతో మాట్లాడటానికి ఇష్టపడని సుల్తాన్ - బాల్బన్
- బాల్బన్ ప్రజలతో సంభాషించడానికి నియమించిన అధికారులు - చాంబర్లీన్లు
- బాల్బన్ ప్రవేశపెట్టిన పర్షియన్ రాజరిక పద్ధతులు - పైబోస్, సిజ్దా
- సిజ్దా అంటే - సాష్టాంగ నమస్కారం చేయడం
- పైబోస్/ జమ్నిబోస్ అంటే /సుల్తాన్ పాదాలనుగానీ, సింహాసనాన్నిగానీ ముద్దుపెట్టుకోవడం.
- నౌరోజ్ పండుగను భారతదేశానికి పరిచయం చేసింది - బాల్బన్
- నాణేలపై ఖలీఫా పేరును ముద్రించిన సుల్తాన్ - బాల్బన్
- సైనికులకు వృద్ధాప్య పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టింది- బాల్బన్
- 40 మంది తురుష్క సర్దారుల కూటమి 'చిహల్‌గనీ'ని నిర్మూలించింది - బాల్బన్
- బాల్బన్ ఏర్పాటు చేసిన గూఢచారి శాఖ- దివాన్ ఇ బరీద్
- మియోలు/ మేవాటీలు అనే దొంగలను నిర్మూలించిన సుల్తాన్- బాల్బన్
- బాల్బన్ ప్రవేశపెట్టిన సైనిక/ యుద్ధశాఖ - దివాన్ ఇ అర్జ్
- బాల్బన్ తన ఆస్థానంలో పోషించిన ప్రముఖ పారశీక కవి - అమీర్ ఖుస్రూ
- అమీర్ ఖుస్రూ బిరుదు - భారతదేశపు చిలుక (ఇండియన్ ప్యారెట్)
- సితార్, ఖయి, తబలా లాంటి వాద్య పరికరాలు రూపొందించింది - అమీర్ ఖుస్రూ
- బాల్బన్ కాలంలో దివాన్-ఇ, అర్జ్ శాఖకు మంత్రిగా పని చేసింది - ఇమ్మాద్ ఉల్‌ముల్క్.
- బాల్బన్ కాలంలో ఆదరించిన కవులు - అమీర్ ఖుస్రూ, అమీర్ హసన్
- బాల్బన్ తన ఆస్థానానికి ఆహ్వానించిన త్రిమతాచార్యుడు - మధ్వాచార్యులు
- చివరి బానిస వంశ సుల్తాన్ - కైకూబాద్

## ఖిల్జీ వంశం (1290 - 1320)

- 1290లో చివరి బానిస వంశ పాలకుడు కైకూబాద్‌ను హత్య చేసి, ఖిల్జీ వంశపాలనను ప్రారంభించింది - జలాలుద్దీన్ ఖిల్జీ
- 1290లో జలాలుద్దీన్ ఖిల్జీ పట్టాభిషేకం జరిగిన ప్రాంతం - నౌషహోర్/ కైలుఘరీ/ కిలోకారి
- 1291లో మాలిక్ చజ్జూ (కారా) తిరుగుబాటును అణిచింది - జలాలుద్దీన్ ఖిల్జీ
- సిద్ధిమౌలా అనే మతగురువును ఏనుగులతో తొక్కించి, చంపించిన సుల్తాన్ - జలాలుద్దీన్ ఖిల్జీ
- జలాలుద్దీన్ ఖిల్జీ కాలంలో ఓడిపోయిన మంగోలులు ఉలూగ్‌ఖాన్ నాయకత్వంలో నయాముస్లింలు అనే పేరుతో భారతదేశంలో స్థిరపడ్డారు.
- ధగ్గులు అనే దోపిడీ దొంగలను నిర్మూలించిన సుల్తాన్- జలాలుద్దీన్ ఖిల్జీ
- జలాలుద్దీన్ ఖిల్జీ వజీర్ - ఖ్వాజా ఖతీర్
- డిల్లీ కొత్వాల్‌గా నియమితుడైన వ్యక్తి- మాలిక్ ఫక్రుద్దీన్
- 1294లో యాదవ రాజ్యంపై దాడికి అల్లావుద్దీన్ ఖిల్జీ (గుర్షాస్ప్ మాలిక్) నాయకత్వంలో సైన్యాలను పంపాడు.
- అల్లావుద్దీన్ ఖిల్జీ 1296లో జలాలుద్దీన్ ఖిల్జీని కారా ప్రాంతంలో చంపించి సుల్తాన్ అయ్యాడు.
- అలావుద్దీన్ పరిపాలనా కాలం: 1296-1316
- అల్లావుద్దీన్ ఖిల్జీ అసలు పేరు - గుర్షాస్ప్ మాలిక్
- మతం నుంచి రాజకీయాలను వేరుచేసిన తొలి డిల్లీ సుల్తాన్ - అల్లావుద్దీన్ ఖిల్జీ
- డిల్లీ సుల్తానుల్లో గొప్పవాడు - అల్లావుద్దీన్ ఖిల్జీ
- అల్లావుద్దీన్ ఖిల్జీ బిరుదులు: సికిందర్-ఇ-సాని, రెండో అలెగ్జాండర్, అమీర్-ఉల్-ముమూనిన్
- హిందువులపై అధిక పన్నులు విధించిన ఏకైక సుల్తాన్ - అల్లావుద్దీన్ ఖిల్జీ
- 1299లో గుజరాత్‌పై దండెత్తిన అల్లావుద్దీన్ ఖిల్జీ అక్కడి రాజు కర్ణదేవుడిని ఓడించాడు.
- కర్ణదేవుని భార్య కమలాదేవిని అల్లావుద్దీన్ ఖిల్జీ వివాహం చేసుకున్నాడు.
- కర్ణదేవుడు తన కుమార్తె దేవలదేవితో కలిసి యాదవ రాజ్యంలో ఆశ్రయం పొందాడు.
- నాటి యాదవ రాజ్య రాజు- రామచంద్ర దేవుడు
- గుజరాత్‌లోని కాంబే ప్రాంతం నుంచి అల్లావుద్దీన్ కొనుగోలు చేసిన వ్యక్తి - మాలిక్ కాఫర్
- మాలిక్ కాఫర్ వాస్తవంగా హిందూ మతానికి చెందినవాడు. కానీ ఇస్లాం మతంలోకి మార్చారు. అతడిని హజార్దీనారి పేరుతో పిలిచేవారు.
- అల్లావుద్దీన్ ఖిల్జీ చేతిలో ఓడిపోయిన రణతంభోర్ రాజు - రాజా హంవీరదేవుడు
- అల్లావుద్దీన్ ఖిల్జీ చేతిలో ఓటమి చెందిన మేవాడ్/ చిత్తోడ్ రాజు - రాణా రతన్ సింగ్
- రాణా రతన్‌సింగ్ భార్య - రాణి పద్మిని
- రాణి పద్మిని శత్రువు చేతికి చిక్కకుండా ఉండటానికి జౌహర్ చేసింది.
- జౌహర్ అంటే అగ్నిగుండంలోకి దూకి ఆత్మహత్య చేసుకోవడం.
- చిత్తోడ్ ఆక్రమణ అనంతరం దానికి పెట్టిన పేరు - ఖిజీరాబాద్
- చిత్తోడ్ దండయాత్రలో పాల్గొన్న ప్రముఖ కవి - అమీర్ ఖుస్రూ
- పద్మావత్ గ్రంథాన్ని రాసింది - మాలిక్ మహ్మద్ జాయసీ

### అల్లావుద్దీన్ ఉత్తర భారతదేశ దండయాత్రలో ఓడించిన ఇతర రాజులు

- మాల్వా- మహలక్ దేవుడు
- జాలోర్ - కనేరా దేవుడు
- పరమారరాజు - శీతల్ దేవుడు
- అల్లావుద్దీన్ ఖిల్జీ కూడా సోమనాథ దేవాలయాన్ని కొల్లగొట్టాడు.
- అల్లావుద్దీన్ ఖిల్జీ దక్షిణ భారతదేశ దండయాత్రకు నాయకత్వం వహించింది - మాలిక్ కాఫర్

### మాలిక్ కాఫర్ చేతిలో ఓటమిపాలైన దక్షిణ భారత రాజ్యాలు – రాజులు

యాదవ రాజ్యం - రామచంద్ర దేవుడు
కాకతీయ రాజ్యం - రెండో ప్రతాపరుద్రుడు
హొయసల రాజ్యం - మూడో భల్లాలదేవుడు
పాండ్య రాజ్యం - వీర పాండ్యుడు

- గుర్రాలపై రాజముద్రలు వేసే పద్ధతి - దాగ్
- మార్కెట్ సంస్కరణలు ప్రవేశపెట్టిన డిల్లీ సుల్తాన్- అల్లావుద్దీన్ ఖిల్జీ
- అల్లావుద్దీన్ ఖిల్జీ ఏర్పాటు చేసిన మార్కెట్ శాఖ- దివాన్-ఇ-రియాసత్
- మార్కెట్ సంస్కరణల అమలు కోసం నియమించిన ప్రత్యేక అధికారి పేరు- షహనా-ఇ-మండి
- దివాన్-ఇ-రియాసత్‌గా పనిచేసిన వ్యక్తి - మాలిక్ యాకూబ్
- మార్కెట్ శాఖ, దివాన్-ఇ-రియాసత్ మార్కెట్‌లపై అధికారి - షహనా-ఇ-మండి
- ఇక్తా పద్ధతిని రద్దు చేసి, సైనికులకు జీతాలు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టింది - అల్లావుద్దీన్ ఖిల్జీ
- సైనికులకు నిర్వహించే హాజరుపట్టీ - చెహ్రా
- అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో సైనికుడి సంవత్సర జీతం - 234 టంకాలు
- అల్లావుద్దీన్ ఖిల్జీ మార్కెట్ సంస్కరణల ప్రధాన లక్ష్యం- సైనికుల సంక్షేమం
- అల్లావుద్దీన్ ఖిల్జీ మార్కెట్ సంస్కరణలు దేశమంతటా ఉన్నాయని పేర్కొన్నది - జియావుద్దీన్ బరౌనీ
- అల్లావుద్దీన్ ఖిల్జీ ఆస్థానంలో ఉన్న ప్రసిద్ధ చరిత్రకారులు - బరౌనీ, ఇస్సామీ
- అల్లావుద్దీన్ ఖిల్జీ ఏర్పాటు చేసిన రెవెన్యూ శాఖ- దివాన్-ఇ-మస్తక్‌రాజ్
- దివాన్-ఇ-మస్తక్‌రాజ్ ప్రధాన విధి - రెవెన్యూ విధానంలో ఉద్యోగుల అవినీతిని నిర్మూలించడం
- అల్లావుద్దీన్ కాలంలో భూమి శిస్తు - 1/2 వ వంతు
- అల్లావుద్దీన్ ఖిల్జీ సర్వే చేసిన భూములను బిస్వాలు (నేటి ఎకరాలు) పేరుతో వర్గీకరించాడు.
- అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రజల సంక్షేమం కోసమే ధరల నియంత్రణను ప్రవేశపెట్టాడు అన్నది- అమీర్ ఖుస్రూ
- మార్కెట్‌లపై నియమించిన నిఘా అధికారులు - బరీద్‌లు/ మాన్హీలు
- అల్లావుద్దీన్ కాలంలో ధరలు స్థిరంగా ఉన్నాయని షాజహాన్ కాలంలో పేర్కొన్న చరిత్రకారుడు- పెరిస్తా
- అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో జరిగింది - జలాలీ ప్రభువుల తిరుగుబాటు
- అల్లావుద్దీన్ ఖిల్జీ నిర్మాణాలు - సిరి నగరం (రెండో రాజధాని), అలై దర్వాజా (కుతుబ్‌మీనార్ గేటు), అలైమీనార్ (మధ్యలో నిలిచిపోయింది)

- నయా ముస్లింలను పూర్తిగా నిర్మూలించిన సుల్తాన్ - అల్లావుద్దీన్ ఖిల్జీ
- ఘరీ అంటే - ఇంటి పన్ను
- చరాయ్/ చరి అంటే పచ్చిక బయళ్లపై పన్ను
- అల్లావుద్దీన్ ఖిల్జీ మరణానంతరం పాలకులైనవారు- కుతుబుద్దీన్ ముబారక్ ఖిల్జీ (1316 - 20), నాసిరుద్దీన్ ఖుస్రూషా (1320)
- తనను తాను ఖలీఫాగా ప్రకటించుకున్న డిల్లీ సుల్తాన్ - ముబారక్ ఖిల్జీ



# యూరోపియన్ల రాక...

## ఆధునిక భారత దేశ చరిత్ర

యూరోపియన్లు ప్రధానంగా సుగంధ ద్రవ్యాలు, సిల్క్ కోసం భారతదేశంతో వర్తకం చేసారు. ప్రధానంగా వీరు వర్తకం చేయడానికి మూడు మార్గాలను ఉపయోగించారు. అవి

1. యూరప్-కానిస్టాంట్ నోపుల్ -మధ్య ఆసియా-భారత్
2. యూరప్-మధ్యధరా సముద్రం-పశ్చిమ ఆసియా-మధ్య ఆసియా -భారత్
3. యూరప్-మధ్యధరా సముద్రం -ఆఫ్రికా-ఎర్ర సముద్రం -పశ్చిమ ఆసియా -మధ్య ఆసియా -భారత్

టర్కి రాజు రెండో మహమ్మద్ 1453లో కానిస్టాంట్ నోపుల్‌ను ఆక్రమించి ఈమార్గం గుండా యూరోపియన్లు భారత దేశంతో వర్తకం చేయకూడదని ఆంక్షలు విధించాడు. దీంతో యూరోపియన్లకు సముద్ర మార్గమును కనుగొనే ఆవశ్యకత ఏర్పడింది.

### యూరప్‌లో

సముద్రయానం/నౌకాయానమును ప్రోత్సహించిన మొట్ట మొదటివాడు స్పెయిన్ -పోర్చుగల్ రాజు హెన్రీ. ఇతను జీబ్రల్టర్ జలసందిని స్వయంగా దాటి ఆఫ్రికా తీరంలోని మొరాకో చేరుకున్నాడు. నేవీని యూరప్‌లో ప్రోత్స హించిన వాడిగా హెన్రీకి హెన్రీ ది నావిగేటర్ అనే బిరుదు కూడా ఉంది. నావికా శిక్షణ కేంద్రాన్ని హెన్రీ స్థాపించాడు. భారత దేశమునకు సముద్ర మార్గమును కనుగొనుటకు పోర్చుగీస్‌కు చెందిన బార్తిలోమియో డయోస్ ఆఫ్రికా దక్షిణ ప్రాంతానికి 1485లో చేరుకుని వాతావరణం సహకరించకపోవడంతో తిరిగి వెళుతూ ఆ ప్రాంతానికి తుఫానుల అగ్రం అనే పేరు పె ట్టాడు. తుఫానుల అగ్రమునకు కేప్ ఆఫ్ గు డ్ హోప్ అని రెండోజాన్ పేరు పెట్టారు.

క్రిస్టోఫర్ కొలంబస్ భారతదేశానికి సముద్ర మార్గమును కనుగొను ప్రయత్నంలో అట్లాంటిక్ మహాసముద్రంలో తన దిశ మారి కరేబియన్ దీవులకు చేరుకున్నాడు. కొలంబస్ కరేబియన్ దీవులకు వెస్టిండీస్ అనే పేరు పెట్టాడు.

భారతదేశమునకు సముద్ర మార్గం కనుగొనుటటకు వాస్కోడిగామాను ప్రోత్సహించినది పోర్చుగల్ రాజు ఇమ్మన్యువల్-2. పోర్చుగల్ రాజధాని లిస్బన్ నుంచి వాస్కోడిగామా భారతదేశానికి సముద్ర మార్గం కనుగొనేందుకు 3 నౌకలతో బయలుదేరాడు. ఈ 3 నౌకల్లో ముఖ్యమైనది సావో గాబ్రియల్ నౌక. ఆఫ్రికాతీరంలోని కేప్ ఆఫ్ గుడ్ హోప్ ప్రాంతానికి చేరుకుని గుజరాత్ వర్తకుడి అబ్దుల్ నాజిబ్‌ని కలుసుకొని అతని సహాయంత్ తొలిసారిగా 1498 మే 17న కాలికట్‌కు చేరుకున్నాడు. ఇలా భారత దేశానికి సముద్రమార్గం కనుగొన్న తొలి యూరప్ వాసిగా వాస్కోడిగామా పేరు పొందాడు. వాస్కోడిగామ కాలికట్‌కు చేరుకున్నప్పుడు కాలికట్ రాజు జామొరిన్ అతనికి ఘన స్వాగతం పలికాడు. జామొరిన్ అనేది బిరుదు అతని అసలు పేరు మనవిక్రమన్ రాజా ఇతన 81వ జామోరిన్. జామోరిన్ అంటే సముద్రపాలకుడు అని అర్థం. జామోరిన్ తిరుగు ప్రయాణంలో కొన్ని వస్తు వలను యూరప్ వాసులకు ఇచ్చి పంపగా వాటిని బ్రిటన్‌లో అమ్మితే వారికి 60 రెట్లు అధిక లాభం వస్తుంది. దీంతో యూరప్ వాసులు భారతదేశంలో వర్తకం లాభదాయక మైనదిగా భావించారు. వాస్కోడిగామ భారతదేశానికి 1502 అక్టోబర్ 30న రెండో సారి వచ్చారు. మలేరియా వ్యాధితో 1524 డిసెంబరు 24న కొచ్చిన్‌లో చనిపోయారు. వాస్కోడిగామా తర్వాత భారత్‌కు వచ్చిన యూరప్ వాసి కాబ్రల్ ఇతను బ్రెజిల్ దేశాన్ని కనుగొన్నాడు.

### భారతదేశానికి వచ్చిన యూరప్ రాజ్యాల క్రమం

1. పోర్చుగీస్
2. డచ్
3. బ్రిటీష్
4. డేన్స్
5. ఫ్రెంచ్

### పోర్చుగీస్

పోర్చుగీసు వారు 1503లో నౌకా కేంద్రంను కొచ్చిన్‌లో ఏర్పాటు చేశారు. మొదటి పోర్చుగీస్ గవర్నర్ ఫ్రాన్సిస్ -డి-అల్మిడా. అరేబియా సముద్ర వర్తకం పై ఆధిపత్యం సాధించడానికి బ్లూ వాటర్ పాలసీ అనే విధానమును ప్రవేశపెట్టాడు. బ్లూ వాటర్ పాలసీని పోర్చుగీసు గవర్నర్ అల్బూబక్వెర్క్ రద్దు చేశాడు.

1510లో గోవాను బీజాపూర్ నుంచి ఆక్రమించటంలో అల్బూబక్వెర్క్‌కు శ్రీకృష్ణదేవరాయలు సహకరించారు. అల్బూబక్వెర్క్ భారతీయ స్త్రీలను వివాహమాడమని ప్రోత్సహించాడు. సతీసహగమనంను నిషేదించాడు.

కొచ్చిన్‌లో కోటను నిర్మించాడు. మలక్కాదీవి, పర్షియా అఖాతంలోని ఆర్మజ్‌ను అల్బూబక్వెర్క్ ఆక్రమించాడు. 1530లో పోర్చుగీసు ప్రధాన కేంద్రాన్ని కొచ్చిన్ నుంచి గోవాకు నీనా-డ-కున్హా మార్చాడు.

1534లో నీనా-డా-కున్హా డామన్ డయ్యూను ఆక్రమించడానికి గుజరాత్ రాజైన బహదూర్‌షాను అరేబియా సముద్రంలో ముంచి చంపాడు.

మార్టిన్ అల్ఫాన్సో డిసౌజతో భారతదేశానికి వచ్చిన సన్యాసి ఫ్రాన్సిస్‌కోజేవియర్. ఇతని డెడ్‌బాడీ(మమ్మీ) గోవా చర్చిలో బద్ర పరచబడింది. 1556లో గోవాలో మొదటి ప్రింటింగ్ ప్రెస్‌ను పోర్చుగీస్ వారు ఏర్పాటు చేశారు. వీరు భారతదేశంలో మిరప, మొక్కజొన్న పంటలను ప్రవేశ పెట్టారు. సముద్ర వ్యాపారంలో లైసెన్స్ విధానంను ప్రవేశ పెట్టారు.

1632లో హుగ్లీ, చిట్టాగాంగ్‌లను పోర్చుగీస్ నుంచి షాజహాన్ గవర్నర్ ఖాసింఖాన్ ఆక్రమించాడు.

1661లో పోర్చుగీస్ యువరాణి కాథరిన్ బ్రిగాంజా, బ్రిటీష్ యువరాజు 2వ చార్లెస్ వివాహానికి కట్నంగా బొంబాయ్‌ని (సెయింట్ డేవిడ్) పోర్చగీస్ రాజు ఇచ్చారు.

1739లో మరాఠా రాజులు పోర్చుగీస్ నుంచి సాల్సెట్టి ప్రాంతాన్ని ఆక్రమించారు.

### 1961 వరకు పోర్చుగీస్ ఆధీనంలో ఉన్న ప్రాంతాలు

గోవా, డయ్యూ, డామన్. 1961లో ఆపరేషన్ విజయ్ పేరుతో జనరల్ జె.ఎన్ చౌదరి ఆధ్వర్యంలో సైనిక చర్య ద్వారా గోవా, డయ్యూ, డామన్‌లను భారత్‌లో విలీనం చేశారు.

### పోర్చు గీసు ఇండియా రాజధాని

1. మొదట -కొచ్చిన్
2. తురువాత -గోవా

### డచ్

డచ్‌వారు నెదర్లాండ్స్, హాలెండ్‌కు చెందినవారు. 1602లో డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపించబడింది. దీనికి నెదర్లాండ్స్ తూర్పు ఇండియా కంపెనీ అని పేరు. దీని అసలు పేరు వెరినిడ్జ్ ఆస్టినిడ్జ్ కంపెనీ (వి.ఓ.సి) ప్రపంచంలో మొదటిసారిగా స్టాక్స్ జారీచేసిన కంపెనీగా గుర్తింపుపొందింది.

### డచ్ ప్రధాన కేంద్రాలు



మొదటి కేంద్రం-పులికాట్ (1690వరకు)
రెండవ కేంద్రం-నాగపట్టణం

భారతదేశంలో డచ్‌వారు 1602 నుంచి 1759 వరకు వర్తకం చేశారు.

డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపించినది జేన్ హ్యూజ్ హెన్ లిన్ స్కాటెన్. ఈయన అకజేణ్ కో అనే కంపెనీ ప్రారంభిం చాడు.

1605లో డచ్ తమ మొదటి స్థావరాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేశారు.

1610లో పులికాట్‌లో స్థావరాన్ని ఏర్పాటు చేశారు.

1623లో డచ్‌వారు అంబోయానా యుద్ధంలో బ్రిటీష్ వారిని ఓడించారు.

1658లో డచ్‌వారు పోర్చుగీస్ నుంచి శ్రీలంకను ఆక్రమించుకున్నారు.

1782లో శ్రీలంకను డచ్ నుంచి ఆంగ్లేయులు పొందారు.

చిన్సూరా లేదా బేదరా యుద్ధంలో బ్రిటీష్ గవర్నర్ రాబర్ట్ క్లైవ్ డచ్ వారిని ఓడించాడు. దీంతో డచ్‌వారు భారతదేశం వదిలి ఇండోనేషియాకు వెళ్లారు.

చిన్సూరా యుద్ధంలో బెంగాల్ నవాబు డచ్చివారి తరఫున పోరాడారు.

### ఆంగ్లేయులు

బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీకి, బ్రిటీష్ రాణి 1వ ఎలిజబెత్ డిసెంబరు 31న 1600 సంవత్సరంలో అంగీకారం తెలిపింది.

1600 సంవత్సరంలో హెక్టార్ అనే బ్రిటీషు నౌక సూరత్ చేరుకొంది.

1608లో కంపెనీ రాయబారిగా హాకిన్స్ జహంగీర్ ఆస్థానాన్ని సందర్శించాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ స్థావరాన్ని సూరత్‌లో నిర్మించుకునేందుకు అనుమతి పొందాడు.

1615లో బ్రిటీష్ రాజు 1వ జేమ్స్ సర్ థామస్ రోను జహంగీర్ ఆస్థానానికి పంపించారు. మొగల్ సామ్రాజ్యంలో ఎక్కడైనా సరే వర్తకం కొరకు స్థావరాన్ని ఏర్పాటు చేసుకునేందుకు సర్ థామస్ రో జహంగీర్ వద్ద అనుమతి పొందాడు.

1639లో చంద్రగిరి పాలకుడు 3వ వెంకటపతి రాయలు మద్రాసు పట్టణాన్ని ఫ్రాన్సిస్‌డేకి ఇచ్చాడు.

మద్రాసు పట్టణాన్ని దామెర్ల సోదరుల తండ్రి చెన్నప్ప పేరు మీద చెన్న పట్నంగా పిలువ బడింది. ఇప్పుడు చెన్నైగా పిలుస్తున్నారు.

1639-40లో మద్రాసులో నిర్మించిన కోటను సెయింట్ జార్జిగా పిలుస్తారు.

1668లో 2వ చార్లెస్ సెయింట్ డేవిడ్ లేదా బాంబేను శాశ్వత లీజుకు బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీకి ఇచ్చింది.

1698లో బెంగాల్ జమిందార్ మిల్లత్ నుంచి కంపెనీ కాలీకత, గోవిందాపూర్, సుతనాటి గ్రామాలను పొందారు. వీటిన్నంటిని కలిపి కలకత్త అని పిలుస్తున్నారు. కలకత్తలో నిర్మించిన కోటను ఫోర్ట్ విలియమ్స్ అని పిలుస్తారు. ఇది ఔరంగాజేబ్ కాలంలో నిర్మించబడింది.

1717లో కంపెనీకి ఫరూఖ్ సియర్ ఫ్రీ దస్తక్ లేదా బంగారు ఫర్మానా ఇచ్చారు. ఈ ఫర్మానా ప్రకారం బెంగాల్, గుజరాత్, హైదరాబాద్ ప్రాంతాల్లో వ్యాపార హక్కులు పొందారు.

### బ్రిటీష్ కోటలు

మద్రాసు-సెయింట్ జార్జ్ కోట
బొంబయి-సెయింట్ డేవిడ్ కోట
కలకత్తా- ఫోర్ట్ విలియమ్స్ కోట

1600 సంవత్సరం నుంచి కంపెనీ తన కార్యకలాపాలను కొనసాగించి 1726 నాటికి మద్రస్, బొంబయి, బెంగాల్‌లలో ప్రెసెడెన్సీలను ఏర్పాటు చేసుకుంది. సంపద చేకూరడంతో వీరికి భద్రత అవసరమైంది. కోటలను, కోటగోడలను నిర్మించుకుని భారత దేశంలో సైన్యాన్ని నియమించుకోవడం మొదలు పెట్టింది. వ్యాపారం కోసం వచ్చిన కంపెనీ నెమ్మదిగా పరిపాలన వైపు అడుగులు వేసింది. ప్లాసీ యుద్ధంలో రాబర్ట్ క్లైవ్ వ్యూహకర్తగా వ్యవరించి ప్లాసీ యుద్ధ విజేతగా భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య వ్యవస్థాపకుడిగా పేరుపొందాడు. భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని వ్యవస్థాపించడానికి కారణమైన యుద్ధం ప్లాసీ యుద్ధంగా పేర్కొంటారు. 1764 బక్సర్ యుద్ధంలోనూ విజయం సాధించారు. ఇలా తీర ప్రాంతా ల్లో యుద్ధాలలో విజయం సాధిస్తూ ఒక్కో ప్రాంతంలో వ్యాపార హక్కులను చేజిక్కిం చుకుని కంపెనీ భారతదేశంలో తిరుగులేని వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించింది.

### డెన్మార్క్

డెన్మార్క్ లేదా డేనిష్ అని పిలుస్తారు. డేన్స్ ఈస్ట్ ఇండియా కంపెనీ 1616లో స్థాపించబడింది.

డేన్స్ ప్రధాన కేంద్రం సేరంపూర్‌లో ఉంది. తమిళనాడులో ని ట్రంకోబార్‌లో మరో స్థావరం ఉంది. వీరు ప్రధానంగా చైనాతో వర్తకం సాగించారు.

1845లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ 1వ హర్డింజ్ డేన్స్ స్థావరాలైన సేరంపూర్, ట్రాంకోబార్‌లను 120 లక్షలరూపాయలకు కొనుగోలు చేశాడు. దీంతోవారు భారతదేశాన్ని వదిలి వెళ్లారు.

### ఫ్రెంచివారు

ఫ్రెంచి రాజు 14వ లూయి కాలములో అతని ప్రధాని కోల్బర్ట్ ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీని 1664లో స్థాపించారు. ఫ్రెంచి వారి ప్రధాన కేంద్రం పాండిచ్చేరి. మొగల్ చక్రవర్తి ఔరంగాజేబు నుంచి నవాబ్ అనే బిరుదును పొందిన మొదటి యూరోపియన్‌గా డ్యూమాస్ పేరుపొందాడు. ఫ్రెంచివారి మొదటి స్థావరాన్ని సూరత్ వద్ద ఫ్రాన్సిస్ కారన్ నిర్మించాడు.

1669లో ఫ్రెంచి వారు ఆంధ్రలో మొదటి స్థావరాన్ని మచిలీపట్నంలో నిర్మించారు. దీనిని మాకర్ నిర్మించాడు.

1673లో ఆర్కాట్ పాలకుడు షేర్‌ఖాన్ లోడి నుంచి వాలికొండాపురం గ్రామాన్ని ఫ్రెంచి అధికారులైన ఫ్రాన్సిస్ మార్టిన్, బెల్లాంజీర్-డి-లెస్పినే పొందాడు.

వాలికొండాపురాన్ని పాండిచ్చేరిగా ఫ్రాన్సిస్ మార్టిన్ అభివృద్ధి చేశాడు.

1690లో చంద్రనాగోర్‌ను ఫ్రెంచి వారు షయిస్తఖాన్ నుంచి పొందారు.



1760 వందవాసి యుద్ధంతో ఫ్రెంచి వారు భారతదేశంలో పాండిచ్చేరికి మాత్రమే పరిమితమయ్యారు.

పాండిచ్చేరిలో కరైకల్, యానాం, మహే ప్రాంతాలు కూడా ఉన్నాయి.

# సంస్కరణలకు నాంది... 1857

పోటీ పరీక్షల ప్రత్యేకం

భారతదేశ చరిత్ర

బి.వి. నారాయణరెడ్డి



**భారతదేశంలో అంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా 1857లో చారిత్రక తిరుగుబాటు జరిగింది. ఈ తిరుగుబాటు క్రమంగా వివిధ ప్రాంతాలకు వ్యాపించింది. అనేక మంది యోధులు ముందుండి ఈ పోరాటాన్ని నడిపించారు. అదే సమయంలో బ్రిటీషర్లు ఈ తిరుగుబాటును అణచి వేయడానికి పలు వ్యూహాలను రచించారు.**



### లక్నో (అయోధ్య / అవధ్)- ఉత్తరప్రదేశ్

**1857** సిపాయిల తిరుగుబాటు కేంద్రాల్లో అయోధ్య ముఖ్యమైనది. 1856లో పరిపాలన సరిగాలేదన్న నెపంతో డల్హౌసీ, అయోధ్యను ఆక్రమించాడు. ఇక్కడి తిరుగుబాటుకు అయోధ్య నవాబైన వాజీద్ అలీషా భార్య బేగం హజరత్ మహల్ నాయకత్వం వహించారు. ఈ తిరుగుబాటును కాంప్‌బెల్ అణచివేశాడు. బేగం హజరత్ మహల్ తన కుమారుడు బిర్జిస్ ఖాద్రీని అయోధ్య నవాబుగా ప్రకటించి తిరుగుబాటులో పాల్గొంది. ఈ తిరుగుబాటును అణచివేయడానికి అయోధ్య వచ్చిన హెన్రీ లారెన్స్, జనరల్ నీల్‌లు హత్యకు గురయ్యారు. హవ్‌లాక్ కూడా విఫలమవడంతో కాంప్‌బెల్ నాయకత్వంలోని బ్రిటిష్ సైన్యం అయోధ్యలోకి ప్రవేశించింది. ఫ్రాంక్, ఔట్రం, గుర్ఖా సైన్యాలు బిటిష్ సైన్యానికి సహాయమందించడంతో 1858 మార్చి 21న అయోధ్య బిటిషర్ల వశమైంది. బేగం హజరత్ మహల్ నేపాల్‌కు పారిపోయింది.

- **అర్రా / జగదీష్‌పూర్ (బీహార్):** ఈ ప్రాంతంలో ప్రధాన తిరుగుబాటుదారుడు కున్వర్ సింగ్. ఇక్కడి ఉద్యమాన్ని టేలర్, ఐర్‌లు అణచివేశారు. కున్వర్ సింగ్ 90 ఏళ్ల వృద్ధుడు. ఇతడు జగదీష్‌పూర్ జమిందార్‌గా ఉండేవాడు. ఇతనికి బీహార్ కేసరి, బీహార్ సింహం, భీష్మాచార్యుడు అనే బిరుదులు ఉన్నాయి.
- **ఫైజాబాద్ (ఉత్తరప్రదేశ్):** ముస్లిం మత బోధకుడు మౌల్వి అహమదుల్లా మద్రాసు నుంచి ఫైజాబాద్ వచ్చి బ్రిటిషర్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. పుల్వాన్ రాజు జగన్నాథ్ సింగ్, అహమదుల్లాను చంపి తిరుగుబాటును అణచివేసి బ్రిటిషర్ల నుంచి రూ.50 వేల రివార్డు పొందాడు.
- **రాయ్‌బరేలి (యూపీ):** రోహిల్ ఖండ్ రాజ్యానికి వారసుడైన ఖాన్ బహదూర్ ఖాన్ ఇక్కడ చేసిన తిరుగుబాటును కాంపబెల్ అణచివేశాడు. బ్రిటిషర్ల చేతిలో ఓడిపోయిన బహదూర్ ఖాన్ నేపాల్ పారిపోయాడు.
- **ఇతర తిరుగుబాట్లు:** మహారాష్ట్రలో రంగ బాపూజీ గుప్త, మేవత్ రైతు నసీరుద్దీన్, నాందేడ్‌కు చెందిన రంగారావు పాగీ & దిలీప్ సింగ్ బ్రిటిషర్లపై తిరుగుబాటు చేశారు. హైదరాబాద్‌లో తుర్రేబాజ్‌ఖాన్, కడపలో షేక్ పీర్ సాహెబ్, గోదావరి ఏజెన్సీలో కోరుకొండ సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ పర్లాకిమిడిలో రాధాకృష్ణ దండసేనుడు, మధురలో దేవీసింగ్, మురాదాబాద్‌లో అబ్దుల్ అలీఖాన్, ఫతేపూర్‌లో అజీముల్లాఖాన్, అలహాబాద్ & వారణాసిలో లియాఖత్ అలీలు బ్రిటిషర్లపై ఉద్యమించారు.

### సిపాయిల తిరుగుబాటు వైఫల్యానికి కారణాలు

- ఏకైక నాయకత్వం లేకపోవడం
- ఆంగ్లేయుల సైనిక సంపత్తి, పోరాట వ్యూహాలు
- బెంగాల్, బొంబాయి, మద్రాసు సైన్యాలు తిరుగుబాటులో పాల్గొనకపోవడం
- సిపాయిలకు సమాచార వ్యవస్థ లేకపోవడం.
- ఆధునిక విద్యావంతులు, వ్యాపార వర్గాలు ఉద్యమంలో పాల్గొనకపోవడం.
- సిపాయిలు సాంప్రదాయక ఆయుధాలను మాత్రమే ఉపయోగించడం.
- ఆంగ్లేయులు ఆధునిక యంత్రాలను అధికంగా వినియోగించడం.
- బ్రిటిష్ సైన్యం క్రమశిక్షణతో వ్యవహరించడం.
- భారతదేశంలోని రాజులు, జమిందారులు, రైతులు, చేతి వృత్తులవారు తప్ప మేధావి వర్గం ఉద్యమించకపోవడం.
- భారత్‌లో కొంతమంది స్వదేశీ రాజులు ముఖ్యంగా హైదరాబాద్ నవాబు అఫ్జలుద్దౌలా, కశ్మీర్ రాజు గులాబ్ సింగ్, నేపాల్ రాజు జంగ్ బహదూర్‌లు బిటిషర్లకు మద్దతునివ్వడం.
- అప్పటి వైస్రాయి కానింగ్, తిరుగుబాటు సమయంలో బ్రిటిషర్లకు మద్దతునిచ్చిన వారందరినీ 'బ్రేక్ వాటర్స్'గా పేర్కొన్నారు.
- మహారాష్ట్ర సింధియా బ్రిటిషర్లకు చేసిన సహాయం వల్లనే వారికి భారతదేశం దక్కిందని 'ఇన్నెస్' తెలిపారు.
- కొంతమంది భారత రాజులు బ్రిటిషర్లకు మద్దతు తెలపడం వల్లనే 1857 తిరుగుబాటు విఫలమైందని కానింగ్ వెల్లడించడం గమనార్హం.

### తిరుగుబాటు ఫలితాలు

- భారతదేశంలో 1772 నుంచి అధికారికంగా కొనసాగిన ఈస్టిండియా కంపెనీ పాలన 1858 అక్టోబరు నుంచి రద్దైంది. భారత ప్రభుత్వ చట్టం (1858) ప్రకారం దేశ పరిపాలనా బాధ్యతలు ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లాయి.
- 1773 రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం భారతదేశ పాలనకు ఏర్పాటు చేసిన గవర్నర్ జనరల్ స్థానంలో వైస్రాయి లేదా రాజ ప్రతినిధి నియమితులయ్యారు. ఇతనికి సహాయం చేయడానికి సెక్రటరీ ఆఫ్ స్టేట్ / భారత వ్యవహారాల కార్యదర్శి నియమితులయ్యారు. సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు బ్రిటిష్ పార్లమెంటులో మంత్రి హోదా ఉంటుంది. ఇతనికి పరిపాలనాంశాల్లో సహాయమందించడానికి 15 మంది సభ్యులున్న కౌన్సిల్ ఉంటుంది. ఈ విధంగా భారత్‌కు మొదటి వైస్రాయిగా కానింగ్, మొదటి సెక్రటరీ ఆఫ్ స్టేట్‌గా ఛార్లెస్ ఉడ్ నియమితులయ్యారు. బోర్డ్ ఆఫ్ కంట్రోల్‌కు ఉడ్ చివరి అధ్యక్షుడు కూడా.
- రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని 1859లో రద్దు చేశారు.
- వైస్రాయికి కార్య నిర్వహణలో తోడ్పడడానికి 5 గురు సభ్యులతో కూడిన కార్యనిర్వాహక మండలి ఏర్పడింది.
- 1858 నవంబరు 1 నుంచి భారతదేశంలో బ్రిటిషర్ల పాలన ఆరంభమైంది. అప్పటి బ్రిటిష్ రాణి విక్టోరియా. ఈమె పదవీ బాధ్యతలు స్వీకరించగానే ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో ఇకపై బిటిషర్లు స్వదేశీ రాజ్యాలను ఆక్రమించుకోరనీ, ప్రతిభను బట్టి విద్య, ఉద్యోగాలు ఉంటాయని, భారతీయులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చని పేర్కొన్నారు. విక్టోరియా రాణి విడుదల చేసిన ఈ ప్రకటనను కానింగ్ అలహాబాద్‌లో చదివి వినిపించారు.
- ఈ తిరుగుబాటు సైనిక సంస్కరణలకు నాంది పలికింది. సిపాయిల సంఖ్యను తగ్గించి సోల్జర్స్‌ను పెంచారు. తిరుగుబాటుకు ముందు 2,34,234 మంది సిపాయిలు, 45,000 మంది సోల్జర్స్ ఉండేవారు. ఒక్క బెంగాల్‌లోనే 1,32,000 మంది సిపాయిలు ఉండేవారు. తిరుగుబాటుకు ముందు వీరి నిష్పత్తి 6:1.
- తిరుగుబాటు తరవాత యూరోపియన్, భారతీయ సైనికుల నిష్పత్తి బెంగాల్‌లో 1:2, బొంబాయి & మద్రాసుల్లో 2:5 ఉండేది.
- సామాజిక, సాంస్కృతిక మత సంబంధిత విషయాల్లో ఆంగ్లేయులు జోక్యం చేసుకోవడం మానివేశారు.
- 1861 కౌన్సిల్ చట్టం ద్వారా న్యాయ సంబంధిత అంశాలు సహా మనదేశ ఆచారాలు, అలవాట్లు, సాంప్రదాయాలకు గుర్తింపు, గౌరవం ఇస్తామని బ్రిటిష్ ప్రభుత్వం వాగ్దానం చేసింది.
- విభజించు - పాలించు అనే విధానాన్ని ప్రవేశపెట్టారు
- ఈ తిరుగుబాటుతో దెబ్బతిన్న బ్రిటిష్ ఆర్థిక స్థితిని మెరుగుపరచేందుకు జేమ్స్ విల్సన్ 1859లో ఇండియాకు వచ్చాడు. 36 మిలియన్ పౌండ్ల రెవెన్యూ లోటును తీర్చేందుకు ఇతడు 8 నెలలు శ్రమించాడు. ఈయన అకస్మాత్తుగా మరణించడంతో ఆ బాధ్యతను బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు శ్యాముల్ లెంగ్ స్వీకరించాడు.
- బ్రిటిష్ సైన్యాన్ని భారతదేశంలో పునర్వ్యవస్థీకరించారు.
- 1857 తిరుగుబాటుకు ప్రధాన కారణం ముస్లింలేనని భావించిన బ్రిటిషర్లు ముస్లిం వ్యతిరేక విధానాలను చేపట్టారు.

### ముఖ్యాంశాలు

- ఈ తిరుగుబాటు కాలం నాటి గవర్నర్ జనరల్ కానింగ్
- అప్పటి బ్రిటిష్ రాణి విక్టోరియా
- అప్పుడు సిపాయిలు చేసిన నినాదం 'మారో ఫిరంగికో'
- సిపాయిలు చివరి మొగల్ చక్రవర్తి బహదూర్ షా 2ని షెహన్‌షాహి హిందుస్థాన్‌గా ప్రకటించారు

### సిపాయిల తిరుగుబాటుపై గ్రంథాలు

- The Indian War of Independence (1857) - వి.డి. సావర్కర్
- History of the Indian Mutiny - టి.ఆర్.హోమ్స్
- The Sepoy Revolt - Causes and its Consequences - హెచ్.మీడ్
- A History of the Sepoy War in India - జె.డబ్లు. కాయే
- Causes of the Indian Mutiny - సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్
- The First Indian War of Independence - కారల్ మార్క్స్
- British Paramountcy and Indian Renaissance - ఆర్.సి.మజుందార్
- The Great Rebellion - అశోక్ మెహతా
- Civil Rebllion in Indian Mutinies - ఎస్.బి. చౌదరి
- 1857 - సురేంద్రనాథ్ సేన్
- Indian Mutiny of 1857 - జి.బి.మాలిసన్

## తిరుగుబాటుపై ప్రముఖుల అభిప్రాయాలు

- వి.డి. సావర్కర్ రచించిన 'ది ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్' అనే గ్రంథంలో ఈ తిరుగుబాటును 'యోజిత ప్రథమ జాతీయ స్వతంత్ర సమరమని (ప్లాన్డ్ వార్ ఆఫ్ నేషనల్ ఇండిపెండెన్స్) అభివర్ణించారు.
- ఆర్.సి మజుందార్ తన The Sepoy Mutiny and The Revolt of 1857 గ్రంథంలో 'భవిష్యత్ భారత స్వాతంత్ర్యోద్యమానికి నాంది ఈ తిరుగుబాటు' అని పేర్కొన్నారు.
- సురేంద్రనాథ్ సేన్, '1857' గ్రంథంలో ఇది 'ఒక స్వాతంత్ర్య సమరమని' అన్నారు.
- సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ తన Causes of Indian Mutiny గ్రంథంలో దీనిని సిపాయిల తిరుగుబాటుగా అభివర్ణించారు. ఛార్లెస్ రేక్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు.
- అశోక్ మెహతా, 'ద గ్రేట్ రెబెలియన్' గ్రంథంలో ఈ తిరుగుబాటు 'జాతీయ గుణం' కలది అని వర్ణించారు.
- జవహర్‌లాల్ నెహ్రూ తన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' (1946) గ్రంథంలో ఈ తిరుగుబాటు గురించి వివరిస్తూ 'భూస్వాములు తమ హక్కులను కాపాడుకోవడానికి చేసిన తిరుగుబాటు' అని చెప్పారు.
- జె.డబ్ల్యు కాయే రచించిన A History of the sepoy war అనే గ్రంథంలో ఇది 'సిపాయిల పితూరి. ఇందులో సిపాయిలు తప్ప ఇతర వర్గాలు పాల్గొనలేదు. ఇది 'నల్లవారికి, తెల్లవారికి మధ్య జరిగిన తిరుగుబాటు' అన్నారు.
- కూప్‌లాండ్ దీనిని 'ముస్లింల తిరుగుబాటు' అన్నారు.
- ఇది 'సాంప్రదాయ శక్తులు క్రిస్టియానిటీకి వ్యతిరేకంగా చేసిన యుద్ధం' అని రీస్ రాశారు.
- టి.ఆర్ హోమ్స్, History of Indian Mutiny గ్రంథంలో దీనిని 'నాగరికులకు, అనాగరికులకు మధ్య జరిగిన తిరుగుబాటు'గా వర్ణించారు.
- బెంజిమన్ ది జ్రాయిలి దీనిని 'జాతీయ తిరుగుబాటు'గా పేర్కొన్నారు.
- కాయె, మాలిసన్, టేలర్‌లు ఇది ప్రధానంగా హిందూ, ముస్లింల తిరుగుబాటని అన్నారు.
- మార్షిమెన్ 'వంద వేల సిపాయిల పాశవిక తిరుగుబాటు'గా పేర్కొన్నారు.
- రీస్ దీనిని మతపరమైన తిరుగుబాటుగా వర్ణించారు.
- ఎస్‌బి చౌదరి ఇది సైనిక, పౌర తిరుగుబాటుల కలయికగా పేర్కొన్నారు.
- మిడ్లీ దీనిని నలుపు, తెలుపు తెగల మధ్య సంఘర్షణ అన్నారు.
- ఎలెన్ బరో దీనిని Legitimate war అనీ, ఫోన్ విల్లే, 'అన్ని వర్గాల తిరుగుబాటు' అనీ, కానింగ్ Rebellion by Brahmins on Religious pretences అనీ వివిధ సందర్భాల్లో పేర్కొన్నారు.

# శాంతియుత పోరాటాల శకం!

గాంధీజీ జాతికి ప్రేరణ. జాతీయోద్యమానికి ప్రాణం. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయనదో ప్రత్యేక యుగం. శాంతి, సత్యాగ్రహాలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిషర్లను గడగడలాడించారు. గాంధీజీ ఉద్యమాల్లోకి ప్రవేశించిన క్రమం, వాటిని నడిపిన తీరుపై పరీక్షల్లో తరచూ ప్రశ్నలు వస్తున్నాయి.

**ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం**

**ఆధునిక భారతదేశ చరిత్ర**



నాటి జలియన్ వాలాబాగ్ దురాగతంలో పార్క్ గోడలపై ఏర్పడిన బులెట్ల గుర్తులను చూపిస్తున్న స్థానికులు

## గాంధీయుగం

భారత జాతీయోద్యమంలో 1920-1947 మధ్య కాలాన్ని గాంధీయుగంగా పేర్కొన్నారు. గాంధీజీ ఈ యుగంలో సత్యం, అహింస, సత్యాగ్రహాలను ఆయుధాలుగా చేసుకుని సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలను నిర్వహించి 1947లో స్వాతంత్ర్యం రావడానికి కృషి చేశారు. జుదిత్ ఎం.బ్రౌన్ "గాంధీజీ అన్ని వర్గాలను జాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేశారు. ప్రాంతీయ అవసరాలు తీర్చుకోవడానికి సత్యాగ్రహ ఆయుధాన్ని ప్రజలకు అందించారు" అని పేర్కొన్నారు.

## తొలి జీవితం

గాంధీజీ అసలు పేరు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. ఆయన 1869, అక్టోబరు 2న గుజరాత్‌లోని పోర్ బందర్‌లో జన్మించారు. తండ్రి కరమ్‌చంద్‌గాంధీ, తల్లి పుత్లీబాయి. గాంధీకి తన 12వ ఏటనే కస్తూరీబాయితో వివాహమైంది. తన 19వ ఏట బారిస్టర్ చదువు కోసం ఇంగ్లండ్ వెళ్లారు. తర్వాత భారతదేశానికి వచ్చి మొదట రాజ్‌కోట్‌లో తర్వాత బొంబాయిలో న్యాయవాద వృత్తిని చేపట్టారు. రాజ్‌చంద్ర రజ్వీభాయి ప్రభావంతో సత్యం, అహింస మార్గాలపై నమ్మకం పెంచుకున్నారు. 1893లో




రచయిత

బొత్స నాగరాజు

అసిస్టెంట్ ప్రొఫెసర్


గుజరాత్‌కు చెందిన దాదా అబ్దుల్లా కంపెనీ కేసు నిమిత్తం దక్షిణాఫ్రికాకు వెళ్లారు. 1894లో అక్కడే నేటల్ ఇండియన్ కాంగ్రెస్‌ను స్థాపించారు. ఫోనిక్స్ ఆశ్రమాన్ని, టాల్‌స్టాయ్ ఫామ్‌లను ప్రారంభించారు. 1906 నాటి నేటల్ జూలూ తిరుగుబాటు కాలంలో "ప్రపంచ శ్రేయస్సుకే బ్రిటిష్ సామ్రాజ్యం నెలకొని ఉంది" అని గాంధీ పేర్కొన్నారు. 1907లో ఆంగ్ల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏషియాటిక్ లా ఎమెండ్‌మెంట్ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అరెస్టయ్యారు. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న జాతి వివక్ష విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు. డర్బన్ నుంచి ప్రిటోరియాకు రైలులో ప్రయాణం చేస్తున్నప్పుడు గాంధీజీని తెల్లవారు పీటర్స్ మారిస్‌బర్గ్ అనే ప్రదేశంలో రైలు నుంచి కిందికి నెట్టేశారు. అప్పుడు కోట్స్ అనే డచ్ జాతీయుడు ఆంగ్లేయులపై కేసు వెయ్యమని, తాను సాక్ష్యం చెబుతానని అన్నప్పటికీ గాంధీజీ కేసు వేయలేదు. మీర్ ఆలమ్ అనే వ్యక్తి గాంధీపై అసత్య ఆరోపణలు చేసి దాడి చేశాడు. ఆ సంఘటనతో ఇండియన్ ఒపీనియన్ పత్రికా సంపాదకుడైన జోసెఫ్‌డోక్ గాంధీని తన నివాసంలో ఉంచి చికిత్స చేయించాడు. గాంధీ దక్షిణాఫ్రికాలో తన వ్యాసాలను 'ఇండియన్ ఒపీనియన్' పత్రికలో రాసేవారు.

## భారతదేశంలో తొలి ఉద్యమాలు

గాంధీజీ తన రాజకీయ గురువైన గోపాలకృష్ణ గోఖలే పిలుపునందుకుని 1915 జనవరి 9న భారతదేశానికి శాశ్వతంగా తిరిగి వచ్చారు. (జనవరి 9న ప్రస్తుతం ప్రవాసీ భారతీయ దివస్ జరుపుకోవడానికి అదే కారణం). 1916లో సబర్మతి ఆశ్రమాన్ని స్థాపించారు. ది క్రిటిక్ పత్రికా సంపాదకుడైన పోలక్, గాంధీజీకి జాన్ రస్కిన్ రాసిన 'అన్‌టు దిస్ లాస్ట్' గ్రంథాన్ని బహుకరించగా గాంధీ ఆ గ్రంథాన్ని 'సర్వోదయ' పేరుతో గుజరాతీ భాషలోకి అనువదించారు. 1916 నాటి లక్నో కాంగ్రెస్ సమావేశంలో రాజ్‌కుమార్ శుక్లా అనే వ్యక్తి చంపారన్ నీలి మందు రైతుల సమస్యను గాంధీకి వివరించాడు. ఫలితంగా గాంధీ 1917లో భారతదేశంలో తన తొలి పోరాటాన్ని ప్రారంభించారు. ఆ పోరాటమే చంపారన్ నీలిమందు రైతుల ఉద్యమం. బీహార్‌లోని చంపారన్ గ్రామంలో నీలి మందు రైతులు ఎదుర్కొంటున్న తీన్‌కథియా సమస్యపై గాంధీ తొలి పోరాటం చేశారు. ఫలితంగా ఆంగ్ల ప్రభుత్వం తీన్‌కథియా పద్ధతిని రద్దు చేసింది. ఈ ఉద్యమ సమయంలోనే బాబూ రాజేంద్రప్రసాద్ గాంధీకి ముఖ్య అనుచరుడయ్యాడు. 1918లో



గాంధీ ఖేడా/ ఖైరా సత్యాగ్రహాన్ని చేశారు. గుజరాత్‌లోని ఖేడా ప్రాంత రైతులు అధిక భూమిశిస్తుతో బాధపడుతున్న విషయాన్ని మోహన్‌లాల్ పాండ్యా అనే వ్యక్తి గాంధీ దృష్టికి తెచ్చాడు. దాంతో గాంధీ ఈ ఖేడా ఉద్యమాన్ని నిర్వహించి అధిక శిస్తు భారాన్ని తొలిగించారు. 1918లోనే గాంధీ అహ్మదాబాద్ మిల్లు కార్మికుల ఉద్యమాన్ని నిర్వహించారు. అహ్మదాబాద్‌లోని వస్త్ర మిల్లుల్లో పనిచేసే కార్మికుల జీతాలు తగ్గించడంతో గాంధీ ఉద్యమం చేసి వారి జీతాలు 35 శాతం పెరిగేలా చేశారు. ఖేడా సత్యాగ్రహ సమయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గాంధీకి ప్రధాన అనుచరుడయ్యాడు.

## జాతీయ కాంగ్రెస్ నాయకుడిగా..

1919లో ఆంగ్ల ప్రభుత్వం మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు ప్రవేశపెట్టింది. ఈ చట్టం ద్వారా రాష్ట్రాలలో ద్వంద్వ పాలన ప్రవేశపెట్టడంతో జాతీయ నాయకులు ఈ చట్టాన్ని వ్యతిరేకించారు. 1919, ఏప్రిల్ 6న ఆంగ్ల ప్రభుత్వం రౌలత్ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. భారతీయుల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను పూర్తిగా హరించివేసే ఈ రౌలత్ చట్టాన్ని గాంధీ 'ఒక నల్ల చట్టంగా, విషపూరితమైన వ్యాధికి తొలి లక్షణంగా' అభివర్ణించి రౌలత్ సత్యాగ్రహానికి పిలుపునిచ్చాడు. గాంధీ చేపట్టిన తొలి అఖిల భారత సమస్య (తొలి అఖిల భారత ఉద్యమం) రౌలత్ సత్యాగ్రహం. ఏప్రిల్ 6వ తేదీని "జాతిని అవమానించిన దినం"గా ప్రకటించి ఉద్యమం ప్రారంభించారు. రౌలత్ సత్యాగ్రహ సమయంలోనే గాంధీ తొలిసారిగా ఆంధ్రదేశాన్ని సందర్శించారు. విజయవాడలోని రామ్మోహన్ రాయ్ గ్రంథాలయంలో ప్రసంగించారు. అయ్యదేవర కాళేశ్వరరావు గాంధీ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు. ఢిల్లీలో రౌలత్ సత్యాగ్రహ సమయంలో పోలీసు కాల్పులకు రొమ్మును ఎదురొడ్డి పోరాడిన వ్యక్తి స్వామి శ్రద్ధానంద.

## ఖిలాఫత్ ఉద్యమం

ఖలీఫా పదవి రద్దుకు నిరసనగా భారతీయ ముస్లింలు ప్రారంభించిన ఉద్యమమే ఖిలాఫత్ ఉద్యమం. ప్రపంచ ముస్లిం మతాధిపతిని ఖలీఫా అంటారు. టర్కీ సుల్తాన్ ఈ పదవి నిర్వహించేవాడు. కానీ మొదటి ప్రపంచ యుద్ధంలో టర్కీ మిత్ర రాజ్యాలకు వ్యతిరేకంగా యుద్ధంలో పాల్గొంది. 1920లో మిత్ర రాజ్యాలు టర్కీతో సెవర్స్ సంధి చేసుకుని సుల్తాన్ పదవిని రద్దు చేశాయి. దాంతో ఖలీఫా పదవీ కూడా రద్దయింది. దీనికి నిరసనగానే భారతీయ ముస్లింలు షౌకత్ ఆలీ, మహ్మద్ ఆలీ, హకీం హజ్మల్‌ఖాన్‌ల నాయకత్వంతో ఖిలాఫత్ ఉద్యమాన్ని ప్రారంభించారు. సెప్టెంబరు 17ను ఆల్ ఇండియా ఖిలాఫత్‌డేగా ప్రకటించారు. ఇదే సమయంలో తిలక్ మరణించారు. ఫలితంగా కాంగ్రెస్‌కు నూతన నాయకత్వం అవసరమైంది. గాంధీని కాంగ్రెస్ నాయకుడిగా ఆహ్వానించారు. 1920లో నాగ్‌పూర్ సమావేశంలో గాంధీని కాంగ్రెస్ నాయకుడిగా ఏకగ్రీవంగా ఆమోదించారు. నాటి కాంగ్రెస్ సమావేశానికి సి.విజయ రాఘవాచారి అధ్యక్షత వహించారు. 1920-47 మధ్య గాంధీ మూడు అతిపెద్ద ఉద్యమాలను నిర్వహించి విజయం సాధించారు.

## సహాయ నిరాకరణ

గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన అతి పెద్ద ఉద్యమం సహాయ నిరాకరణ ఉద్యమం. 1920 నాటి కలకత్తా ప్రత్యేక సమావేశంలోనే ఐ.ఎన్.సి. సహాయ నిరాకరణ ఉద్యమం చేయాలన్న ప్రతిపాదన చేసింది. కానీ 1920, డిసెంబరు నాటి నాగపూర్ కాంగ్రెస్ సమావేశంలో సహాయ నిరాకరణ ఉద్యమ తీర్మానాన్ని ఆమోదించారు.

1919 మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల్లోని లోపాలను సవరించడం, రౌలత్ చట్టాన్ని తొలగించడం, జలియన్ వాలాబాగ్ దురంతం ద్వారా పంజాబ్ ప్రజలకు జరిగిన అన్యాయానికి పరిష్కారాలను చూపడం, ఖిలాఫత్ ఉద్యమానికి సహాయం చేయడం లాంటి కారణాలతో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఈ ఉద్యమంలో భాగంగా బహిష్కరణ, నిర్మాణాత్మక కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. నాగపూర్ కాంగ్రెస్ సమావేశంలో మొదట బిపిన్ చంద్రపాల్, సి.ఆర్.దాస్, మదన్ మోహన మాలవ్య లాంటివారు సహాయ నిరాకరణ ఉద్యమాన్ని వ్యతిరేకించారు. తిలక్ స్వరాజ్య నిధికి కోటి రూపాయలు వసూలు చేయడానికి, కోటిమంది కొత్త సభ్యులను కాంగ్రెస్‌లో చేర్చడానికి, కాంగ్రెస్‌కు అనుబంధంగా ఒక కార్మిక సంస్థను నెలకొల్పడానికి అంగీకరించడంతో సి.ఆర్. దాస్ స్వయంగా సహాయ నిరాకరణ ఉద్యమ తీర్మానాన్ని ప్రతిపాదించాడు. విదేశీ వస్తువులు, విద్యాలయాలు, ఉద్యోగాలు, బిరుదులు బహిష్కరించడానికి గాంధీ పిలుపునిచ్చారు. ఫలితంగా అనేకమంది భారతీయులు తమ పదవులను వదిలి జాతీయోద్యమంలో పాల్గొన్నారు. గాంధీ ఈ ఉద్యమకాలంలోనే తన కైజర్-ఎ-హింద్ బిరుదును వదులుకున్నారు. చిత్తరంజన్‌దాస్, మోతీలాల్‌నెహ్రూ, టంగుటూరి ప్రకాశం పంతులు, రాజగోపాలాచారి, అరుణా అసఫాలీ, పటేల్ లాంటివారు తమ న్యాయవాద వృత్తిని వదులుకున్నారు. ఆంధ్రదేశంలోని కొండా వెంకటప్పయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు లాంటివారు తమ శాసనసభల సభ్యత్వాన్ని వదులుకున్నారు. దేశవ్యాప్తంగా రైతులు శిస్తు చెల్లించకుండా, సహాయ నిరాకరణ చేపట్టారు. విదేశీ వస్త్రదుకాణాలను మూసివేశారు. నిర్మాణాత్మక కార్యక్రమాల్లో భాగంగా జాతీయ విద్యాలయాల స్థాపన, స్వదేశీ స్టోర్స్ పంచాయతీ న్యాయస్థానాల ఏర్పాటు, మద్యపాన వ్యతిరేక ఉద్యమం, అంటరానితనానికి వ్యతిరేక ఉద్యమం లాంటి కార్యక్రమాలు చేపట్టారు. గాంధీ చరఖాను స్వదేశీ చిహ్నంగా ప్రకటించారు.

బెంగాల్‌లో సుభాష్ చంద్రబోస్ తొలి ప్రిన్సిపల్‌గా బెంగాల్ జాతీయ కళాశాలను స్థాపించారు. మహ్మదాలీ 1921లో ఢిల్లీలో జామియా మిలియా ఇస్లామియా విద్యా సంస్థను నెలకొల్పారు. కాశీ (బనారస్), గుజరాతీ విద్యాపీఠాలను ఈ ఉద్యమ కాలంలోనే స్థాపించారు. 1921, మార్చి 31, ఏప్రిల్ 1, 2 తేదీల్లో భారత జాతీయ కాంగ్రెస్ ప్రత్యేక సమావేశాలు విజయవాడలో జరిగాయి. పింగళి వెంకయ్య ఈ సమావేశంలోనే జాతీయ పతాకాన్ని రూపొందించి గాంధీజీకి అందించారు. సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా ఆంధ్రదేశంలో చీరాల -పేరాల ఉద్యమం, పెదనందిపాడు పన్నుల నిరాకరణ ఉద్యమం, పుల్లరి సత్యాగ్రహాలు జరిగాయి.

## జలియన్‌వాలా బాగ్ దురంతం

రౌలత్ చట్టం ప్రకారం అమృత్‌సర్‌లో డాక్టర్ సత్యపాల్, సైపుద్దీన్ కిచ్లూలను ప్రభుత్వం అరెస్టు చేసింది. ఈ విషయంపై చర్చించడానికి 1919, ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్ పార్క్‌లో పంజాబ్ ప్రజలు సమావేశమయ్యారు. నాటి పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైఖేల్ ఒ. డయ్యర్ ఆజ్ఞ ప్రకారం నాటి అమృత్‌సర్ మిలటరీ కమాండర్ జనరల్ డయ్యర్ తన సైన్యంతో వచ్చి సమావేశంపై కాల్పులు జరిపాడు. సుమారు 400 మంది ప్రజలు ఈ కాల్పుల్లో మరణించారు. దీన్నే జలియన్‌వాలాబాగ్ దురంతంగా పేర్కొంటారు. ఈ ఘటనకు నిరసనగా రవీంద్రనాథ్ ఠాగూర్ తన 'నైట్‌హుడ్' బిరుదును వదులుకున్నారు. ఆంగ్ల ప్రభుత్వం దీనిపై హంటర్ కమిటీని నియమించింది. భారత జాతీయ కాంగ్రెస్ కూడా మోతీలాల్ నెహ్రూ, సీఆర్ దాస్, ఫజుల్ ఉల్‌హక్, అబ్బాస్ త్యాబ్జీ, ఎం.ఆర్.జయకర్, గాంధీలతో ఒక కమిటీని నియమించింది. జలియన్ వాలా బాగ్ ఘటనకు నిరసనగానే వైస్రాయ్ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్న శంకర్ నాయర్ రాజీనామా చేశాడు.

# సాధించు లేదా మరణించు!

బ్రిటిష్ నిరంకుశ పాలనతో విసిగిన భారతీయులు స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేశారు. గాంధీజీ నేతృత్వంలో జరిగిన పలు ఉద్యమాలు, డూ ఆర్ డై లాంటి శక్తిమంతమైన నినాదాలతో ప్రజల్లో చైతన్యం వచ్చింది. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చేవరకు అది కొనసాగింది. ఈ అంశాలన్నీ పోటీ పరీక్షల దృష్ట్యా కీలకమైనవి.

## ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

### ఆధునిక భారతదేశ చరిత్ర



1942లో క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా జరిగిన సమావేశంలో గాంధీజీతో జవహర్‌లాల్ నెహ్రూ

## గాంధీయుగం - స్వాతంత్ర్యోద్యమ చివరి ఘట్టం

గాంధీ 1920-22 మధ్య సహాయ నిరాకరణ ఉద్యమం, 1930-34 మధ్య ఉప్పు సత్యాగ్రహం నిర్వహించి అన్ని వర్గాల ప్రజలను జాతీయోద్యమంలో భాగస్వాములను చేశారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో క్రిప్స్ రాయబారం విఫలమైంది. దాంతో 1942లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించి "డూ ఆర్ డై" లాంటి నినాదాలిచ్చారు. 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందింది.

1932 నాటి మూడో రౌండ్‌టేబుల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలతో శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. అందులోని అంశాలనే 'భారత ప్రభుత్వ చట్టం - 1935'గా అమల్లోకి తెచ్చారు. ప్రస్తుతం అమల్లో ఉన్న రాజ్యాంగం 1935లో తెచ్చిన చట్టానికి సవరణ చట్టంగా ఆధునిక చరిత్రకారులు పేర్కొన్నారు. ఈ చట్టం ప్రకారం కేంద్రంలో ద్వంద్వ పాలన ప్రవేశపెట్టి, రాష్ట్రాలకు స్వయంపాలన కల్పించారు. భారత జాతీయ కాంగ్రెస్ కేంద్రంలో ద్వంద్వ పాలనను వ్యతిరేకించినప్పటికీ 1937లో ఎన్నికలు జరిగి కాంగ్రెస్ స్వయంగా 7 రాష్ట్రాల్లో, మొత్తంగా 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటుచేసింది. ఈ ఎన్నికలు ముస్లింలీగ్, ఐఎన్‌సీల మధ్య విభేదాలు పెరగడానికి కారణమయ్యాయి. 1939లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. బ్రిటన్‌తో సంబంధమున్న అన్ని దేశాలు రెండో ప్రపంచ యుద్ధంలో ఇంగ్లండ్‌కు సహకరించాలని అప్పటి ఇంగ్లండ్ ప్రధాని చాంబర్లీన్ కోరాడు. నాటి భారతదేశ వైస్రాయ్ లిన్‌లిత్‌గో భారతదేశం కూడా బ్రిటన్ తరఫున యుద్ధంలో పాల్గొంటుందని ప్రకటించాడు. దీన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాలు 1939లో రాజీనామాలు సమర్పించాయి. కాంగ్రెస్ మంత్రివర్గాల రాజీనామాలను ముస్లింలీగ్ విమోచనా దినంగా పాటించింది. యుద్ధంలో ఇంగ్లండ్ ఓడిపోతే నాజీ(జర్మనీ)ల నిరంకుశ అధికారం పెరిగిపోతుందని భయపడిన భారత జాతీయ కాంగ్రెస్ కొన్ని షరతులతో యుద్ధంలో ఇంగ్లండ్‌కు సహకరించడానికి తీర్మానించింది. యుద్ధానంతరం సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని, ఇలా ఏర్పడే కేంద్ర ప్రభుత్వం కేంద్ర శాసనసభకు బాధ్యత వహించాలనే షరతులు పెట్టింది.




రచయిత

బొత్స నాగరాజు

అసిస్టెంట్ ప్రొఫెసర్


### ఆగస్టు ప్రతిపాదనలు (1940 ఆగస్టు 8)

భారత జాతీయ కాంగ్రెస్ తీర్మానానికి సమాధానంగా నాటి భారత వైస్రాయ్ లిన్‌లిత్‌గో 1940 ఆగస్టు 8న కొన్ని ప్రతిపాదనలు చేశాడు. వాటినే 'ఆగస్టు ఆఫర్స్' అంటారు. గవర్నర్ సలహా మండలిని విస్తృతపరచడం, అందులో భారతీయులకు స్థానం కల్పించడం, యుద్ధసలహా సంఘాన్ని ఏర్పరచడం లాంటి అంశాలు అందులో ఉన్నాయి. ఆగస్టు ప్రతిపాదనల్లో సంపూర్ణ స్వాతంత్ర్యం అనే మాట లేకపోవడం లాంటి విషయాలతో విభేదించిన కాంగ్రెస్ వ్యక్తి సత్యాగ్రహాలకు పిలుపునిచ్చింది.

### వ్యక్తి సత్యాగ్రహాలు (1940 అక్టోబరు 17)

యుద్ధ సమయంలో పెద్దఎత్తున ఉద్యమం చేస్తే జర్మనీ నాజీ శక్తులు విజృంభించే అవకాశం ఉన్నందువల్ల భారత జాతీయ కాంగ్రెస్ వ్యక్తి సత్యాగ్రహాలకు పిలుపునిచ్చింది. మొదటి సత్యాగ్రహిగా ఆచార్య వినోబాభావేను, రెండో సత్యాగ్రహిగా జవహర్‌లాల్ నెహ్రూను గాంధీ ఎంపికచేశాడు. ఆ విధంగా 1940 అక్టోబరు 17న ఆచార్య వినోబాభావే ప్రారంభించిన వ్యక్తి సత్యాగ్రహం 1941 డిసెంబరు వరకు కొనసాగింది. జపాన్ 1941 డిసెంబరు 7న అమెరికా సైనిక స్థావరం పెరల్‌హార్బర్‌పై బాంబు దాడి చేయడంతో అమెరికా రెండో ప్రపంచ యుద్ధంలో మిత్రరాజ్యాల తరఫున యుద్ధంలో పాల్గొంది.

### అట్లాంటిక్ చార్టర్ (1941 ఆగస్టు 12)

రెండో ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలోనే 1941 ఆగస్టు 12న అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, ఇంగ్లండ్ ప్రధాని చర్చిల్ అట్లాంటిక్ సముద్రంలో ఒక నౌకపై సమావేశమై 8 అంశాలతో ఒక పథకాన్ని రూపొందించారు. ఈ అంశాలు ప్రపంచ దేశాలన్నింటికీ వర్తిస్తాయని నాటి అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి కార్డెన్ హల్ ప్రకటించాడు. కానీ చర్చిల్ కేవలం జర్మనీ ఆక్రమించిన భూభాగాలకే అట్లాంటిక్ చార్టర్‌లోని అంశాలు వర్తిస్తాయని ప్రకటించాడు. ఫలితంగా యుద్ధంలో ఇంగ్లండ్‌కు సహకరించడానికి భారతదేశం నిరాకరించింది.

### క్రిప్స్ రాయబారం (1942)

రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాటి చైనా అధ్యక్షుడు చాంగ్‌కైషేక్ భారతదేశంలో పర్యటించాడు. అమెరికా అధ్యక్షుడు ఎఫ్‌డీ. రూజ్‌వెల్ట్, చాంగ్‌కైషేక్‌ల ఒత్తిడితో ఇంగ్లండ్ భారత జాతీయ కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరపడానికి 1942 మార్చి 11న క్రిప్స్ రాయబారానికి అంగీకరించింది. 1942 మార్చి 23న సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఢిల్లీ చేరుకుని కొన్ని ప్రతిపాదనలు చేశాడు. యుద్ధానంతరం రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటుచేయడం, రాజ్యాంగం అమల్లోకి వచ్చే వరకు సైన్యం, దేశరక్షణపై ఆంగ్ల ప్రభుత్వానికే అధికారం లాంటి అంశాలు క్రిప్స్ రాయబారంలో ఉన్నాయి. 'భారతదేశానికి మీరు చేయగలిగింది ఇదే అయితే వెంటనే బయలుదేరి విమానంలో ఇంగ్లండ్‌కు వెళ్లండి' అని గాంధీ పేర్కొంటూ దివాళా తీసే బ్యాంకు పేరుమీద రాబోయే తేదీ వేసి ఇచ్చిన చెక్కుగా క్రిప్స్ ప్రతిపాదనలను అభివర్ణించారు. ఫలితంగా క్రిప్స్ రాయభారం విఫలమైంది. ఈ సమయంలోనే అర్ధ నగ్న ఫకీరైన గాంధీ ముందు మనం మోకరిల్లడమా అంటూ చర్చిల్ విమర్శించాడు. నాటి భారత రాజ్యాంగ కార్యదర్శిగా అమేరీ ఉన్నారు.

### మంత్రిత్రయ రాయబారం (1946)

1945 జూన్‌లో ఇంగ్లండ్‌లో చర్చిల్ స్థానంలో లార్డ్ అట్లీ (లేబర్ పార్టీ) అధికారంలోకి వచ్చాడు. అమేరీ స్థానంలో పెథిక్ లారెన్స్ భారత రాజ్య కార్యదర్శిగా నియమితుడయ్యాడు. అట్లీ భారతదేశానికి స్వాతంత్ర్యం ఇస్తామని చెప్పి, రాజ్యాంగ సంస్కరణల అమలు విషయాలు చర్చించడానికి 1946లో ముగ్గురు మంత్రులతో కూడిన బృందాన్ని భారతదేశానికి పంపాడు. దీన్నే కేబినెట్ మిషన్/ మంత్రిత్రయ రాయబారం అని పేర్కొంటారు. దీనిలో పెథిక్ లారెన్స్, సర్‌స్టాఫర్డ్ క్రిప్స్, ఏవీ. అలెగ్జాండర్‌లు సభ్యులు. 1946 మార్చి 23న భారతదేశానికి వచ్చిన కేబినెట్ మిషన్ సభ్యులు అనేక ప్రతిపాదనలు చేశారు. బ్రిటిష్ ఇండియా, స్వదేశీ సంస్థానాలతో యూనియన్ ప్రభుత్వం ఏర్పాటు, కేంద్రానికి రక్షణ, విదేశీ వ్యవహారాలు, రవాణా శాఖలపై అధికారం అప్పగింత, A,B,C గ్రూపులుగా రాష్ట్రాల ఏర్పాటు, రాజ్యాంగ నిర్మాణం కోసం రాజ్యాంగ నిర్మాణసభ ఏర్పాటు లాంటి ప్రతిపాదనలు మంత్రిత్రయ రాయబారంలో చేశారు.

### రాజాజీ ప్రణాళిక (1944)

యుద్ధానంతరం కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు కలిసి ఒక తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు, ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు లాంటి ప్రతిపాదనలతో రాజగోపాలాచారి రూపొందించిన ప్రణాళికనే రాజాజీ ప్రణాళికగా పేర్కొంటారు. కానీ దీన్ని ఇరుపక్షాలు అంగీకరించలేదు.

### వేవెల్ ప్రణాళిక (1945)

1945లో నాటి భారత వైస్రాయ్ లార్డ్ వేవెల్ కొన్ని ప్రతిపాదనలు రూపొందించాడు. కేంద్ర, రాష్ట్ర శాసనసభలకు త్వరలో ఎన్నికలు నిర్వహించడం, రాజ్యాంగ రూపకల్పనకు రాజ్యాంగ సభ ఏర్పాటు, భారతీయులకు స్వయంపాలననివ్వడం, కార్య నిర్వాహక సంఘం ఏర్పాటు, భారతదేశంలో బ్రిటన్ వాణిజ్య ప్రయోజనాల పర్యవేక్షణకు ఒక హైకమిషనర్ నియామకం లాంటి ప్రతిపాదనలు చేశాడు. దీన్నే వేవెల్ ప్రణాళిక అంటారు. వేవెల్ 1945 జూన్ 29న సిమ్లాలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి రూపొందించిన ప్రణాళికను అంగీకరించలేదు.

### తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు: (1946 సెప్టెంబరు 2)

1946 సెప్టెంబరు 2న నాటి వైస్రాయ్ లార్డ్ వేవెల్ విజ్ఞప్తి మేరకు జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ముస్లింలీగ్ తరఫున అయిదుగురు మంత్రులుగా చేరారు. అసంతృప్తితో ఉన్న ముస్లింలీగ్ 1946 ఆగస్టు 16న ప్రత్యక్ష చర్యకు పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా మతకలహాలు చెలరేగాయి. ఈ సమయంలో దేశవిభజన ప్రక్రియను వేగవంతం చేయాలని లార్డ్ మౌంట్ బాటన్ భావించాడు.

### విభజన ప్రణాళిక (జూన్ 3 ప్రణాళిక)

1947 మార్చిలో భారతదేశ వైస్రాయ్‌గా లార్డ్ మౌంట్ బాటన్ వచ్చాడు. భారతదేశంలో పనిచేసిన చివరి బ్రిటిష్ ప్రతినిధి ఆయనే. 1947, జూన్ 3న మౌంట్ బాటన్ విభజన ప్రణాళికను రూపొందించాడు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య సరిహద్దులను నిర్ణయించడానికి సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ అధ్యక్షతన సరిహద్దు కమిషన్‌ను నియమించాడు. చివరికి 1947 ఆగస్టు 14న పాకిస్థాన్, 1947 ఆగస్టు 15న భారతదేశం స్వతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. జిన్నా పాకిస్థాన్ తొలి అధ్యక్షుడిగా, బాబు రాజేంద్రప్రసాద్ భారత తొలి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. భారత తొలి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ, తొలి ఉపప్రధానిగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ నియమితులయ్యారు. ప్రపంచమంతా గాఢ నిద్రలో ఉండగా భారతీయులు తమ దేశ స్వాతంత్ర్యం కోసం మేల్కొని ఉన్నారని నెహ్రూ పార్లమెంటులో ప్రకటించారు.

## క్విట్ ఇండియా ఉద్యమం

క్రిప్స్ రాయబారం విఫలం కావడంతో భారత జాతీయ కాంగ్రెస్ 1942 జులై 14 నే అహ్మదాబాద్‌లో సమావేశమై క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానాన్ని రూపొందించింది. 1942 ఆగస్టు 8న బొంబాయి సమావేశంలో క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానాన్ని ఆమోదించారు. గాంధీ 'డూ ఆర్ డై' (సాధించు లేదా మరణించు) అనే నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చారు. 'భారతదేశాన్ని వదిలి వెళ్లండి' (క్విట్ ఇండియా) అంటూ ఉద్యమం పెద్ద ఎత్తున ప్రారంభమైంది. ఆంగ్ల ప్రభుత్వం జాతీయ నాయకులందర్నీ అరెస్టు చేయడంతో ఉద్యమం హింసాత్మకంగా మారిపోయింది.

దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బాలియాలో చిట్టూ పాండే, మధ్యప్రదేశ్‌లోని సతారాలో వైబీ చవాన్ నాయకత్వాల్లో ప్రజాప్రభుత్వాలు ఏర్పడ్డాయి. బొంబాయిలోని బాందేల్ నుంచి రామ్ మనోహర్ లోహియా, ఉషా మెహతాలు రహస్య రేడియో కార్యక్రమాన్ని నిర్వహించారు. కమ్యూనిస్టులు క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించినప్పటికీ ఆంధ్రాలో చంద్ర పుల్లారెడ్డి ఆ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. మహ్మద్ ఆలీ జిన్నా నాయకత్వంలోని ముస్లింలీగ్ కూడా ఉద్యమాన్ని వ్యతిరేకిస్తూ 'డివైడ్ అండ్ క్విట్' అనే నినాదాన్నిచ్చింది. 1942 ఆగస్టు 12న తెనాలి రైల్వే స్టేషన్‌పై దాడి సమయంలో జరిగిన పోలీసు కాల్పుల్లో ఆరుగురు మరణించారు. పోలీస్‌స్టేషన్లు తగలబెట్టండి, రైల్వే స్టేషన్లు తగలబెట్టండి లాంటి నినాదాలు మిన్నంటాయి. గాంధీ యుగంలో జరిగిన అత్యంత హింసాత్మక ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమమే.



1942లో క్విట్ఇండియా ముసాయిదా తీర్మానాన్ని రాస్తున్న గాంధీజీ

ఈ ఉద్యమ సమయంలోనే నేతాజీ సుభాష్ చంద్రబోస్ 'ఆజాద్ హింద్ ఫౌజ్' ద్వారా ఆంగ్ల ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో క్రమంగా విజయం సాధిస్తున్న ఇంగ్లండ్ భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చే విషయంలో కొంత అనుకూల వాతావరణం ఏర్పడింది. ఈ సమయంలోనే కొన్ని రాజ్యాంగ నిర్మాణ ప్రణాళికలు రూపొందించారు.

# ఆగమన.. నిగమన.. అన్నీ బోధనకే!

**విద్యార్థులకు ఏ పద్ధతిలో బోధిస్తే పాఠం సులభంగా అర్థమవుతుందో ఉపాధ్యాయులకు తెలిసి ఉండాలి. అప్పుడే బోధన ఫలవంతమవుతుంది. సరైన పరిష్కారాలను కనుక్కోవడం నేర్పించగలుగుతారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి తోడ్పడే ఆగమన, నిగమన, విశ్లేషణ, సంశ్లేషణ పద్ధతులు, వాటి లక్షణాలు, గుణాలు, ఉపయోగాల గురించి టెట్ కమ్ టీఆర్‌టీ అభ్యర్థులు అధ్యయనం చేయాలి.**

## బోధనా పద్ధతులు

### ఆగమన పద్ధతి

ఆగమన పద్ధతిని ప్రవేశపెట్టింది - ఫ్రాన్సిస్ బేకన్, ప్రచారం చేసింది - వెస్టాలజీ. ఒక విషయాన్ని అనేకసార్లు పరిశీలించినప్పుడు ఒకే ఫలితాన్ని పొందినట్లయితే మిగతా అన్ని సందర్భాల్లో కూడా అదే ఫలితాన్నిస్తుందని విషయ నిర్ధారణ చేయడమే ఆగమనం.

★ తగినన్ని మూర్త ఉదాహరణల సహాయంతో ఒక సూత్రాన్ని రాబడితే లేదా సాధారణీకరిస్తే అది ఆగమన పద్ధతి.

లక్షణాలు:

- ఉదాహరణ నుంచి సూత్రానికి
- మూర్తం నుంచి అమూర్తానికి.
- ప్రత్యేకం నుంచి సాధారణీకరణకు
- ప్రయోగాలు, పరిశీలనల నుంచి సూత్రాన్ని అనుమేయం చేయడం.




రచయిత

బుడితి ఉపేంద్ర

విషయ నిపుణులు


సోపానాలు:

- అధిక సంఖ్యలో ఉదాహరణలు తీసుకోవడం.
- ఉదాహరణలను పరిశీలించడం.
- ఆ ఉదాహరణల నుంచి సామాన్య సూత్రాన్ని రాబట్టడం.
- మరికొన్ని ప్రయోగాలు, పరిశీలనల ద్వారా ఆ సూత్రం సార్వత్రికమని రుజువు చేయడం.

ఉపయోగించే సందర్భాలు:

- సూత్రీకరణ చేయడానికి
- విషయాన్ని సాధారణీకరించడానికి
- నియమాలు రూపొందించడానికి
- సిద్ధాంతీకరించడానికి
- నిర్వచనాలు ఇవ్వడానికి
- పరిశీలనల ద్వారా అనుమేయం చేయడానికి

ఇతర పేర్లు:

- అనుగమన పద్ధతి
- సూత్రీకరణ పద్ధతి
- అనుమానోపపత్త పద్ధతి
- ప్రతిస్థాపన పద్ధతి

గుణాలు:

- ఇది శాస్త్రీయమైన, మనోవైజ్ఞానిక పద్ధతి
- ఇది తార్కికమైంది. విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందిస్తుంది.
- ఇంటి పని భారాన్ని తగ్గిస్తుంది.
- పరిశోధన, అన్వేషణలు, ఆవిష్కరణలకు తావిస్తుంది.
- ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.
- విద్యార్థులు సూత్రాలను, సాధారణీకరణలను కంఠస్తం చేయనవసరం లేదు.

పరిమితులు:

- ఇది సుదీర్ఘమైన ప్రక్రియ



- అభ్యసనం పరిపూర్ణం కాదు
- సంపూర్ణ నిర్ణయాత్మకం కాదు
- ఉన్నతస్థాయిలో అంతగా ఉపయోగపడదు.

ఉదాహరణలు:

- గళ్ల కాగితం ఆధారంగా దీర్ఘచతురస్ర వైశాల్యానికి సూత్రాన్ని రాబట్టడం.
- ద్వీపకల్ప నదులన్నీ బంగాళాఖాతంలో కలుస్తాయని సాధారణీకరించడం.
- గాలితో పనిచేసే వాయిద్యాలు నోటి ద్వారా గాలి ఊదడం వల్ల శబ్దాన్నిస్తాయి అని సాధారణీకరించడం.

**ఆగమన, నిగమన పద్ధతుల ముఖ్య భేదాలు**

- ఆగమన పద్ధతి ఊర్ధ్వముఖమైన ఆలోచనా విధానం, నిగమన పద్ధతి అధోముఖమైన ఆలోచనా విధానం.
- ఆగమన పద్ధతి ప్రారంభ దశ. నిగమన పద్ధతి అంత్యదశ.
- ఆగమన పద్ధతి పనిముట్టు తయారీలాంటిది. నిగమన పద్ధతి పనిముట్టును వాడుకునేది.
- ఆగమన పద్ధతిలో విద్యార్థి కనుక్కుంటాడు. నిగమన పద్ధతిలో విద్యార్థి అనుకరిస్తాడు.
- ఆగమన, నిగమన పద్ధతులు ఒకదానికొకటి విపర్యయాలు, పూరకాలు.
- ఆగమన పద్ధతి ద్వారా కనుక్కున్న సూత్రాన్ని నిగమన పద్ధతి ద్వారా గానీ, ప్రయోగశాల పద్ధతి ద్వారా గానీ నిరూపించాలి.
- నిర్దిష్టాంశాల నుంచి సాధారణాంశాలను రూపొందించడమే ఆగమనం - ఫౌలర్
- ప్రత్యేకాంశాల నుంచి సాధారణాంశాలను రూపొందించడమే ఆగమనం - జీవన్

### నిగమన పద్ధతి

నిగమన విధానాన్ని అనుసరించి అరిస్టాటిల్ తర్కాన్ని ప్రత్యేక శాస్త్రంగా రూపొందించారు. ఈ పద్ధతిని ప్రచారం చేసింది - అమోఘస్ కొమోనియస్.

- శాస్త్రీయ సత్యాలను, సిద్ధాంతాలను, సూత్రాలను, సాధారణీకరణాలను ప్రత్యేక సందర్భాలకు అన్వయించి, వాటి యదార్థతను తెలుసుకునేదే నిగమన పద్ధతి.

లక్షణాలు:

- సూత్రం నుంచి ఉదాహరణకు
- అమూర్తం నుంచి మూర్తానికి
- సాధారణీకరణ నుంచి ప్రత్యేకాంశానికి

సోపానాలు:

- సమస్యను పరిచయం చేయడం.
- దత్తాంశాన్ని పరిశీలింపచేయడం
- సూత్రాన్ని ప్రవేశపెట్టడం
- సూత్ర అనుప్రయుక్తం
- సరిచూడటం.

ఉపయోగించే సందర్భాలు:

- సూత్రాలను ఉపయోగించడం ద్వారా సమస్య సాధనకు ప్రాధాన్యం ఉన్నపుడు.
- సూత్రావిష్కరణకు ప్రాధాన్యం లేనప్పుడు.
- విద్యార్థులు స్వయంగా సూత్రాన్ని ఆవిష్కరించడం కష్టమైన సందర్భంలో
- పునర్విమర్శ సమయంలో.
- అభ్యసనం చేసిన అంశాలు/ భావనలకు తుదిరూపం ఇవ్వడానికి.
- సూత్రం నుంచి సూత్రాన్ని, సిద్ధాంతం నుంచి సిద్ధాంతాన్ని రాబట్టడానికి.

**టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం**

**బోధనా పద్ధతులు**

గుణాలు:

- ఇది సంక్షిప్తమైంది.
- వేగాన్ని, కచ్చితత్వాన్ని, నైపుణ్యాన్ని, సమర్థతను పెంపొందిస్తుంది.
- అభ్యాసం, ఆవర్తనం, అనుబంధ కార్యక్రమాలకు అవకాశం ఉంది.
- జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుంది.
- పునర్విమర్శకు అనుకూలం.

పరిమితులు:

- అభ్యసన ప్రక్రియలో విద్యార్థులు క్రియాత్మక భాగస్వాములు కాలేరు.
- ప్రజ్ఞ, అవగాహనల కంటే స్మృతికి ప్రాధాన్యం ఎక్కువ.
- సూత్రాన్ని మరిచిపోతే తిరిగి స్థాపించుకోలేరు.
- ఇంటి పనిభారాన్ని పెంచుతుంది.

ఇతర పేర్లు:

- యూక్లిడ్ శోధనా పద్ధతి
- సూత్ర ప్రయోగ పద్ధతి

ఉదాహరణలు

- $I = \frac{PTR}{100}$ నుంచి $P = \frac{100\,I}{TR}$ ను ఉత్పాదించడం
- $4x^2 - 81$ ను కారకాలుగా రాయండి.
- పైకి వెళ్లే కొద్దీ ఉష్ణోగ్రత పెరుగుతుందని తెలుసుకున్న విద్యార్థి వివిధ ఎత్తుల్లో ఉన్న ప్రదేశాల ఉష్ణోగ్రతలను పరిశీలించి, నిర్ధారించుకోవడం.
- ఆమ్లాలు నీలిలిట్మస్ కాగితాన్ని ఎరుపు రంగులోకి మారుస్తాయని తెలుసుకుని దాన్ని సల్ఫ్యూరిక్ ఆమ్లానికి అన్వయించి చూడటం.

### విశ్లేషణ పద్ధతి

విశ్లేషణ పద్ధతికి ఆద్యుడు థామస్ యంగ్ (అమెరికా) సమస్యా పరిష్కారం కోసం సమస్యను చిన్నచిన్న భాగాలుగా విడగొట్టి, అందులోని కీలక భావనలను వెలుగులోకి తేవడమే విశ్లేషణ.

లక్షణాలు

- సారాంశం నుంచి దత్తాంశానికి
- తెలియని విషయం నుంచి తెలిసిన విషయానికి
- ఆశించిన పర్యవసానం వచ్చేవరకు అవసరమైన తార్కిక సోపానాలతో దత్తాంశం వైపు దారితీసే తార్కిక విధానం.
- సమస్యా స్థానంలో ప్రతి సోపానానికి కారణం ఉంటుంది.
- సమస్యలో "ఏం కనుక్కోవాలి"? అనే ప్రశ్నతో ప్రారంభమవుతుంది.
- ఏకవస్తు మార్గ సమస్యల సాధనకు ఉపయోపడుతుంది.

### సంశ్లేషణ పద్ధతి

ఈ పద్ధతికి ఆద్యుడు హెర్బార్ట్ స్పెన్సర్. సంశ్లేషణ అంటే విడిగా ఉన్న అంశాలను అర్థవంతంగా ఏకం చేయడం. గణితంలో నేర్చుకున్న సూత్రాలను, విషయాలను కలిపి వాటి ఆధారంగా సమస్యను సాధించడమే సంశ్లేషణ. అంటే తెలిసిన సత్యాలను ఒకచోట చేర్చి తెలియని సత్యాన్ని గ్రహించడమే సంశ్లేషణ.

లక్షణాలు

- దత్తాంశం నుంచి సారాంశానికి
- తెలిసిన విషయం నుంచి తెలియని విషయానికి.
- ఆశించిన పర్యవసానం వచ్చేవరకు ఆవశ్యక సోపానాలను అనుసరించే పద్ధతి.
- గణిత గ్రంథరచనలో ఈ పద్ధతిని ఎక్కువగా ఉపయోగిస్తారు.

**విశ్లేషణ, సంశ్లేషణ పద్ధతుల మధ్య భేదాలు**

- విశ్లేషణ పద్ధతి ఆలోచనా ప్రక్రియ. సంశ్లేషణ పద్ధతి ఆలోచనా ఫలితం.
- విశ్లేషణ పద్ధతి అనియత రూపంలో ఉంటే సంశ్లేషణ పద్ధతి నియత రూపంలో ఉంటుంది.
- విశ్లేషణ పద్ధతి నిర్మాణాత్మకమైంది. కాగా సంశ్లేషణ పద్ధతి సమాచారాత్మకమైంది.
- విశ్లేషణ యాధృచ్ఛికమైంది, సంశ్లేషణ నియతమైంది.
- విశ్లేషణ యత్నదోష పద్ధతిలో సాగుతుంది. సంశ్లేషణ యత్నదోషం లేకుండా సాగుతుంది.



**మీ లక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయా?**

లక్ష్యాలు స్పష్టంగా ఉండేలా చూసుకోవడం ముఖ్యం. అందుకోసం మీరు ఆ లక్ష్యం ద్వారా ఏం సాధించాలనుకుంటున్నారో, దాన్ని నిర్దేశించుకోవడం వెనుక ఉద్దేశమేంటో వివరంగా కాగితంపై రాయండి. దాన్ని చేరుకోవడానికి మీ సమగ్ర ప్రణాళికను ఆవిష్కరించండి. లక్ష్యసాధన దిశగా మీ పురోగతిని ఎలా కొలుస్తారో పేర్కొనండి. అప్పుడే మీ లక్ష్యం మీకు స్పష్టంగా కనపడుతుంది.

– జాన్ బ్రోసియో, బిజినెస్ కోచ్



**సాకులు వద్దు.. బాధ్యతలు తీసుకోండి**

మీ వైఫల్యాలకు ఇతరులను నిందించడం మానేయండి. ప్రతిసారి సాకులు చెప్పడం ఆపేయండి. పని మొదలుపెట్టడానికి సరైన సమయం కోసం ఎదురుచూడటం వృథా అని తెలుసుకోండి. బాధ్యతలు తీసుకోవడం మొదలుపెట్టండి. పనిని ప్రారంభించడానికి ఈ క్షణమే తగిన సమయమని గుర్తించండి. మీకు కావాల్సిన జీవితాన్ని నిర్మించుకోవడం మీ చేతుల్లోనే ఉందని అర్థం చేసుకోండి.

– డేనియల్ స్కుటెరి, మెడిటేషన్ కోచ్

# ఆదర్శాలు.. విలువలే ఆధారం!

## పాఠ్యపుస్తకం

- నూతన పాఠ్యపుస్తకాల నిర్మాణాన్ని కింది వెన్‌చిత్రం ఆధారంగా సూచించవచ్చు.




ముందుగా పాఠ్యప్రణాళికను ఎన్నుకుని, దాన్ని ఇతివృత్తాలుగా విభజించి, అందులో సిలబస్‌ను నిర్దేశిస్తారు. వీటిలో అతి విస్తృతమైంది పాఠ్య ప్రణాళిక, కాగా సంకుచితమైంది సిలబస్.



రచయిత
బుడితి ఉపేంద్ర
విషయ నిపుణులు

## నిర్వచనాలు

- "తరగతి గది ఉపయోగం కోసం ఆయా రంగాల్లో ప్రతిభ ఉన్న వ్యక్తులతో సాధారణ బోధనా ప్రక్రియలతో రూపొందించిన సాధనం" - బేకన్
- "పాఠ్యపుస్తకం ఒక బోధనోపకరణం. బోధనా విషయాన్ని ప్రతిపాదించడానికి సహకరించే విషయంతో ఉన్న పుస్తకం" – వెబ్‌స్టర్
- "పాఠ్యపుస్తకం అనేది ఏ రంగానికి చెందినదైనా, ఏ రకానికి చెందినదైనా ఒక నిర్దిష్ట స్థాయి ఉన్న పుస్తకం." – లేంగ్
- "పాఠ్యపుస్తకమనేది ఒక సబ్జెక్టులో ప్రధాన మార్గదర్శక సూత్రాలన్నీ ఉన్న ఒక పుస్తకం" – చాంబర్లీన్ ఇంగ్లిష్ నిఘంటువు.
- "పాఠ్యపుస్తకం అనేది ఒక ప్రత్యేకమైన అధ్యయన శాఖకు ప్రాథమిక లేదా అనుబంధంగా ఉండే ప్రామాణిక గ్రంథం" – లాంగ్
- "పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో తరగతి గదిలో ఉపయోగించే మేలిమి బోధనోపకరణం. మొత్తం తరగతి గదికి ఉపయోగపడుతుంది"– సింప్సన్
- "ఆధునిక పరిస్థితుల్లో ఉన్న సమాజ ఆదర్శాలు, విలువల ఆధారంగా పాఠ్య పుస్తకాలను రూపొందిస్తారు" – బ్రిగ్స్
- "నా ఉద్దేశం ప్రకారం విద్యార్థికి నిజమైన పాఠ్యపుస్తకం అతడి ఉపాధ్యాయుడే/ గురువే" – మహాత్మా గాంధీ
- "పాఠ్య గ్రంథాన్ని విశ్వాసం ఉన్న సేవకుడిగా ఉపయోగించాలి. కానీ చెడ్డ యజమానిగా కాదు" – ఫ్రాన్సిస్ బేకన్

**భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే అత్యుత్తమ పరిశ్రమ తరగతి గది. అక్కడే విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని విషయాలతోపాటు నిత్యజీవితానికి సంబంధించిన ఎన్నో అంశాల గురించి నేర్చుకుంటారు. 3 నుంచి 8 వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల్లో పేర్కొన్న ఇతివృత్తాలు, వాటికి సంబంధించిన కృత్యాల గురించి ఉపాధ్యాయ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలి.**



## టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం

## సోషల్ స్టడీస్ - మెథడాలజీ

### నూతన పాఠ్యపుస్తకాల్లోని వివిధ సబ్జెక్టుల్లో ఇతివృత్తాలు

☆ 1, 2 తరగతుల పరిసరాల విజ్ఞానం ఇతివృత్తాలు - 12 అవి:
1. ఆహారం 2. కుటుంబం 3. మొక్కలు
4. జంతువులు 5. మానవ శరీరం
6. సహజ వనరులు 7. సహజ దృగ్విషయాలు
8. ప్రయాణం 9. రవాణా 10. నివాసాలు
11. మన గ్రామం 12. పదార్థాలు.

☆ 3, 4, 5 తరగతుల E.V.S ఇతివృత్తాలు - 13. అవి:
1. ఆహారం 2. కుటుంబం 3. మొక్కలు
4. జంతువులు 5. మానవ శరీరం
6. సహజ వనరులు 7. సహజ దృగ్విషయాలు
8. ప్రయాణం 9. నివాసాలు 10. పదార్థాలు
11. దుస్తులు 12. మన రాజ్యాంగం 13. చరిత్ర.

☆ 6 నుంచి 8 తరగతుల భౌతికశాస్త్రం ఇతివృత్తాలు - 5
1. పదార్థాలు 2. వస్తువులు ఎలా పనిచేస్తాయి?
3. కదిలే వస్తువులు, ప్రజల ఆలోచనలు
4. సహజ వనరులు 5. సహజ దృగ్విషయాలు

☆ 6 నుంచి 8 తరగతుల జీవశాస్త్ర ఇతివృత్తాలు - 4
1. మన ఆహారం 2. సజీవ ప్రపంచం
3. జీవులు వేటితో నిర్మితం అవుతాయి?
4. సహజ వనరులు

☆ 6 నుంచి 8 తరగతుల సాంఘికశాస్త్రం ఇతివృత్తాలు-6
1. భూమి - వైవిధ్యం
2. ఉత్పత్తి వినిమయం, జీవనాధారాలు
3. రాజకీయ వ్యవస్థ - పరిపాలన
4. సామాజిక వ్యవస్థలు - అసమానతలు
5. మతం - సమాజం 6. సంస్కృతి - సమాచారం

### పాఠ్యపుస్తక మూల్యాంకనం

పాఠ్యపుస్తక సమర్థతను తెలుసుకోవడానికి రెండు రకాల సాధనాలు ఉన్నాయి. అవి:
1. హంటర్ స్కోర్ కార్డ్ 2. వోగల్స్ స్పాట్ చెక్‌లిస్ట్

**హంటర్ స్కోర్ కార్డ్:** దీనిలో 1000 పాయింట్ల స్కేలు ఆధారంగా మదింపు చేస్తారు. అవి:

| మాపనాంశం | స్కోరు |
|---|---|
| రచయిత విద్యార్హతలు, వృత్తిలో గడించిన అనుభవం | 60 |
| పుస్తక భౌతికరూపం | 100 |
| మనో వైజ్ఞానిక అంశాలు | 300 |
| విషయానికి | 250 |
| భాషా శైలి | 100 |
| అభ్యాసాలు | 140 |
| ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధం | 50 |
| | 1000 |

**వోగల్స్ స్పాట్ చెక్‌లిస్ట్:** ఇందులో 10 ముఖ్యాంశాలు ఉన్నాయి. ప్రతి ముఖ్యాంశానికి రెండు ప్రత్యేకాంశాలు, ప్రతి ప్రత్యేకాంశానికి రెండు పాయింట్లు ఉంటాయి.

పది ముఖ్యాంశాలు
1. రచయితకు ఉన్న విద్యార్హతలు
2. విషయాన్ని కూర్పు చేసే పద్ధతి
3. పుస్తక రచనా పద్ధతి 4. పుస్తకంలోని విషయం
5. అవలంబించిన కచ్చితత్వం 6. చదవదగ్గ స్థాయి
7. అనుసరించదగ్గ స్థాయి 8. బోధనోపకరణాలు
9. పటాలు 10. పుస్తక రూపం

**గమనిక:**
- 6 నుంచి 8వ తరగతి వరకు సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాల్లో సిలబస్‌ను అమర్చడానికి ఉపయోగించిన పద్ధతి → సమ్మిళిత పద్ధతి
- 9, 10 తరగతుల సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాల్లో సిలబస్‌ను అమర్చడానికి ఉపయోగించిన పద్ధతి → అంశాల పద్ధతి.
- ఎన్‌సీఎఫ్-2005 పాఠశాల స్థాయిలో పౌరశాస్త్రాన్ని తొలగించి, దాని స్థానంలో రాజనీతి శాస్త్రాన్ని ప్రవేశపెట్టమని సూచించింది.

**మొదటి పాఠ్య పుస్తకం:** మొదటి పాఠ్యపుస్తకం పేరు ద స్కూల్ మాస్టర్స్ అసిస్టెంట్ (The School Master's Assistant). దీన్ని రచించింది థామస్ డిల్‌వర్త్. ఇందులో పాఠ్య విషయం తార్కిక క్రమంలో లేదు. సూత్రాలు, ధర్మాలు, నియమాల కంఠస్తానికి ఎక్కువగా ప్రాధాన్యమిచ్చారు.

### పరిసరాల విజ్ఞానం పుస్తక తాత్వికత

- NCF - 2005 సూచన మేరకు 1, 2 తరగతుల పరిసరాల విజ్ఞానం పాఠ్యపుస్తకాలను భాష, గణితాల్లో అంతర్భాగం చేశారు.
- 3, 4, 5 తరగతులకు పరిసరాల విజ్ఞానాన్ని 'మనం మన పరిసరాలు' పేరిట పుస్తకంగా ముద్రించి ఇచ్చారు.

ఈ EVS పుస్తకంలో ప్రతి పాఠ్యాంశంలో కింది కృత్యాలు ఉంటాయి.

1. **ఆలోచించి చెప్పండి:** ఉపాధ్యాయుడు దీన్ని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి.
2. **జట్టుపని:** దీన్ని జట్టు కృత్యంగా నిర్వహించాలి.
   - ఉపాధ్యాయుడు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చి విద్యార్థి ప్రదర్శనను సరిదిద్దాలి.
3. **ఇలా చేయండి:** ఇవి ప్రయోగాలకు సంబంధించినవి.
   - వీటిని వ్యక్తిగతంగా లేదా జట్టు కృత్యంగా నిర్వహించవచ్చు. అలాగే పాఠశాలలో లేదా ఇంటి వద్ద నిర్వహింపజేయవచ్చు.
4. **సేకరించండి:** విద్యార్థులను జట్లుగా సమాజంలోకి, పరిసరాల్లోకి పంపి, విషయ సేకరణ చేయించాలి.
5. **కీలక పదాలు:** పాఠం వెనుకున్న కీలక పదాల్లో ప్రతి పదాన్ని వ్యక్తిగతంగా అడిగి, అవగాహనను తెలుసుకుని లోపాలు సరిదిద్దాలి. దీనికి ప్రత్యేకంగా ఒక పీరియడ్ కేటాయించాలి.
6. **మనం ఎంతవరకు నేర్చుకున్నాం?:** వీటిని పిల్లలతో సొంతంగా చేయించాలి.
   - ఈ కృత్యంలోని ఒక్కొక్క సామర్థ్యానికి ఒక్కో పీరియడ్ వంతున 6 సామర్థ్యాలకు 6 పీరియడ్లు కేటాయించాలి.
7. **నేను ఇవి చేయగలనా?:** ఈ అభ్యాసం స్వీయ మూల్యాంకనానికి సంబంధించింది. తరగతి గదిలోని 80% మంది పిల్లలు ఇందులోని కృత్యాలను చేయగలిగినప్పుడు మాత్రమే తర్వాతి పాఠానికి వెళ్లాలి.

- 3 నుంచి 5 తరగతుల గణిత పుస్తకం - తాత్వికత.

గణిత పాఠ్య పుస్తకంలో కింది కృత్యాలు ఉన్నాయి. అవి:

1. **ఇవి చేయండి:** ఇందులోని సమస్యలను విద్యార్థులే స్వయంగా సాధించాలి. ఇవి భావనపై అవగాహన ఏర్పడిందీ లేనిదీ తెలుపుతాయి.
2. **ప్రయత్నించండి:** ఇవి విద్యార్థుల్లో ఆలోచనలను రేకెత్తించి, సవాళ్లు స్వీకరించేలా ఉంటాయి.
3. **ఆలోచించండి – చర్చించండి:** ఇవి జట్టు కృత్యాలు. ఇవి విద్యార్థి నేర్చుకున్న భావనల పరిధి దాటి ఉంటాయి.

   ఇవి విద్యార్థుల స్థాయిని పరీక్షిస్తాయి. పిల్లలకు అదనపు అభ్యాసంగా దోహదపడతాయి. భావనను మరింత లోతుగా విస్తృతంగా అవగాహన చేసుకోవడానికి ఉపయోగపడతాయి.
4. **అభ్యాసం:** ఇవి అధ్యాయంలో నేర్చుకున్న అన్ని భావనలకు సంబంధించినవి.

   వీటిని ఇంటిపనిగా గానీ, విరామ సమయంలో గానీ సాధింపజేయవచ్చు.

**గమనిక:** ఇవి చేయండి, ప్రయత్నించండి కృత్యాల్లోని సమస్యలను మాత్రం ఉపాధ్యాయుడి సమక్షంలో మాత్రమే సాధించాలి. అవసరమైతే ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.

### గతంలో అడిగిన ప్రశ్నలు

1. హంటర్ స్కోరు కార్డులో ఎక్కువ పాయింట్లు కేటాయించిన అంశం? (టెట్, జనవరి 2018)
   1) భాషా శైలి 2) మనోవైజ్ఞానిక సూత్రం
   3) అభ్యాసాలు 4) పుస్తక భౌతికరూపం
2. పరిసరాల విజ్ఞానంలో యూనిట్ చివర మూల్యాంకన భాగం శీర్షిక? (టెట్, జనవరి 2018)
   1) నేనివి చేయగలనా? 2) జట్లుగా చర్చించండి
   3) మీకు తెలుసా?
   4) మనం ఎంతవరకు నేర్చుకున్నాం?
3. ఎన్‌సీఎఫ్-2005 ప్రకారం, సాంఘికశాస్త్ర ఇతివృత్తాల్లో లేనివి? (టెట్, జనవరి 2018)
   1) భూమి - వైవిధ్యం
   2) ఉత్పత్తి వినియమం, జీవనాధారాలు
   3) రాజకీయ వ్యవస్థలు పరిపాలన
   4) వ్యవసాయం, పశు సంపద
4. 'పాఠ్యపుస్తకాన్ని విశ్వసనీయమైన సేవకుడిగా ఉపయోగించాలి కానీ చెడ్డ యజమానిగా కాదు' అని పేర్కొన్నది?
   1) గాంధీజీ 2) బేకన్ 3) లాంగ్ 4) సింప్సన్

**జవాబులు**

1) 2 2) 3 3) 4 4) 1

# ప్రతిభ

## టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం

### సోషల్ స్టడీస్

#### మూల్యాంకనం

★ జాతీయ విద్యా పరిశోధన సంస్థ (NCERT) నిర్వచనం ప్రకారం మూల్యాంకనం అంటే సరైన నిర్ధారణ:
1) లక్ష్యాలు ఏ మేరకు సాధించడమైంది?
2) తరగతి గదిలో సమకూర్చిన అభ్యసనానుభవాల పటిష్టతా తీరు ఏ విధంగా ఉంది?
3) విద్యాగమ్యాలు ఎంత ఉత్తమ స్థాయిలో సాధించారు
4) పైవన్నీ

జవాబు: 4

# లక్ష్యాత్మక పరీక్షకు ఉదాహరణ ఏది...?



రచయిత: డి. రవీంద్ర, విషయ నిపుణులు

1. వస్తువులు/ అంశాలు/ సంఘటనలు/ గుణాల విలువలు నిర్ధారించడానికి సామాజిక, సాంస్కృతిక లేదా శాస్త్రీయ ప్రామాణికతలకు అనుగుణంగా సంకేతాలను ఉపయోగించడమే మూల్యాంకనం అని పేర్కొన్నది ఎవరు?
   1) లిండ్‌మాన్ 2) బ్రాడ్ ఫీల్డ్
   3) రాల్ఫ్‌టేలర్ 4) స్టఫ్‌బీమ్
2. ఒక వస్తువు/ అంశం గుణాన్ని, రూపాన్ని, పరిమాణాన్ని, స్వభావాన్ని, బరువును ఒక ప్రామాణిక సూత్రం ద్వారా అంకెలతో జతపరచి పోల్చగలిగే విధానాన్ని ఏమంటారు?
   1) మూల్యాంకనం 2) నికష
   3) మాపనం 4) పరీక్ష
3. నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన సమాచారాన్ని అందించేది మూల్యాంకనం అని నిర్వచించింది ఎవరు?
   1) స్టఫ్‌బీమ్ 2) స్క్రైవన్ 3) రాల్ఫ్‌టేలర్ 4) బ్లూమ్స్
4. విద్యార్థుల్లో 'నిజాయతీ, విశ్వాసం' లాంటి లక్షణాలను మాపనం చేయాల్సి ఉంటుంది. ఇవి ఏ రంగానికి చెందిన లక్ష్యాలుగా పేర్కొంటారు?
   1) జ్ఞాన రంగం 2) భావావేశ రంగం
   3) మానసిక చలనాత్మక రంగం 4) ఏదీకాదు
5. ప్రతి ఉపాధ్యాయుడు మాపన దోషాలు తెలుసుకుని తాను మాపనం చేసే లక్షణాన్ని విశ్లేషించాలని ఉపాధ్యాయులను హెచ్చరించింది ఎవరు?
   1) లిండ్‌మాన్ 2) బ్రాడ్ ఫీల్డ్
   3) స్క్రైవన్ 4) పైవారందరూ
6. 'విద్యా లక్ష్యాలు ఎంతవరకు సాధించడం జరిగిందో తెలుసుకునే విధానమే మూల్యాంకనం' అని నిర్వచించింది ఎవరు?
   1) రాల్ఫ్‌టేలర్ 2) స్టఫ్‌బీమ్
   3) విద్యాసారస్వం 4) ఎన్‌సీఈఆర్‌టీ
7. విద్యారంగంలో మాపనం ఏ పద్ధతిలో జరుగుతుంది?
   1) ప్రత్యక్ష పద్ధతి 2) పరోక్ష పద్ధతి
   3) పరిశీలనా పద్ధతి 4) ఏదీకాదు
8. మూల్యాంకన స్వభావం ఏది?
   1) పరిమాణాత్మకం 2) గుణాత్మకం
   3) విద్యా కార్యక్రమ సామర్థ్యాన్ని మెరుగుపరచడం
   4) పైవన్నీ
9. మూల్యాంకనం ద్వారా ఏ రంగాన్ని మాపనం చేయొచ్చు?
   1) జ్ఞాన రంగం 2) భావావేశ రంగం
   3) మానసిక చలనాత్మక రంగం 4) పైవన్నీ
10. ఏ రంగంలో విద్యార్థుల సాధనను కచ్చితంగా, నిర్దుష్టంగా మాపనం చేయలేం?
    1) జ్ఞాన రంగం 2) భావావేశ రంగం
    3) మానసిక చలనాత్మక రంగం 4) ఏదీకాదు
11. బెంజిమెన్ ఎస్. బ్లూమ్స్ విద్యా ప్రక్రియలో పేర్కొన్న పరస్పర సంబంధం ఉన్న అంశాలు ఏవి?
    1) లక్ష్యాలు - స్పష్టీకరణలు
    2) లక్ష్యాలు - బోధనోపకరణాలు - బోధన పద్ధతులు
    3) లక్ష్యాలు - అభ్యసనానుభవాలు - మూల్యాంకనం
    4) లక్ష్యాలు - ఆశయాలు - స్పష్టీకరణలు
12. విద్యార్థుల బలహీనతలను, పాఠ్యాంశాల అవగాహనలోని లోపాలను తెలుసుకోవడానికి చేపట్టే మూల్యాంకనం ఏది?
    1) డయాగ్నోస్టిక్ 2) నిర్మాణాత్మకత
    3) సంకలనాత్మకత 4) ఏదీకాదు
13. విశ్లేషణాత్మక మూల్యాంకనం ఏ సందర్భంలో ఉపయోగకరమైంది?
    1) తప్పులను సరిదిద్దడంలో
    2) అభ్యసన సామర్థ్యం మెరుగుపరచడంలో
    3) ఫలితాలు ప్రకటించడంలో
    4) పైవన్నీ
14. బోధన జరుగుతున్నప్పుడు లేదా బోధించిన వెనువెంటనే ఉపాధ్యాయులు చేపట్టే మూల్యాంకనం ఏది?
    1) రూపణ మూల్యాంకనం
    2) లోపనిర్ధారణ మూల్యాంకనం
    3) సంకలన మూల్యాంకనం 4) ఏదీకాదు
15. విద్యార్థుల మూర్తిమత్వానికి సంబంధించి లక్షణాంశాల జాబితాకు ఎదురుగా పరిమాణాత్మక పదాలు 1) ఎల్లప్పుడూ 2) అప్పుడప్పుడూ 3) ఎప్పుడూ లేమి అని తెలుపుతూ రూపొందించే మూల్యాంకన సాధనం ఏది?
    1) శోధన సూచికలు 2) నిర్ధారణ మాపనులు
    3) పరిశీలన 4) సంచరిత పరిశీలన
16. సంఘటనా రచనా పత్రం నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్త ఏది?
    1) వ్యక్తి నిష్టతకు తావుండకూడదు.
    2) సాధారణ, అసాధారణ సంఘటనల నమోదు
    3) పక్షపాత వైఖరికి తావుండకూడదు
    4) పైవన్నీ
17. పాఠశాలలో విద్యార్థి సమగ్రమైన అభివృద్ధి చిత్రాన్ని అందజేసే రికార్డును ఏమంటారు?
    1) క్రమాభివృద్ధి పత్రం 2) సంఘటన రచనా పత్రం
    3) ఉపాఖ్యాన రికార్డు 4) శోధన సూచిక
18. వ్యక్తి నుంచి కావల్సిన సమాచారాన్ని ముఖాముఖిగా, ప్రత్యక్షంగా సంభాషణల ద్వారా సేకరించడాన్ని ఏమంటారు?
    1) ప్రయోజ్యుడు 2) పరిపృచ్ఛ
    3) పరీక్షకుడు 4) పైవన్నీ
19. మూల్యాంకనం వల్ల ఎవరికి ప్రయోజనం కలుగుతుంది?
    1) ఉపాధ్యాయులకు 2) విద్యార్థులకు
    3) పాఠశాల నిర్వహణ అధికారులకు 4) పైవారందరికీ
20. విద్యార్థి తరగతి మొత్తం నిష్పాదనను తెలుసుకోవాలంటే ఉపాధ్యాయులకు దోహదపడే శాస్త్రం ఏది?
    1) సాంఘికశాస్త్రం 2) సాంఖ్యకశాస్త్రం
    3) మనస్తత్వశాస్త్రం 4) పైవన్నీ
21. Test అనే పదం ఏ లాటిన్ పదం నుంచి వచ్చింది?
    1) Testum 2) Testunaic
    3) Tester 4) Tutanic
22. Testum అంటే ఏమిటి?
    1) ఒక ప్రత్యేకమైన చిన్న మట్టి కంటె (పాత్ర)
    2) ఒక ప్రత్యేకమైన రాగి మిశ్రమ పాత్ర
    3) ఒక ప్రత్యేకమైన ఇనుప మిశ్రమ పాత్ర
    4) ఒక ప్రత్యేకమైన వెండి మిశ్రమ పాత్ర
23. త్రాసులోని ముల్లు/ సూచి (The pointer of balance) అంటే ఏమిటి?
    1) ఎగ్జామ్ 2) మాపనం
    3) మూల్యాంకనం 4) ఏదీకాదు
24. మూల్యాంకనం ఉద్దేశం ఏది?
    1) శ్రేణీకరణం 2) మార్గదర్శకత్వం
    3) పునర్బలనం 4) పైవన్నీ
25. క్రమాభివృద్ధి పత్రంలోని రకం ఏది?
    1) అరలున్న సంచి 2) కార్డు రకం
    3) పుస్తక రూపం 4) పైవన్నీ
26. ఉమ్మడి రాష్ట్రంలో (ఆంధ్రప్రదేశ్) పుస్తక రకం క్రమాభివృద్ధి పత్రాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
    1) 1960 - 61 2) 1969 -71
    3) 1974 - 75 4) 1979 - 80
27. ప్రతి వ్యక్తిలో అచేతనంగా కొన్ని లక్షణాలు, ఆలోచనలు, భావనలు, ఉద్వేగాలు, ఘర్షణలు మొదలైన వాటిని మూల్యాంకనం చేయడానికి దోహదపడే సాధనాలు?
    1) రాత పరీక్షలు 2) ప్రక్షేపక పరీక్షలు
    3) మౌఖిక పరీక్షలు 4) పైవన్నీ
28. బోధన - అభ్యసనం - మూల్యాంకనం అనేవాటిని ఏ విధంగా పేర్కొంటారు?
    1) మూల్యాంకనా సాధనాలు 2) త్రివిధ ధ్రువాలు
    3) మాపన ప్రక్రియ 4) బోధన క్రమాలు
29. బోధన తదుపరి నిర్వహించే చిన్నచిన్న పరీక్షల ద్వారా విద్యార్థులు తమ తమ బోధన - అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసి, తద్వారా పొందిన సమాచారం నుంచి తమను తాము సరిదిద్దుకోవడానికి అవసరమైన చర్యలను తీసుకోవడానికి ఉపయోగపడే మూల్యాంకనం ఏది?
    1) నిర్మాణాత్మక మూల్యాంకనం
    2) లోప నిర్ధారణ మూల్యాంకనం
    3) సంకలన మూల్యాంకనం 4) పైవన్నీ
30. విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను, సమర్థతను గుర్తించి అంచనా వేసి, చేసే మూల్యాంకనాన్ని ఏమంటారు?
    1) నిర్మాణాత్మక మూల్యాంకనం
    2) ప్రాయక్తిక మూల్యాంకనం
    3) సంకలన మూల్యాంకనం 4) ఏదీకాదు
31. విద్యార్థి భవిష్యత్‌లో ఏ రంగంలో రాణించగలడో నిర్ణయించడానికి ఉపయోగపడే మూల్యాంకనం ఏది?
    1) సంకలనాత్మక మూల్యాంకనం
    2) ప్రాయక్తిక మూల్యాంకనం
    3) రూపన మూల్యాంకనం
    4) సమస్యావిధాన మూల్యాంకనం
32. మౌఖిక పరీక్షలకు సంబంధించి సరికాని అంశం ఏది?
    1) పూర్వజ్ఞానాన్ని పరిశీలించవచ్చు.
    2) ఉచ్ఛారణ, అవగాహన లోపాలను సరిదిద్దవచ్చు
    3) విషయ నిష్టత అధికంగా ఉండటం
    4) వ్యాసరూప పరీక్షల్లోని లోపాలు సరిదిద్దవచ్చు
33. భారతదేశంలో విషయతంత్ర పరీక్షలను ప్రవేశపెట్టాలని సూచించింది ఎవరు?
    1) డా. లక్ష్మణస్వామి మొదలియార్
    2) డా. బెంజిమెన్స్ బ్లూమ్స్
    3) డా. సర్వేపల్లి రాధాకృష్ణన్
    4) డా. దౌలత్‌సింగ్ కొఠారి
34. భారతదేశంలో పరీక్షా విధానంలో క్రమక్రమంగా 15% నుంచి 40% వరకు విషయతంత్ర ప్రశ్నలను ప్రవేశపెట్టాల్సిందిగా సూచించింది ఎవరు?
    1) డా. బి.ఎస్. బ్లూమ్స్
    2) డా. సర్వేపల్లి రాధాకృష్ణన్
    3) డా. లక్ష్మణస్వామి మొదలియార్
    4) పైవారందరూ
35. ఇంటర్వ్యూ పద్ధతిలో ఒకరకం కానిది ఏది?
    1) సర్వే 2) డయాగ్నోస్టిక్ ఇంటర్వ్యూ
    3) డైరక్టెడ్ ఇంటర్వ్యూ 4) ఏదీకాదు
36. వ్యక్తి ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలను వర్ణించిన రాతపత్రం ఏది?
    1) ఎనక్డోటల్ రికార్డు 2) కుములేటివ్ రికార్డు
    3) స్కూల్ రికార్డు 4) ఏదీకాదు
37. ఏ సామర్థ్యాన్ని లేదా గుణాన్ని మాపనం చేయాలని ఒక నికషను తయారు చేశామో, దాన్ని కచ్చితంగా, వాస్తవంగా, మాపనం చేయగలిగితే ఆ నికషకు సప్రమాణత ఉన్నట్లు అని నిర్వచించింది ఎవరు?
    1) బోరింగ్ 2) గేట్స్ 3) స్కిన్నర్ 4) బ్లూమ్స్
38. ఒక సమాధాన పత్రాన్ని ఒక వ్యక్తి వేర్వేరు సమయాల్లో గానీ లేదా వేర్వేరు వ్యక్తులు దిద్దినప్పుడు ఇంచుమించు ఒకే రకమైన మార్కులు వచ్చినట్లయితే ఈ లక్షణం ఏది?
    1) సప్రమాణత 2) విశ్వసనీయత
    3) లక్ష్యాత్మకత 4) ఆచరణాత్మకత
39. విశ్వసనీయతను ప్రభావితం చేసే అంశాలు ఏవి?
    1) పరీక్షాంశాల నిడివి
    2) మార్కులు ఇవ్వడంలో లక్ష్యాత్మకత
    3) నికష పత్రంలోని సూచనల స్పష్టత 4) పైవన్నీ
40. 'వ్యక్తిగత అభిప్రాయాలకు, విలువలకు తావు ఇవ్వకూడదు' అనే అంశం ఆధారంగా మదింపు చేయడాన్ని ఏమంటారు?
    1) సప్రమాణత 2) విశ్వసనీయత
    3) లక్ష్యాత్మకత 4) సమగ్రత
41. ఉత్తమ నికష లక్షణాల్లో ఆచరణాత్మకతను నిర్ణయించే అంశం ఏది?
    1) నిర్వహణ సౌలభ్యం 2) వ్యాఖ్యాన సౌలభ్యం
    3) సరిదిద్దడంలో సౌలభ్యం 4) పైవన్నీ
42. పరీక్ష నిర్వహణలో ఆర్థిక అంశాలరీత్యా, వనరులరీత్యా, సమయం/ వ్యవధి రీత్యా పొదుపు పాటించడం అనేవి నికషల ఏ లక్షణంలో ఒక భాగమై ఉన్నాయి?
    1) విశ్వసనీయత 2) లక్ష్యాత్మకత
    3) ఆచరణాత్మకత 4) సమగ్రత
43. నికషలను వ్యక్తులే సరిదిద్దిగల నికషలు, యంత్ర సహాయంతో సరిదిద్దడానికి అవకాశం ఉన్న నికషలు, విద్యార్థులే స్వయంగా దిద్దడానికి అవకాశం ఉన్న నికషలు అని మూడు రకాల నికషలను తయారు చేయొచ్చు అని పేర్కొన్నది?
    1) థారన్ డైక్, హేగన్ 2) బ్లూమ్స్, స్కిన్నర్
    3) థారన్ డైక్, పావ్‌లోవ్ 4) బ్లూమ్స్, హేగన్
44. లక్ష్యాత్మక పరీక్షలకు ఉండే లక్షణం ఏది?
    1) వస్తు నిష్ఠత 2) సప్రమాణత
    3) విశ్వసనీయత 4) పైవన్నీ
45. లక్ష్యాత్మక పరీక్షల్లో ఉన్న రకం ఏది?
    1) సమాధానాన్ని సరఫరా చేసే రకం
    2) సమాధానాన్ని ఎంపిక చేసుకునే రకం
    3) 1, 2 4) ఏదీకాదు
46. లక్ష్యాత్మక పరీక్షకు ఉదాహరణ ఏది?
    1) ఖాళీలు పూరించడం
    2) బహుళైచ్ఛిక సమాధానం ఉన్న ప్రశ్నలు
    3) జతపరిచే ప్రశ్నలు 4) పైవన్నీ
47. బహుళైచ్ఛిక ప్రశ్నల్లో ఒక సరైన సమాధానంతో పాటు మిగిలిన సరికాని జవాబులు ఉంటాయి. అయితే సరికాని జవాబులను ఏమని పిలుస్తారు?
    1) వికర్షణీయాలు 2) ప్రత్యామ్నాయాలు
    3) 1, 2 4) ఏదీకాదు
48. సాధన నికష అంటే 'బోధన ద్వారా విద్యార్థి పొందిన మొత్తం అభ్యసనను ఒక క్రమపద్ధతిలో నిర్ధారించడం' అని నిర్వచించింది ఎవరు?
    1) గ్రుంలాండ్ 2) ఎ.ఎస్. బార్
    3) బ్రాడ్ ఫీల్డ్ 4) లిండ్‌మాన్
49. నిర్ణీత కాలవ్యవధిలో జ్ఞానాత్మక, మానసిక రంగాల్లో అభ్యాసకులు కనబరచిన మొత్తం అభివృద్ధిని అంచనా వేయగల సాధనాలే సాధన నికషలు అని నిర్వచించింది ఎవరు?
    1) జేమ్స్ 2) డౌనీ
    3) గ్రుంలాండ్ 4) పైవారందరూ

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2 | 11-3 | 21-1 | 31-2 | 41-4 |
| 2-3 | 12-1 | 22-1 | 32-4 | 42-3 |
| 3-1 | 13-1 | 23-1 | 33-2 | 43-1 |
| 4-2 | 14-1 | 24-4 | 34-3 | 44-4 |
| 5-1 | 15-2 | 25-4 | 35-4 | 45-3 |
| 6-1 | 16-4 | 26-2 | 36-1 | 46-4 |
| 7-2 | 17-1 | 27-2 | 37-2 | 47-3 |
| 8-4 | 18-2 | 28-2 | 38-2 | 48-1 |
| 9-4 | 19-4 | 29-1 | 39-4 | 49-1 |
| 10-2 | 20-2 | 30-2 | 40-3 | |

# 'సాంఘిక శాస్త్ర పరిధి ప్రపంచమంత విశాలమైంది'



కె. కనకరాజు
సబ్జెక్టు నిపుణులు

**ఏపీ డీఎస్సీ**
**సోషల్ మెథడాలజీ**
**ప్రత్యేకం**

## మాదిరి ప్రశ్నలు

1. 'సాంఘిక శాస్త్రం అనేది భారతీయ విద్యలో నూతనంగా ప్రవేశ పెట్టిన అంశం' అని వ్యాఖ్యానించింది?
   1) సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్
   2) కొఠారి కమిషన్ 3) NPE-1986
   4) కమిషన్ ఆఫ్ రీ ఆర్గనైజేషన్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆఫ్ అసోసియేషన్
2. 'సాంఘిక శాస్త్రం మానవ సంబంధాలను గురించి చర్చిస్తుంది. ప్రజాస్వామిక పౌరసత్వ అభివృద్ధి అనేది సాంఘిక అధ్యయనం ముఖ్య లక్షణం' అని పేర్కొన్నవారు?
   1) హేమింగ్స్ 2) జాన్.వి. మైఖెల్స్
   3) ఫారెస్టర్ 4) కొఠారి
3. కింది వాటిలో సాంఘిక శాస్త్రం ముఖ్య లక్షణాలు కానివి ఏవి?
   ఎ) విద్యార్థుల్లో ఉద్యోగ భద్రత, వ్యక్తిగత జీవనం, కుటుంబ సౌభ్రాతృత్వాను భవిష్యత్‌లో పెంపొందిస్తుంది
   బి) ఇది అనేక సామాజిక శాస్త్రాల సమన్వయం
   సి) పరిసరాలతో అతనికి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తుంది
   డి) సాంఘిక శాస్త్రం వర్తమానంలో జీవుల మధ్య సంబంధాన్ని మాత్రమే తెలుపుతుంది
   1) ఎ, బి 2) బి, డి
   3) బి, సి 4) ఎ, డి
4. సమాజాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయడం అనేది?
   1) సాంఘిక శాస్త్ర లక్ష్యం
   2) సాంఘిక శాస్త్ర గమ్యం
   3) సాంఘిక శాస్త్ర ఉద్దేశం
   4) సాంఘిక శాస్త్ర అభ్యసన సూచిక
5. సాంఘిక శాస్త్ర పరిధిని ఏ కారణాలతో ఎంతో విశాలమైందిగా పేర్కొంటారు?
   ఎ) సామాజిక, సాంఘిక శాస్త్రాల ఆధారాలు అన్ని శాస్త్రాల ఆధారాల కంటే ప్రాచీన కాలం నుంచి లభిస్తున్నాయి
   బి) మానవుడి ప్రగతికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందజేస్తున్నది అని భావించడం వల్ల
   సి) సమాజాన్ని సరైన మార్గంలో నడిపించడానికి సాంఘిక విజ్ఞానం, సామాజిక శాస్త్రం ఎంతగానో తోడ్పడుతున్నందు వల్ల
   డి) సమాజంలో మానవుడి మనుగడకు భౌగోళిక అంశాలు ఎలా తోడ్పడ్డాయో వివరించడం వల్ల
   1) ఎ, సి, డి 2) బి, సి, డి
   3) ఎ,బి,డి 4) ఎ, బి, సి
6. 'సాంఘిక శాస్త్ర పరిధి ప్రపంచమంత విశాలమైంది. భూమిపై మానవ చరిత్ర అంత సుదీర్ఘమైంది' అని పేర్కొన్నవారు?
   1) ఆడమ్స్ 2) నికోలస్ జాన్
   3) వెస్లీ 4) నికోలస్ రైట్
7. 'సాంఘిక శాస్త్రం అనేది గతం, వర్తమానాల సమాహారం. రాతి యుగం నుంచి ప్రస్తుత ఆధునిక యుగం వరకు ఎంతో అభివృద్ధి జరుగుతూ, మానవ జాతి పురోభివృద్ధి చెందుతుంది.' ఈ అంశాన్ని తెలిపే సాంఘిక శాస్త్ర విలువ?
   1) సౌందర్యాత్మక 2) సాంస్కృతిక
   3) ఉపయోగిత విలువ
   4) బౌద్ధిక విలువ
8. ఎల్లోరాలో రాష్ట్రకూటులు చెక్కిన కృత్రిమ గుహలు అందులోని శిల్పాలను చూసినప్పుడు మనకు ప్రస్ఫుటించే విలువ?
   1) సాంస్కృతిక 2) సౌందర్యాత్మక
   3) నైతిక 4) బౌద్ధిక విలువ
9. విద్యార్థి తన అంతర్గతాన్ని చూడగల్గే విచక్షణను అలవర్చుకోవడంలో ఉన్న విలువ?
   1) క్రమశిక్షణ 2) సాంస్కృతిక
   3) నైతిక విలువ
   4) ఉపయోగిత విలువ
10. సాంఘిక శాస్త్ర అధ్యయనం విద్యార్థిలో పరిశీలించిన విషయాల ఆధారంగా నివేదికలు తయారుచేయడం, పరికల్పనలు రూపొందించడం, పరీక్షించడం లాంటి లక్షణాలు అభివృద్ధి చెందడంలో ఉన్న విలువ?
    1) సాంస్కృతిక 2) క్రమశిక్షణ
    3) నైతిక విలువ
    4) సృజనాత్మక విలువ
11. సామాజిక శాస్త్రాలు, భౌతిక వస్తువులు, నక్షత్రాలు, రాళ్లు, కట్టెల కంటే ప్రత్యేకించి మానవ విషయాలకు సంబంధించినవి అని పేర్కొన్నవారు?
    1) వెస్లీ 2) రాన్స్కీ
    3) ఆడమ్స్, ఫారెస్టర్
    4) చార్లెస్ బయర్డ్
12. సాంఘిక శాస్త్రం అనే విషయాన్ని ప్రత్యేకంగా బోధనలో స్థాయిల వారీగా వర్గీకరణ చేసి బోధించాలని సూచించినవారు?
    1) NCF-2005 2) SCF-2011
    3) NPE-1986 4) SFG-2011
13. వ్యక్తి లక్ష్యాలే అతని విద్యా విలువలు అని పేర్కొన్నవారు?
    1) బ్రూ బీచర్ 2) కన్నింగ్ హామ్
    3) ఐన్‌స్టీన్ 4) డ్యూయీ
14. విద్యార్థిలో విద్యాభ్యాసానికి సాక్ష్యాధారాలుగా ఉండేవి?
    1) లక్ష్యాలు 2) ఉద్దేశాలు
    3) స్పష్టీకరణలు 4) విద్యా ప్రమాణాలు
15. సాధారణీకరించే లక్షణాన్ని దేనిలో వినియోగిస్తారు?
    1) ఉత్పత్తి చేయడం లేదా సంశ్లేషణ
    2) విశ్లేషణ 3) అవగాహన
    4) నైపుణ్యం
16. విద్యార్థి పరిశీలన అవసరం లేకుండా సూచనల ఆధారంగా నైపుణ్యాన్ని పొందుతాడు. ఈ స్వభావాన్ని మానసిక చలనాత్మక రంగంలో ఏ వర్గంలో చూడవచ్చు?
    1) సునిశితత్వం 2) హస్త నైపుణ్యం
    3) అనుకరణ 4) ఉచ్ఛరణ
17. విద్యార్థి విలువల మధ్య పోలికలు సంశ్లేషణ చేయగలగడం అనేది భావావేశ రంగంలోని ఏ వర్గానికి చెందుతుంది?
    1) గ్రహించడం 2) ప్రతిస్పందించడం
    3) వ్యవస్థీకరణ 4) శీలస్థాపన
18. భూ చలనాలు, గ్రహణాలు అనే పాఠాన్ని బోధించడానికి ప్రాథమిక తరగతుల విద్యార్థులకు చక్కని బోధనా పద్ధతి ఏది?
    1) కృత్యాధార 2) ప్రాజెక్టు
    3) ఉపన్యాస
    4) సమస్యా-పరిష్కార
19. చర్చా ప్రక్రియలోని సోపానాలు వరుస క్రమంలో అమర్చండి.
    ఎ) నిర్వహణ బి) సంసిద్ధత
    సి) ప్రణాళిక డి) మూల్యాంకనం
    1) సి,బి,ఎ,డి 2) బి,సి,ఎ,డి
    3) ఎ,బి,సి,డి 4) బి,ఎ,సి,డి
20. భారతదేశంలో 'నోట్ల రద్దు' అనే అంశంపై కొంతమంది విద్యార్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. రవి తన అభిప్రాయం సరైందిగా, ఇతరుల అభిప్రాయాలను సరికానివిగా చూపేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ విధానం చర్చా పద్ధతిలోని ఏ రకం?
    1) వక్తృత్వం 2) ప్రశ్నా పద్ధతి
    3) ప్యానెల్ చర్చ 4) సింపోజియం
21. Brain storm అనేది ఏ పద్ధతికి చెందిన విధానం?
    1) ప్రాజెక్టు
    2) సాంఘిక ఉద్గార పద్ధతి
    3) చర్చా పద్ధతి
    4) సమస్యా పరిష్కార పద్ధతి
22. 'ఉపాధ్యాయుడు మార్గదర్శి కాగా కరిక్యులం ఒక మార్గం' అని వర్ణించినవారు?
    1) కిమ్ బెల్ 2) డబ్ల్యు.జె. బెన్నెట్
    3) కార్ల్‌టాన్, వాష్‌బర్న్
    4) ఎడ్వర్డ్.వి. క్రగ్
23. 'కరిక్యులం అనేది విద్యార్థి నేర్చుకొనే అన్ని అంశాల సమాహార రూపం' అని పేర్కొన్నవారు?
    1) కిమ్ బెల్ 2) ఆల్బర్టీ & ఆల్బర్టీ
    3) ఆండర్సన్ 4) కె.జి. సాయిదిన్
24. 1986 జాతీయ విద్యా విధానం ప్రకారం జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో పాఠ్యప్రణాళిక ఎలా ఉండాలి?
    1) 40%, 60% 2) 60%, 40%
    3) 80%, 20% 4) 20%, 80%
25. 1986 జాతీయ విద్యా విధానం సూచించిన 10 మౌలిక అంశాలకు చెందనిది?
    1) స్త్రీ, పురుష సమానత్వం
    2) పర్యావరణ పరిరక్షణ
    3) ఉమ్మడి కుటుంబం
    4) శాస్త్రీయ దృక్పథం
26. సాంఘిక శాస్త్ర వ్యవస్థీకరణ ఉపగమంలో ఏ ఉపగమంలో లోతైన అధ్యయనం ఉండదు?
    1) క్రమబద్ధ శిక్షణ ఉపగమం
    2) సమైక్య ఉపగమం
    3) బహుళ విభాగ ఉపగమం
    4) పరస్పరాధారిత ఉపగమం
27. వాస్తవికత బోధనకు వీలుగా ఉండి పియాజే ఉపయోగించిన, ప్రస్తుతం అందరికీ ఆమోద యోగ్యమైన సాంఘిక శాస్త్ర ఉపగమం ఏది?
    1) పరస్పరాధారిత 2) క్రమబద్ధ శిక్షణ
    3) బహుళ విభాగ
    4) సమాస్యాధారిత ఉపగమం
28. NCF - 2005 ముఖ్య లక్ష్యాల సాధనకు అనుగుణంగా రూపొందించిన ఉపగమం ఏది?
    1) సమస్యాధారిత ఉపగమం
    2) విషయ కేంద్ర ఉపగమం
    3) సమైక్య ఉపగమం
    4) బహుళ విభాగ ఉపగమం
29. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 6 నుంచి 8 తరగతుల్లో ఎన్ని ఇతివృత్తాలుగా సిలబస్‌ను పొందుపరిచారు?
    1) 8 2) 7 3) 6 4) 9
30. ప్రకృతి, భౌతిక శాస్త్రాల మాదిరిగా శాస్త్రీయ అన్వేషణ చేసే తత్వాన్ని అభివృద్ధి చేయడం అనేది ఎవరి ప్రకారం నిర్దేశించిన సాంఘికశాస్త్ర లక్ష్యం?
    1) ఎన్‌పీఈ- 1986 2) ఎస్‌సీఎఫ్- 2005
    3) కొఠారి కమిషన్
    4) సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్
31. సాక్షి దినపత్రికలో వచ్చిన 'రాష్ట్రంలో అనేక ప్రభుత్వ బడులు మూసివేత' అనే శీర్షికను చదవడం ద్వారా విద్యార్థి ప్రతిస్పందన తెలియజేయడం అనేది ఎలాంటి విద్యా ప్రమాణం?
    1) $As_1$ 2) $As_2$
    3) $As_3$ 4) $As_4$
32. సాంఘిక శాస్త్రంలో విద్యాప్రమాణాల భారత్వ పట్టికను జతపరచండి.
    జాబితా-I
    a) $As_1$ b) $As_2$
    c) $As_4$ d) $As_4$
    జాబితా-II
    i) 10% ii) 15%
    iii) 40% iii) 10%
    1) a-iv, b-i, c-ii, d-iii
    2) a-iii, b-i, c-iv, d-ii
    3) a-iii, b-iv, c-i, d-ii
    4) a-iii, b-i, c-ii, d-iv
33. విద్యార్థికి ఒక పాఠశాలలో పాఠ్యాంశ, పాఠ్యాంశేతర విషయాలకు సంబంధించిన వివరాలను పరిపూర్ణంగా అందించే రికార్డు?
    1) ఏనక్‌డోటల్ 2) ప్రోగ్రెస్
    3) అకడమిక్ స్టాండార్డ్స్
    4) క్యుములేటివ్
34. ఒక అంశం పట్ల విద్యార్థులు ధనాత్మకంగా లేదా రుణాత్మకంగా ప్రతిస్పందించే తీరును పరిశీలించడానికి ఉపయోగపడేది ఏది?
    1) సంఘటన రచన
    2) పోర్ట్‌ఫోలియో 3) శోధన సూచిక
    4) నిర్ధారణ మాపని
35. తరగతి గదిలో అభ్యసన వాతావరణాన్ని మెరుగుపరిచే మూల్యాంకనం?
    1) లోప నిర్ధారణ
    2) సంకలన 3) రూపణ
    4) ప్రాగుక్తి మూల్యాంకనం
36. విస్తృత పరిజ్ఞానాన్ని తక్కువ సమయంలో, పరిరక్షించడానికి ఉపయోగపడేది ఏది?
    1) లక్ష్యాత్మక పరీక్షలు
    2) వ్యాసరూప పరీక్షలు
    3) సంక్షిప్త సమాధాన ప్రశ్నలు
    4) మౌఖిక పరీక్షలు
37. విద్యా కార్యక్రమంలో అతి ముఖ్యమైన ఘట్టం మూల్యాంకనం అని పేర్కొన్నవారు?
    1) రాల్ఫ్ టేలర్ 2) నార్మన్ గ్రీన్‌లాండ్
    3) స్క్రైవన్ 4) స్టఫ్‌బీం
38. విద్యార్థి పర్వతాలను ఖండ పర్వతాలు, అగ్ని పర్వతాలు, ముడుత పర్వతాలు, అవశిష్ట పర్వతాలుగా వర్గీకరించారని తెల్పితే అతడు సాధించిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) వినియోగం
    3) విశ్లేషణ 4) అవగాహన
39. ప్రముఖ వ్యక్తుల విగ్రహావిష్కరణలో ఆ విగ్రహాల ముసుగు తొలగించి ఆవిష్కరణ చేస్తారు. ఈ సంఘటనను చార్టులకు అన్వయిస్తే ఏమంటారు?
    1) ఫ్లిప్‌చార్టు 2) టైంలైన్ చార్టు
    3) స్ట్రిప్‌టీజ్ చార్టు 4) కార్యాకారణ చార్టు
40. కొబన్ ప్రకారం స్మృతికి సంబంధించిన అంశాలను గుర్తించండి.
    జాబితా-I
    a) చూడడం
    b) చదవడం c) వినడం
    d) చెప్పడం-మాట్లాడటం
    జాబితా-II
    i) 70 ii) 30
    iii) 10 iv) 20
    1) a-iv, b-ii, c-iii, d-i
    2) a-ii, b-iv, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-iv
    4) a-iii, b-ii, c-iv, d-i
41. జిల్లాపరిషత్ హైస్కూల్ గండవరం, కొడవలూరు మండలం, నెల్లూరు జిల్లాలో 2017-18 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో వివిధ సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులైన వారి శాతాన్ని ఏ గ్రాఫ్ ద్వారా సూచిస్తారు?
    1) లైన్ 2) బార్‌గ్రాఫ్
    3) పిక్టోరియల్ 4) పైచార్టు
42. ప్రాథమిక తరగతుల బోధనలో సాంఘిక శాస్త్రాన్ని బోధించడంలో విద్యార్థికి ప్రభావవంతమైన చార్టు?
    a) వంశవృక్ష b) టైమ్‌లైన్
    c) ఫ్లోచార్టు d) ఫ్లిప్ చార్టు
43. ప్రపంచంలోని వివిధరకాల మండలాలు- వాటి మధ్య వ్యత్యాసం చక్కగా బోధించడానికి ఉపయోగపడే బోధనోపకరణం?
    1) గ్లోబు 2) ప్రపంచ పటం
    3) వివిధ రకాల మండలాలను చూపే ప్రపంచ పటం.
    4) కాల మండలాలను వర్గీకరించి తయారు చేసిన ప్రపంచ పటం
44. సామాజిక సమస్యలు, ప్రభుత్వం సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు చక్కగా విద్యార్థికి అవగాహన పరచడానికి ఉపయోగపడేవి ఏవి?
    1) ఫిల్మ్ స్ట్రిప్
    2) క్షేత్ర పర్యటనలు
    3) చలన చిత్రాలు
    4) రేడియో, టేప్ రికార్డర్
45. చాలా జాగ్రత్తగా ఎంపిక చేసి, విద్యార్థుల అవసరాలకు, అభిరుచులకు అనుగుణంగా సంబంధాలను ఏర్పరచడానికి వీరు చేసిన విషయం భాగ బహ్యరూపమే యూనిట్' అని పేర్కొన్నవారు?
    1) ప్రెస్టన్
    2) బైనింగ్ అండ్ బైనింగ్
    3) స్టీవెన్‌సన్ 4) సామ్‌ఫర్డ్
46. విద్యార్థి భారతదేశ పటంలో ప్రదేశాలు, పర్వతాలు గుర్తించగలగడం అనే లక్షణం హెర్బార్ట్ ప్రకారం ఏ సోపానంలో ఉంటుంది?
    1) ప్రదర్శన లేదా హాజరుపరచడం
    2) సంసర్గం లేదా పోలిక
    3) వినియోగం
    4) పునర్విమర్శ
47. సూక్ష్మ బోధన ద్వారా అభివృద్ధి చేయవలసిన అంశాలను ముఖ్యంగా మూడు దశలుగా( జ్ఞాన సముపార్జన దశ, నైపుణ్య సముపార్జన దశ, బదిలీ దశ) విభజించిన వారెవరు?
    1) జె.సి. క్లిఫ్ 2) ఎలెన్
    3) ఆర్.ఎన్. బుష్ 4) ఎల్.సి. సింగ్
48. కింది వాటిలో వ్యాపారవేత్త ఏ వనరు?
    1) భౌగోళిక 2) శాస్త్రీయ
    3) ఆర్థిక వనరు 4) బౌద్ధిక వనరు
49. పాఠ్యపుస్తకాన్ని విశ్వాసమున్న సేవకుడిగా ఉపయోగించుకోవాలే కానీ చెడ్డ యాజమానిగా కాదు' అని పేర్కొంది ఎవరు?
    1) బోసింగ్ 2) డ్వైట్ ఎలెన్
    3) స్టీవెన్సన్ 4) ఫ్రాన్సిస్ బేకన్
50. గ్రంథాలయం ఏ విధమైన సామాజిక వనరు?
    1) ఆర్థిక 2) బౌద్ధిక
    3) చారిత్రక 4) సాంస్కృతిక

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 1 | 2) 2 | 3) 4 | 4) 3 | 5) 4 |
| 6) 4 | 7) 2 | 8) 2 | 9) 3 | 10) 2 |
| 11) 4 | 12) 1 | 13) 1 | 14) 3 | 15) 1 |
| 16) 2 | 17) 3 | 18) 1 | 19) 1 | 20) 1 |
| 21) 2 | 22) 2 | 23) 2 | 24) 3 | 25) 3 |
| 26) 4 | 27) 2 | 28) 1 | 29) 3 | 30) 2 |
| 31) 2 | 32) 4 | 33) 4 | 34) 1 | 35) 3 |
| 36) 1 | 37) 2 | 38) 1 | 39) 3 | 40) 3 |
| 41) 2 | 42) 4 | 43) 1 | 44) 3 | 45) 4 |
| 46) 3 | 47) 1 | 48) 4 | 49) 4 | 50) 4 |

# డీఎస్సీ - 2018

## మెథడాలజీ

ప్రతిభ

★ కిందివాటిలో పాండిత్యేతర మూల్యాంకన సాధనం?
1) మౌఖిక పరీక్ష 2) ఇంటర్వ్యూ
3) విడి దస్త్రాలు 4) వ్యాసరూప ప్రశ్నలు జవాబు: 2

★ విద్యార్థులకు చెందిన నిష్పాదనా స్థాయిని సూచించే సంఖ్యాత్మక విలువ?
1) పరీక్ష 2) మాపనం
3) మదింపు 4) మూల్యాంకనం జవాబు: 2

# విచక్షణా శక్తి అధికంగా ఉన్న ప్రశ్నలు ఏవి?

### నిరంతరం సమగ్ర మూల్యాంకనం

**1.** కిందివాటిలో అతి ముఖ్యమైన మదింపు ఏది?
1) అభ్యసనంతో పాటు మదింపు
2) అభ్యసనం కోసం మదింపు
3) అభ్యసనం యొక్క మదింపు
4) అంతర్గత అభ్యసన మదింపు

**2.** కిందివాటిలో ఒక మదింపు కార్యక్రమంగానే కాకుండా అభ్యసన ప్రక్రియగా కూడా ఉపయోగపడేది?
1) స్వీయ మదింపు 2) తోటిపిల్లలతో మదింపు
3) ఉపాధ్యాయుడి మదింపు 4) జట్టు మదింపు

**3.** విద్యార్థులకు నేర్చుకోవడం ఎలాగో నేర్పే మదింపు?
1) అభ్యసనం యొక్క మదింపు
2) అభ్యసనం కోసం మదింపు
3) అభ్యసనంతో పాటు మదింపు
4) అంతర్గత అభ్యసన మదింపు

**4.** కిందివాటిలో సరికాని వాక్యం ఏది?
1) మదింపు విధానానికి ప్రాధాన్యమిస్తే, మూల్యాంకనం ఫలితానికి ప్రాధాన్యమిస్తుంది.
2) మదింపు నిర్ధారణకు రావడానికి జరిగే ప్రక్రియ. మూల్యాంకనం నిర్ధారించే ప్రక్రియ
3) మదింపు నమ్యత కలిగి ఉంటుంది. మూల్యాంకనం స్థిరమైంది.
4) మదింపులో పరీక్షించబడుతున్నట్లు విద్యార్థికి ముందుగా తెలుస్తుంది. కానీ మూల్యాంకనంలో తెలియదు.

**5.** నిర్మాణాత్మక మదింపులో కింది ఏ సామర్థ్యానికి గరిష్ఠ మార్కులు కేటాయిస్తారు?
1) రాత అంశాలు
2) పిల్లల భాగస్వామ్యం - ప్రతిస్పందనలు
3) ప్రాజెక్టు పనులు 4) లఘు పరీక్ష

**6.** కింది మూల్యాంకన సాధనాల్లో నిర్మాణాత్మక మదింపులోని 'రాత అంశాలు' అనే సామర్థ్యాన్ని మదింపు చేయడానికి ఉపయోగించేది?
1) నోటు పుస్తకాలు 2) విద్యార్థుల డైరీ
3) పోర్టు ఫోలియోలు 4) రూబ్రిక్స్

**7.** నిర్మాణాత్మక మదింపులోని "లఘు పరీక్ష ప్రశ్న పత్ర తయారీకి సంబంధించి సరికాని అంశం ఏది?
1) విద్యార్థులు సొంతంగా సమాధానాలు రాయడానికి వీలుగా ప్రశ్నలు తయారు చేయాలి.
2) లఘు పరీక్ష నిర్వహిస్తున్నట్లు విద్యార్థులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకూడదు.
3) లఘు పరీక్ష సమాధానాలను CCE నోట్‌బుక్‌లోనే రాయాలి.
4) ప్రశ్నపత్ర తయారీకి నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలి. ఉపాధ్యాయుడికి స్వేచ్ఛ ఉండదు.

**8.** 'రూబ్రిక్స్' అనే మూల్యాంకన సాధనం కింది ఏ పాండిత్యేతర మూల్యాంకన సాధనాన్ని పోలి ఉంటుంది?
1) శోధన సూచిక 2) నిర్ధారణ మాపని
3) సాంఘిక మితి 4) సంచిత పత్రావళి

**9.** KWL చార్టులో W అంటే-
1) నాకేం తెలుసు 2) నేనేం తెలుసుకున్నాను
3) నేనేం తెలుసుకోవాలి 4) నాకు అన్నీ తెలుసు

**10.** 'విడి దస్త్రాలు' అనే మూల్యాంకన సాధనం ద్వారా నిర్మాణాత్మక మదింపులోని కింది ఏ సామర్థ్యాన్ని మదింపు చేయవచ్చు?
1) రాత అంశాలు
2) పిల్లల భాగస్వామ్యం - ప్రతిస్పందనలు
3) ప్రాజెక్టు పనులు 4) లఘు పరీక్ష

**11.** కిందివాటిలో సమగ్ర రూబ్రిక్స్ లక్షణం కానిది?
1) వీటిని తయారు చేయడం సులభం
2) ఇవి విస్తృత పరిపుష్టిని అందిస్తాయి
3) సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తాయి
4) పూర్తి కృత్యాన్ని ఒకే మొత్తాన్ని సూచి గణన చేస్తుంది.

**12.** పోర్టు ఫోలియోలను వృద్ధి చేసేది/ తయారు చేసేది?
1) ఉపాధ్యాయులు 2) విద్యార్థులు
3) తల్లిదండ్రులు 4) సమాజం

**13.** ఒక వ్యక్తి లక్షణాంశం ప్రమాణాన్ని తెలిపేది?
1) శోధన సూచిక 2) రేటింగ్ స్కేలు
3) క్యుములేటివ్ రికార్డు 4) సాంఘిక మితి




రచయిత:
బుడితి ఉపేంద్రనాయుడు
విషయ నిపుణులు


**14.** స్వర్ణలత అనే ఉపాధ్యాయురాలు నిహాల్ అనే విద్యార్థితో కలిసి విద్యార్థుల్లో ఎవరెవరు కృత్యాల్లో పాల్గొంటారో తెలుసుకోవాలనుకుంది. ఆమె ఉపయోగించాల్సిన మూల్యాంకన సాధనం?
1) సంఘటన రచనా పత్రావళి 2) శోధన సూచిక
3) క్యుములేటివ్ రికార్డు 4) సాంఘిక మితి

**15.** రూబ్రిక్స్ అనే పదానికి మూలమైన రెడ్ అనేది ఏ భాషా పదం?
1) గ్రీకు 2) రోమన్ 3) ఇటాలియన్ 4) లాటిన్

**16.** RTE-2009 లో నిరంతర సమగ్ర మూల్యాంకనం గురించి తెలియజేసేది ఎన్నో అధ్యాయం?
1) 4వ అధ్యాయం 2) 5వ అధ్యాయం
3) 3వ అధ్యాయం 4) 7వ అధ్యాయం

**17.** మన రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం ఏ విద్యా సంవత్సరం నుంచి అమలవుతోంది?
1) 2011-12 2) 2012-13
3) 2013-14 4) 2010-11

**18.** కిందివాటిలో నిరంతర సమగ్ర మూల్యాంకన లక్షణం కానిది ఏది?
1) మూల్యాంకనాన్ని బోధనాభ్యసన ప్రక్రియలో అంతర్భాగం చేయడం
2) పిల్లల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడం
3) బోధనాభ్యసన ప్రక్రియను విద్యార్థి కేంద్రీకృతంగా సాగించడం
4) విద్యార్థుల అభ్యసనంపై తుది నిర్ణయం చేసి, ఫలితాలు ప్రకటించడం

**19.** జాహ్నవి అనే విద్యార్థికి మూడో నిర్మాణాత్మక మదింపులో రాత అంశాలు అనే సామర్థ్యంలో 8 మార్కులు వచ్చాయి. ఆ సామర్థ్యంలో ఆమె గ్రేడ్ ఎంత?
1) A 2) $A^+$ 3) B 4) $B^+$

**20.** నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా పాఠశాలల్లో అనుసరించనవసరం లేని రిజిస్టర్?
1) CCE రిజిస్టర్ 2) క్యుములేటివ్ రికార్డు
3) CMR రిజిస్టర్ 4) పోర్టుఫోలియో రిజిస్టర్

**21.** విద్యాహక్కు చట్టంలోని ఏ సెక్షన్ నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా ప్రాథమిక విద్య పూర్తయ్యే వరకూ ఎలాంటి బోర్డు పరీక్ష నిర్వహించకూడదని, ప్రాథమిక విద్య పూర్తయిన తర్వాత ధ్రువీకరణ పత్రాన్ని విద్యార్థికి ఇవ్వాలని తెలియజేస్తుంది?
1) సెక్షన్ 29 2) సెక్షన్ 30
3) సెక్షన్ 25 4) సెక్షన్ 26

**22.** కిందివాటిలో నిర్మాణాత్మక మదింపు లక్షణం కానిది?
1) అభ్యసనాన్ని మెరుగు పరుస్తుంది
2) అభ్యసనం ఎలా జరుగుతుందనే విధానంపై దృష్టి పెడుతుంది
3) ఇది సూక్ష్మ స్థాయి పరిశీలన
4) దీనికి అంత్య స్వభావం ఉంటుంది

**23.** అభ్యసనం - పరీక్ష - పరిపుష్టి తిరిగి అభ్యసనం - పరీక్ష - పరిపుష్టిలో కొనసాగే మదింపు?
1) అభ్యసనం యొక్క మదింపు
2) అభ్యసనం కోసం మదింపు
3) అభ్యసనంతో పాటు మదింపు
4) అంతర్గత అభ్యసన మదింపు

**24.** నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా 1, 2 తరగతుల గణితంలో సంగ్రహణాత్మక మదింపులో భాగంగా మౌఖిక పరీక్షకు ఎంత శాతం మార్కులు కేటాయించాలి?
1) 30% 2) 40% 3) 20% 4) 50%

**25.** సంగ్రహణాత్మక మదింపులో సాంఘికశాస్త్రం సబ్జెక్టుకు సంబంధించి కింది ఏ విద్యా ప్రమాణానికి అధిక మార్కులు కేటాయించాలి?
1) విషయావగాహన 2) పట నైపుణ్యాలు
3) సమాచార నైపుణ్యాలు 4) ప్రశంస - విలువలు

**26.** మూల్యాంకనంలో ఇంతకుముందు అనుసరించిన విధానానికి ప్రస్తుతం అనుసరిస్తోన్న విధానానికి ప్రధానమైన భేదం?
1) పాత విధానంలో కొన్ని సందర్భాల్లో మాత్రమే విద్యార్థిని పరీక్షించేవారు. కానీ ప్రస్తుతం నిరంతరం పరీక్షిస్తున్నారు.
2) పూర్వం పాండిత్య, పాండిత్యేతర రంగాలను కూడా పరీక్షించేవారు. కానీ ప్రస్తుతం పాండిత్య రంగాన్ని మాత్రమే పరీక్షిస్తున్నారు.
3) పూర్వం మూల్యాంకనం అభ్యసనంలో అంతర్భాగం. కానీ ప్రస్తుతం మూల్యాంకనం, అభ్యసనం వేర్వేరు.
4) పూర్వం కంటే ప్రస్తుతం మూల్యాంకనం కఠినతరమైంది.

**27.** నిర్మాణాత్మక మదింపులో A గ్రేడ్ గుణాత్మక సూచీ?
1) ప్రతిభ గలవారు 2) చాలా బాగుంది
3) బాగుంది 4) పరవాలేదు

**28.** విద్యార్థులను తమతో తాము కాకుండా ఇతరులతో పోటీపడేలా చేసే మదింపు?
1) నిర్మాణాత్మక మదింపు
2) సంగ్రహణాత్మక మదింపు
3) నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మదింపులు
4) ప్రాగుక్తీకరణ మదింపు

**29.** 'ఒక వంటవాడు తన వంటను తానే రుచిచూస్తే అది నిర్మాణాత్మక మదింపు. ఇతరులు రుచి చూస్తే సంగ్రహణాత్మక మదింపు' అని పేర్కొన్నవారు?
1) ఎన్‌హేన్స్ డ్రీమ్స్ 2) ఆర్. స్టేక్
3) కొఠారి కమిషన్ 4) టేలర్

**30.** 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు సంగ్రహణాత్మక మదింపు ఎన్ని మార్కులకు నిర్వహించాలి?
1) 50 మార్కులు 2) 100 మార్కులు
3) 80 మార్కులు 4) 75 మార్కులు

**31.** విద్యాహక్కు చట్టంలో ఎన్నో సెక్షన్ నిరంతర సమగ్ర మూల్యాంకనం గురించి తెలియజేస్తుంది?
1) 28వ సెక్షన్ 2) 29వ సెక్షన్
3) 30వ సెక్షన్ 4) 31వ సెక్షన్

**32.** APSCF-2011 నిరంతర సమగ్ర మూల్యాంకనానికి సంబంధించి చేయని ప్రతిపాదన ఏది?
1) మూల్యాంకనాన్ని బోదనాభ్యసన ప్రక్రియలో అంతర్భాగం చేయడం
2) మూల్యాంకనం విద్యార్థులను అంచనా వేయడానికే కాకుండా నేర్చుకోవడానికి దోహదపడాలి.
3) మూల్యాంకనంలో బహు విధాలైన సమాధానాలు వచ్చే ప్రశ్నలు అడగాలి
4) పిల్లలను కేవలం పరీక్షల ద్వారానే అంచనా వేయాలి

**33.** NCF-2005 కింది ఏ స్థాయి వరకు పుస్తకాధారిత పరీక్షలను నిషేధించింది?
1) ఎలిమెంటరీ స్థాయి 2) సెకండరీ స్థాయి
3) హయ్యర్ సెకండరీ స్థాయి 4) ప్రాథమిక స్థాయి

**34.** నిరంతర సమగ్ర మూల్యాంకనంలో ప్రాజెక్టు పనులకు కేటాయించే 10 మార్కుల్లో ప్రాజెక్టు నివేదిక తయారీకి ఎంత శాతం మార్కులు కేటాయించాలి?
1) 30% 2) 20% 3) 40% 4) 50%

**35.** విద్యాహక్కు చట్టంలో 5వ అధ్యాయంలో ఉన్న సెక్షన్లు?
1) 28, 29 2) 29, 30
3) 30, 31 4) 31, 32

**36.** నిరంతర సమగ్ర మూల్యాంకనానికి సంబంధించి RTE-2009 పేర్కొనని అంశం ఏది?
1) పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడాలి
2) ఎలిమెంటరీ విద్య పూర్తయ్యాక వారికి ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి
3) రాజ్యాంగ విలువలను పెంపొందించేలా ఉండాలి
4) బాలల సామర్థ్యాలకు మించి సవాలును స్వీకరించే ప్రశ్నల ద్వారా మూల్యాంకనం చేయాలి

**37.** ఉపాధ్యాయుడు ముందుగా నిర్ణయించుకున్న లక్ష్యాలను నెరవేర్చేదిగా ఉండే ప్రశ్నపత్రానికి ఏ లక్షణం ఉన్నట్లు?
1) విశ్వసనీయత 2) లక్ష్యాత్మకత
3) సప్రమాణత 4) ఆచరణాత్మకత

**38.** ప్రశ్నపత్రం తయారీలో కాఠిన్యత స్థాయి భారత్వ పట్టిక తయారుచేయడం వల్ల ప్రశ్నపత్రంలో ఏ లక్షణాన్ని పెంపొందిస్తారు?
1) లక్ష్యాత్మకత 2) సప్రమాణత
3) విశ్వసనీయత 4) విచక్షణాశక్తి

**39.** ప్రశ్నపత్రానికి గణన పథకం తయారు చేయడం వల్ల కింది ఏ లక్షణం పెంపొందుతుంది?
1) లక్ష్యాత్మకత 2) సప్రమాణత
3) విశ్వసనీయత 4) ఆచరణాత్మకత

**40.** ఉపేంద్ర అనే ఉపాధ్యాయుడు తయారు చేసిన ప్రశ్న పత్రం ధనాన్ని, కాలాన్ని పొదుపు చేసేలా ఉంది. దానికి కింది ఏ లక్షణం ఉన్నట్లు?
1) లక్ష్యాత్మకత 2) ఆచరణాత్మకత
3) విశ్వసనీయత 4) సప్రమాణత

**41.** కింది లక్ష్యాత్మక ప్రశ్నల్లో సమాధానాన్ని సరఫరా చేసే రకం ఏవి?
1) బహుళైచ్ఛిక ప్రశ్నలు 2) జతపరిచే ప్రశ్నలు
3) పూరక ప్రశ్నలు 4) ప్రత్యామ్నాయ ప్రశ్నలు

**42.** విద్యార్థుల్లోని విమర్శనా శక్తిని, సృజనాత్మక శక్తిని పరీక్షించే ప్రశ్నలు?
1) వ్యాసరూప ప్రశ్నలు 2) లక్ష్యాత్మక ప్రశ్నలు
3) బహుళైచ్ఛిక ప్రశ్నలు
4) సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

**43.** ప్రశ్నపత్రంలో పాఠ్య విషయ సమగ్రతను పెంపొందించే ప్రశ్నలు?
1) లక్ష్యాత్మక ప్రశ్నలు 2) వ్యాసరూప ప్రశ్నలు
3) సంక్షిప్త సమాధాన ప్రశ్నలు 4) ప్రయోగ పరీక్షలు

**44.** విచక్షణా శక్తి అధికంగా ఉన్న ప్రశ్నలు?
1) లక్ష్యాత్మక ప్రశ్నలు 2) సంక్షిప్త సమాధాన ప్రశ్నలు
3) వ్యాసరూప ప్రశ్నలు 4) ప్రత్యామ్నాయ ప్రశ్నలు

**45.** లక్ష్యాత్మక ప్రశ్నలన్నింటిలో అతి తక్కువ ఉపయోగార్థత ఉన్న ప్రశ్నలు?
1) బహుళైచ్ఛిక ప్రశ్నలు
2) ప్రత్యామ్నాయ ప్రతిస్పందన ప్రశ్నలు
3) పూరక ప్రశ్నలు 4) జతపరిచే ప్రశ్నలు

**46.** కిందివాటిలో ప్రశ్నపత్ర స్థిరత్వ పటిమను తెలిపే ప్రశ్నపత్ర లక్షణం?
1) విశ్వసనీయత 2) ఆచరణాత్మకత
3) సమగ్రత 4) విచక్షణాశక్తి

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-2 | 9-3 | 17-2 | 25-1 | 33-1 | 41-3 |
| 2-2 | 10-1 | 18-4 | 26-1 | 34-4 | 42-1 |
| 3-2 | 11-2 | 19-1 | 27-2 | 35-2 | 43-1 |
| 4-4 | 12-2 | 20-4 | 28-2 | 36-4 | 44-3 |
| 5-4 | 13-2 | 21-2 | 29-2 | 37-3 | 45-2 |
| 6-4 | 14-4 | 22 4 | 30-1 | 38-4 | 46-1 |
| 7-4 | 15-4 | 23-3 | 31-2 | 39-1 | |
| 8-2 | 16-2 | 24-2 | 32-4 | 40-2 | |

## డీఎస్సీ - 2018

### మెథడాలజీ

★ విద్యార్థి ఏవైనా రెండు అంశాల మధ్య పోలికలు, భేదాలు తెలపగలిగితే అతనిలో నెరవేరిన లక్ష్యం? జవాబు: 2

1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

★ "ఓటమి ఎరుగని వ్యక్తి కంటే విలువలకు ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తి మిన్న" అని పేర్కొన్నవారు? జవాబు: 2

1) జాన్ డ్యూయీ 2) ఐన్‌స్టీన్ 3) కన్నింగ్‌హామ్ 4) జె.ఎస్. బ్రుబేచర్

# ప్రతిభ

# వర్గీకరణ ప్రశ్నల్లో ఇమిడి ఉన్న లక్ష్యం ఏది..?




రచయిత:

బి. ఉపేంద్రనాయుడు

విషయ నిపుణులు


1. "ప్రజ్ఞా నైపుణ్యాలు" కింది ఏ రంగానికి చెందినవి?
1) జ్ఞానాత్మక రంగం 2) భావావేశ రంగం
3) మానసిక చలనాత్మక రంగం
4) క్రియాత్మక రంగం

2. కిందివాటిలో ఉద్దేశాల లక్షణం కానిది?
1) దీర్ఘకాలికమైనవి
2) పాఠశాల పరిధి దాటి సాధించబడతాయి
3) వీటిని ఉపాధ్యాయుడు నిర్ణయిస్తాడు
4) వీటిని సాధించవచ్చు లేదా సాధించలేకపోవచ్చు

3. సవరించిన బ్లూమ్స్ వర్గీకరణలో రెండో అత్యున్నత స్థాయి లక్ష్యం?
1) అవబోధ చేసుకోవడం 2) సృష్టించడం
3) మూల్యాంకనం చేయడం
4) జ్ఞాపకంలో ఉంచుకోవడం

4. ఒక వ్యక్తి తాను కలిగి ఉండే స్వీయ మూల్యాంకన జ్ఞానమే...
1) విధాన జ్ఞానం 2) అది అభిజ్ఞ జ్ఞానం
3) భావాలకు సంబంధించిన జ్ఞానం 4) వాస్తవ జ్ఞానం

5. కిందివాటిలో స్పష్టీకరణల లక్షణం కానిది?
1) లక్ష్యాల పరిధిని ప్రకటిస్తాయి.
2) పరీక్షాంశాల నిర్మాణానికి తోడ్పడతాయి.
3) లక్ష్యానికి, లక్షానికి మధ్య భేదాన్ని తెలుపుతాయి.
4) తరగతి గదిలో సాధించబడే అంతిమ గమ్యాలు

6. కిందివాటిలో అవగాహనలోని ప్రధాన స్పష్టీకరణ కానిది?
1) అనువాదం 2) అర్థ వివరణ
3) ఎక్స్‌ట్రా పోలేషన్ 4) ప్రాగుక్తీకరణ

7. కిందివాటిలో అవగాహన లక్ష్యానికి చెందని స్పష్టీకరణ?
1) వర్గీకరించడం
2) పరస్పర సంబంధాలు స్థాపించడం
3) వివరించడం 4) పోలికలు తెలపడం

8. పటాలు గీయడంలో దోషాలను గుర్తించిన నిహాల్ అనే విద్యార్థిలో నెరవేరిన బోధనా లక్ష్యం?
1) అవగాహన 2) నైపుణ్యం
3) జ్ఞానం 4) వినియోగం

9. విద్యార్థిలో భావోద్రేక సంతృప్తి కలిగినప్పుడు నెరవేరే బోధనా లక్ష్యం?
1) అభిరుచి 2) వైఖరి
3) ప్రశంస 4) నైపుణ్యం

10. నమూనాలు చక్కగా తయారు చేయగల జాహ్నవి అనే విద్యార్థినిలో నెరవేరిన నైపుణ్యం?
1) చిత్రలేఖన నైపుణ్యం 2) హస్తలాఘవ నైపుణ్యం
3) పరిశీలన నైపుణ్యం 4) అభివ్యంజన నైపుణ్యం

11. నైపుణ్య సముపార్జనలో కింది ఏ స్థాయిలో విద్యార్థికి "కచ్చితత్వం, నియంత్రణ" అలవడతాయి?
1) సునిశితత్వం 2) సమన్వయం
3) సహజీకరణ 4) అనుకరణ

12. కిందివాటిలో జ్ఞానాత్మక రంగంలోని విశ్లేషణ, సంశ్లేషణలకు సరిపడే భావావేశ రంగ మానసిక స్థాయి?
1) విలువకట్టడం 2) శీలస్థాపనం
3) వ్యవస్థాపనం 4) ప్రతిస్పందించడం

13. తాను విన్న పాఠాన్ని అర్థం చేసుకున్న సుధ అనే విద్యార్థినిని భావావేశ రంగ లక్షణాల్లో ఏ స్థాయిలో ఉన్నట్లు?
1) విలువ కట్టడం 2) శీలస్థాపనం
3) వ్యవస్థీకరణ 4) గ్రహించడం

14. విద్యార్థి నైపుణ్య సాధనా స్థాయిల్లో కింది ఏ స్థాయిలో "నోరు నవ్వితే నాసలు వెక్కిరిస్తున్నట్టు" అనే సామెతను అధిగమించగలడు?
1) సమన్వయం 2) సహజీకరణ
3) సునిశితత్వం 4) హస్తలాఘవం

15. ఆర్.హెచ్. దవే సూచించిన కనీస అభ్యసన స్థాయిలలో పరిసరాల విజ్ఞానానికి చెందిన ఉపసామర్థ్యాలు ఎన్ని?
1) 180 2) 176 3) 207 4) 195

16. కిందివాటిలో జ్ఞానాత్మక రంగంలోని ఏ విద్యాలక్ష్యంలో సృజనాత్మక మూలకాలు ఉంటాయని చెప్పవచ్చు?
1) విశ్లేషణ 2) మూల్యాంకనం
3) సంశ్లేషణ 4) వినియోగం

17. కిందివాటిలో విశ్లేషణకు సంబంధించిన సోపానం కానిది?
1) కార్యాకరణ సముదాయాన్ని, ప్రణాళికను విశ్లేషించడం
2) మూలతత్వాల విశ్లేషణ
3) పరస్పర సంబంధాల విశ్లేషణ
4) వ్యవస్థీకరణకు చెందిన సూత్రాల విశ్లేషణ

18. "అల్గారిథమ్" అనేది కింది ఏ జ్ఞానానికి సంబంధించింది?
1) విధానపరమైన జ్ఞానం 2) అది అభిజ్ఞానం
3) వాస్తవ జ్ఞానం
4) భావనకు సంబంధించిన జ్ఞానం

19. కిందివాటిలో బ్లూమ్ జ్ఞానాత్మక రంగాన్ని సవరించడం ద్వారా పొందుపరిచిన నూతన జ్ఞానం?
1) భావనలపరమైన జ్ఞానం 2) వాస్తవ జ్ఞానం
3) విధానపరమైన జ్ఞానం 4) అది అభిజ్ఞానం

20. "విలువలు" కింది ఏ రంగానికి చెందినవి?
1) జ్ఞానాత్మక రంగం 2) భావావేశ రంగం
3) మానసిక చలనాత్మక రంగం 4) క్రియాత్మక రంగం

21. వనరులను దుర్వినియోగం చేయని రమ్య అనే విద్యార్థినిలో నెరవేరిన బోధనా లక్ష్యం?
1) అభిరుచి 2) వైఖరి
3) ప్రశంస 4) నైపుణ్యం

22. కిందివాటిలో సవరించిన బ్లూమ్స్ వర్గీకరణలో సవరించని అంశం?
1) నామవాచక పదాలను క్రియాపదాలుగా మార్చడం
2) సంశ్లేషనను మూల్యాంకనంగా మార్చడం
3) జ్ఞానాన్ని జ్ఞాపకంలో ఉంచుకోవడంగా మార్పు
4) సంశ్లేషణ, మూల్యాంకనాల స్థానాలను పరస్పరం మార్చడం

23. "సమస్యా పరిష్కారం" కింది ఏ రంగానికి చెందింది?
1) జ్ఞానాత్మక రంగం 2) భావావేశ రంగం
3) మానసిక చలనాత్మక రంగం 4) క్రియాత్మక రంగం

24. కిందివాటిలో తరగతి గది బోధనకు మార్గదర్శకత్వం వహించేది?
1) గమ్యాలు 2) ఉద్దేశాలు
3) లక్ష్యాలు 4) స్పష్టీకరణ

25. ప్రయోగ అమరికలో దోషాలను సవరించిన సంధ్య అనే విద్యార్థినిలో నెరవేరిన నైపుణ్యం?
1) పరిశీలన నైపుణ్యం 2) హస్తలాఘవ నైపుణ్యం
3) చిత్రలేఖన నైపుణ్యం 4) నివేదన నైపుణ్యం

26. మానసిక చలనాత్మక రంగంలోని లక్ష్యాలను ఏ లక్షణం ఆధారంగా ఒక ఆధిపత్యశ్రేణిలో అమర్చారు?
1) అంతర్ వృద్ధి 2) ఆదీకృత నియమం
3) సమన్వయీకర 4) సంచిత క్రమం

27. కిందివాటిలో వ్యక్తి యోగ్యతను నిర్ధారించడానికి ప్రమాణాలుగా భావించేవి?
1) ఉద్దేశాలు 2) లక్ష్యాలు
3) సామర్థ్యాలు 4) విలువలు

28. బి.ఎస్. బ్లూమ్ కింది దేని ప్రాతిపదికన లక్ష్యాలను వర్గీకరించారు?
1) శిశువు ప్రవర్తన 2) శిశువు విలువలు
3) శిశువు సామర్థ్యాలు 4) శిశువు లక్ష్యాలు

29. కిందివాటిలో భావావేశ రంగంలోని లక్ష్యాల సరైన వరుసక్రమం?
1) గ్రహించడం, విలువ కట్టడం, ప్రతిస్పందించడం, శీలస్థాపనం, వ్యవస్థాపనం
2) గ్రహించడం, ప్రతిస్పందించడం, విలువ కట్టడం, శీలస్థాపనం, వ్యవస్థాపనం
3) గ్రహించడం, ప్రతిస్పందించడం, విలువ కట్టడం, వ్యవస్థాపనం, శీలస్థాపనం
4) గ్రహించడం, విలువ కట్టడం, వ్యవస్థాపనం, ప్రతిస్పందించడం, శీలస్థాపనం

30. లక్ష్యాలను తరగతి గది స్థాయి లక్ష్యాలు, పాఠశాల స్థాయి లక్ష్యాలుగా వర్గీకరించిన వారు?
1) గాగ్నే 2) టాబా
3) గిల్‌బెరిచ్ 4) ఎల్.డబ్ల్యు. ఆండర్సన్

31. కిందివాటిలో ప్రజ్ఞకు సంబంధించని ఏకైక లక్ష్యం?
1) అవగాహన 2) వినియోగం
3) జ్ఞానం 4) మూల్యాంకనం

32. విద్యార్థి తాను విన్న విషయాన్ని అర్థం చేసుకుని కుదించిగానీ, విస్తరించిగానీ సొంత మాటల్లో చెప్పగల స్థాయి?
1) వినియోగం 2) అవగాహన
3) నైపుణ్యం 4) వైఖరి

33. వర్గీకరణ ప్రశ్నల్లో ఇమిడి ఉన్న లక్ష్యం ఏది?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) నైపుణ్యం

34. కిందివాటిలో వినియోగ లక్ష్యానికి చెందని స్పష్టీకరణ
1) పరికల్పనలు చేయడం 2) ప్రాగుక్తీకరించడం
3) పటాల్లో దోషాలు గుర్తించడం
4) కారణాలు తెలపడం

35. ఇతరుల అభిప్రాయాలను గౌరవించే రజని అనే విద్యార్థినిలో నెరవేరిన బోధనా లక్ష్యం?
1) అభిరుచి 2) వైఖరి
3) ప్రశంస 4) నైపుణ్యం

36. సమస్యను చిన్న చిన్న భాగాలుగా విడగొట్టి, సమస్య ఎందుకు ఏర్పడిందో తెలుసుకోవడాన్ని ఏమని పిలవచ్చు?
1) అవగాహన 2) వినియోగం
3) విశ్లేషణ 4) సంశ్లేషణ

37. తన దగ్గరున్న దత్తాంశాల ఆధారంగా నిర్ణయాలు తీసుకున్న రాజు అనే విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) నైపుణ్యం

38. వివిధ జాతీయ, అంతర్జాతీయ విషయాలపై అభిప్రాయాలు తెలపగల రవి అనే విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
1) అభిరుచి 2) వైఖరి
3) ప్రశంస 4) నైపుణ్యం

39. వినియోగ లక్ష్యం నెరవేరిన విద్యార్థి చేయగలిగే పని
1) పరస్పర సంబంధాలు గుర్తించడం
2) విచక్షణ చేయగలగడం 3) వర్గీకరించడం
4) సంశ్లేషించడం

40. సవరించిన బ్లూమ్స్ వర్గీకరణలో ఎల్.డబ్ల్యు. ఆండర్సన్ ఆలోచన రూపం?
1) ఏకమితి 2) ద్విమితీయ
3) త్రిమితీయ 4) అభిలంబ

41. వ్యక్తి అనుభూతులు, సర్దుబాట్లను కింది ఏ రంగంలో నివిగా పేర్కొనవచ్చు?
1) జ్ఞానాత్మక రంగం 2) భావావేశ రంగం
3) మానసిక చలనాత్మక రంగం
4) క్రియాత్మక రంగం

42. ఉద్దేశాలు, విలువల మధ్య భేదానికి సంబంధించి సరి కాని వాక్యం?
1) ఉద్దేశాలు సాధించాల్సిన గమ్యాలు, విలువలు సాధించిన ఫలితాలు
2) ఉద్దేశాలు తత్వశాస్త్రం ఆధారంగా ఏర్పడతాయి, విలువలు వాస్తవాలను ప్రతిబింబిస్తాయి
3) విలువలు కంటే ఉద్దేశాలు గొప్పవి
4) ఉద్దేశాల సాధనే విలువ

43. కిందివాటిలో విలువల లక్షణం కానిది?
1) మార్గమైనవి 2) ఆపాదించేవి
3) అంతర్లీనమైనవి 4) నమ్మత గలవి

44. తరగతి గదిలో అభ్యసనం జరిగిందనడానికి సాక్ష్యాధారాలై ఉండేవి?
1) ఆశయాలు 2) గమ్యాలు
3) లక్ష్యాలు 4) స్పష్టీకరణలు

45. ప్రస్తుతం పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు బోధనా లక్ష్యాలకు బదులుగా విద్యాప్రమాణాలను అనుసరించాలని సూచించినవారు?
1) NPE - 1986 2) NCF - 2005
3) జాతీయ సలహా సంఘం
4) ఈశ్వరీబాయి పటేల్ కమిటీ

46. తన భావాలను సరళమైన, సాంకేతిక పదాలతో అందరికీ అర్థమయ్యేలా తెలపగల విద్యార్థిలో నెరవేరిన నైపుణ్యం?
1) నివేదన నైపుణ్యం 2) అభివ్యంజన నైపుణ్యం
3) పరిశీలనా నైపుణ్యం 4) చిత్రలేఖనా నైపుణ్యం

47. భావావేశ రంగంలోని కింది ఏ స్థాయిలో విలువల మదింపు జరుగుతుంది?
1) గ్రహించడం 2) విలువ కట్టడం
3) ప్రతిస్పందించడం 4) వ్యవస్థాపనం

48. విద్యార్థి నైపుణ్య సముపార్జనలో భాగంగా ఎలాంటి మానసిక శక్తి ఉపయోగించకుండా తడబాటు లేకుండా, అతి సహజంగా పనిచేయగలిగే స్థాయి?
1) హస్తలాఘవం 2) సునిశితత్వం
3) సహజీకరణ 4) సమన్వయం

**Key**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-1 | 10-2 | 19-4 | 28-1 | 37-3 | 46-2 |
| 2-3 | 11-1 | 20-2 | 29-3 | 38-2 | 47-4 |
| 3-3 | 12-3 | 21-2 | 30-2 | 39-4 | 48-3. |
| 4-2 | 13-4 | 22-2 | 31-3 | 40-2 | |
| 5-4 | 14-1 | 23-1 | 32-2 | 41-2 | |
| 6-4 | 15-2 | 24-3 | 33-2 | 42-3 | |
| 7-2 | 16-3 | 25-2 | 34-3 | 43-1 | |
| 8-2 | 17-1 | 26-3 | 35-2 | 44-4 | |
| 9-3 | 18-1 | 27-4 | 36-3 | 45-2 | |



**మీ మిత్రబృందంలో ఎలాంటి వారున్నారు?**

తెలివైన వ్యక్తులతో ఎక్కువగా గడిపితే మీ మేధస్సు వృద్ధి చెందుతుంది. ఆత్మవిశ్వాసమున్న వ్యక్తులతో స్నేహం చేస్తే మీ మీద మీకు నమ్మకం పెరుగుతుంది. సంపన్నులతో సహవాసం చేస్తే మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకొనే మార్గాలు తెలుస్తాయి. కానీ మూర్ఖులతో స్నేహం చేస్తే మీరు కూడా మూర్ఖంగా తయారవుతారు. అందుకే మీలో స్ఫూర్తి నింపే, మీ ఎదుగుదలకు దోహదపడే వారినే స్నేహితులుగా ఎంచుకోండి.

– గౌర్ గోపాల్ దాస్, ఆధ్యాత్మికవేత్త


Mail your feedback to..
pratibhadesk@eenadu.net

❖ కిందివాటిలో పూరక ప్రశ్నల తయారీలో పాటించవలసిన అవసరం లేని సూచన ఏది?
1) ఒక ప్రశ్నలో ఒక ఖాళీ మాత్రమే ఉండాలి.
2) వాక్యం మధ్యలో ఖాళీ ఉండాలి.
3) వాక్యంలో ముఖ్యమైన పదాన్ని మాత్రమే లోపింపచేయాలి.
4) ఖాళీ వాక్య ప్రారంభంలో ఉండాలి. జవాబు: 4

# నిర్మాణాత్మకమైన మూల్యాంకన లక్షణం?

## మూల్యాంకనం, నిరంతర సమగ్ర మూల్యాంకనం

1. కిందివాటిలో మౌఖిక పరీక్షల లక్షణం కానిది ఏది?
   1) వీటికి ఆత్మాశ్రయత ఎక్కువ
   2) ఇవి పాండిత్యేతర రంగానికి చెందినవి
   3) విద్యార్థుల ఉచ్చారణలో దోషాలను గుర్తించి సరిచేయడానికి ఉపయోగపడతాయి
   4) వ్యక్తిగత మూల్యాంకనానికి తోడ్పడతాయి
2. కిందివాటిలో మాపనం, మూల్యాంకనాల లక్షణాలను వరుస క్రమంలో గుర్తించండి.
   1) నిరంతర ప్రక్రియ, అంతం ఉన్న ప్రక్రియ
   2) సాంకేతిక పదం, సరళ పదం
   3) అభివృద్ధిని తెలుపుతుంది, మార్కులను తెలుపుతుంది
   4) నిష్పాదన ఎంత ఉందో తెలుపుతుంది, నిష్పాదన ఎంత బాగుందో తెలుపుతుంది
3. నిరంతర సమగ్ర మూల్యాంకనంలో విద్యార్థిలో జ్ఞాన నిర్మాణం జరగడానికి ఎక్కువగా దోహదపడే మదింపు?
   1) అభ్యసనంతో పాటు మదింపు
   2) అభ్యసన కోసం మదింపు
   3) అభ్యసనం మదింపు
   4) అభ్యసనాల మదింపు
4. విద్యార్థిని తరగతిలో చేతనంలో ఉంచి తనకు నిరంతరం పరిపుష్టినందించే మూల్యాంకనం ఏది?
   1) నిర్మాణాత్మక మూల్యాంకనం
   2) సంకలన మూల్యాంకనం
   3) లోపనిర్ధారణ మూల్యాంకనం
   4) సామర్థ్యాధార మూల్యాంకనం
5. మౌఖిక ప్రశ్నలు, వ్యాసరూప ప్రశ్నలు, సంక్షిప్త సమాధాన ప్రశ్నలు, లక్ష్యాత్మక ప్రశ్నలను వాటి ఆత్మాశ్రయ ఆధారంగా అవరోహణ క్రమంలో రాసినప్పుడు అవి వరుసక్రమంలో-
   1) మౌఖిక ప్రశ్నలు, వ్యాసరూప ప్రశ్నలు, సంక్షిప్త సమాధాన ప్రశ్నలు, లక్ష్యాత్మక ప్రశ్నలు
   2) వ్యాసరూప ప్రశ్నలు, సంక్షిప్త సమాధాన ప్రశ్నలు, లక్ష్యాత్మక ప్రశ్నలు, మౌఖిక ప్రశ్నలు
   3) మౌఖిక ప్రశ్నలు, సంక్షిప్త సమాధాన ప్రశ్నలు, వ్యాసరూప ప్రశ్నలు, లక్ష్యాత్మక ప్రశ్నలు
   4) లక్ష్యాత్మక ప్రశ్నలు, సంక్షిప్త సమాధాన ప్రశ్నలు, వ్యాసరూప ప్రశ్నలు, మౌఖిక ప్రశ్నలు
6. కిందివాటిలో వస్తు నిష్ఠతకు తావివ్వని ప్రశ్న ఏది?
   1) ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యాలయం .......... నగరంలో ఉంది.
   2) ఐక్య రాజ్య సమితిలో ప్రస్తుతం ఎన్ని సభ్యదేశాలు ఉన్నాయి?
   3) ఐక్య రాజ్య సమితి ఏర్పాటు ఆవశ్యకతను వివరించండి
   4) ఐక్య రాజ్య సమితి దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?
7. కిందివాటిలో ఎక్కువ లక్ష్యాత్మకత ఉన్న ప్రశ్న ఏది?
   1) జనాభా పెరుగుదల వల్ల వచ్చే అనర్థాలు తెలపండి
   2) ప్రపంచ శాంతి పరిరక్షణలో ఐక్య రాజ్య సమితి పాత్ర వివరించండి
   3) దేశ సమైక్యతకు ప్రాంతీయతత్వం ఏ విధంగా అవరోధమో తెలపండి 4) వర్షపాతాలు ఎన్ని రకాలు?
8. సాధన పరీక్ష తయారీలో భాగంగా బ్లూ ప్రింట్ రూపొందించడంలో దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశాలు ఏమిటి?
   1) తీసుకోవాల్సిన విషయం, అడగాల్సిన ప్రశ్నలు
   2) పరీక్షించాల్సిన లక్ష్యాలు, తీసుకోవాల్సిన విషయం
   3) పరీక్షించాల్సిన లక్ష్యాలు, అడగాల్సిన ప్రశ్నలు
   4) పరీక్షించాల్సిన లక్ష్యాలు, అడగాల్సిన ప్రశ్నలు, తీసుకోవాల్సిన విషయం
9. కిందివాటిలో వ్యాసరూప ప్రశ్నల ప్రయోజనం కానిది?
   1) ప్రశ్నపత్రం తయారు చేయడం సులభం
   2) విద్యార్థి స్వేచ్ఛగా సమాధానాలు రాయవచ్చు
   3) అనుప్రయుక్తం, విశ్లేషణ, సృజనాత్మక శక్తులను పరీక్షించవచ్చు
   4) అన్ని పాఠ్యాంశాలను సమగ్రంగా పరీక్షించవచ్చు
10. స్వర్ణలత అనే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు తయారు చేసిన ఒక నికష ఏ ప్రయోజనం ఆశించి తయారు చేశారో ఆ ప్రయోజనాన్ని నిర్ద్వంద్వంగా సాధించగలిగింది. ఆ నికషకు కిందివాటిలో ఏ లక్షణం ఉన్నట్లు?
    1) లక్ష్యాత్మకత 2) విశ్వసనీయత
    3) సప్రమాణత 4) ఆచరణాత్మకత
11. ప్రతి రోజూ జరిగే బోధనాభ్యసన ప్రక్రియలో విద్యార్థుల ప్రగతిలో ప్రతి స్థాయిలో వస్తున్న మార్పులను, అభ్యసనానుభవాల ప్రభావాన్ని, సామర్థ్యాన్ని పరీక్షించి బోధనాభ్యసనాభివృద్ధికి తగిన సూచనలు, మార్పులు చేయడానికి అవకాశం కల్పించే మూల్యాంకనం ఏది?
    1) సమస్యా నిర్ధారణ మూల్యాంకనం
    2) నిర్మాణాత్మక మూల్యాంకనం
    3) సంకలన మూల్యాంకనం
    4) గ్రేడింగ్ మూల్యాంకనం
12. కింది పేర్కొన్న గ్రూపు - ఎ లోని అంశాలను గ్రూపు - బి లోని అంశాలతో జతపరచండి.

| గ్రూప్ - ఎ | గ్రూప్ - బి |
|---|---|
| 1) శోధన సూచిక | a) విద్యార్థి, వ్యక్తిగత, కుటుంబ, పాఠశాల విషయాలు తెలుపుతుంది. |
| 2) నిర్ధారణ మాపని | b) విద్యార్థి అసాధారణ ప్రవర్తనకు దారి తీసిన సంఘటనలు తెలుపుతుంది. |
| 3) ఉపాఖ్యాన రికార్డు | c) విద్యార్థికి ఒక లక్షణం ఉందో లేదో తెలుపుతుంది. |
| 4) సంచిత పత్రం | d) విద్యార్థికి ఒక లక్షణం ఏ స్థాయిలో ఉందో తెలుపుతుంది. |

    1) 1-c, 2-d, 3-b, 4-a 2) 1-c, 2-b, 3-d, 4-a
    3) 1-d, 2-c, 3-b, 4-a 4) 1-d, 2-c, 3-d, 4-a
13. కిందివాటిలో నిర్మాణాత్మకమైన మూల్యాంకన లక్షణం ఏది?
    1) విద్యార్థిలో భావనలు వికాసం పొందే దశలో జరుగుతాయి
    2) విద్యార్థిని తరగతి గదిలో చేతనంలో ఉంచుతుంది.
    3) విద్యార్థి నేర్చుకోవడంపై దృష్టి పెడతాడు
    4) విద్యార్థిని పై తరగతికి పంపాలా లేదా నిర్ణయిస్తుంది.
14. కింది పాండిత్యేతర మూల్యాంకన సాధనాలు, అవి కనుక్కున్నవారి జతల్లో తప్పుగా జతపరిచిన దాన్ని గుర్తించండి.
    ఎ) ఇతివృత్త గ్రాహ్యక నికష - ముర్రే అండ్ మోర్గాన్
    బి) పదసంసర్గ పరీక్ష - కెంట్ అండ్ రోసనాఫ్
    సి) కథాపూరణ పరీక్ష - బి.ఎస్.బ్లూమ్
    డి) సిరామరకల పరీక్ష - హెర్మన్ రోషాక్
    1) ఎ, బి 2) బి, సి 3) సి మాత్రమే 4) డి మాత్రమే
15. చార్మిల అనే సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు ఒక ప్రశ్నపత్రం తయారు చేశారు. అది ఎక్కువ తెలివైన వారికి ఎక్కువ మార్కులు, తక్కువ తెలివైన వారికి తక్కువ మార్కులు వచ్చేలా ఉంది. ఆ ప్రశ్నపత్రం కిందివాటిలో ఏ లక్షణానికి చెందుతుంది?
    1) ప్రామాణికత 2) విశ్వసనీయత
    3) లక్ష్యాత్మకత 4) వివరణాత్మకత
16. రవి అనే ఉపాధ్యాయుడు 50 మంది విద్యార్థులు ఉన్న తరగతి గదిలో ఒక పరీక్ష నిర్వహించి అంశవిశ్లేషణ చేశారు. ఒక అంశానికి U సమూహం నుంచి 15 మంది, L సమూహం నుంచి 5 మంది, సరైన సమాధానం రాశారు. అయితే ఆ అంశం కాఠిన్యత స్థాయి ఏమిటి?
    1) కఠిన ప్రశ్న 2) సాధారణ ప్రశ్న
    3) అతి కఠిన ప్రశ్న 4) అతి సులభ ప్రశ్న



రచయిత
బుడితి ఉపేంద్ర నాయుడు
విషయ నిపుణులు

17. మదింపు, మూల్యాంకనాల మధ్య భేదాల్లో సరైంది ఏది?
    1) మదింపులో విద్యార్థిని పరీక్షిస్తున్నట్టు తెలుస్తుంది. కానీ మూల్యాంకనంలో తెలియదు.
    2) మదింపు అభ్యసనంపై తుది నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. కానీ మూల్యాంకనం అలా కాదు.
    3) మదింపు విధానానికి ప్రాధాన్యమిస్తుంది. మూల్యాంకనం ఫలితానికి ప్రాధాన్యమిస్తుంది.
    4) మదింపులో లోప సవరణకు వీలులేదు. కానీ మూల్యాంకనంలో వీలుంటుంది.
18. రమేష్ అనే సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఏడో తరగతికి చెందిన సంగ్రహణాత్మక మదింపు ప్రశ్న పత్రంలో 'పారిశ్రామిక విప్లవం వల్ల సంభవించిన ఫలితాలను విశ్లేషించండి' అనే ప్రశ్న ఇచ్చారు. ఈ ప్రశ్న విద్యార్థిలో ఏ విద్యా ప్రమాణాన్ని పరీక్షిస్తుంది?
    1) విషయావగాహన 2) చదవడం, వ్యాఖ్యానించడం
    3) సమాచార నైపుణ్యాలు
    4) ప్రశంస - విలువలు - జీవ వైవిధ్యం
19. రాజు అనే విద్యార్థికి రెండో నిర్మాణాత్మక మదింపులో 'రాత అంశాలు' అనే సామర్థ్యంలో 6 మార్కులు వచ్చాయి. ఆ విద్యార్థికి కిందివాటిలో ఏ గ్రేడు ఇవ్వాలి?
    1) ఎ 2) ఎ+ 3) బి+ 4) బి
20. కిందివాటిలో మూల్యాంకనానికి సంబంధించి రాష్ట్ర విద్యా ప్రణాళికా పరిధి పత్రం - 2011 చేసిన ప్రతిపాదనల్లో లేనిది ఏది?
    1) మూల్యాంకనం నిరంతరం, సమగ్రంగా జరగాలి.
    2) మూల్యాంకనం బోధనాభ్యసన ప్రక్రియలో అంతర్భాగం కావాలి.
    3) పిల్లలు తమను స్వీయ మూల్యాంకనం చేసుకోవడానికి, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రగతిని స్వయంగా పరీక్షించుకోవడానికి పారదర్శక మూల్యాంకన విధానాలను అమలు చేయాలి.
    4) మూల్యాంకనం బహు విధాలైన సమాధానాలు రావడానికి అవకాశమున్న ప్రశ్నలు ఉండకూడదు.
21. కిందివాటిలో నిరంతర సమగ్ర మూల్యాంకనానికి సంబంధించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.
    1) అభ్యసనాన్ని మానిటరింగ్ చేసేది నిర్మాణాత్మక మదింపు, అభ్యసనంపై తీర్పునిచ్చేది సంకలనాత్మక మదింపు
    2) అభ్యసనాన్ని మెరుగుపరచడం నిర్మాణాత్మక మదింపు విధి, అభ్యసన ఫలితంపై దృష్టి పెట్టడం సంకలనాత్మక మదింపు విధి.
    3) ఉన్నతమైన ఫలితాల కోసం ప్రయత్నించేది నిర్మాణాత్మక మదింపు. ఇతరులతో పోటీ పడడానికి ప్రాధాన్యమిచ్చేది సంకలనాత్మక మదింపు
    4) సంకలనాత్మక మదింపు సూక్ష్మస్థాయి పరిశీలన కాగా నిర్మాణాత్మక మదింపు మొత్తంగా పరిశీలన.
22. రజని అనే సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు నిర్మాణాత్మక మదింపులో భాగంగా తమ పిల్లల ఉపన్యాస సామర్థ్యాన్ని బాగుంది, సాధారణంగా ఉంది, బాగా లేదు అనే మూడు పాయింట్లు స్కేలు ద్వారా అంచనా వేయాలనుకుంది. అయితే ఆమె ఇక్కడ ఉపయోగించిన మూల్యాంకన సాధనం?
    1) రేటింగ్ స్కేలు 2) శోధన సూచిక
    3) ఉపాఖ్యాన రికార్డు 4) క్యుములేటివ్ రికార్డు
23. ఒక సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల పాండిత్యేతర రంగ విషయాలను పరిశీలించాలనుకుని పాఠశాల ఆటస్థలంలో పిల్లలతో కలిసి ఆడుకుంటూ వారి మూర్తిమత్వ అంశాలను పరిశీలించాడు. ఇక్కడ తాను ఉపయోగించిన పరిశీలన ఏ రకమైంది?
    1) సహజ పరిశీలన 2) సంచరిత పరిశీలన
    3) నియంత్రిత పరిశీలన 4) అసంచరిత పరిశీలన
24. నారాయణరావు అనే సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో నిజాయతీని తెలుసుకోవడానికి ఆటస్థలంలో ఒక పది రూపాయల నోటును జారవిడిచి, దానిపై వారి స్పందనను గమనించాడు. ఇక్కడ ఆ ఉపాధ్యాయుడు ఉపయోగించిన పాండిత్యేతర మూల్యంకన సాధనం పేరు ఏమిటి?
    1) చిన్నపిల్లల ఇతివృత్త గ్రాహ్యక పరీక్ష
    2) నిర్ధారణ మాపని
    3) సన్నివేశ పరీక్ష 4) రోషాక్ పరీక్ష
25. కిందివాటిలో మూల్యాంకన లక్షణం కానిది ఏది?
    1) ఇది శోధనలో ఒక భాగం 2) నిరంతర ప్రక్రియ
    3) అశాస్త్రీయమైంది 4) లక్ష్యాలను మాపనం చేస్తుంది
26. భూమి : చంద్రుడు : గురుడు: ..... అనేది ఏ రకమైన ప్రశ్న?
    1) వర్గీకరణ ప్రశ్న 2) సాదృశ్య ప్రశ్న
    3) ఏకాంతర సమాధాన ప్రశ్న 4) పూరక ప్రశ్న
27. కిందివాటిలో ఒక ప్రశ్నరకం, సరైన సమాధానం ఎంపిక చేసే రకం కాదు?
    1) ఏకాంతర సమాధాన ప్రశ్నలు
    2) జతపరిచే ప్రశ్నలు
    3) ఖాళీలను పూరించే ప్రశ్నలు
    4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
28. కిందివాటిలో రబీ కాలపు పంటను గుర్తించండి.
    ఎ) శనగలు బి) ఆవాలు సి) సోయాబీన్ డి) జనుము
    పై బహుళైచ్ఛిక ప్రశ్నలోని లోపం ఏమిటి?
    1) సరైన సమాధానం లేదు
    2) రెండు సరైన సమాధానాలు ఉన్నాయి
    3) వికల్పాలు సంభవనీయంగా లేవు
    4) అసలు లోపమే లేదు
29. స్త్రీలను పురుషులతో సమానంగా గౌరవించాలి. అలా సమాజంలో అందరూ స్త్రీలను గౌరవించాలంటే మీరు చేపట్టే చర్యలేవి అనే ప్రశ్న ఒక సంగ్రహణాత్మక మదింపు ప్రశ్నపత్రంలో ఇచ్చారు. ఇది కిందివాటిలో ఏ విద్యా ప్రమాణాన్ని పరీక్షిస్తుంది?
    1) సమకాలీన అంశాలపై ప్రతిస్పందనలు - ప్రశ్నించడం
    2) సమాచార నైపుణ్యాలు
    3) పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం
    4) ప్రశంస - విలువలు - సున్నితత్వం
30. కిందివాటిలో మదింపు లక్షణం కానిది ఏది?
    1) పిల్లలకు ఉన్న ప్రత్యేకతలకు అనుగుణంగా ఉంటుంది
    2) సరళంగా, మార్పులు చేర్పులకు అనుగుణంగా ఉంటుంది
    3) నిర్దిష్ట కాలానికి పరిమితమై ఉంటుంది
    4) పిల్లలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఉంటుంది

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2 | 8-4 | 15-4 | 22-1 | 29-4 |
| 2-4 | 9-4 | 16-4 | 23-2 | 30-3 |
| 3-2 | 10-3 | 17-3 | 24-3 | |
| 4-1 | 11-2 | 18-1 | 25-3 | |
| 5-1 | 12-1 | 19-3 | 26-2 | |
| 6-3 | 13-4 | 20-4 | 27-3 | |
| 7-4 | 14-3 | 21-4 | 28-2 | |

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

# డీఎస్సీ - 2018

## మెథడాలజీ

✪ ప్రతి పాఠశాలలోనూ తప్పనిసరిగా ప్రశ్నల నిధిని తయారు చేసుకుని ఉపయో గించాలని సూచించింది?

1) యశ్‌పాల్ కమిటీ
2) ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ
3) NCF- 2005
4) కొఠారి కమిషన్

జవాబు: 4



# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచే అంశం..?

## మూల్యాంకనం

**1.** మదింపునకు సంబంధించి సరికానిది?
1) లోపాలను ఎప్పటికప్పుడు గుర్తించి, నివారిస్తుంది
2) బోధనాభ్యసన కార్యక్రమంలో మార్పు చేర్పులకు బాగా సహకరిస్తుంది
3) బోధనలో బాగా అంతర్భాగం అవుతుంది
4) బోధనా కార్యక్రమం తర్వాత స్వల్ప వ్యవధిలో జరిగే ప్రక్రియ

**2.** అధిక ఆత్మాశ్రయత, అధిక విశ్వసనీయత ఉన్న ప్రశ్నల రకాలు వరుసగా
1) విషయనిష్ఠ, వ్యాసరూప
2) వ్యాసరూప, విషయనిష్ఠ
3) విషయనిష్ఠ, విషయనిష్ఠ
4) వ్యాసరూప, వ్యాసరూప

**3.** వ్యక్తీకరణ అనే విద్యాప్రమాణానికి సంబంధించి సరి కాని అంశం
1) గణిత భాషలో చదవడం
2) గణిత గుర్తుల వినియోగం
3) గణిత ఆలోచనలను సొంత మాటల్లో తెలపడం
4) తార్కిక చర్చలు పరీక్షించడం

**4.** గణితంలో అత్యధికం భారత్వాన్ని కలిగి ఉండే విద్యా ప్రమాణం, మార్కులు, భారత్వం వరుసగా
1) సమస్యాసాధన, 25, 50%
2) వ్యక్తీకరణ, 25, 50%
3) అనుసంధానం, 25, 50%
4) కారణాలు చెప్పడం- నిరూపణలు చేయడం, 20, 40%

**5.** ఎ) నమ్మత ఉన్న మూల్యాంకనం - రూపణ మూల్యాంకనం
బి) నమ్మత లేనిది - సంకలన మూల్యాంకనం
సి) పూర్వ జ్ఞానాన్ని పరీక్షించే మూల్యాంకనం - లోప నిర్ధారణ మూల్యాంకనం
1) ఎ మాత్రమే సత్యం, బి, సి అసత్యాలు
2) ఎ, బి సత్యాలు, సి అసత్యం
3) ఎ, సి సత్యాలు, బి అసత్యం
4) ఎ, బి, సి సత్యాలు

**6.** నికషాంశ రూపాల్లో ఉమ్మడి ధర్మం ఆధారంగా రూపొందించే నికషాంశ రూపం?
1) సాదృశ్య నికషాంశ రూపం
2) సంసర్గ నికషాంశ రూపం
3) పూరణ నికషాంశ రూపం
4) ప్రత్యామ్నాయ నికషాంశ రూపం

**7.** మూల్యాంకనానికి సంబంధించి సరైన జత ఏది?
i) పాఠ్యబోధనకు ముందు — a) రూపణ మూల్యాంకనం
ii) పాఠ్యబోధన జరుగుతున్న సందర్భం — b) సంకలన మూల్యాంకనం
iii) నిర్ణీత కాలానంతరం సాధనాస్థాయి — c) లోపనిర్ధారణ మూల్యాంకనం
1) i-a, ii-b, iii-c
2) i-b, ii-a, iii-c
3) i-c, ii-b, iii-a
4) i-c, ii-a, iii-b

**8.** కారణాలు చెప్పడం- నిరూపణలు చేయడం అనే విద్యా ప్రమాణానికి సంబంధించి సరికానిది?
1) సాధారణీకరణాలు చేస్తాడు
2) పరికల్పన చేస్తాడు
3) తార్కికతను వివరిస్తాడు
4) పద్ధతిని అర్థం చేసుకుంటాడు

**9.** నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని నిర్వహించాలని సూచించే విద్యాహక్కు చట్టం-2009 కి చెందిన అంశం
1) అధ్యాయం - 5, సెక్షన్ 29(1)
2) అధ్యాయం - 5, సెక్షన్ 29(2)
3) అధ్యాయం - 7, సెక్షన్ 29(1)
4) అధ్యాయం - 7, సెక్షన్ 29(2)

**10.** ప్రస్తుతం మన పాఠశాలల్లో సమగ్రాభివృద్ధికి నిర్వహిస్తున్న పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాల సంఖ్య వరుసగా
1) 4, 4 2) 4, 6 3) 6, 4 4) 4, 8

**11.** అలెగ్జాండర్ ఫ్లెమింగ్ :.........: లూయీపాశ్చర్ : పాశ్చరైజేషన్ - ప్రశ్నారూపం?
1) పూరణ ప్రశ్నలు
2) సంసర్గ ప్రశ్నలు
3) సాదృశ్య ప్రశ్నలు
4) మాస్టర్‌లిస్ట్ ప్రశ్నలు

**12.** ఆత్మాశ్రయతకు, విశ్వసనీయతకు మధ్య ఉన్న సంబంధం
1) విలోమ సంబంధం
2) అనులోమ సంబంధం
3) హేతువాద సంబంధం
4) తార్కిక సంబంధం

**13.** ఒక విద్యార్థిలో సంవృత పటాలను, వివృత పటాలను గుర్తించే సామర్థ్యం ఉందా? లేదా? అని తెలుసుకోవడానికి ఉపయోగపడే మూల్యాంకన సాధనం?
1) నిర్ధారణ మాపనులు
2) శోధనా సూచికలు
3) ఇంటర్వ్యూ
4) పరిశీలన

**14.** FA 3 ని నమోదు చేసే నెల
1) ఆగస్టు
2) సెప్టెంబరు
3) అక్టోబరు
4) నవంబరు

**15.** సంగ్రహణాత్మక మదింపులో ప్రశ్నపత్ర తయారీలో ఉపయోగపడే భారత్వ పట్టికలు
1) విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక, ప్రశ్నాకృతి భారత్వ పట్టిక
2) విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక, లక్ష్యాల భారత్వ పట్టిక
3) లక్ష్యాల భారత్వ పట్టిక, ప్రశ్నాకృతి భారత్వ పట్టిక
4) లక్ష్యాల భారత్వ పట్టిక, విషయ భారత్వ పట్టిక, ప్రశ్నాకృతి భారత్వ పట్టిక

**16.** ప్రణవ్ అనే విద్యార్థి రాసిన సమాధాన పత్రాన్ని P, Q, R, S అనే నలుగురు ఉపాధ్యాయులు గణన చేసినప్పుడు వచ్చిన మార్కులు వరుసగా 42/50, 43/50, 45/50, 40/50 అయితే పరీక్షకు లోపించిన లక్షణం?
1) విశ్వసనీయత
2) సప్రమాణత
3) విషయ నిష్ఠత
4) ఆచరణాత్మకత

**17.** లఘు సమాధాన పరీక్ష ఏ రకానికి చెందింది?
1) సంసర్గ ప్రశ్నలు
2) సాదృశ్య ప్రశ్నలు
3) పూరణ ప్రశ్నలు
4) వర్గీకరణ ప్రశ్నలు

**18.** ద్విమితీయ పటాలు, త్రిమితీయ పటాలను చదవడం ఏ విద్యాప్రమాణం?
1) సమస్యాసాధన
2) అనుసంధానం
3) ప్రాతినిధ్యపరచడం, దృశ్యీకరణ
4) వ్యక్తీకరణ

**19.** బ్లూప్రింట్‌కు అనుగుణంగా ప్రశ్నపత్రం సిద్ధమైందీ, లేనిదీ గుర్తించే యూనిట్ పరీక్ష సోపానం?
1) ప్రశ్నపత్రం సవరణ
2) ప్రశ్నలవారీ విశ్లేషణ
3) గణన సూచీ
4) నికష నిర్మాణం

**20.** వ్యాసరూప ప్రశ్నల ప్రయోజనం కానిది ఏది?
1) ఆలోచనా శక్తి పెరుగుతుంది
2) సృజనాత్మకత పెరగదు
3) భావస్వేచ్ఛకు అవకాశం ఉంది
4) భావప్రకటనా సామర్థ్యం పెరుగుతుంది

**21.** బ్లూప్రింట్ కలిగి ఉండని అంశం ఏది?
1) ప్రశ్నాకృతి భారత్వం
2) లక్ష్యాల భారత్వం
3) విషయ భారత్వం
4) కఠిన స్థాయి భారత్వం

**22.** మీరు జాగ్రత్తగా పెంచుకుంటున్న మొక్క ఆకులు ఎవరో తుంచేశారు? మీకేమనిపిస్తుంది? ఈ విద్యా ప్రమాణం దేనికి చెందింది?
1) ప్రశంస, విలువలు
2) విషయ అవగాహన
3) ప్రశ్నించడం, పరికల్పన
4) సమాచార సేకరణ, ప్రాజెక్టు పనులు

**23.** యూనిట్ పరీక్ష సోపానాల్లో రెండోది?
1) పథక నిర్మాణం
2) ప్రశ్నపత్ర సవరణ
3) బ్లూప్రింట్ ఆధారంగా ప్రశ్నపత్ర తయారీ
4) గణన సూచి తయారీ

**24.** విద్యార్థుల్లో వైయక్తిక భేదాలను గుర్తించటానికి లేదా ఎక్కువ గణనలు పొందిన విద్యార్థుల నుంచి తక్కువ గణనలు పొందిన విద్యార్థులను వేరు చేయటానికి ఉపయోగపడే అంశం?
1) అంశ విచక్షణ
2) అంశ కాఠిన్యత
3) అంశ విశదీకరణ
4) అంశ సాధారణీకరణం

**25.** బోధనలో మూల్యాంకనాన్ని బాగా అంతర్భాగం చేసే మూల్యాంకనం?
1) రూపణ మూల్యాంకనం
2) సంకలన మూల్యాంకనం
3) లోప నిర్ధారణ మూల్యాంకనం
4) నిరంతర సమగ్ర మూల్యాంకనం

**26.** నిర్మాణాత్మక మదింపులో ఒక విద్యార్థికి లఘు పరీక్షను నిర్వహిస్తే వచ్చిన మార్కులు 18.5 అయితే అతడి గ్రేడ్?
1) A+ 2) A 3) B+ 4) B

**27.** నియోజనాలు అనేవి థార్న్‌డైక్ ఏ సూత్ర ఆధారితం?
1) సంసిద్ధతా నియమం
2) అభ్యాస నియమం
3) ఫలిత నియమం
4) కఠినతా నియమం

**28.** బహుళైచ్ఛిక ప్రశ్నల తయారీ జాగ్రత్తకు సంబంధించి సరికాని అంశం?
1) వరుసలో వరుస సమాధానాలు వచ్చేలా ఇవ్వాలి
2) పైవన్నీ, పైవేవీకాదు ఇవ్వకూడదు
3) ఐచ్ఛికాలు సంభవీయంగా ఉండాలి
4) మూలం చివర "కీ" ఉంచినప్పుడు సంపూర్ణ వాక్యం తయారవ్వాలి

**29.** పరిసరాల విజ్ఞానంలో విద్యా ప్రమాణాల సంఖ్య?
1) 7 2) 6 3) 5 4) 4

**30.** "ఎల్స్" పరిశోధన ప్రకారం విశ్వసనీయతపై ప్రభావం చూపని కారకానికి సంబంధించి సరైంది?
1) సమాధానం నిడివి
2) పరీక్షకుడి మనోస్థితి
3) విద్యార్థి మనోస్థితి
4) హలో ప్రభావం

**31.** గుణశ్రీ అనే విద్యార్థిని 20 బహుళైచ్ఛిక ప్రశ్నల్లో ప్రతి ప్రశ్నకు 4 ఐచ్ఛికాలు ఇచ్చిన పరీక్షను రాసింది. అందులో ఆమె 12 ప్రశ్నలకు మాత్రమే సరిగా సమాధానం రాస్తే ఊహించే కారకానికి చేసే సవరణ విలువ?
1) 9 2) 8 3) 7 4) 6

**32.** సమాధాన పత్రాన్ని గణన చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య వ్యత్యాసాన్ని బాగా తగ్గించి పరీక్షకు విషయనిష్ఠత సిద్ధింపజేసే అంశం ఏది?
1) బ్లూ ప్రింట్
2) ప్రశ్నపత్ర సవరణ
3) ప్రశ్నలవారీ విశ్లేషణ
4) గణన సూచి

**33.** బ్లడ్ బ్యాంక్, ఇంటి నిర్మాణంతో పోల్చదగిన అంశాలు వరుసగా?
1) బ్లూప్రింట్, ప్రశ్నల నిధి
2) ప్రశ్నల నిధి, బ్లూప్రింట్
3) ప్రశ్నల నిధి, ప్రశ్నలవారీ విశ్లేషణ
4) గణన సూచీ, బ్లూప్రింట్

**34.** విద్యార్థుల విద్యా వికాసాన్ని పరీక్షల ద్వారా సమగ్రంగా గుర్తించలేకపోయిన సందర్భంలో బాగా ఉపయోగపడే మూల్యాంకన పరికరం?
1) ఇంటర్వ్యూ
2) పరిశీలన
3) నియోజనాలు
4) పోర్టుఫోలియో

**35.** భాషానైపుణ్యాన్ని పెంచే ప్రశ్న రకం?
1) వ్యాసరూప
2) సంక్షిప్త
3) లఘు
4) విషయనిష్ఠ

**36.** విద్యార్థుల్లో అనుమతి, తర్కాన్ని పెంపొందించడంలో బహుళైచ్ఛిక ప్రశ్నల్లో ఏ రకానికి చెందింది ఉత్తమమైంది.
1) థార్న్ డైక్
2) లిండిక్విస్ట్
3) రాబర్ట్ స్టేక్స్
4) పియాజె



రచయిత:
కె. వి. రమణ
విషయ నిపుణులు

**37.** K-W-L చార్టులో 'W' సూచించే అంశం ఏది?
1) ఏం నేర్చుకున్నారు?
2) ఎంతవరకు నేర్చుకున్నారు?
3) ఏం నేర్చుకోవాలనుకున్నారు?
4) నీకేం తెలుసు?

**38.** రూబ్రిక్స్ అనే పదానికి సంబంధించి సరికానిది?
1) అధీకృత నియమం
2) మార్గదర్శి
3) పరీక్షల గణన పరికరం
4) నేర్చుకునే పాఠం

**39.** విద్యార్థుల వైఖరులు, ఇష్టాయిష్టాలను తెలుసుకోగలిగిన మూల్యాంకన పరికరం ఏది?
1) సంఘటన రచనా పత్రావళి
2) పోర్టుఫోలియో
3) ప్రోగ్రెస్ కార్డు
4) క్యుములేటివ్ రికార్డు

**40.** విద్యార్థి వ్యక్తిగత, ఆరోగ్య, కుటుంబ, పాఠ్య, సహపాఠ్య చరిత్రను తెలిపే మూల్యాంకన పరికరం?
1) సంఘటన రచనా పత్రావళి
2) పోర్టుఫోలియో
3) ప్రోగ్రెస్ కార్డు
4) క్యుములేటివ్ రికార్డు

**41.** ఒక విద్యా సంవత్సరంలో విదార్థి పాఠ్యాంశ ప్రగతిని మార్కులు లేదా గ్రేడుల రూపంలో చూపే మూల్యాంకన పరికరం?
1) సంఘటన రచనా పత్రావళి
2) పోర్టుఫోలియో
3) ప్రోగ్రెస్ కార్డు
4) క్యుములేటివ్ రికార్డు

**42.** విద్యార్థుల్లో మానవ సంబంధాలను లేదా సాంఘిక సంబంధాలను గుర్తించే మూల్యాంకన పరికరం ఏది?
1) పోర్టుఫోలియో
2) సోషియోగ్రామ్
3) క్యుములేటివ్ రికార్డు
4) సంఘటనా రచనా పత్రావళి

**43.** విద్యార్థి అసాధారణ ప్రవర్తన, ఒక ప్రత్యేక సందర్భంలో అతను ప్రవర్తించే తీరును నమోదు చేసే మూల్యాంకన పరికరం?
1) పోర్టుఫోలియో
2) సోషియోగ్రామ్
3) క్యుములేటివ్ రికార్డు
4) సంఘటనా రచనా పత్రావళి

**44.** గణితంలో యూనిట్ చివర ఉన్న మూల్యాంకన శీర్షిక?
1) ఇవి చేయండి
2) ప్రయత్నించండి
3) ఆలోచించండి - చర్చించండి
4) అభ్యాసాలు

**45.** విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచే అంశం?
1) ఇవి చేయండి
2) ప్రయత్నించండి
3) ఆలోచించండి - చర్చించండి
4) అభ్యాసాలు

**46.** జట్టు కృత్యాలుగా మాత్రమే ఇవ్వాల్సిన అంశాలు?
1) ఇవి చేయండి
2) ప్రయత్నించండి
3) ఆలోచించండి - చర్చించండి
4) అభ్యాసాలు

**47.** విద్యార్థులు సవాలును స్వీకరించే అంశంగా ఉండేవి?
1) ఇవి చేయండి
2) ప్రయత్నించండి
3) ఆలోచించండి - చర్చించండి
4) అభ్యాసాలు

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-4 | 11-3 | 21-4 | 31-1 | 41-3 |
| 2-2 | 12-1 | 22-1 | 32-4 | 42-2 |
| 3-4 | 13-2 | 23-3 | 33-2 | 43-4 |
| 4-1 | 14-4 | 24-1 | 34-3 | 44-4 |
| 5-4 | 15-1 | 25-4 | 35-1 | 45-1 |
| 6-2 | 16-3 | 26-1 | 36-2 | 46-3 |
| 7-4 | 17-4 | 27-2 | 37-3 | 47-2 |
| 8-3 | 18-3 | 28-1 | 38-4 | |
| 9-2 | 19-2 | 29-2 | 39-1 | |
| 10-1 | 20-2 | 30-3 | 40-4 | |

# ఫలితాలను అంచనా వేయడం ఏ విద్యా ప్రమాణం?



## ఉద్దేశాలు - లక్ష్యాలు - విలువలు - విద్యాప్రమాణాలు

1. గుడి, గోపురాలు, మసీదు, చర్చి మొదలైన నిర్మాణాల్లో గణితశాస్త్ర సూత్రాలు ఇమిడి ఉన్నాయని తెలియజేసే గణితశాస్త్ర విలువ?
   1) క్రమశిక్షణ విలువ 2) నైతిక విలువ
   3) కళాత్మక విలువ 4) సాంస్కృతిక విలువ
2. గణిత పాఠ్యపుస్తకాల్లో లాభ, నష్టాలు - శాతాలు, క్షేత్ర గణితానికి సంబంధించిన పాఠ్యాంశాలు చేర్చడం వెనక ఉన్న విలువ?
   1) వినోదపు విలువ 2) సమాచార విలువ
   3) సిద్ధపరిచే విలువ 4) కళాత్మక విలువ
3. నిష్పక్షపాతంగా, నిజాయతీగా ఉండటం, ప్రేమ, జాలి, దయ కలిగి ఉండటం అనేవి ఏ విజ్ఞానశాస్త్ర విలువకు సంబంధించినవి?
   1) సృజనాత్మక విలువ 2) నైతిక విలువ
   3) క్రమశిక్షణ విలువ 4) ఉపయోగిత విలువ
4. స్వర్ణలత అనే ఉపాధ్యాయురాలు నిహాల్ అనే 4వ తరగతి విద్యార్థికి ఒక పటాన్ని చూపి, ఇది ఏ పటం అని అడిగితే అతడు అది ఆంధ్రప్రదేశ్ పటమని చెప్పాడు. ఆ విద్యార్థిలో నెరవేరిన బోధనా లక్ష్యం?




రచయిత

బుడితి ఉపేంద్ర నాయుడు

విషయనిపుణులు


   1) జ్ఞానం 2) అవగాహన
   3) వినియోగం 4) నైపుణ్యం
5. "ప్రభుత్వాలు కేవలం సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల పేదరికం పూర్తిగా నిర్మూలించబడుతోందని మీరు భావిస్తున్నారా?" అనే ప్రశ్న కింది ఏ బోధనా లక్ష్యాన్ని పరీక్షిస్తుంది?
   1) అభిరుచి 2) వైఖరి
   3) ప్రశంస 4) నైపుణ్యం

. జాహ్నవి అనే విద్యార్థిని "1965 నుంచి ఏ కనిష్ఠ సంఖ్యను తీసివేస్తే, దాన్ని 4తో నిశ్శేషంగా భాగించవచ్చు?" అనే సమస్య సాధనలోని సోపానాల మధ్య తార్కికతను అర్థం చేసుకుంది. తనలో నెరవేరిన విద్యా ప్రమాణం..?
   1) సమస్యా సాధన 2) కారణాలు - నిరూపణలు
   3) సంధానాలు 4) ప్రాతినిధ్యం - దృశ్యీకరణ

7. "లక్ష్యాలను కలిగి ఉండటం అంటే అర్థవంతంగా పని చేయడమే" అన్నదెవరు?
   1) కార్లైల్ 2) జాన్ డ్యూయీ
   3) భాటియా 4) బూమ్స్
8. సమాజాభివృద్ధి కోసం విజ్ఞానశాస్త్ర సంఘాల ద్వారా ఆరోగ్య రక్షణ, పోషకాహారం, పారిశుద్ధ్యం, వాతావరణ కాలుష్య నివారణా మార్గాలు, జల సంరక్షణ చర్యలు చేపట్టడం ఏ విజ్ఞానశాస్త్ర విలువకు నిదర్శనం?
   1) ఉత్తేజాన్ని కలిగించే విలువ
   2) విరామ సమయ వ్యాపక విలువ
   3) వివరణాత్మక విలువ 4) ఏదీకాదు
9. విద్యార్థులు సాంఘికశాస్త్ర అభ్యసనంలో అవసరమైన ప్రత్యామ్నాయ పరికరాలు తయారు చేసుకోవడానికి సులభ పద్ధతులు అనుసరించడం ఏ విలువ?
   1) నైతిక విలువ 2) బౌద్ధిక విలువ
   3) సృజనాత్మక విలువ 4) వృత్తి విలువ
10. 6వ తరగతి సాంఘికశాస్త్రంలోని "కృష్ణా డెల్టాలోని ఒక గ్రామం - పెనమకూరు" పాఠం విన్న భరత్ అనే విద్యార్థి మృత్తికలోని తేమకు, పంట దిగుబడికి మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించాడు. అతడిలో నెరవేరిన బోధనా లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
11. మైదాన ప్రాంతంలో జనసాంద్రత ఎక్కువగా ఉండటానికి కారణాలను తెలిపిన అపర్ణ అనే విద్యార్థినిలో నెరవేరిన సాంఘికశాస్త్ర విద్యా ప్రమాణం?
    1) విషయావగాహన
    2) చదవడం - వ్యాఖ్యానించడం
    3) ప్రశంస - విలువలు
    4) సమకాలీన అంశాలు - ప్రతిస్పందనలు
12. "కొంతమంది జంతువులను బాధ పెట్టడం, హింసించడం చూస్తూ ఉంటాం. దీనిపై మీ అభిప్రాయమేంటి?" అనే ప్రశ్న ఏ విద్యా ప్రమాణాన్ని పరీక్షిస్తుంది?
    1) విషయావగాహన 2) ప్రశంస - విలువలు
    3) పట నైపుణ్యం
    4) సమకాలీన అంశాలు - ప్రతిస్పందనలు
13. "అడవులను నరకడం వల్ల వాటి విస్తీర్ణం రోజురోజుకీ తగ్గిపోతోంది. దీన్ని నివారించడానికి మీరు సూచించే చర్యలేవి?" అనే ప్రశ్నలో ఇమిడి ఉన్న బోధనా లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
14. 'భారతదేశ సమైక్యతకు ప్రాంతీయతత్వం ఒక అవరోధంగా మారింది. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?' అనే ప్రశ్న ఏ బోధనా లక్ష్యాన్ని పరీక్షిస్తుంది?
    1) అభిరుచి 2) వైఖరి
    3) ప్రశంస 4) నైపుణ్యం
15. ప్రజ్ఞా నైపుణ్యాలు, ప్రజ్ఞా సామర్థ్యాలు కింది ఏ రంగానికి చెందినవి?
    1) మానసిక చలనాత్మక రంగం 2) భావావేశ రంగం
    3) జ్ఞానాత్మక రంగం 4) క్రియాత్మక రంగం
16. వానపాము, సాలెపురుగు, పాము మొదలైనవాటిని రైతు మిత్రలని ఎందుకంటారో తెలిపిన అనూష అనే అయిదో తరగతి విద్యార్థినిలో నెరవేరిన విద్యా ప్రమాణం ఏది?
    1) ప్రశ్నించడం - పరికల్పనలు
    2) విషయావగాహన
    3) ప్రశంస - విలువలు
    4) సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్ట్ పనులు
17. ఆరోగ్య సంరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ మూడు నినాదాలు తయారు చేయండి - అనే ప్రశ్న ఏ విద్యా ప్రమాణాన్ని పరీక్షిస్తుంది?
    1) బొమ్మలు - పటాలు - నమూనాలు
    2) విషయావగాహన 3) ప్రశంస - విలువలు
    4) ప్రయోగాలు - క్షేత్ర పర్యటనలు
18. 'బాలాజీకి కంటి చూపు తగ్గడానికి కారణాలు తెలుసుకోవడానికి మీరు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారు?' అనే ప్రశ్న ఏ విద్యా ప్రమాణాన్ని పరీక్షిస్తుంది?
    1) విషయావగాహన
    2) ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం
    3) ప్రశంస - విలువలు
    4) బొమ్మలు - పటాలు - నమూనాలు

## టీఆర్‌టీ, టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం

### మెథడాలజీ

19. భాజపా, తెదేపా, కాంగ్రెస్, టీఎంసీ పార్టీల్లో తెదేపాను వేరుపరిచిన రాజు అనే విద్యార్థిలో నెరవేరిన బోధనా లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
20. రవి అనే విద్యార్థి బారువడ్డీకి సంబంధించిన ఒక సమస్యను సాధించడానికి దత్తాంశంలోని విలువలను $I = \frac{PTR}{100}$ సూత్రంలో ప్రతిక్షేపించాడు.
    అతడిలో నెరవేరిన బోధనా లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
21. కిందివాటిలో వినియోగ లక్ష్యానికి చెందని స్పష్టీకరణ?
    1) సామాన్యీకరించడం 2) అనుమతి రాబట్టడం
    3) పరికల్పనలు చేయడం 4) విచక్షణ చేయడం
22. విజ్ఞానశాస్త్ర సంబంధిత చర్చల్లో ఎక్కువగా పాల్గొనే నిశ్చల్ అనే విద్యార్థిలో నెరవేరిన బోధనా లక్ష్యం?
    1) అభిరుచి 2) వైఖరి
    3) ప్రశంస 4) నైపుణ్యం
23. దంత అమరిక పటాన్ని గీయడంలో దోషాన్ని సవరించిన వాసు అనే అయిదో తరగతి విద్యార్థిలో నెరవేరిన బోధనా లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
24. జ్ఞానాత్మక రంగంలో విశ్లేషణ, సంశ్లేషణలకు సరిపడే భావావేశ రంగ స్థాయి?
    1) విలువ కట్టడం 2) శీలస్థాపనం
    3) వ్యవస్థాపనం 4) ప్రతిస్పందించడం
25. నిగర్వి అయిన సంధ్య అనే విద్యార్థినిలో నెరవేరిన బోధనా లక్ష్యం?
    1) అభిరుచి 2) వైఖరి 3) ప్రశంస 4) నైపుణ్యం
26. సమస్యా సాధనలో అనవసరమైన సోపానాలను వదిలేయగల రాజు అనే విద్యార్థిలో నెరవేరిన నైపుణ్యం?
    1) పరిశీలన నైపుణ్యం 2) పఠన నైపుణ్యం
    3) గణన నైపుణ్యం 4) హస్తలాఘవ నైపుణ్యం
27. కింది ఏ స్థాయిలో సృజనాత్మక మూలకాలు ఇమిడి ఉంటాయి?
    1) వినియోగం 2) విశ్లేషణ
    3) సంశ్లేషణ 4) మూల్యాంకనం
28. మానసిక చలనాత్మక రంగంలోని ఏ స్థాయిలో "నోరు నవ్వితే నొసలు వెక్కిరిస్తున్నట్లు" అనే సామెతను అధిగమించగలరు?
    1) అనుకరణ 2) నిర్వహణ
    3) సమన్వయం 4) సునిశితత్వం
29. భావావేశ రంగంలోని ఏ స్థాయిలో విద్యార్థిలో వైఖరులు ఏర్పడతాయి?
    1) ప్రతిస్పందించడం 2) విలువ కట్టడం
    3) వ్యవస్థాపనం 4) శీలస్థాపనం
30. ఆర్.హెచ్. దవే సూచించిన కనీస అభ్యసన స్థాయుల్లో పరిసరాల విజ్ఞానంలో ఉన్న ఉప సామర్థ్యాలు ఎన్ని?
    1) 150 2) 207 3) 95 4) 176
31. 8 – 5 = 3 అనే భావనకు సంబంధించిన పద సమస్యను తయరు చేయగలిగిన జ్యోతి అనే విద్యార్థినిలో నెరవేరిన విద్యాప్రమాణం?
    1) సమస్యా సాధన 2) కారణాలు - నిరూపణలు
    3) సంధానాలు 4) భావ వ్యక్తీకరణ
32. గణితంలో ఒక సమస్యను సాధించడానికి సరైన విధానాన్ని ఎంపిక చేసుకోగల విద్యార్థిలో నెరవేరిన విద్యా ప్రమాణం?
    1) సమస్యా సాధన 2) భావ వ్యక్తీకరణ
    3) కారణాలు - నిరూపణలు
    4) ప్రాతినిధ్యం - దృశ్యీకరణ
33. ఆగమన, నిగమన తార్కికతలు ఇమిడి ఉన్న గణిత విద్యా ప్రమాణం?
    1) కారణాలు - నిరూపణలు 2) సమస్యా సాధన
    3) ప్రాతినిధ్యం - దృశ్యీకరణ 4) భావ వ్యక్తీకరణ
34. "ఏ రెండు బేసి సంఖ్యల మొత్తమైనా ఒక సరి సంఖ్య" - అని సామాన్యీకరించిన విద్యార్థిలో నెరవేరిన విద్యా ప్రమాణం?
    1) సమస్యా సాధన 2) ప్రాతినిధ్యం - దృశ్యీకరణ
    3) కారణాలు - నిరూపణలు 4) అనుసంధానం
35. ఇచ్చిన సమాచారానికి సంబంధించి గ్రాఫ్‌లు గీయగలిగిన విద్యార్థిలో నెరవేరిన విద్యా ప్రమాణం?
    1) ప్రాతినిధ్యం - దృశ్యీకరణ
    2) కారణాలు - నిరూపణలు
    3) సంధానాలు 4) భావ వ్యక్తీకరణ
36. గణిత సమస్యా సాధనలో ఫలితాలను అంచనా వేయడం ఏ విద్యా ప్రమాణానికి సంబంధించిన అంశం?
    1) భావ వ్యక్తీకరణ 2) ప్రాతినిధ్యం - దృశ్యీకరణ
    3) కారణాలు - నిరూపణలు 4) సంధానాలు
37. "ఇటుక రాయిపై నీరు పోయండి. ఏం గమనించారు? అలా ఎందుకు జరుగుతుంది?" అనే ప్రశ్న ఏ విద్యా ప్రమాణాన్ని పరీక్షిస్తుంది?
    1) విషయావగాహన 2) ప్రశంస - విలువలు
    3) ప్రశ్నించడం - పరికల్పనలు
    4) ప్రయోగాలు - క్షేత్ర పర్యటనలు
38. పరిశుభ్రమైన గాలిని అందించడానికి మొక్కలను నాటాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ, ఒక పోస్టరు తయారు చేయండి అనే ప్రశ్న ఏ విద్యా ప్రమాణాన్ని పరీక్షిస్తుంది?
    1) ప్రశంస - విలువలు 2) విషయావగాహన
    3) ప్రశ్నించడం - పరికల్పనలు
    4) ప్రయోగాలు - క్షేత్ర పర్యటనలు

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) 4 | 8) 2 | 15) 3 | 22) 1 | 29) 2 | 36) 3 |
| 2) 3 | 9) 3 | 16) 2 | 23) 4 | 30) 4 | 37) 4 |
| 3) 2 | 10) 2 | 17) 3 | 24) 3 | 31) 4 | 38) 1 |
| 4) 1 | 11) 1 | 18) 2 | 25) 2 | 32) 1 | |
| 5) 2 | 12) 2 | 19) 2 | 26) 3 | 33) 1 | |
| 6) 2 | 13) 3 | 20) 2 | 27) 3 | 34) 3 | |
| 7) 2 | 14) 2 | 21) 4 | 28) 3 | 35) 1 | |

# ఏపీ డీఎస్సీ సోషల్ స్టడీస్ మెథడ్స్ ప్రత్యేకం



డాక్టర్ ఎస్.ఎస్.మోజెస్
డైరెక్టర్, ఎమిలీ అకాడమీ,
హైదరాబాద్

## బోధనా లక్ష్యాలు- స్పష్టీకరణాలు

### వినియోగం:

సమస్యా పరిష్కారంలో అవగాహన చేసుకున్న జ్ఞానాన్ని ఉపయోగించడాన్ని వినియోగం అంటారు. జ్ఞానం, అవగాహన తర్వాత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బోధనలో వినియోగం అనే లక్ష్యాన్ని సాధించాలి.

### వినియోగం స్పష్టీకరణాలు:

ఎత్తయిన ప్రాంతాలు చల్లగా ఉంటాయా? లేదా? అనే సమస్యను ఇచ్చినపుడు విద్యార్థి ప్రతిస్పందనలో కింది అంశాలను గమనించ వచ్చు.

1. సమస్యా పరిష్కారానికి నూతన జ్ఞానం ఎంపిక: ఎత్తయిన ప్రాంతాలు, అక్కడి ఉష్ణోగ్రత మొదలైన అంశాలను వార్తా పత్రికలు, పాఠ్యగ్రంథాల ద్వారా అధ్యయనం చేసి తగిన జ్ఞానాన్ని పొందుతాడు.
2. పరికల్పన రూపొందించుకోవడం: పరికల్పన అంటే సమస్యా పరిష్కారంలో తాత్కాలిక పరిష్కార మార్గం.
3. పరికల్పన పరీక్షించడం: విద్యార్థులు ఎత్తయిన ప్రాంతాలకు సంబంధించిన ఉష్ణోగ్రతలు సేకరించడం.
4. దత్తాంశాలను విశ్లేషించడం: విశ్లేషించడం ఒక ఆలోచన ప్రక్రియ. విడివిడిగా పరిశీ లించడమే విశ్లేషణ. ఇది సుదీర్ఘమైన ప్రక్రియ. సమస్యా పరిష్కారంలో ఇదే మొదటిది.
   ఉదా:
   విద్యార్థి తిరుమల, ఊటీ, సిమ్లా డార్జిలింగ్, ముస్సోరి, సింహాచలం కొండలు మొదలైన ఎత్తయిన ప్రాంతాలకు సంబంధించిన ఉష్ణోగ్రతలను విడివిడిగా పరిశీలిస్తారు.
5. సంశ్లేషణ: సంశ్లేషణ ఒక ఆలోచన ఫలితం, కలుపుకోవడం. సమస్యా పరిష్కారంలో విశ్లేషణ తర్వాత రెండోది సంశ్లేషణ.
   ఉదా:
   విద్యార్థి కనిష్ట ఉష్ణోగ్రతలు ఉన్న ప్రాంతాలన్నింటినీ కలుపుకుంటాడు.
6. పరస్పర సంబంధాలు స్థాపించడం:
   పరస్పర సంబంధాలను గుర్తించడం అనేది అవగాహనకు సంబంధించిన స్పష్టీకరణం అయితే విద్యార్థి తనంతట తాను పరిశోధన చేసి రెండు భావనల మధ్య సంబంధాలను ఏర్పరిస్తే అది వినియోగానికి సంబంధించిన స్పష్టీకరణ.
   ఉదా: విద్యార్థి ఎత్తయిన ప్రాంతాల మధ్య ఉష్ణోగ్రత తక్కువగా ఉండడానికి పరస్పర సంబంధాలను ఏర్పరచడం.
7. సాధారణీకరించడం: సాధారణీకరణంలో ఒక అంశం గురించి తుది నిర్ణయానికి వస్తారు. సాధారణీకరణం చేసేటపుడు సమస్యా పరిష్యార మార్గంలో రూపొందించుకున్న పరికల్పన ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు.
   ఉదా:
   ఎత్తయిన ప్రాంతాలు చల్లగా ఉంటాయి.

### నైపుణ్యం:

ఏదైనా ఒక పనిని సమర్థంగా చేయడాన్ని నైపుణ్యం అంటారు. విద్యార్థి సాంఘికశాస్త్ర భావనలను తన చేతితో వేగంగా, స్పష్టంగా, కచ్చితంగా చేయడాన్ని నైపుణ్యంగా చెప్పవచ్చు.

ఏదైనా పనిని పలుసార్లు ఆచరించడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించవచ్చు.

### నైపుణ్యం- స్పష్టీకరణాలు:

1. విద్యార్థి చార్టులు, మ్యాపులు గీయడం: ఉదా: వంశ వృక్ష చార్టులు, బడ్జెట్ సంబంధించిన సర్కిల్ గ్రాఫ్, భారతదేశ పటాన్ని గీయడం.
2. చార్టులు, గ్రాఫ్‌లు మ్యాప్‌లలో సంబంధిత సమాచారాన్ని గుర్తించడం:
   ఉదా: విద్యార్థి భారతదేశ పటంలో లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు, దాద్రా నగర్ హవేలి, చండీగఢ్, డామన్ డయ్యూ మొదలైన కేంద్రపాలిత ప్రాంతాలను గుర్తించడం.
3. విద్యార్థి నమూనాలను తయారు చేయడం:
   ఉదా: సౌరకుటుంబం పాఠం విన్న తర్వాత దాని నమూనాను తయారు చేయడం.
4. పరికరాలను ఉపయోగించడం:
   ఉదా: విద్యార్థి వర్షమాపని, ఉష్ణమాపని వంటి పరికరాలను ఉపయోగించడం.
5. సేకరించిన సమాచారాన్ని నివేదికగా తయారుచేసి విద్యార్థి చక్కగా ప్రదర్శించడం:
   ఉదా: సమాచారాన్ని సేకరించి చిత్రాల రూపంలో విద్యార్థి నివేదించడం

## మాదిరి ప్రశ్నలు

1. బ్లూమ్స్ విద్యా లక్ష్యాల విలువల వర్గీకరణలో స్పష్టత, సంతృప్తి లేదని పేర్కొన్నవారు?
   1) క్రాత్‌హోల్ 2) ఆర్న్‌వెల్
   3) జాన్సన్ 4) డివే
2. గాంధీజీ పాఠ్యాంశం విన్న తర్వాత ఆయన త్యాగాన్ని కొనియాడిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
   1) అభిరుచులు 2) వైఖరులు
   3) ప్రశంస 4) వినియోగం
3. పత్తి, పొగాకు నగదు పంటలకు ఉదాహరణ అని పేర్కొన్న విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
   1) జ్ఞానం 2) అవగాహన
   3) నైపుణ్యం 4) వైఖరులు
4. ప్రపంచశాంతిని పెంపొందించడంలో ఏర్పడిన ఐక్యరాజ్యసమితిని నానాజాతి సమితిలో సరిపోల్చిన విద్యార్థుల్లో నెరవేరిన లక్ష్యం?
   1) జ్ఞానం 2) అవగాహన
   3) వినియోగం 4) నైపుణ్యం
5. దేశ ఆదాయ పంపిణీ అసమానత్వాన్ని లారెంజ్ వక్రరేఖ ద్వారా విద్యార్థి గీయడం?
   1) జ్ఞానం 2) అవగాహన
   3) వినియోగం 4) నైపుణ్యం
6. 'కృష్ణా, గోదావరి, మహానది, కావేరి మొదలైన నదులను పరిశీలించి ద్వీపకల్ప నదులే ఎక్కువగా బంగాళాఖాతంలో కలుస్తాయి' అని సామాన్యీకరించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
   1) జ్ఞానం 2) అవగాహన
   3) వినియోగం 4) నైపుణ్యం
7. జాతీయ సమైక్యతకు కులతత్వం, మతతత్వం, ప్రాంతీయతత్వం కారణాలని విశ్లేషించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
   1) జ్ఞానం 2) అవగాహన
   3) వినియోగం 4) నైపుణ్యం
8. కిందివాటిలో వైఖరులు అనే లక్ష్యానికి సంబంధించిన స్పష్టీకరణం?
   1) ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం
   2) భౌగోళిక, చారిత్రక స్థలాలు సందర్శించడం
   3) ప్రజల సమస్యలను సానుభూతితో పరిశీలించడం
   4) దేశభక్తిని కలిగిఉండటం
9. భారతదేశ చరిత్రను ప్రాచీన యుగం, మధ్య యుగం, ఆధునిక యుగమని వర్గీ కరించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
   1) జ్ఞానం 2) అవగాహన
   3) వినియోగం 4) నైపుణ్యం
10. ఆంధ్రప్రదేశ్ పటంలో అటవీ ప్రాంతం ఉన్న జిల్లాలను గుర్తించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
11. ప్రత్యక్ష, పరోక్ష, ప్రజాస్వామ్యం మధ్య తేడాలేమిటో వివరించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
12. ఉపాధ్యాయుడు సూర్యకుటుంబం అనే పాఠ్యాంశం బోధించిన తర్వాత 'ఎ' అనే విద్యార్థి గ్రహానికి, నక్షత్రానికి తేడాను గ్రహించాడు. 'బి' అనే విద్యార్థి గ్రహాలు, ఉపగ్రహాలు, లఘు గ్రహాలను విశ్లేషిం చాడు. 'సి' అనే విద్యార్థి సమీపంలోని నక్షత్రశాలను సందర్శించాడు. 'డి' అనే విద్యార్థి సూర్యకుటుంబం నమూనా తయారు చేశాడు. పై విద్యార్థుల్లో నెరవేరిన లక్ష్యాలు?
    1) ఎ- జ్ఞానం, బి- అవగాహన,
    సి- వినియోగం, డి-నైపుణ్యం
    2) ఎ-అవగాహన,
    బి-వినియోగం,
    సి- జ్ఞానం డి- నైపుణ్యం
    3) ఎ-అవగాహన,
    బి-వినియోగం,
    సి- అభిరుచి, డి-నైపుణ్యం
    4) ఎ- వినియోగం,
    బి- అవగాహన,
    సి- అభిరుచి, డి- నైపుణ్యం
13. విద్యార్థులను మంచి పౌరులుగా తయారు చేయాలి అనే వాక్యం సూచించే భావన?
    1) విలువ 2) ఆశయం
    3) లక్ష్యం 4) స్పష్టీకరణం
14. భారత రాజ్యాంగ రచనా సంఘ అధ్యక్షుడు ఎవరు? అని ప్రశ్నిస్తే రాజు అనే విద్యార్థి డా. బి.ఆర్. అంబేద్కర్ అని పునఃస్మరణ చేసుకున్నాడు. రాజులో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
15. జైన, బౌద్ధ మతాల మధ్య పోలికలు చెప్పిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
16. పాఠశాలలో కురిసిన వర్షాన్ని కొలవడానికి రాహుల్ అనే విద్యార్థి వర్షమాపకం (రెయిన్ గేజ్) ఉపయోగించాడు. రాహుల్ లో నెరవేరిన లక్ష్యం?
    1) వినియోగం 2) జ్ఞానం
    3) అవగాహన 4) నైపుణ్యం
17. భారత దేశం ఉపఖండం అనడానికి కారణాలు విశ్లేషించి, సంశ్లేషించి సాధారణీ కరించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) వినియోగం 2) జ్ఞానం
    3) అవగాహన 4) నైపుణ్యం
18. ఆదాయం, పొదుపుల మధ్య సంబంధం గుర్తించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం
    4) వైఖరులు
19. వీటిలో జ్ఞానం లక్ష్యాన్ని పరీక్షించడానికి ఉపయోగపడని ప్రశ్న?
    1) భాటకం అంటే ఏమిటి?
    2) అపహేళి అంటే ఏమిటి?
    3) చెక్, డ్రాఫ్టుల మధ్య వ్యత్యాసాన్ని వివరించండి?
    4) విక్టోరియా జలపాతం ఏ నదిపై ఉంది?
20. సహజ ఉద్భిజ సంపద అనే పాఠ్యాంశాన్ని బోధించడం ద్వారా సాధించే మౌలికాంశం?
    1) శాస్త్రీయ దృక్పథం
    2) పరిసరాల రక్షణ
    3) భారతీయ సంస్కృతి, సంప్రదాయ పరంపర
    4) జాతీయ భావనా వికాసం
21. భారతదేశం- మతసహనం పాఠ్యాంశం ద్వారా ఏ మౌలికాంశాన్ని సాధించొచ్చు?
    1) రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలు
    2) సమానత్వం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం
    3) జాతీయ భావనా వికాసం
    4) భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర
22. మానవజాతి అభివృద్ధిపై వివిధ సంస్కృతుల ప్రభావాన్ని అవగాహన చేసుకో వడం ఏ శాస్త్రం బోధనాశయం?
    1) భూగోళం 2) చరిత్ర
    3) పౌరశాస్త్రం 4) అర్థశాస్త్రం
23. భావి జీవన మార్గాన్ని నిర్ణయించుకోవడం ఏ శాస్త్ర బోధనాశయం?
    1) పౌరశాస్త్రం 2) అర్థశాస్త్రం
    3) చరిత్ర 4) భూగోళశాస్త్రం
24. భారతదేశ ఎగుమతులు-దిగుమతులు పాఠ్యాంశం ద్వారా సాధించే ఆశయం?
    1) అంతర్జాతీయ అవగాహన
    2) సామాజిక అర్హతను ఏర్పర్చడం
    3) ప్రజాస్వామ్య పౌరసత్వ నిర్మాణం
    4) నాది అనే భావన కలిగించడం
25. విద్యా విధానం, విద్యా లక్ష్యాల వైపు పయనిస్తున్నపుడు ఆ మార్గంలో ఆచరణ ద్వారా సాధించగలిగే స్థాయిని సూచించే బిందువును ఏమంటారు?
    1) ఆశయం 2) లక్ష్యం
    3) స్పష్టీకరణం 4) విలువ
26. ధర-డిమాండ్‌ల సంబంధమేమిటి? అనే ప్రశ్నలో పరిశీలించదలచుకున్న లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
27. విద్యుచ్ఛక్తి ఉపయోగాలు విశ్లేషించండి? అనే ప్రశ్నతో ఏ లక్ష్యాన్ని పరిశీలించవచ్చు?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
28. అభిరుచి ఒక?
    1) ఆశయం
    2) జ్ఞానాత్మక రంగంలోని లక్ష్యం
    3) లక్ష్యం 4) స్పష్టీకరణం
29. ప్రపంచశాంతి- భారతదేశ పాత్ర అనే పాఠ్యాంశం ద్వారా ఉపాధ్యాయుడు ఏ ఆశయాన్ని సాధించవచ్చు?
    1) నాది అనే భావన కలిగించడం
    2) అంతర్జాతీయ అవగాహన
    3) ప్రజాస్వామ్య పౌరసత్వ నిర్మాణం
    4) సాంస్కృతిక వారసత్వ అభినందన
30. పరస్పర సంబంధాలను స్థాపించడం అనేది?
    1) భావావేశ రంగానికి సంబంధించిన లక్ష్యం
    2) మానసిక చలనాత్మక రంగానికి సంబంధించిన స్పష్టీకరణం
    3) జ్ఞానాత్మక రంగానికి సంబంధించిన స్పష్టీకరణం
    4) జ్ఞానాత్మక రంగానికి సంబంధించిన లక్ష్యం
31. దర్శనీయ ప్రదేశాలు అనే పాఠ్యాంశం విన్న తర్వాత రాజు మిత్రులతో కలిసి హైదరాబాద్ సందర్శించాడు. రాజులో నెరవేరిన లక్ష్యం?
    1) వైఖరి 2) వినియోగం
    3) అభిరుచి 4) అవగాహన
32. నాణేనికి బొమ్మ బొరుసు లాంటివి ఏవి?
    1) ఆశయం-లక్ష్యం
    2) లక్ష్యం-విలువ
    3) లక్ష్యం- స్పష్టీకరణ
    4) ఆశయం- స్పష్టీకరణం
33. ఉపన్యాస పద్ధతి ద్వారా ఎక్కువగా తరగతి గదిలో సాధించలేని లక్ష్యం?
    1) జ్ఞానం 2) నైపుణ్యం
    3) వినియోగం 4) అవగాహన
34. 'గ్రామ పంచాయతీ, పురపాలక సంఘా ల విధుల్లో పోలికలు, భేదాలను తెలపం డి?' ప్రశ్న ఏ లక్ష్యానికి చెందింది?
    1) వినియోగం 2) జ్ఞానం
    3) వైఖరి 4) అవగాహన
35. విధేయత, వ్యక్తిగత సామాజిక బాధ్యత వంటి అంశాలను పెంపొందించడం ఏ లక్ష్యం?
    1) అవగాహన 2) జ్ఞానం
    3) నైపుణ్యం 4) వైఖరి
36. ప్రశంస ఒక?
    1) రంగం 2) స్పష్టీకరణ
    3) ఆశయం 4) లక్ష్యం

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 2 | 4) 2 |
| 5) 4 | 6) 3 | 7) 3 | 8) 2 |
| 9) 2 | 10) 4 | 11) 2 | 12) 3 |
| 13) 2 | 14) 1 | 15) 2 | 16) 4 |
| 17) 1 | 18) 2 | 19) 3 | 20) 2 |
| 21) 3 | 22) 2 | 23) 2 | 24) 1 |
| 25) 2 | 26) 2 | 27) 3 | 28) 3 |
| 29) 2 | 30) 3 | 31) 3 | 32) 3 |
| 33) 2 | 34) 4 | 35) 4 | 36) 4 |

## ఆనందాన్ని ఎక్కడో వెతుక్కోవద్దు



ఆనందాన్ని ఎక్కడో వెతుక్కోవద్దు.
అది మన అంతరాత్మలోనే ఉంది.
ఆ విషయాన్ని గుర్తించినప్పుడే బాహ్య పరిస్థితులతో సంబంధం
లేకుండా ఆనందకరంగా జీవించగలం. అలా
కాకుండా ఇష్టమైన వ్యక్తులు లేదా నచ్చిన వస్తువులతో ఆనందం
కలుగుతుందన్న భ్రమతో మమకారం పెంచుకొంటే ఏదోనాటికి
నిరాశ చెందడం ఖాయం.

– మనోజ్ అరోడా, రచయిత

# ఉపన్యాస పద్ధతిని ఎలా ఉపయోగించాలి?



డాక్టర్ ఎస్.ఎస్.మోజెస్
డైరెక్టర్, ఎమిలీ అకాడమీ, హైదరాబాద్

**ఏపీ డీఎస్సీ సోషల్ మెథడాలజీ ప్రత్యేకం**

## సాంఘిక శాస్త్రం - బోధనా పద్ధతులు

బోధన అంటే తెలిసిన వ్యక్తికి తెలియని వ్యక్తికి మధ్య జరిగే పరస్పర చర్య. బోధనను ఒక శాస్త్రం (Science), కళ (Art) గా పిలువవచ్చు. ఆధునిక బోధనా పద్ధతులకు ఆద్యుడు జాన్ అమోస్ కొమినియస్.

**విద్యావేత్తలు- బోధనా విధానాలు**

| విద్యావేత్త | దేశం | బోధనా విధానాలు |
|---|---|---|
| ఫ్రోబెల్ | జర్మనీ | క్రీడా పద్ధతి (Play way method) |
| జాన్‌డ్యూయి | అమెరికా | అనుభవం ద్వారా అభ్యసించడం (Learning by doing) |
| మాంటిస్సోరి | ఇటలీ | స్వీయ అభ్యసనం (Self learning, Teaching to learning) |
| మహాత్మాగాంధీ | ఇండియా | క్రాఫ్ట్ ఎడ్యుకేషన్ |

- బోధన ప్రక్రియలో కొన్ని మౌలిక అంశాలు ఉంటాయి. అవి...
  1. ఎవరు బోధించాలి - ఉపాధ్యాయుడు
  2. ఎవరికి బోధించాలి - విద్యార్థికి
  3. ఎందుకు బోధించాలి-ఆశయాలు సాధించడానికి, విలువలు పెంపొందించడానికి
  4. ఎప్పుడు బోధించాలి - విద్యార్థిలో ప్రేరణ ఉన్నప్పుడు
  5. ఎక్కడ బోధించాలి-తరగతిగదితో పాటు చారిత్రక, భౌగోళిక ఆర్థిక, పౌర సంబంధమైన శాస్త్ర, సాంకేతిక ప్రాధాన్యం ఉన్న ప్రదేశాల్లో బోధించవచ్చు.
  6. ఎలా బోధించాలి - ఎలా బోధించాలి అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చేవే బోధనా పద్ధతులు

### బోధనలోని అంశాలు

**బోధనా నియమం/సూత్రం**

విశ్వవ్యాప్తంగా బోధనలో అంగీకరించిన ప్రాథమిక భావనలు, సూత్రాలు, నియమాలనే బోధనా నియమం అంటారు. బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు నియమాలను ఉపయోగించడం వల్ల బోధనా లక్ష్యాలు సాధించవచ్చు. ఉదాహరణకు...

- తెలిసిన దాని నుంచి తెలియని దానికి
- మూర్తం నుంచి అమూర్తానికి
- నిర్దిష్టం నుంచి సాధారణానికి
- ఉదాహరణ నుంచి సూత్రానికి
- సులభం నుంచి క్లిష్టతకు
- విశ్లేషణ నుంచి సంశ్లేషణకు
- సంపూర్ణత్వం నుంచి వివిధ భాగాల వైపు

**బోధనా నైపుణ్యం**

బోధనలో ఉపాధ్యాయుడు. ఏవైనా కొన్ని కార్యకలాపాలను వేగంగా, కచ్చితంగా చేసే ప్రవర్తనను బోధనా నైపుణ్యం అంటారు.

ఉదాహరణకు...
- పాఠ్యాంశాన్ని ప్రవేశపెట్టడం
- వివరించడం
- ఉదాహరణలు ఇవ్వడం.
- ప్రశ్నించడం
- నల్లబల్లను ఉపయోగించడం
- పునర్బలనం
- సాధారణీకరించడం
- బోధనోపకరణాలను ఉపయోగించడం
- తరగతి నిర్వహణ
- ఉద్దీపనలో మార్పు

**బోధనా పద్ధతి లేదా వ్యూహం**

బోధనలో తార్కికమైన, ఫల ప్రదమైన ఏర్పాటును సూచించే పద్ధతి. పద్ధతి లేదా వ్యూహంలో నిర్దిష్టమైన సోపానాలు ఉంటాయి.
- ఉపన్యాస పద్ధతి
- ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి
- మూలాధార పద్ధతి
- సంఘీకృత ఉద్గార పద్ధతి
- ప్రాజెక్టు పద్ధతి
- పర్యవేక్షణ అధ్యయన పద్ధతి
- సమస్యా పరిష్కార పద్ధతి
- కథా పద్ధతి

**బోధనా ఉపగమం**

తరగతి బోధన మొత్తానికి ఉద్దేశించింది.

ఉపాధ్యాయ కేంద్రీకృత ఉపగమం, విద్యార్థి కేంద్రీకృత ఉపగమం.

**ఉత్తమ బోధనా పద్ధతికి ఉండాల్సిన అంశాలు**
- విద్యార్థుల్లో అభిరుచి కలిగించాలి.
- విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానం పొందే అవకాశం ఇవ్వాలి.
- తరగతిలో వివిధ స్థాయిల వారికి అనువుగా ఉండాలి.
- ఉపాధ్యాయుడు విద్యార్థుల మధ్య అనుబంధాన్ని పెంపొందించాలి.
- తక్కువ సమయంలో లక్ష్యసాధన జరగాలి.

### 1. ఉపన్యాస పద్ధతి

ఇది అతి పురాతనమైన బోధనా పద్ధతి. దీన్ని Talk and Chalk Method అని అంటారు. Lecture అనే ఆంగ్ల పదాన్ని Lectare అనే లాటిన్ పదం నుంచి గ్రహించారు.
- Lectare అంటే బిగ్గరగా చదవడం.
- బైన్నింగ్ అండ్ బైన్నింగ్ ప్రకారం ఉపన్యాసం చెప్పే పద్ధతి Telling Procedure.
- జేమ్స్ మైకిలిన్ ప్రకారం ఉపన్యాసం ఒక బోధనా శాస్త్ర పద్ధతి.
- ఉపాధ్యాయుడు ఒక ప్రత్యేక అంశం లేదా సమస్యను గురించి వివరణ అం దించడానికి ముందుగానే ఎంతో శ్రద్ధతో తయారు చేసుకొని లాంఛన ప్రాయంగా ఇచ్చే ప్రసంగం.
- ఉపన్యాస పద్ధతి కొన్ని పదాలతో మౌలికంగా బోధించేది.

**ఉపన్యాస పద్ధతిని ఎప్పుడు ఉపయోగించాలి?**
- ఒక యూనిట్ పూర్వ చరిత్ర చెప్పడానికి
- ఒక పాఠ్యాంశం పూర్వ చరిత్ర చెప్పడానికి
- ఒక యూనిట్‌ను సమీక్షించడానికి
- ఒక పాఠాన్ని సమీక్షించడానికి
- నూతన పదాలు, సాంకేతిక పదాలు వివరించడానికి
- విద్యార్థుల జ్ఞానానికి అనుబంధ సమాచారం చేర్చడానికి
- విద్యార్థుల్లో అభిరుచులు కలిగించడానికి
- ఒక పాఠాన్ని సామాన్యీకరించడానికి
- ఒక ప్రాజెక్ట్ కార్యకలాపం స్వీకరించడానికి

**ఉపన్యాసంలోని దశలు:**

1. ప్రారంభ దశ 2. అభివృద్ధి దశ
3. ముగింపు దశ

**ఉపన్యాస పద్ధతిని ఎలా ఉపయోగించాలి?**
- ఉపన్యాస సారాంశాన్ని తయారు చేసుకోవాలి.
- ఉపాధ్యాయుడు సహజరీతిలో ముఖా ముఖిగా విద్యార్థులతో ప్రసంగించాలి.
- హావభావాలు వ్యక్తం చేస్తూ బోధించాలి.
- చోటు మార్చుతూ బోధించాలి.
- హాస్యం మేళవించి బోధించాలి
- విద్యార్థులు ఉపన్యాసం వినేటప్పుడు నోట్స్ రాసుకునేలా ప్రోత్సహించాలి.
- ఉపాధ్యాయుడు తార్కిక క్రమంలో బోధించాలి.

**ప్రయోజనాలు**
1. దాదాపు అన్ని పాఠ్యాంశాలు ఈ పద్ధతి ద్వారా బోధించవచ్చు.
2. మంచి ఉపన్యాసం పాఠ్యాంశం పట్ల ఆసక్తిని పెంపొందిస్తుంది.
3. విద్యార్థులకు మంచి శ్రవణ శిక్షణ లభిస్తుంది.
4. విద్యార్థుల్లో ఉపన్యాస కళను పెంపొందిస్తుంది.
5. తక్కువ సమయంలో ఎక్కువ సిలబస్ బోధించవచ్చు.

**పరిమితులు లేదా లోపాలు**
1. శిశుకేంద్రీకృత పద్ధతి కాదు
2. మనోవైజ్ఞానిక సూత్రాలకు వ్యతిరేకమైంది
3. ఉపాధ్యాయుడు చురుకుగా, విద్యార్థి స్తబ్ధుడుగా ఉంటారు.
4. విద్యార్థి చైతన్యం లేని శ్రోతగా మిగిలిపోతాడు.
5. విద్యార్థుల్లో చొరవ నశిస్తుంది.
6. ఉన్నత పాఠశాలలోని సగటు విద్యార్థి 40, 45 నిమిషాల పాటు ఉపన్యాసాన్ని పూర్తిగా వినడం కష్టం.

### 2. ఉపన్యాస ప్రదర్శన పద్ధతి

ఉపన్యాస ప్రదర్శన మేళవించి బోధించే పద్ధతిని ఉపన్యాస ప్రదర్శన పద్ధతి అంటారు. ఈ పద్ధతిలో ఉపాధ్యాయుడు నమూనాలు డయాగ్రామ్‌లు, మ్యాప్‌లు ఉపయోగిస్తూ పాఠ్యాంశాన్ని బోధిస్తాడు.

**మంచి ప్రదర్శనకు ఉండాల్సిన లక్షణాలు**

1. ప్రణాళికా రచన 2. లక్ష్యాలు
3. భౌతిక పరిస్థితులు 4. పరిసరాలు
5. కాలానుగుణ బోధన
6. బోధనోపకరణాల ఉపయోగం
7. సరళత కలిగిన కాల వ్యవధి

**సోపానాలు**

1. ప్రణాళికా రచన 2. ఉన్ముఖీకరణం
3. విషయ ప్రదర్శన 4. మూల్యాంకనం

**ప్రయోజనాలు**
1. విద్యార్థులకు మూర్త భావనలు కలుగుతాయి.
2. విద్యార్థులు ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందుతారు.
3. విద్యార్థులకు పాఠ్యాంశం పట్ల అభిరుచిని కలిగించవచ్చు.

**పరిమితులు**
1. శిశు కేంద్రీకృత పద్ధతి కాదు
2. స్వయంకృషికి అవకాశం లేదు
3. వ్యక్తిగత అవసరాలను తీర్చలేదు
4. ఎక్కువమంది ఉన్న తరగతిగదికి ఉపయోగపడదు.
5. విద్యార్థి ప్రత్యక్షంగా కార్యకలాపాలలో పాల్గొని అభ్యసించలేదు.

**బోధించదగిన పాఠ్యాంశాలు**

సౌరకుటుంబం, గ్రహణాలు, భూభ్రమణం/ భూపరిభ్రమణం, భూ అంతర్భాగాలు, అగ్నిపర్వతాల విస్ఫోటనం, రవాణా సౌకర్యాలు.

## గతంలో అడిగిన ప్రశ్నలు

1. నిగమన, ఆగమన ప్రక్రియ ద్వారా బోధించే పద్ధతి?
   1) ప్రయోగాత్మక
   2) పర్యవేక్షితాధ్యయనం
   3) ప్రాజెక్టు పద్ధతి 4) సమస్యా పద్ధతి
2. ఏ పద్ధతిలో విద్యార్థి క్రియాశీలత జ్ఞానరంగానికే పరిమితమైంది?
   1) ప్రాజెక్టు 2) కఠిన
   3) ఉపన్యాస 4) సమస్యా
3. సాంఘిక శాస్త్ర బోధనలో ఉపయోగించడానికి ప్రతి పాఠశాలకు అతి సమీప పరిసరాల్లో లభించే సహజ వనరు?
   1) నదులు 2) కొండలు
   3) మృత్తికలు 4) అడవులు
4. విద్యార్థుల స్వీయాభిప్రాయాల వ్యక్తీకరణకు అవకాశం కల్పించే బోధనా పద్ధతి?
   1) కథన పద్ధతి 2) పాత్రాభినయం
   3) చర్చా పద్ధతి 4) పర్యవేక్షితాధ్యయనం
5. ప్రత్యక్ష అనుభవాలను కలిగించే బోధనా ప్రక్రియ?
   1) క్షేత్ర పర్యటనలు
   2) నిపుణుల ఉపన్యాసాలు
   3) వాగ్వాదం 4) నాటకాలు
6. జన్మభూమి కార్యక్రమంలో గ్రామసభ గురించి విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ఉపాధ్యాయుడు మాదిరి గ్రామ సభను నిర్వహించాడు. అతడు అనుసరించిన బోధనా పద్ధతి?
   1) పాత్రాభినయం 2) చర్చ
   3) నాటకీకరణం 4) సిమ్యులేషన్
7. సాంఘిక శాస్త్రంలో ఒక యూనిట్‌ను బోధించిన తర్వాత, దానిలోని ముఖ్యాంశాలను సమీక్షించి సారాంశ రూపంలో విద్యార్థులకు చెప్పేందుకు అనువైన పద్ధతి?
   1) చర్చా పద్ధతి 2) యూనిట్ పద్ధతి
   3) ఉపన్యాస పద్ధతి 4) కథా పద్ధతి

**సమాధానాలు**

1) 4 2) 3 3) 3 4) 3
5) 1 6) 4 7) 3

## మాదిరి ప్రశ్నలు

- భావనా చిత్రం రూపకర్త?
  1) డేవిడ్ అసుబెల్ 2) నోవాక్
  3) వైగాట్‌స్కీ 4) రోజర్ బేబి

జ. 2

- 5E అభ్యసనా ఉపగమ రూపకర్త?
  1) అసుబెల్ 2) నోవాక్
  3) వైగాట్ స్కీ 4) రోజర్ బేబి

జ. 4

- సాంఘిక సాంస్కృతిక నిర్మాణాత్మక వాద రూపకర్త?
  1) అసుబెల్ 2) నోవాక్
  3) వైగాట్ స్కీ 4) రోజర్ బేబి

జ. 3

- సమస్యా పరిష్కారం ఒక?
  1) ఉపగమం 2) ఉద్ధతి
  3) నియమం 4) నైపుణ్యం

జ. 1

- ముందస్తు అనుభవం అభ్యసన ఉపగమం రూపొందించినది?
  1) డేవిడ్ అసుబెల్ 2) నోవాక్
  3) వైగాట్‌స్కీ 4) రోజర్ బేబి

జ. 1

1. జట్టు సభ్యులతో పనిచేసే సామర్థ్యం, ఇతర సభ్యుల సహకారం తీసుకోవడం ఏ రకమైన నైపుణ్యం?
   1) నిశిత ఆలోచనా 2) భావ వ్యక్తీకరణ
   3) బౌద్ధిక 4) సాంఘిక
2. మేధోమథనం (Brainstorming) అంటే?
   1) ఇది ఆలోచనలను ఉద్దీపన చేస్తుంది, కానీ ఈ ఆలోచనలు అర్థవంతమైనవా, ఉద్దేశపూరితమైనవా పట్టించుకోదు
   2) ఇది సాంఘికశాస్త్రంలో చాలా విరివిగా ఉపయోగించే విధానం
   3) క్లినికల్ సైకాలజీలో వాడే విధానం
   4) మెదడు సంక్షోభంలో ఉండి, ఎలాంటి ఆలోచనలు ఉండవు
3. జట్టు నిర్దేశిత బోధనా వ్యూహంలో ఒక ముఖ్యమైన అంశంపై అనేకమంది వక్తలు వారి అభిప్రాయాలు, అనుభవాలను వ్యక్తం చేస్తారు. దీన్ని ఏవిధంగా పేర్కొంటారు?
   1) ప్యానెల్ చర్చ 2) సింపోజియం
   3) వాగ్వాదం(డిబేటు) 4) సాంఘిక ఉద్గార
4. సరళత నుంచి సంక్లిష్టతకు వెళ్లడం ఒక?
   1) ఉపకరణం 2) యుక్తి
   3) వ్యూహం 4) నియమం
5. పాఠశాల విద్యార్థులు గ్రామస్థుల సహకారంతో వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పా టు చేస్తారు. ఈ చర్య దేన్ని సూచిస్తుంది?
   1) పాఠశాల పరపతి సంఘాల భాగస్వామ్యం
   2) పాఠశాల సమాజ భాగస్వామ్యం
   3) ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం
   4) విద్యార్థులు-ఉపాధ్యాయుల భాగస్వామ్యం
6. సాంఘిక పరిసరాల్లో హృదయ పూర్వకం గా, ఉద్దేశపూర్వకంగా కొనసాగే ఒక కార్య కలాపమే ప్రాజెక్టు అని నిర్వచించిన వారు?
   1) బైనింగ్ 2) స్టీవెన్‌సన్
   3) కిల్‌పాట్రిక్ 4) బెల్లార్డ్
7. సరళత నుంచి సంక్లిష్టత, మూర్తం నుంచి అమూర్తం, నిర్దిష్టత నుంచి సాధారణత మొదలైన సూత్రాల ఉపయోగం?
   1) బోధకుడి ఎంపికకు
   2) బోధనా వ్యూహం ఎంపికకు
   3) బోధనా పరికరాల తయారీకి
   4) మూల్యాంకన విధాన రూపకల్పనకు
8. విమర్శనాత్మక, నిర్ణయశక్తిని పెంపొందించే పద్ధతి?
   1) సమస్యా 2) మూలాధార
   3) ఉపన్యాస 4) సామాజికీకృత కథన
9. దేశంలోని న్యాయవ్యవస్థను బోధించ డానికి ఉపాధ్యాయునికి కావాల్సిన అనువైన బోధనాభ్యసన సామగ్రి?
   1) వృత్తపటం 2) ప్రవాహ చార్టు
   3) రేఖాపటం 4) పట్టికా చార్టు
10. 1963లో అభివృద్ధిచెందిన బోధన
    1) వ్యక్తిగత బోధన 2) జట్టు బోధన
    3) స్థూల బోధన 4) సూక్ష్మ బోధన

**సమాధానాలు**

1) 4 2) 1 3) 2 4) 4 5) 2
6) 3 7) 2 8) 1 9) 2 10) 4

# విద్యా ప్రణాళికలో విషయాన్ని బట్టి మారనిది?




డాక్టర్ ఎస్.ఎస్.మోజెస్

డైరెక్టర్, ఎమిలీ అకాడమీ,
హైదరాబాద్


**ఏపీ డీఎస్సీ సోషల్ మెథడాలజీ ప్రత్యేకం**

## బోధన లక్ష్యాలు- స్పష్టీకరణాలు

**అభిరుచి:**

- ఒక నిర్దిష్టమైన కృత్యాలపై విద్యార్థి తదేకంగా దృష్టి నిలిపి, వాటిపై ఆసక్తి చూపించడాన్ని అభిరుచి అంటారు.

**అభిరుచులు స్పష్టీకరణాలు:**

- విద్యార్థి నాణేలు, తపాళా బిళ్లలు, మాతృకలు సేకరిస్తాడు.
- వార్తా పత్రికలు చదువుతాడు.
- వార్తాపత్రికలకు వ్యాసాలు రాస్తాడు.
- వస్తు ప్రదర్శనలు, వివిధ కళలు సాంఘిక శాస్త్ర సంబంధమైన కార్యకలాపాల్లో పాల్గొంటాడు.
- విద్యార్థి చారిత్రక, భౌగోళిక, పౌర, అర్థశాస్త్ర సంబంధ స్థలాలను సందర్శిస్తాడు.
- విద్యార్థి పాఠశాలలో వస్తు ప్రదర్శనలను నిర్వహిస్తాడు.

**వైఖరులు:**

- విద్యార్థికి దేశం, జాతులు, వ్యక్తులు, చట్టాలు, సమాజం పట్ల ఉండే నిర్దిష్ట అభిప్రాయాలే వైఖరులు.

**వైఖరులు స్పష్టీకరణాలు:**

- దేశభక్తి కలిగి ఉంటాడు.
- ఇతరుల అభిప్రాయాలను గౌరవిస్తాడు.
- నూతన విషయాలను... వాటి ప్రాముఖ్య తను బట్టి ఆమోదిస్తాడు.
- జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై న్యాయాన్యాయాలను విశ్లేషిస్తాడు.
- ప్రజల సమస్యలను సానుభూతితో పరిశీలిస్తాడు.
- చట్టాలను గౌరవిస్తాడు.
- వివిధ జాతులు, ప్రజల జీవనం పట్ల గౌరవం చూపుతాడు.
- సాంఘిక, పౌర సంబంధ పనుల్లో ఇతరులకు సహకరిస్తాడు.

**ప్రశంస లేదా అభినందన:**

- సంఘ సేవకులు, స్వాతంత్ర్య సమర యోధులు, గొప్ప వారి లక్షణాలను, దేశ సాంస్కృతిక వారసత్వ సంపదను విద్యార్థులు అభినందించేలా చేయడం సాంఘిక శాస్త్ర బోధన లక్ష్యం.

**ప్రశంస స్పష్టీకరణాలు:**

- మహనీయులు ఆచరించిన సిద్ధాంతాలను, సూత్రాలను ప్రశంసిస్తాడు.
- శాస్త్రజ్ఞులు, పరిశోధకుల గొప్పదనాన్ని ప్రశంసిస్తాడు.
- గొప్పవారి జీవిత చరిత్రలు చదివేటప్పుడు వారిలోని ఉన్నత వ్యక్తిత్వాన్ని అభినందిస్తాడు.
- దేశ, రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసిస్తాడు.
- వివిధ జాతుల ప్రజల మధ్య సంబంధాన్ని ప్రశంసిస్తాడు.

## మాదిరి ప్రశ్నలు

1. ఓ విద్యార్థి గ్రామ జనాభాకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి గ్రాఫ్ రూపంలో ప్రదర్శించాడు. ఆ విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
   1) జ్ఞానం 2) అవగాహన
   3) వినియోగం 4) నైపుణ్యం
2. 'భారతదేశం- ఐక్యరాజ్యసమితి- ప్రపంచ సమస్యలు' పాఠ్యాంశం ద్వారా విద్యార్థిలో ఏ ఆశయాన్ని సాధించవచ్చు?
   1) జాతీయభావనా వికాసం
   2) నాది అనే భావన
   3) అంతర్జాతీయ అవగాహన
   4) ప్రజాస్వామ్య పౌరసత్వం
3. సాంఘిక శాస్త్రాన్ని సమైక్యతా రీతిలో బోధించడం వల్ల విద్యార్థి?
   1) ఒక విషయంతో సంబంధం ఉన్న ఇతర విషయాలను అవగాహన చేసుకుంటాడు.
   2) విషయం పట్ల స్థిరమైన అభిప్రా యం ఏర్పరచుకుంటాడు.
   3) వివిధ విషయాల మధ్య ఉన్న వైరుధ్యానికి సంబంధించిన జ్ఞానాన్ని పొందుతాడు
   4) అర్థరహిత సమాచారాన్ని గుర్తిస్తాడు
4. 'భారతదేశం - భిన్నత్వంలో ఏకత్వం' పాఠాన్ని బోధించిన తర్వాత విద్యార్థి జాతీయ సమైక్యతపై వ్యాసం రాశాడు. ఈ చర్య వల్ల ఆ విద్యార్థిలో ఏ లక్ష్యం నెరవేరిందని చెప్పవచ్చు?
   1) వైఖరి 2) విలువ
   3) జ్ఞానం 4) ఆసక్తి
5. విద్యార్థి అడవుల సంరక్షణకు సూచనలిస్తాడు. ఇది ఏ లక్ష్య స్పష్టీకరణ?
   1) అవగాహన 2) ఆసక్తి
   3) వినియోగం 4) జ్ఞానం
6. 'భారత రాజ్యాంగం - ఆదేశిక సూత్రాలు' విషయాన్ని బోధించడం ద్వారా కిందివాటిలో ఏ మౌలికాంశాన్ని సాధించవచ్చు?
   1) శాస్త్రీయ దృక్పథం
   2) మన సాంస్కృతిక వారసత్వం
   3) భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర
   4) స్త్రీ పురుషుల సమానత్వం
7. 'వినియోగం' అనే లక్ష్యానికి చెందని స్పష్టీకరణ?
   1) సాధారణీకరిస్తుంది
   2) పరిష్కారాన్ని సూచిస్తుంది
   3) సంబంధాలను గుర్తిస్తుంది
   4) ఫలితాలను ఊహిస్తుంది
8. పటంలో ఇచ్చిన ప్రదేశాన్ని గుర్తించడం ఏ లక్ష్యం?
   1) జ్ఞానం 2) అవగాహన
   3) వినియోగం 4) నైపుణ్యం
9. మానసిక చలనాత్మక రంగంలో ఉన్నత లక్ష్యం?
   1) స్వభావీకరణ
   2) న్యాయ నిర్ణయం
   3) సమన్వయం 4) ప్రేరణ
10. 'అభిరుచులను పెంపొందించుకోవటం' అనే లక్ష్యానికి సంబంధించిన స్పష్టీకరణ?
    1) నిర్ధారించటం
    2) ఒక రూపం నుంచి మరో రూపానికి అనువదించటం
    3) సామాజిక సమస్యలకు సంబంధించిన చర్చల్లో పాల్గొని ఆనందించటం
    4) జాతీయ పతాకంపై గౌరవ భావాన్ని పెంపొందించుకోవటం
11. 'సౌరకుటుంబం' అనే పాఠాన్ని 8వ తరగతి విద్యార్థి అభ్యసించిన తర్వాత ఒక రోజు స్నేహితులతో కలిసి 'నక్షత్రశాల'ను దర్శించి వచ్చాడు. దీన్ని బట్టి అతనిలో ఏ లక్ష్యం నెరవేరిందని చెప్పొచ్చు?
    1) వైఖరి 2) అభిరుచి
    3) నైపుణ్యం 4) ప్రశంస
12. విద్యా ప్రణాళికలో విషయాన్ని బట్టి మారనిది?
    1) ఆశయం 2) లక్ష్యం
    3) బోధనా పద్ధతి
    4) స్పష్టీకరణాలు
13. 'మీకిచ్చిన ఆంధ్రప్రదేశ్ పటంలో థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాలను గుర్తించండి' అనేది ఏ లక్ష్య సాధనకు ఉద్దేశించింది?
    1) వైఖరి 2) జ్ఞానం
    3) వినియోగం 4) నైపుణ్యం
14. 'ప్రతి పౌరుడు నిర్వహించే ప్రాథమిక విధులను విద్యార్థి వివరించగలుగుతాడు అనేది ఏ లక్ష్య స్పష్టీకరణ?
    1) జ్ఞానం 2) వినియోగం
    3) అవగాహన 4) నైపుణ్యం
15. విద్యా విధానం విద్యాలక్ష్యాల వైపు పయనిస్తున్నప్పుడు ఆ మార్గంలో ఆచరణ ద్వారా సాధించగలిగే స్థాయిని సూచించే బిందువు?
    1) సామర్థ్యం
    2) కనీస అభ్యసన స్థాయి
    3) లక్ష్యం 4) ఉద్దేశం
16. 'గ్రామ పంచాయతీ, పురపాలక సంఘాల విధుల్లో పోలికలు, భేదాలను తెలపండి' అనే ప్రశ్న ఏ లక్ష్యానికి చెందింది?
    1) వినియోగం 2) జ్ఞానం
    3) వైఖరి 4) అవగాహన
17. రోడ్డు చిహ్నాలను అర్థం చేసుకున్న ఒక విద్యార్థి సైకిల్‌పై పాఠశాలకు, ఇతర ప్రదేశాలకు వెళుతున్నప్పుడు వాటిని పాటిస్తూ ఉంటాడు అనేది ఏ సామర్థ్యానికి సంబంధించింది?
    1) చట్టాలను గౌరవించడం
    2) సానుభూతి ప్రదర్శించడం
    3) దేశభక్తి కలిగి ఉండటం
    4) ఇతరులకు సహకరించడం
18. ఒక విద్యార్థి బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన తుఫాన్‌ను చక్రవాత వర్షానికి ఉదాహరణగా పేర్కొన్నాడు. ఇందులో సాధించిన లక్ష్యం?
    1) నైపుణ్యం 2) జ్ఞానం
    3) వినియోగం 4) అవగాహన
19. 'స్త్రీలను గౌరవించడం' అనేది ఏ లక్ష్య సాధనను సూచిస్తుంది?
    1) అవగాహన 2) వినియోగం
    3) వైఖరులు 4) అభిరుచులు
20. 'ఆంధ్రప్రదేశ్ నేలలు' అనే పాఠం అభ్యసించిన తర్వాత ఎర్రనేలల్లో పండించే పంటలకు ఉదాహరణలిచ్చిన విద్యార్థిలో పెంపొందిన లక్ష్యం?
    1) అవగాహన 2) జ్ఞానం
    3) నైపుణ్యం 4) వినియోగం
21. 5వ తరగతిలోని 'భూమధ్యరేఖా ప్రాం తం' అనే పాఠం విన్న విద్యార్థి ఆ ప్రాంతంలో ఉష్ణోగ్రత, వర్షపాతం అధికంగా ఉండటం వల్ల చెట్లు దట్టంగా పెరుగుతాయని సూత్రీకరిస్తాడు. ఇది ఏ లక్ష్య సాధనకు సంబంధించింది?
    1) నైపుణ్యం 2) వినియోగం
    3) అవగాహన 4) జ్ఞానం
22. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో అతి పెద్ద రాష్ట్రాన్ని వేరు చేయండి. అనే ప్రశ్న ఏ లక్ష్యానికి చెందింది?
    1) అవగాహన 2) నైపుణ్యం
    3) జ్ఞానం 4) వినియోగం
23. 'ఉపాధ్యాయుని వల్ల ప్రేరణ పొందిన ఒక విద్యార్థి తన ప్రాంతంలోని చారిత్రక స్థలాల విషయాన్ని సేకరించి స్కూల్ బులెటిన్ బోర్డ్‌పై తరచుగా ప్రదర్శించాడు'. ఈ వాక్యం దేనికి సంబం ధించింది?
    1) విలువ 2) ఆశయం
    3) లక్ష్యం 4) స్పష్టీకరణం
24. ఆశయం (గమ్యం) ఒక?
    1) మార్గం 2) చర్య
    3) మార్గదర్శక సూత్రం
    4) స్వల్పకాలిక గమ్యం
25. పబ్లిక్ నీటి కుళాయి నుంచి వృథాగా పోతున్న నీటిని ఆపడానికి ఒక విద్యార్థి చేసిన ప్రయత్నం ఏ లక్ష్య సాధనకు సంబంధించింది?
    1) అభిరుచి 2) నైపుణ్యం
    3) వైఖరి 4) అవగాహన
26. బడ్జెట్ పాఠం విన్న ఒక విద్యార్థి ప్రభు త్వం ప్రవేశపెట్టే లోటు బడ్జెట్ వల్ల కలిగే ఫలితాలను ఊహించగలిగితే ఏ లక్ష్యం నెరవేరినట్లు భావించవచ్చు?
    1) జ్ఞానం 2) వినియోగం
    3) అభిరుచి 4) అవగాహన
27. 'పట్టణ స్థానిక స్వపరిపాలనకు, గ్రామీణ స్థానిక స్వపరిపాలనకు ఉన్న తేడాలను తెలపండి' ప్రశ్న ఏ లక్ష్య సాధనకు ఉద్దేశించింది?
    1) నైపుణ్యం 2) అవగాహన
    3) వినియోగం 4) జ్ఞానం
28. గోడపై చిత్రీకరించిన ఒక పటాన్ని చూసిన విద్యార్థి... దానిలోని తప్పులను తన ఉపాధ్యాయుని దృష్టికి తీసుకువచ్చాడు. ఈ చర్య ఏ లక్ష్య సాధనకు ఉదాహరణ?
    1) అభిరుచి 2) వైఖరి
    3) నైపుణ్యం 4) అవగాహన
29. రోడ్డు నియమాలు పాటించకపోతే ఏం జరుగుతుందో ఊహిస్తాడు అనేది ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?
    1) వినియోగం 2) అవగాహన
    3) వైఖరి 4) నైపుణ్యం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1) 4 | 2) 3 | 3) 1 | 4) 4 |
| 5) 3 | 6) 4 | 7) 3 | 8) 4 |
| 9) 1 | 10) 3 | 11) 2 | 12) 1 |
| 13) 4 | 14) 3 | 15) 3 | 16) 4 |
| 17) 1 | 18) 4 | 19) 3 | 20) 1 |
| 21) 2 | 22) 1 | 23) 4 | 24) 3 |
| 25) 3 | 26) 2 | 27) 2 | 28) 4 |
| 29) 1 | | | |

## గతంలో అడిగిన ప్రశ్నలు

1. 'మీ నియోజక వర్గంలో పోలింగ్ శాతాన్ని మెరుగుపర్చడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించండి' అనే ప్రశ్న ఏ లక్ష్యాన్ని పరీక్షించడానికి ఉద్దేశించింది? (2012)
   1) వినియోగం - కారణాలు చెప్పడం
   2) నైపుణ్యం - అనువాదం చేయడం
   3) అవగాహన - వివరణ ఇవ్వడం
   4) వినియోగం -సంశ్లేషణ
2. 'వివిధ మతాలున్న భారతీయ సమాజంలో లౌకికత్వం ఒక నిర్బంధ జీవన విధానం అంగీకరిస్తారా? లేదా?' అనే ప్రశ్న ఏ లక్ష్య సాధనకు ఉద్దేశించింది? (2012)
   1) అవగాహన 2) వైఖరి
   3) జ్ఞానం 4) నైపుణ్యం
3. కిందివాటిలో అభిరుచి లక్ష్యం స్పష్టీ కరణ? (2012)
   1) భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని అభినందించడం
   2) సెమినార్‌లలో పాల్గొనడం
   3) సరైన సమయంలో పన్నులు చెల్లించడం
   4) ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం
4. 'ధర, డిమాండ్ మధ్య సంబంధాన్ని వివరించండి' అనే ప్రశ్న ఏ లక్ష్య సాధనను ఉద్దేశించింది? (2012)
   1) అవగాహన 2) వైఖరి
   3) నైపుణ్యం 4) జ్ఞానం
5. పబ్లిక్ నీటి కుళాయి నుంచి వృథాగా పోతున్న నీటిని ఆపడానికి విద్యార్థి చేసిన ప్రయత్నం ఏ లక్ష్య సాధనకు సంబంధించింది? (2008)
   1) నైపుణ్యం 2) అభిరుచి
   3) అవగాహన 4) వైఖరి
6. బడ్జెట్ పాఠం విన్న ఒక విద్యార్థి ప్రభుత్వం ప్రవేశ పెట్టే లోటు బడ్జెట్ వల్ల కలిగే ఫలితాలను ఊహించగలిగితే ఏ లక్ష్యం నెరవేరినట్లు భావించవచ్చు? (2008)
   1) వినియోగం 2) జ్ఞానం
   3) అవగాహన 4) అభిరుచి
7. వినియోగం అనే లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ? (డీఎస్సీ-2006)
   1) విచక్షణ చేయడం
   2) ఉదాహరణలు ఇవ్వడం
   3) సాధారణీకరించడం
   4) నమూనాలను తయారుచేయడం
8. ప్రపంచ శాంతిని కాపాడటంలో ఐక్య రాజ్య సమితి పాత్రలో ప్రధానంగా అభినందించదగింది? (డీఎస్సీ-2006)
   1) నైపుణ్యానికి సంబంధించింది
   2) మానసిక, చలనాత్మక రంగానికి సంబంధించింది
   3) జ్ఞానాత్మక రంగానికి సంబంధించింది
   4) భావావేశ రంగానికి సంబంధించింది
9. విద్యార్థి బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన తుఫానును చక్రవాత వర్షపాతానికి ఉదాహరణగా పేర్కొన్నాడు. ఆ విద్యార్థి సాధించిన లక్ష్యం? (డీఎస్సీ-2006)
   1) అవగాహన 2) నైపుణ్యం
   3) జ్ఞానం 4) వినియోగం
10. సౌర కుటుంబం పాఠాన్ని 8వ తరగతి విద్యార్థి అభ్యసించిన తర్వాత ఓ రోజు స్నేహితులతో కలిసి నక్షత్రశాలను సందర్శించాడు. దీన్ని బట్టి అతడు ఏ లక్ష్యాన్ని సాధించాడని చెప్పొచ్చు? (డీఎస్సీ-2004)
    1) వైఖరి 2) అభిరుచి
    3) నైపుణ్యం 4) ప్రశంస
11. విద్యావిధానం విద్యా లక్ష్యాల వైపు పయనిస్తున్నపుడు ఆ మార్గంలో ఆచరణ ద్వారా సాధించగలిగే స్థాయిని సూచించే బిందువు? (డీఎస్సీ-2004)
    1) సామర్థ్యం
    2) కనీస అభ్యసన స్థాయి
    3) లక్ష్యం 4) ఉద్దేశం

**సమాధానాలు**

| | | |
|---|---|---|
| 1) 4 | 2) 2 | 3) 2 |
| 4) 1 | 5) 4 | 6) 1 |
| 7) 3 | 8) 4 | 9) 1 |
| 10) 2 | 11) 3 | |

# సూర్య కుటుంబం నమూనాను తయారు చేసిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?




డాక్టర్ ఎస్.ఎస్.మోజెస్

డైరెక్టర్, ఎమిలీ అకాడమీ,
హైదరాబాద్


## బోధన లక్ష్యాలు- స్పష్టీకరణాలు

**అవగాహన:** ఉపాధ్యాయుడు తరగతిలో జ్ఞానం అనే లక్ష్యాన్ని బోధించిన తర్వాత అవగాహన అనే లక్ష్యాన్ని సాధించాలి. జ్ఞానం అవగాహనకు సోపానం. అవగాహన అంటే ఏదైనా భావనలను యథాతథంగా కాకుండా అర్థవంతంగా అభ్యసించడం.

**అవగాహన స్పష్టీకరణలు:**

**విచక్షణ:** విద్యార్థి భావనలు, సూత్రాలు, యధార్థాల మధ్య తేడాలు (తారతమ్యాలు భేదాలు, వ్యత్యాసాలు) గుర్తించడం.

1. ప్రత్యక్ష పన్నులకు, పరోక్ష పన్నులకు మధ్య తేడా తెలుసుకోవడం.
2. సూర్య, చంద్ర గ్రహణాల మధ్య తేడా తెలుసుకోవడం.
3. చెక్కుకు, డ్రాఫ్టుకు మధ్య తేడా తెలుసుకోవడం.

**వర్గీకరించడం:** భావనలను విద్యార్థి వివిధ రకాలుగా పేర్కొనడం.

1. బడ్జెట్‌ను మిగులు బడ్జెట్, లోటు బడ్జెట్, సంతులిత బడ్జెట్‌లుగా వర్గీకరించడం.
2. నిరుద్యోగాన్ని ఇచ్ఛాపూర్వక, అనిచ్ఛాపూర్వక నిరుద్యోగంగా వర్గీకరించడం.
3. ప్రభుత్వాన్ని శాసన శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖలుగా వర్గీకరించడం.

**సరిపోల్చడం:** భావనల మధ్య పోలికలను చెప్పడం.

1. జైనమతాన్ని, బౌద్ధమతంతో సరిపోల్చడం.
2. గవర్నర్ అధికారాలను, రాష్ట్రపతి అధికారాలతో సరిపోల్చడం.
3. హైకోర్టు విధులను, సుప్రీంకోర్టు విధులతో సరిపోల్చడం.

**ఉదాహరణలివ్వడం:** ఉపాధ్యాయుడు ఉదాహరణలివ్వడం ఒక బోధన నైపుణ్యం. దానికి అదనంగా విద్యార్థి మరో ఉదాహరణ ఇచ్చినట్లయితే అతడు పాఠ్యాంశాలను అర్థం చేసుకున్నాడని భావం.

1. ఉచిత వస్తువులకు గాలి, నీరు ఉదాహరణగా పేర్కొనడం.
2. ఆహార పంటలకు వరి, గోధుమ జొన్న ఉదాహరణగా పేర్కొనడం.
3. ఐచ్ఛిక ద్రవ్యానికి చెక్కు, డ్రాఫ్టులను ఉదాహరణగా పేర్కొనడం.

**పరస్పర సంబంధాలను గుర్తించడం:** వివిధ భావనల మధ్య విద్యార్థి సంబంధాలను గుర్తించడం.

1. ధరకు, డిమాండ్‌కు మధ్య విలోమ సంబంధాన్ని గుర్తించడం.
2. డిమాండ్‌కు, సప్లయ్‌కు మధ్య అనులోమ సంబంధాన్ని గుర్తించడం.
3. అడవుల నరికివేతకు, వాతావరణ సమతౌల్యం దెబ్బ తినడానికి మధ్య సంబంధాన్ని గుర్తించడం.

**వివరించడం:**

విద్యార్థి ఏదైనా ఒక భావనను సులభం నుంచి క్లిష్టతకు, తెలిసిన అంశాల నుంచి తెలియని అంశాలకు అర్థవంతంగా చెప్పడాన్ని వివరించడం అంటారు.

1. విద్యార్థి భూభ్రమణం, భూపరిభ్రమణం అనే అంశాలను అర్థవంతంగా చెప్పడం.

**వ్యాఖ్యానించడం:**

విద్యార్థి దత్తాంశాలను అర్థవంతంగా చెప్పడం.

1. 1951 నుంచి 2011 వరకు వివిధ దశాబ్దాల్లోని అక్షరాస్యత రేటు ఆధారంగా భారతదేశంలో అక్షరాస్యత పెరిగింది అని వ్యాఖ్యానించడం.

1951 - 18.3%
1991 - 52.5%
2001 - 65%
2011 - 74.04%

**తప్పులను గుర్తించడం:** విద్యార్థి ఏదైనా ఒక వాక్యంలో తప్పులను గుర్తించడం.

1. 'మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు అక్బర్' అనే వాక్యం తప్పు అని విద్యార్థి గుర్తించాడు.

**తప్పులను సరిదిద్దడం:** విద్యార్థి ఏదైనా ఒక వాక్యంలో తప్పులను గుర్తించి వాటిని సరిదిద్దడం.

1. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు అక్బర్ అనే వాక్యంలోని తప్పును అక్బర్‌కు బదులుగా బాబర్‌గా విద్యార్థి సరిదిద్దాడు.

## ఏపీ డీఎస్సీ సోషల్ మెథడాలజీ ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

1. బ్లూమ్స్ వర్గీకరించిన జ్ఞానాత్మక రంగం లోని లక్ష్యాలు సరళం నుంచి క్లిష్టతకు ఏ ఆధికృత శ్రేణిలో ఉంటాయి?
   1) జ్ఞానం, అవగాహన, సంశ్లేషణ, విశ్లేషణ, మూల్యాంకనం, వినియోగం
   2) జ్ఞానం, అవగాహన, వినియోగం, విశ్లేషణ, సంశ్లేషణ, మూల్యాంకనం
   3) జ్ఞానం, అవగాహన, సంశ్లేషణ, వినియోగం, విశ్లేషణ, మూల్యాంకనం
   4) జ్ఞానం, అవగాహన, మూల్యాంకనం, వినియోగం, సంశ్లేషణ, విశ్లేషణ
2. 2001 భారతదేశ అక్షరాస్యత రేటు, ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత రేటుకు సంబంధించిన దత్తాంశాలను వ్యాఖ్యానించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
   1) జ్ఞానం
   2) అవగాహన
   3) వినియోగం
   4) నైపుణ్యం
3. మదర్ థెరిసా సేవానిరతిని ప్రశంసించిన విద్యార్థి ఏ రంగంలోని ప్రవర్తనలో మార్పు కలిగింది?
   1) జ్ఞానాత్మక రంగం
   2) భావావేశ రంగం
   3) మానసిక చలనాత్మక రంగం
   4) జ్ఞానాత్మక రంగం, భావావేశ రంగం
4. పరీక్ష మార్కులతో నిమిత్తం లేకుండా ఉత్తీర్ణులయ్యే పద్ధతిని ప్రవేశపెట్టిన సంవత్సరం?
   1) 1961 2) 1971
   3) 1981 4) 1977
5. కిందివాటిలో అవగాహన అనే లక్ష్యానికి సంబంధించింది?
   1) దత్తాంశాలను వ్యాఖ్యానిస్తాడు
   2) దత్తాంశాలను విశ్లేషిస్తాడు
   3) దత్తాంశాల ఆధారంగా పరస్పర సంబంధాలు గుర్తిస్తాడు
   4) పోలికలు, భేదాలు చెపుతాడు
6. 'విద్యార్థులు పాలు పంచుకునే గుణానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి. కానీ లక్ష్య సాధనకు కాదు' అని అభిప్రాయపడినవారు?
   1) ఆర్న్‌వెల్ 2) జాన్సన్
   3) బ్లూమ్స్ 4) డివే
7. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ నిర్వహించిన పాత్రను వివరించండి? అనే ప్రశ్న ద్వారా ఉపాధ్యాయుడు పరీక్షించదలచుకున్న లక్ష్యం?
   1) జ్ఞానం
   2) వినియోగం
   3) అవగాహన 4) నైపుణ్యం
8. నాణేలను సేకరించడం, ఆల్బమ్‌ల్లో చిత్రాలను భద్రపరచడం మొదలైన ప్రవర్తనాంశాలను కలిగిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
   1) అభిరుచులు 2) వైఖరులు
   3) ప్రశంస 4) వినియోగం
9. పటాలను కచ్చితమైన స్కేల్‌తో గీయగలిగిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
   1) వినియోగం
   2) నైపుణ్యం
   3) అవగాహన 4) జ్ఞానం
10. కిందివాటిలో వినియోగం అనే లక్ష్యానికి సంబంధించని స్పష్టీకరణం?
    1) పరికల్పన రూపొందించడం
    2) వ్యాఖ్యానించడం
    3) ఫలితాలను ఊహించడం
    4) సాధారణీకరించడం
11. కిందివాటిలో జ్ఞానాత్మక రంగానికి సంబంధించని లక్ష్యం?
    1) సంశ్లేషణ 2) గ్రహించడం
    3) విశ్లేషణ
    4) మూల్యాంకనం
12. జాతీయ సమైక్యత అనే పాఠ్యాంశాన్ని విన్న తర్వాత దేశభక్తి, సహనం కలిగిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) అభిరుచులు 2) వైఖరులు
    3) వినియోగం 4) ప్రశంస
13. ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం మధ్య విలోమ సంబంధం పేర్కొన్న విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
14. సూర్య కుటుంబం నమూనాను తయారు చేసిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
15. వీచే దిశలను బట్టి పవనాలను వర్గీకరించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
16. కింది వాటిలో భావావేశ రంగానికి సంబంధించని లక్ష్యం?
    1) సహజీకరణం 2) శీల స్థాపనం
    3) ప్రతిస్పందనం 4) వ్యవస్థాపనం
17. భారతదేశంలో అధిక జనాభాకు కారణాలను విశ్లేషించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం
    2) అవగాహన
    3) వినియోగం
    4) నైపుణ్యం
18. నౌకాశ్రయానికి - ఓడరేవుకు మధ్య తేడాలను పేర్కొన్న విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం
    2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
19. నీలి విప్లవం అంటే ఏమిటి అనే ప్రశ్న ద్వారా మాపనం చేయదలచుకున్న లక్ష్యం?
    1) జ్ఞానం
    2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
20. హైస్కూల్ విద్యార్థి 10వ తరగతిలో దర్శనీయ ప్రదేశాలు అనే పాఠ్యాంశం విన్న తర్వాత చిత్తూరు జిల్లాలోని తిరుపతిని సందర్శించాడు. ఆ విద్యార్థిలో ఏ రంగంలో మార్పు కలిగింది?
    1) జ్ఞానాత్మక రంగం
    2) భావావేశ రంగం
    3) మానసిక చలనాత్మక రంగం
    4) జ్ఞానాత్మక, మానసిక, చలనాత్మక రంగాలు
21. గత మూడు రోజుల నివేదిక ఆధారంగా రేపటి ఉష్ణోగ్రతను ఒక విద్యార్థి ఊహించగలగడం అనే సామర్థ్యం ఏ లక్ష్య సాధనకు సంబంధించింది?
    1) జ్ఞానం 2) అభిరుచి
    3) వినియోగం
    4) అవగాహన
22. ఇతరుల మాటలను గౌరవంగా వినడం ఏ బోధనా లక్ష్యానికి సంబంధించింది?
    1) అవగాహన 2) వైఖరి
    3) నైపుణ్యం 4) జ్ఞానం
23. రాజ్యాంగ ప్రవేశికను గుర్తుకు తెచ్చుకున్న విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) అభిరుచి
24. ద్రవ్యాన్ని న్యాయాత్మకమైన టెండర్ ద్రవ్యం, ఇచ్ఛాపూర్వక ద్రవ్యంగా వర్గీకరించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
25. ఎకనమిక్ సర్వే దత్తాంశాల ఆధారంగా మరణ రేటు తగ్గింది అని వ్యాఖ్యానించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) అభిరుచులు
26. సమస్యా పరిష్కార పద్ధతి ప్రధానంగా ఏ రంగానికి సంబంధించింది?
    1) భావావేశ రంగం
    2) జ్ఞానాత్మక రంగం
    3) మానసిక చలనాత్మక రంగం
    4) చలనాత్మక రంగం
27. కింది వాటిలో భావావేశ రంగానికి చెందిన వారు?
    1) ఎలిజబెత్ సింప్సన్
    2) డేవిడ్ ఆర్.క్రాత్ హోల్
    3) ఆర్. హెచ్. దవే
    4) హారో
28. భావావేశ రంగంలో లక్ష్యాలు సరళత నుంచి క్లిష్టతకు వరుసగా?
    1) గ్రహించడం, ప్రతిస్పందించడం, వ్యవస్థాపనం, విలువకట్టడం, శీల స్థాపనం
    2) గ్రహించడం, ప్రతిస్పందించడం, విలువ కట్టడం, వ్యవస్థాపనం, శీలస్థాపనం
    3) గ్రహించడం, ప్రతిస్పందించడం, శీల స్థాపనం, విలువకట్టడం, వ్యవస్థాపనం
    4) గ్రహించడం, ప్రతిస్పందించడం, వ్యవస్థాపనం, శీలస్థాపనం, విలువ కట్టడం
29. వివిధ జాతుల మధ్య పరస్పర సంబంధాలను విద్యార్థి ప్రశంసించడం ఏ రంగానికి చెందిన లక్ష్యం?
    1) భావావేశ 2) జ్ఞానాత్మక
    3) మానసిక చలనాత్మక
    4) పైవేవీ కాదు
30. మానసిక చలనాత్మక రంగానికి సంబంధించిన లక్ష్యాలు సరళత నుంచి క్లిష్టతకు వరుసగా
    1) సునిశితత్వం, అనుకరణ, హస్తలాఘవం, సహజీకరణం, సమన్వయం
    2) అనుకరణ, హస్తలాఘవం, సునిశితత్వం, సహజీకరణం
    3) అనుకరణ, హస్తలాఘవం, సమన్వయం, సునిశితత్వం, సహజీకరణం
    4) అనుకరణ, హస్తలాఘవం, సమన్వయం, సునిశితత్వం, సహజీకరణం
31. నైపుణ్యం అనే లక్ష్యాన్ని సాధించడానికి అనువైన పాఠ్యపథక సోపానం?
    1) పునర్విమర్శ 2) గైహికం
    3) సామాన్యీకరణం 4) ప్రావేశిక చర్య
32. నదీ తీర ప్రాంతాల్లో నాగరికతలు అభివృద్ధి చెందడానికి కారణాలను పేర్కొన్న విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
33. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర పాఠ్యాంశాలు విన్న విద్యార్థి దేశభక్తిని కలిగి ఉన్నాడు. ఆ విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) అభిరుచులు 2) వైఖరులు
    3) ప్రశంస
    4) వినియోగం
34. 'పెట్టుబడిదారీ వ్యవస్థ, సామ్యవాద ఆర్థిక వ్యవస్థ మధ్య తేడాలను పేర్కొనండి' అనే ప్రశ్న ద్వారా పరీక్షించదలచుకున్న లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
35. 'ప్రజాస్వామ్య సమస్యలను విశ్లేషిం చండి' అనే ప్రశ్న ద్వారా పరీక్షించదల చుకున్న లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
36. వర్షమాపనిని ఉపయోగించి పాఠశాలలో వర్షపాతాన్ని నమోదు చేసిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
37. 'లౌకికత్వం ఒక జీవన విధానం వివరించండి' అనే ప్రశ్న ద్వారా ఉపాధ్యాయుడు పరీక్షించదలచుకున్న లక్ష్యం?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) అభిరుచులు 4) నైపుణ్యం
38. జనాభా నివారణ చర్యలు అనే అంశంపై వ్యాసం రాసిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) వినియోగం
    2) అవగాహన
    3) అభిరుచులు 4) వైఖరి
39. ప్రాథమిక హక్కులను వర్గీకరించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) జ్ఞానం
    2) అవగాహన
    3) వినియోగం 4) నైపుణ్యం
40. సూర్య కుటుంబం పాఠ్యాంశం విన్న తర్వాత సమీపంలోని ప్లానిటోరియాన్ని సందర్శించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) ప్రశంస 2) వైఖరులు
    3) అభిరుచులు
    4) వినియోగం
41. ఎత్తయిన ప్రాంతాలు, ఉష్ణోగ్రత తగ్గడానికి పరస్పర సంబంధాన్ని స్థాపించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?
    1) అవగాహన 2) వినియోగం
    3) అభిరుచులు 4) నైపుణ్యం
42. పాఠశాలలో సాంఘిక శాస్త్రానికి సంబంధించిన వస్తు ప్రదర్శన శాల నిర్వహించడం?
    1) వైఖరి 2) వినియోగం
    3) అభిరుచి 4) నైపుణ్యం
43. మానసిక చలనాత్మక రంగానికి సంబంధించని లక్ష్యం?
    1) సునిశితత్వం 2) వ్యవస్థాపనం
    3) సమన్వయం 4) హస్తలాఘవం

### సమాధానాలు

1) 2; 2) 2; 3) 4; 4) 2;
5) 2; 6) 2; 7) 3; 8) 1;
9) 2; 10) 2; 11) 2; 12) 2;
13) 2; 14) 4; 15) 2; 16) 1;
17) 3; 18) 2; 19) 1; 20) 2;
21) 3; 22) 2; 23) 1; 24) 2;
25) 2; 26) 2; 27) 2; 28) 2;
29) 1; 30) 2; 31) 2; 32) 3;
33) 2; 34) 2; 35) 3; 36) 4;
37) 2; 38) 3; 39) 2; 40) 3;
41) 2; 42) 3; 43) 2.

# ఇండియన్ హిస్టరీ - బిట్‌బ్యాంక్

- సింధు నాగరికతలో అగ్ని వేదికలు లభించిన ప్రదేశం? **- లోథాల్**
- సింధూ ప్రజలు లిపిని ఎలా రాసేవారు? **- కుడి నుంచి ఎడమకు, ఎడమ నుంచి కుడికి**
- రుగ్వేద కాలం నాటి బంగారు నాణెం? **- నిష్క**
- రుగ్వేద 3వ మండలంలోని గాయత్రీ మంత్రం ఏ దేవతకు చెందింది? **- సావిత్రి**
- కుల వ్యవస్థ, వర్ణ వ్యవస్థ ఆవిర్భవించిన కాలం? **- వేద కాలం**
- జాతక కథలు ఎవరికి చెందినవి? **- బుద్ధుని జన్మలు**
- దక్షిణ భారతదేశంలోని ఏకైక మహాజన పదం? **- అస్మక**
- అశోకుడు శిలా శాసనాలను ఏ భాష, లిపిలో వేయించాడు? **ప్రాకృత, బ్రాహ్మి**
- జైన మతం స్వీకరించి, శ్రావణబెళగొలలో ఉపవాసం చేసి మరణించిన చక్రవర్తి? **- చంద్రగుప్త మౌర్య**
- బుద్ధుని సమకాలీనులైన మగధ రాజ్య రాజులు? **బింబిసార-అజాత శత్రువు**
- మౌర్యుల కాలం నాటి వెండి నాణెం? **- పణ**
- బృహదీశ్వర ఆలయం ఎక్కడ ఉంది? **- తంజావూరు**
- చోళుల కాలం నాటి స్థానిక స్వపరిపాలన గురించి తెలిపేది? **- ఉత్తర మెరూర్ శాసనం**
- దక్షిణ భారతదేశంలో మొట్టమొదట స్థానిక స్వపరి పాలన విధానాన్ని ప్రవేశపెట్టింది? **- చోళులు**
- సంగం అంటే? **- కవి పండిత పరిషత్**
- సంగం సాహిత్యానికి కేంద్ర స్థానం? **- మదురై**
- బింబిసారుడు స్వీకరించిన మతం? **- అజీవిక మతం**
- మౌర్య సామ్రాజ్య పతనానికి కారకులు? **- శుంగులు**
- శుంగ రాజైన భాగభద్రుని కాలంలో హీలియోడోరస్ ఎక్కడ విష్ణు దేవాలయానికి ధ్వజ స్తంభం నాటిం చాడు? **- బేస్ నగర్**
- శుంగ వంశ స్థాపకుడు? **- పుష్యమిత్రుడు**
- భారతదేశంలో మొదటగా బంగారు నాణేలు వేయిం చింది? **ఇండో-బ్యాక్ట్రియన్‌లు**

## డి.యస్.సి. ప్రత్యేకం



- రాముని బొమ్మతో నాణేలు ముద్రించింది? **- అక్బర్**
- జిల్లే అల్లా అనే బిరుదు ఎవరికి ఉంది? **- బాల్బన్**
- మహమ్మద్ బిన్ తుగ్లక్ ఆస్థానాన్ని దర్శించిన మొరాకో యాత్రికుడు? **- ఇబన్ బటూటా**
- మహమ్మద్ బిన్ తుగ్లక్ ఓరుగల్లును ఆక్రమించి దానికి పెట్టిన పేరు? **- సుల్తాన్‌పూర్**
- ఢిల్లీ సుల్తానుల కాలం నాటి వెండి నాణెం? **- టంకా**
- దివాన్-ఇ-కోహీ అనేది? **- తుగ్లక్ ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ**
- తుగ్లకాబాద్ అనే పట్టణాన్ని నిర్మించింది? **- ఘాజీ మాలిక్**
- బ్రాహ్మణులపై కూడా జిజియా పన్ను విధించింది?

**ముందు పేజీ తరువాయి భాగం**

- మిలిందపన్హ ఏ భాషలో ఉంది? **- పాళీ**
- మొట్టమొదటి సంస్కృత శిలా శాసనం? **- జునాగఢ్**
- కుషాను సామ్రాజ్య స్థాపకుడు? **- కుజులకాడ్ ఫైసిస్-1**
- శాలివాహన శకాన్ని ఏర్పాటు చేసింది? **- కనిష్కుడు**
- హర్షుని కాలంలో భారతదేశానికి వచ్చి నలందా విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించిన చైనా యాత్రికుడు? **- హుయాన్‌త్సాంగ్**
- ఆస్తేయం అంటే? **- దొంగతనం చేయరాదు**
- భగవంతుని పేరిట ముస్లింలు దాన ధర్మాలు చేయడాన్ని ఏమంటారు? **- జకత్**
- గజనీతోపాటు భారత్‌పై దండయాత్రకు వచ్చిన కవి? **- అల్ బెరూని**
- షానామా గ్రంథకర్త? **- ఫిరదౌసి**
- తరాయిన్ యుద్ధాలు ఎవరెవరికి మధ్య జరిగాయి? **- పృథ్వీరాజ్ చౌహాన్-మహమ్మద్ ఘోరీ**
- లాక్ భక్ష్ బిరుదు ఎవరికి ఉంది? **- కుతుబుద్దీన్ ఐబక్**
- పోలో లేదా చౌగాన్ ఆడుతూ మరణించిన రాజు? **- కుతుబుద్దీన్ ఐబక్**
- తిరువళ్ళువార్ రాసిన తిరుకురల్ దేనికి సంబంధించింది? **- నైతిక విలువలు**
- శిలప్పాధికారం గ్రంథకర్త? **- ఇలంగో అదిగల్**
- ఐహోల్ శాసనం ఎవరి విజయాలను తెలుపుతుంది? **- పులకేశి-2**
- అలహాబాద్ స్తంభ శాసనం ఎవరి విజయాలను తెలుపుతుంది? **- సముద్రగుప్తుడు**
- నలంద విశ్వవిద్యాలయాన్ని నిర్మించింది? **- కుమార గుప్తుడు**
- చంద్రగుప్త విక్రమాదిత్యుని ఆస్థానంలోని కవులు? **- నవరత్నాలు**
- గుప్తుల కాలానికి చెందిన గొప్ప ఖగోళ శాస్త్రజ్ఞుడు? **- అమరసింహుడు**
- కవి రాజు అనే బిరుదు పొందిన రాజు? **- సముద్రగుప్త**
- పశ్చిమ చాళుక్యులు నిర్మించిన నవబ్రహ్మ ఆలయాలు ఎక్కడ ఉన్నాయి? **- ఆలంపూర్**
- గుప్త సామ్రాజ్య పతనానికి కారకులు? **- హుణులు**
- తబలా, సితార్ వాయిద్యాలను కనుగొంది? **- అమీర్‌ఖుస్రూ**
- బాబర్ నామా ఏ భాషలో ఉంటుంది? **- టర్కీ**
- భారతదేశ యుద్ధ రంగంలో ఫిరంగులు, తుపాకులను మొదటిసారిగా ఉపయోగించింది? **- బాబర్**
- చిత్రలేఖనంలో ప్రసిద్ధుడైన మొగల్ చక్రవర్తి? **- జహంగీర్**
- అక్బర్ ఆస్థానాన్ని దర్శించిన ఆంగ్లేయ రాయబారి? **- రాల్ఫ్‌పిచ్**
- మహాభారతాన్ని అక్బర్ కాలంలో ఏ పేరుతో పర్షియాలోకి అనువదించారు? **- రజ్మ్‌నామా**
- ఇంజనీర్ రాజు అని ఎవరిని పిలుస్తారు? **- షాజహాన్**
- రైత్వారీ పద్ధతిని మొదటగా ప్రవేశపెట్టింది? **- షేర్షా**
- పోర్చుగీస్ వారిని హుగ్లీ నుంచి తరిమివేసిన బ్రాహ్మణులపై కూడా జిజియా పన్ను విధించింది? **- ఫిరోజ్‌షా తుగ్లక్**
- అశోకుని శిలా శాసనాలను మీరట్, తోప్రాల నుంచి తెప్పించింది? **- ఫిరోజ్‌షా తుగ్లక్**
- శ్రీపర్వతీయులు అని ఎవరిని అంటారు? **- ఇక్ష్వాకులను**
- శాలంకాయనుల రాజధాని? **- వేంగి**
- మొట్టమొదటి తెలుగు శాసనం? **- కలమల్ల**
- తెలుగును రాజ భాషగా చేసుకున్న వారు? **- రేనాటి చోళులు**
- పంచారామాలను నిర్మించింది? **- తూర్పు చాళుక్యులు**
- రాజమహేంద్రవరం పట్టణాన్ని నిర్మించింది? **- 1వ అమ్మరాజు**
- 1765లో జరిగిన అలహాబాద్ సంధి ప్రకారం బ్రిటీష్ వారు బెంగాల్‌పై పొందిన హక్కులు? **- దివానీ**
- అమరావతి స్థూపాన్ని నిర్మించింది? **- శాతవాహనులు**
- కవివత్సలుడు అనే బిరుదు పొందింది? **- హాలుడు**
- గుణాఢ్యుడు రాసిన బృహత్కథ ఏ భాషలో ఉంది? **- పైశాచి**
- శాతవాహనుల కాలం నాటి అతి ప్రాచీన శివాలయం ఎక్కడ బయటపడింది? **- గుడిమల్లం**
- ఓడ బొమ్మ గుర్తు గల నాణేలను ముద్రించింది? **- యజ్ఞశ్రీ**
- గణితసార సంగ్రహణం గ్రంథాన్ని రచించింది? **- మల్లన**
- వీరభద్ర విజయం గ్రంథాన్ని రాసింది? **- పోతన**
- శ్రీనాథుడు ఎవరి ఆస్థాన విద్యాధికారి? **- పెదకోమటి వేమ**
- కర్పూర వసంతరాయలు బిరుదాంకితుడు? **- కుమారగిరి**
- పుల్లరి సుంకం విధించింది? **- రాచవేమ**
- రాయచూర్ దో ఆబ్ ఏ నదుల ముఖ్య ప్రాంతం? **కృష్ణా - తుంగభద్ర**
- మధురా విజయం గ్రంథం రాసింది? **- గంగాదేవి**
- వరదాంబికా పరిణయం గ్రంథకర్త? **- తిరుమలాంబ**
- ఆముక్త మాల్యద అనే అచ్చ తెలుగు గ్రంథాన్ని రాసింది? **- శ్రీకృష్ణదేవరాయలు**
- కోణార్కులోని సూర్యదేవాలయాన్ని నిర్మించింది? **- నరసింహవర్మ**
- పూరీలోని జగన్నాథ ఆలయాన్ని నిర్మించింది? **- అనంత వర్మ**
- దిల్వారా ఆలయాలు ఏ మతానికి చెందినవి? **- జైన**
- విక్రమశిల విశ్వవిద్యాలయాన్ని నిర్మించింది? **- ధర్మపాలుడు**




బి.వి.నారాయణ రెడ్డి
సబ్జెక్టు నిపుణులు


సుభాషితం

# తొందరపాటు కూడదు

**గుణవ దగుణవ ద్వా కుర్వతా కార్య మాదౌ**
**పరిణతి రవధార్యా యత్నతః పండితేన**
**అతిరభస కృతానాం కర్మణా మావిపత్తే**
**ర్భవతి హృదయదాహీ శల్యతుల్యో విపాకః**

ఏదైనా పని చేయడానికి ముందు ఆలోచించాల్సిన అవసరం గురించి నీతి శతకంలో భర్తృహరి వివరించిన శ్లోకం ఇది. దాన్ని...

సగుణ నిర్గుణ కార్యముల్ సలుపు సుమతి
చేత పరిణతి గడు ప్రతీక్షింపదగును
బరుష కర్మ విపాకంబు ఫలముదనుక
హృదయము దహించు శల్యంబు రీతి జగత్...



అంటూ ఏనుగు లక్ష్మణకవి తెలుగువారికి సమర్పించారు.

**భావం:** పండితుడు, బుద్ధిమంతుడు అయిన వ్యక్తి తను ఏదైనా పని చెయ్యాలని అనుకున్నపుడు... 'ఈ పని మంచిదా? చెడ్డదా? దాని పర్యవసానం ఏమిటి? దానివల్ల ఎలాంటి ఫలితం కలుగుతుంది?' అని బాగా ఆలోచించాలి. ఆ తరువాతే ఆ పని చెయ్యాలి. అలాకాకుండా తొందరపాటుతో ఏదైనా పని చేసి, దాని వల్ల దుష్ఫలితం కలిగినపుడు కలిగే వేదన... మరణించే వరకూ గుండెల్లో బాణం గుచ్చుకున్నట్టు మరణించేవరకూ మనిషిని బాధపెడుతూనే ఉంటుంది, నిరంతరం దహిస్తూనే ఉంటుంది.

సాంఘికశాస్త్ర బోధనలో పటాలు చాలా ముఖ్యమైన బోధనా సామగ్రి. మ్యాప్‌లు సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడికి ఊతకర్ర లాంటివి. పటం అనేది చిత్రం మాదిరిగా నిజమైన అంశాలను చూపించదు. ముఖ్యమని భావించే అంశాలను చూపించడానికి భౌగోళిక శాస్త్రజ్ఞులు పటాలను ఉపయోగిస్తారు. పటాలకు ఎంతో చరిత్ర ఉంది.

పటాలను సుమేరియన్లు మట్టి పలకల మీద నిర్మించారు. సుమేరియన్ల దేవాలయాలకు చాలా భూములు ఉండేవి. ఈ భూముల నుంచి వచ్చే ఆదాయ లెక్కల కోసం భూముల వివరాలను పటాల్లో భద్రపరిచేవారు.

# 'నల్లటి చతురస్రాలు' వేటిని సూచిస్తాయి?

## డీఎస్సీ - 2018

### సోషల్ మెథడాలజీ

### ప్రపంచ పటం - బాబిలోనియన్లు

మొదట కొన్ని ప్రపంచ పటాలను బాబిలోనియన్లు (ప్రస్తుత ఇరాక్) తయారుచేశారు. ప్రపంచం గుండ్రటి పళ్లెం మాదిరిగా ఉందని ఊహించిన వీరు, 2600 సంవత్సరాల కిందట మట్టిపలకపై చిత్రాన్ని గీశారు. లోపలి వలయంలో పట్టణాలు, గ్రామాలు, చిత్తడి భూములు, నదులు, కొండలను చూపించారు. బాబిలోన్ పట్టణాన్ని మధ్యలో చూపారు. లోపలి వలయం బయట 'చేదు నది' లేదా ఉప్పు నీటి సముద్రం ఉంది. ఇందులో త్రికోణాకారంలో ఏడు దీవులు ఉన్నాయి.

### అనాక్సిమాండర్, హెకేటియస్‌ల పటాలు

అనాక్సిమాండర్ గ్రీకు దేశానికి చెందిన భౌగోళిక శాస్త్రజ్ఞుడు. హెకేటియస్ ప్రస్తుతం టర్కీలో ఉన్న మిలెటస్‌కు చెందిన శాస్త్రజ్ఞుడు. వీరు కూడా బాబిలోనియన్ల మాదిరిగా భూమి గుండ్రంగా ఉందని, దాని చుట్టూ సముద్రం ఉందని భావించారు.

అనాక్సిమాండర్, హెకేటియస్ వివిధ ప్రదేశాలను (1) తూర్పు నుంచి పడమరకు (2) ఉత్తరం నుంచి దక్షిణానికి చూపిస్తూ ప్రపంచ పటాలను తయారుచేశారు. వీరు ఎన్నో ప్రయాణాలు చేసి, తాము చూసిన, విన్న ప్రదేశాలు, ప్రజల చరిత్ర గురించి రాశారు. ఈ యాత్రలు, వివరణల ఆధారంగా పటాలను రూపొందించారు. వీరు తయారుచేసిన పటాలు ప్రస్తుతం అందుబాటులో లేవు. అయితే వారి వివరణల ఆధారంగా ఆ పటాలను చరిత్రకారులు తిరిగి తయారుచేశారు. ఈ పటంలో గ్రీసు మధ్యలో ఉంది. ప్రపంచాన్ని 3 ఖండాలుగా విభజించారు.

ప్రపంచ పటంలో (1) యూరప్ (2) లిబియా (ఆఫ్రికా) (3) ఆసియాను చూపించారు. ఈ ఖండాలను మధ్యధరా సముద్రం వేరు చేస్తుంది.

### మ్యాపులు - టాలమి

ప్రాచీన కాలంనాటి ప్రఖ్యాత భౌగోళిక శాస్త్రజ్ఞుల్లో ఒకరైన 'టాలమి' అక్షాంశాలు, రేఖాంశాలు అనే గీతలను ఉపయోగించి సవివరమైన పటాలు తయారుచేశాడు. ఇవి ప్రస్తుతం అందుబాటులో లేవు. అరబ్బు పండితులు, నావికులు పటాలు తయారుచేయడానికి టాలమి రాసిన పుస్తకాలను ఉపయోగించుకున్నారు.

1480 ప్రాంతంలో టాలమి పుస్తకాలను యూరోపియన్లు తిరిగి కనుక్కున్నారు. టాలమి పుస్తకాలు లభించక ముందు యూరప్‌లో పటాలు తయారుచేసేవారు. బైబిల్‌లోని మత భావనలతో బాగా ప్రభావితులయ్యారు. అందులోని భావనలకు అనుగుణంగా ప్రపంచాన్ని చిత్రీకరించారు. టాలమి గీసిన పటాలు దొరకలేదు. కానీ టాలమి పుస్తకాల్లో వివిధ ప్రదేశాలను సరిగా గుర్తించడం చూసి యూరోపియన్లు ఆశ్చర్యపోయారు. ఆయన వివరణల ఆధారంగా కొత్తగా పటాలు తయారుచేశారు.

15వ శతాబ్దంలో అరబ్బేతర ప్రపంచంలో కొత్త ప్రేరణలకు టాలమి ఊపిరి పోశాడు. ఫలితంగా ఇటాలియన్, ఫ్రెంచి, ఇంగ్లిష్, జర్మన్ సంప్రదాయాలు రూపుదిద్దుకున్నాయి. నూతన ప్రదేశాల అన్వేషణ, ఆవిష్కరణల యుగం కావడంతో పటాలు జనాదరణ పొందాయి. నావికుల మార్గదర్శనానికి మెరుగైన పటాలు తయారయ్యాయి. భౌగోళిక అన్వేషణలో పోర్చుగల్, స్పెయిన్‌కు చెందిన నావికులు ముఖ్యపాత్ర పోషించారు.

- ★ క్రిస్టఫర్ కొలంబస్ 1492 అక్టోబరు 12న అమెరికాను (నూతన ఖండాలను) కనుక్కున్నారు.
- ★ వాస్కోడిగామా 1498 మేలో భారతదేశంలోని కాలికట్ చేరుకున్నాడు.
- ★ ఫెర్డినాండ్ మాజిలాన్ ప్రపంచాన్ని సముద్రం మీదుగా ఓడలో చుట్టివచ్చాడు.

### పటాలు - అల్‌ఇద్రిసి

అల్‌ఇద్రిస్ అరబిక్ బాషలో తన రాజు కోసం 1154లో ఒక ప్రపంచపటాన్ని తయారు చేశాడు. ఈ పటంలో యూరేషియా ఖండాన్ని పూర్తిగా చూపించాడు. అయితే ఇది ఆఫ్రికా ఖండంలో ఉత్తర భాగాన్నే సూచించింది.

### గెరార్డస్ - మెర్కేటర్ ప్రక్షేపణం

16వ శతాబ్దంలో హాలండ్ (డచ్) ప్రముఖ వర్తకశక్తిగా ఎదిగింది. డచ్ దేశాల పటాల తయారీదారుల పితామహుడైన గెరార్డస్ మెర్కేటర్ (1512-94) గత ప్రయత్నాలను పరిశీలించి, పటాల్లో మౌలిక కృషి చేశాడు. పటాలను చిత్రించిన విధానం అతడి పేరుమీద 'మెర్కేటర్ ప్రక్షేపణం'గా ఖ్యాతిగాంచింది. ప్రస్తుతం ఉపయోగించే అనేక ప్రపంచ పటాలను దీని ఆధారంగానే రూపొందించారు.

'ఖండాల పరిమాణం, దూరాల్లో వక్రీకరణలు ఉన్నప్పటికీ ఖండాల ఆకారం, దిశలను సరిగా చూపించే విధానాన్ని మెర్కేటర్ రూపొందించాడు. ఈ పద్ధతిని 'మెర్కేటర్ ప్రక్షేపణం' అంటారు.

### బ్రిటిష్ కాలంలో భారతదేశ పటాలు

బ్రిటిష్ పాలకులు భారతదేశాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకున్న తర్వాత దేశ మారుమూల ప్రాంతాల్లోని అన్ని వివరాలను చూపించే పటాలను తయారు చేయడం మొదలుపెట్టారు.

దేశం అంతటిని సర్వేక్షణ చేసి పటాలు తయారు చేయడానికే భారతదేశ సర్వేక్షణ శాఖను (Survey of India) ఏర్పాటు చేశారు. భారతదేశ సర్వేయర్ జనరల్‌గా జేమ్స్ రెన్నెల్‌ను నియమించారు. సర్వే ఆధారంగా తయారైన భారతదేశ మొట్టమొదటి పటాలను జేమ్స్ రెన్నెల్ తయారుచేశాడు.

ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన భౌగోళిక సర్వేక్షణను 1802లో విలియం లాంబ్టన్ ఆరంభించాడు. దక్షిణంలో నాటి మద్రాస్ (చెన్నై) దగ్గర మొదలుపెట్టి ఉత్తరాదిన హిమాలయాల వరకు రేఖాంశాల పొడవును నిర్ణయించి, వివిధ ప్రదేశాల ఎత్తులను నిర్ధారించాడు.

ఈ భౌగోళిక సర్వేక్షణను సర్ జార్జ్ ఎవరెస్ట్ పూర్తి చేశాడు. మొదటిసారిగా శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించి, ఎవరెస్ట్ పర్వతాన్ని కొలిచినందుకు ఆ పర్వతానికి జార్జ్ ఎవరెస్ట్ పేరు మీదుగా 'ఎవరెస్ట్ పర్వతం' అని పేరు పెట్టారు. అన్ని ఎత్తులను సముద్ర మట్టం ఆధారంగా కొలుస్తారు. కాబట్టి సర్వే చేయడం సముద్ర తీరమైన చెన్నైలో మొదలైంది.

**పటాలు/ Maps - భావం**

పటాలను ఆంగ్లంలో Map అంటారు. Map అనే పదం 'మప్పా' అనే లాటిన్ భాష నుంచి వచ్చింది. మప్పా అంటే సమతలమైంది లేదా చదునైందని అర్థం.

పటాలు భూ ఉపరితలానికి ప్రతీకలు. పటాలు అనేవి చదునుగా ఉంటాయి. వీటిని ప్రత్యేక స్కేలు ప్రకారం తయారుచేస్తారు.

భూమి ఉపరితలాన్ని మొత్తంగా గానీ లేదా కొంత భాగాన్ని గానీ తగ్గింపు కొలతతో చూపించే రేఖీయ సాధనాన్ని పటం అంటారు.

- ★ కార్టోగ్రాఫ్ అనే పదాన్ని గ్రీకు భాష నుంచి తీసుకున్నారు. ఇది పటాలు, వాటి తయారీ అమలుకు సంబంధించిన శాస్త్రం. ఈ శాస్త్రంలో సైన్స్, సౌందర్యారాధన, సాంకేతికాల సమాచారం ఉంటుంది.

"ప్రజా పూరకంగా ఏ చర్చలోనైనా పాల్గొనాలంటే

"ప్రతి సంఘటన లేదా పరిస్థితి ఏదో ఒక స్థలంతో ముడిపడి, దాని భౌగోళిక కూర్పు ప్రకారం రూపొందే ఒక పరిణామం. ఉదాహరణకు ప్రాచీనకాలం నుంచి ఆధునిక యుగం ప్రారంభం దాకా జరిగిన విదేశీ దండయాత్రలు వాయవ్య దిక్కు నుంచి ఎందుకు జరిగాయనే విషయాన్ని అవగాహన చేసుకోవాలన్నా, యూరోపియన్లు ఎందుకు సముద్ర తీర ప్రాంతాల్లో తమ స్థావరాలను నెలకొల్పుకున్నారనే విషయాన్ని తెలుసుకోవాలన్నా భారతదేశ చరిత్రతో పాటు భారత దేశ భౌగోళిక పరిజ్ఞానాన్ని గ్రహించాలి"

– ఫ్రీజ్, వెస్ట్

### పటాలను ఉపయోగించే సందర్భాలు

- ★ ఒక ప్రదేశం ఉనికిని తెలుసుకోవడానికి
- ★ ఒక ప్రదేశం విస్తీర్ణం, ఆకారం, పరిమాణం తెలపడానికి
- ★ ఒక ప్రదేశం నైసర్గిక స్వరూపం, ఎత్తు, పల్లాలు, తెలుసుకోవడానికి
- ★ రెండు ప్రదేశాల మధ్య దూరాన్ని తెలపడానికి
- ★ ప్రకృతి సహజ వనరులు, స్వాభావిక మండలాలను గురించి తెలుసుకోవడానికి

### పటాల్లో రకాలు

పటాలు రెండు రకాలు. 1) సమతల పటాలు లేదా చదును పటాలు 2) త్రిపార్శ్వ పటాలు లేదా రిలీఫ్ పటాలు.

**చదును పటాలు:** ఏదైనా ప్రదేశం ఎత్తు, పల్లాలు లేకుండా ఉపరితలం సమతలంగా ఉన్నట్లయితే ఆ పటాలను చదును పటాలు అంటారు. ఈ పటాలు 3 రకాలు.

**a) భౌతిక పటాలు:** పర్వతాలు, పీఠభూములు, మైదానాలు, మహాసముద్రాలు, నదులు, లోయలు, డెల్టాలు, మొదలైన భౌగోళిక అంశాలను చూపడానికి ఉపయోగిస్తారు. వేర్వేరు రంగులను వినియోగిస్తారు.

**b) రాజకీయ పటాలు:** ఖండాలు, దేశాలు, రాష్ట్రాలు, జిల్లాలు, నగరాలు, పట్టణాలు, వాటి సరిహద్దులు, రోడ్డు మార్గాలు, రైలు మార్గాలు, విమాన, జలమార్గాలను చూపుతారు.

**c) ప్రత్యేక ప్రయోజనం ఉన్న పటాలు:** ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని జనాభా విస్తరణ, వర్షపాతం, శీతోష్ణస్థితి, సామాజిక అడవులు మొదలైనవి నవి చూపడానికి వీటిని వాడతారు.

**త్రిపార్శ్వ పటాలు:** ప్రత్యేకించి ఎత్తు - పల్లాలను చూపడానికి, నదులు, సరస్సులు, పర్వతాలు, లోయలు స్పష్టంగా, కనిపించేలా ప్రత్యేక పద్ధతుల్లో ఉబికినట్లు, గుంటలుగా ఉన్నట్లు తయారుచేస్తారు. ఈ పటం ముఖ్య ఉద్దేశం - పటం పరిశీలించగానే, పర్వతమయమైందా, నదులు, లోయలతో ఉందా, భూభాగం మిట్టపల్లాలుగా ఉందా అనేది కళ్లకు కట్టినట్లు చూపించడం. ఈ పటాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్, మట్టితోగానీ, కర్రతోగానీ, కొయ్యతోగానీ, ప్రత్యేకమైన పేపర్‌తోగానీ తయారుచేస్తారు. వీటిని రిలీఫ్ పటాలు (నిమ్నోన్నత) అంటారు.

### పటం ఎత్తులను సూచించే రంగులు

సముద్ర మట్టం నుంచి లెక్కించి వివిధ ఎత్తులను నిర్ధారిస్తూ ఆ ప్రాంతాలను రంగుల్లో సూచిస్తారు.

- ★ 10,000 మీటర్లు - ఎరుపు రంగు
- ★ 5000 - 10,000 మీటర్లు - బ్రౌన్ రంగు
- ★ 2000 - 5000 మీటర్లు - తేలికపాటి బ్రౌన్ రంగు
- ★ 1000 - 2000 మీటర్లు - పసుపు రంగు
- ★ 500 - 1000 మీటర్లు - తేలికపాటి ఆకుపచ్చ రంగు
- ★ 0 - 500 మీటర్లు - చిక్కని ఆకుపచ్చ రంగు

### భూ ఆచ్ఛాదన, భూ వినియోగం - రంగులు

- ★ అడవులు - ముదురు ఆకుపచ్చ రంగు
- ★ గడ్డి భూములు - లేత ఆకుపచ్చ రంగు
- ★ వ్యవసాయ భూములు - గోధుమ/ మట్టి రంగు
- ★ పంటలు సాగయ్యే ప్రాంతం - పసుపుపచ్చ రంగు (నైసర్గికం)
- ★ పర్వతాలు - ముదురు ఊదా రంగు
- ★ గుట్టలు - లేత ఊదా రంగు
- ★ పీఠభూమి - పసుపుపచ్చ రంగు
- ★ బంజరు భూములు - లేత ఎరుపు రంగు
- ★ సముద్రాలు, మహాసముద్రాలు - ముదురు నీలం రంగు
- ★ చెరువులు, నదులు, కాలువలు (సూయజ్, పనామా) - లేత నీలం రంగు
- ★ ఖనిజ ప్రాంతాలు - తెలుపు రంగు
- ★ సరిహద్దులు - నలుపు రంగు

### పటం - భాష (Map Language)

మ్యాపుల్లో చూపించే సమాచారం అంతా కూడా రంగులు, గుర్తులు, రేఖలు, బొమ్మలు, అక్షర రూపంలో ఉంటుంది.

- ★ నల్లటి చతురస్రాలు ఇళ్లను సూచిస్తాయి.
- ★ గుంపులుగా ఉన్న చతురస్రాలు ఒక పట్టణాన్ని చూపిస్తాయి.
- ★ పర్వత ప్రాంతాలను వంపుడు రేఖలు చూపిస్తాయి.
- ★ రెండు పర్వతాల మధ్య రేఖలు నదులను చూపుతాయి.
- ★ నదులు, కాలువలను నీలిరంగు గీతల ద్వారా చూపిస్తారు.
- ★ సముద్రాన్ని చుట్టుకుని ఉన్న రేఖ సముద్రతీర ప్రాంతాన్ని సూచిస్తుంది.
- ★ భూభాగంపై రోడ్లను తిన్ననైన రేఖలు చూపుతాయి. వాటిలో తారు, సిమెంట్ రోడ్లను పూర్తి గీతల ద్వారా, మట్టి లేదా కంకర రోడ్లను చుక్కల ద్వారా చూపిస్తారు.
- ★ రైలు మార్గాలను దళసరిగా గీసిన జంట గీతలు, వాటి మధ్య చిన్న గుర్తులు, బొమ్మల ద్వారా చూపిస్తారు.

### పటం - వాఖ్య (Map - Interpretation)

పటంలోని అంశాలను వర్గీకరించి, సాధారణీకరణలను చేస్తారు. భౌగోళిక, ఆర్థిక అంశాల అంతర సంబంధాన్ని గుర్తిస్తారు. నైసర్గిక అంశాలను నిర్దిష్టంగా అవగాహన చేసుకుంటారు. సంకేతాన్ని బట్టి స్వరూపాలను విశ్లేషిస్తారు. నైసర్గిక స్వరూప పట పఠనం ద్వారా అక్కడి మానవ జీవన విధానం, ఆర్థిక అంశాలను తెలుసుకోవచ్చు. పట పఠనం కేవలం సంకేతాలను, గుర్తులను తెలుసుకోవడమే కాకుండా భూ స్వరూపాన్ని వివరించే ముఖ్య సాధనం.

### పటం – నిర్మాణం (Map - Making)

పటాలను 1. నైష్పత్తిక చతురస్రాల పద్ధతి 2. ప్రక్షేపణ పద్ధతిలో తయారు చేస్తారు.

### భూగోళశాస్త్రం – భూపటాలు

- ★ బేధీమెట్రిక్ భూపటాలు: ఇవి ముదురు నీలిరంగు, లేత నీలిరంగులతో సముద్రం లోతులను సూచిస్తాయి.
- ★ ఎథినోగ్రాఫికల్ భూపటాలు: ప్రపంచంలో విస్తరించి ఉన్న వివిధ మానవ జాతులను గుర్తిస్తాయి.
- ★ వెజిటేషన్ పటాలు: వివిధ పంటల విస్తీర్ణాన్ని సూచిస్తాయి.

# INDIAN HISTORY - సాంఘిక శాస్త్రం

ప్రాచీన భారత దేశ చరిత్ర - మధ్యయుగ భారత దేశ చరిత్ర
ఆధునిక భారత దేశ చరిత్ర - ఆంధ్రప్రదేశ్ చరిత్ర

TET & DSC - స్టడీ మెటీరియల్ (ఆన్‌లైన్‌లో)
6th to 10th, Inter Standred - డిస్క్రిప్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ బిట్స్ - టీచింగ్ మెథడ్స్



**కంటెంట్ రైటర్స్**

బొత్స. నాగరాజు
సీనియర్ ఫ్యాకల్టీ
మగ్గం. వెంకట రమణా రావు
సీనియర్ ఫ్యాకల్టీ
బొమ్మబోయిన. శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ
కె.కనకరాజు
సీనియర్ ఫ్యాకల్టీ
డా॥ యస్.యస్.మోజెస్
సీనియర్ ఫ్యాకల్టీ, డైరెక్టర్ ఎమిలి అకాడమి
బి.వి.నారాయణ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
ఎ.గోపి కృష్ణ
సీనియర్ ఫ్యాకల్టీ, జి.కె.పబ్లికేషన్స్
యన్.పార్థసారధి రెడ్డి
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్, డైరెక్టర్, యస్.పి.రెడ్డి పబ్లికేషన్స్

సేకరణ : చేయూత ఫౌండేషన్
Download : Cheyutha App - (Install)
Visit : www.cheyutha.org@gmail.com

## 2024 DSC సాంఘిక శాస్త్రానికి సంబంధించిన మిగిలిన మొత్తం పూర్తి పేజీలు 5000 లకు పైగా డిస్క్రిప్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ బిట్స్ గ్రూప్ PDF పుస్తకంలో అందుబాటులో ఉన్నాయి.

## గ్రూప్‌లో చేరేందుకు

## CHEYUTHA DSC WHATSAPP GROUP

## నెంబర్ 9177720100 కు

## హాయ్ చెప్పండి

## చేయూత ఫౌండేషన్